ఆదివారం 9-10-2022

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 16+32 పేజీల ఆదివారం అనుబంధం వెల: ₹ 7.00

సంపుటి: 15
సంచిక: 198

SIMULTANEOUSLY PRINTED AT VIJAYAWADA | DELHI | BANGALORE | CHENNAI | HYDERABAD | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL



'పేద ప్రజల ఆరోగ్యమే నాకు మహాభాగ్యం. రాజీవ్ ఆరోగ్యశ్రీ సంజీవనిలా పనిచేస్తోంది. ఈ తృప్తి చాలు'

BHIMA JEWELLERS
GOLD • DIAMONDS • SILVER • PLATINUM
SINCE 1925



మెగా దీపావళి ధమాకా
భీమలో
30 సెప్టెంబర్ నుంచి 30 అక్టోబర్ వరకు

బంగారు రేటు
రూ. 4199*
ఒక గ్రాముకు నుంచి ప్రారంభం

ఒక బంగారు నాణెం ఉచితం
ప్రతి 10 గ్రాముల బంగారు కొనుగోలుపై

వెండి
50% వరకు తగ్గింపు
మేకింగ్ ఛార్జస్ పై


వజ్రాలు
రూ. 10,000
వరకు తగ్గింపు ఒక క్యారట్ కి

*నియమనిబంధనలు వర్తిస్తాయి

HDFC BANK
We understand your world
HDFC బ్యాంక్ డెబిట్ మరియు క్రెడిట్ కార్డ్స్ పై రూ.5000 తక్షణ డిస్కౌంట్ పొందండి*
HDFC BANK FESTIVE TREATS

BHIMA JEWELLERS
GOLD • DIAMONDS • SILVER • PLATINUM
SINCE 1925

విజయవాడ: #39-7-1, ఎమ్.జి. రోడ్, గేట్‌వే హోటల్ ప్రక్కన. ఫోన్ : 0866 2481 530/531/532
బెంగళూరు • ఉడుపి • హాసన్ • మంగళూరు • శివమొగ్గ • చెన్నై • రాజమండ్రి
లొకేషన్ కోసం స్కాన్ చెయ్యండి
ఇక్కడ కూడా లభ్యం ▶ bhimagold.com
BHIMA Helpline Toll Free 1800-121-9876 (10:00am to 7:00pm)



వెర్‌స్టాపెన్‌కు 'పోల్‌ పొజిషన్‌'... నేడు జపాన్‌ గ్రాండ్‌ప్రి రేసు

ఈ ఏడాది అద్భుతమైన ఫామ్‌లో ఉన్న రెడ్‌బుల్‌ జట్టు డ్రైవర్‌ మాక్స్‌ వెర్‌స్టాపెన్‌ ఈ సీజన్‌లో ఐదోసారి పోల్‌ పొజిషన్‌ సాధించాడు. సుజుకా నగరంలో శనివారం జరిగిన జపాన్‌ గ్రాండ్‌ప్రి క్వాలిఫయింగ్‌ సెషన్‌లో వెర్‌స్టాపెన్‌ అందరికంటే వేగంగా ల్యాప్‌ను ఒక నిమిషం 29.304 సెకన్లలో పూర్తి చేసి అగ్రస్థానంలో నిలిచాడు. దాంతో నేడు జరిగే ప్రధాన రేసును ఈ నెదర్లాండ్స్‌ డ్రైవర్‌ తొలి స్థానం నుంచి ప్రారంభిస్తాడు. లెక్‌లెర్క్‌ (ఫెరారీ), కార్లోస్‌ సెయింజ్‌ (ఫెరారీ) వరుసగా రెండు, మూడు స్థానాల నుంచి రేసును మొదలుపెడతారు. ఈ ఏడాది ఫార్ములావన్‌ సీజన్‌లో ఇప్పటివరకు 17 రేసులు జరగ్గా... 11 రేసుల్లో వెర్‌స్టాపెన్‌ గెలిచి 341 పాయింట్లతో టాప్‌ర్యాంక్‌లో కొనసాగుతున్నాడు. లెక్‌లెర్క్‌ 237 పాయింట్లతో రెండో స్థానంలో, పెరెజ్‌ 235 పాయింట్లతో మూడో స్థానంలో ఉన్నారు.

భారతి సిమెంట్
అత్యుత్తమ నాణ్యతకు హామీ.

పంకజ్‌ ఖాతాలో 25వ ప్రపంచ టైటిల్‌

బిలియర్డ్స్‌ 150 పాయింట్ల ఫార్మాట్‌లో విశ్వవిజేతగా భారత ప్లేయర్‌



కౌలాలంపూర్‌: క్యూ స్పోర్ట్స్‌ (బిలియర్డ్స్, స్నూకర్‌)లో భారత దిగ్గజ ప్లేయర్‌ పంకజ్‌ అద్వానీ విశ్వవేదికపై మరోసారి మెరిశాడు. మలేసియాలో జరిగిన ప్రపంచ బిలియర్డ్స్‌ చాంపియన్‌షిప్‌ 150 పాయింట్ల ఫార్మాట్‌లో ఈ బెంగళూరు ఆటగాడు చాంపియన్‌గా నిలిచాడు. బిలియర్డ్స్, స్నూకర్‌లలో వివిధ ఫార్మాట్‌లలో కలిపి పంకజ్‌కిది 25వ ప్రపంచ టైటిల్‌ కావడం విశేషం. భారత్‌కే చెందిన సౌరవ్‌ కొఠారితో శనివారం జరిగిన ఫైనల్లో 37 ఏళ్ల పంకజ్‌ అద్వానీ 4–0 (151–0, 150–31, 153–12, 150–29) ఫ్రేమ్‌ల తేడాతో విజయం సాధించాడు. ఆద్యంతం పూర్తి ఏకాగ్రతతో ఆడిన పంకజ్‌ ఏ దశలోనూ తన ప్రత్యర్థికి పుంజుకునే అవకాశం ఇవ్వలేదు. తొలి ఫ్రేమ్‌లో బ్రేక్‌ లేకుండా 149 పాయింట్లు స్కోరు చేసిన పంకజ్‌ ఆ తర్వాతి ఫ్రేమ్‌లలోనూ అదే జోరు కొనసాగించాడు. మ్యాచ్‌ మొత్తంలో కొఠారి కేవలం 72 పాయింట్లు స్కోరు చేయగా... పంకజ్‌ 604 పాయింట్లు సాధించడం అతని ఆధిపత్యాన్ని సూచిస్తోంది. ఈ గెలుపుతో పంకజ్‌ ఒకే ఏడాది జాతీయ, ఆసియా, ప్రపంచ బిలియర్డ్స్‌ టైటిల్స్‌ను ఐదోసారి సాధించడం విశేషం. ఓవరాల్‌గా 150 పాయింట్ల ఫార్మాట్‌లో పంకజ్‌దికి ఐదో ప్రపంచ టైటిల్‌. చివరిసారి ఈ టోర్నీ 2019లో జరిగింది. ఆ ఏడాది కూడా పంకజ్‌కే టైటిల్‌ దక్కింది. కరోనా కారణంగా గత రెండేళ్లు ఈ టోర్నీని నిర్వహించలేదు. 'వరుసగా ఐదేళ్లు ప్రపంచ టైటిల్‌ను నిలబెట్టుకోవడం కలలాంటిదే. ఈ ఏడాది ప్రతి టోర్నీలో నా ఆటతీరుపట్ల సంతృప్తి చెందాను. ప్రపంచస్థాయిలో భారత్‌కు మరో టైటిల్‌ అందించినందుకు ఆనందంగా ఉంది' అని పంకజ్‌ వ్యాఖ్యానించాడు.

8 పాయింట్ల ఫార్మాట్‌లో పంకజ్‌ సాధించిన ప్రపంచ బిలియర్డ్స్‌ టైటిల్స్‌ (2005, 2008, 2014, 2016, 2017, 2018, 2019, 2022).

8 లాంగ్‌ ఫార్మాట్‌లో పంకజ్‌ గెలిచిన ప్రపంచ బిలియర్డ్స్‌ టైటిల్స్‌ (2005, 2007, 2008, 2009, 2012, 2014, 2015, 2018).

8 స్నూకర్‌లో పంకజ్‌ సొంతం చేసుకున్న ప్రపంచ టైటిల్స్‌ (15 రెడ్స్‌: 2003, 2015, 2107 ; 6 రెడ్స్‌: 2014, 2015, 2021), వరల్డ్‌ టీమ్‌ కప్‌ (2018), వరల్డ్‌ టీమ్‌ చాంపియన్‌షిప్‌ (2019).

1 పంకజ్‌ నెగ్గిన ప్రపంచ బిలియర్డ్స్‌ టీమ్‌ టైటిల్స్‌ సంఖ్య (2014).

సిరీస్‌ కాపాడుకునేందుకు...

- నేడు రెండో వన్డే బరిలో భారత్‌
- దక్షిణాఫ్రికాతో కీలక పోరు
- మధ్యాహ్నం గం.1: 30 నుంచి స్టార్‌ స్పోర్ట్స్‌–1లో ప్రత్యక్ష ప్రసారం



రాంచీ: దక్షిణాఫ్రికాతో తొలి వన్డేలో ఎంతో చేరువగా వచ్చినా, త్రుటిలో గెలుపు అవకాశం చేజార్చుకున్న భారత జట్టు ఇప్పుడు దానిని సరిదిద్దుకోవాలని పట్టుదలతో ఉంది. మరో మ్యాచ్‌లో ఓడి సిరీస్‌ కోల్పోరాదని భావిస్తున్న టీమిండియా నేడు జరిగే రెండో వన్డేలో బరిలోకి దిగుతోంది. టాప్‌ ఆటగాళ్లు లేకుండా ఎక్కువ మంది ద్వితీయ శ్రేణి ఆటగాళ్లతోనే మైదానంలోకి అడుగు పెట్టిన భారత్‌కు సంబంధించి వన్డే సిరీస్‌కు పెద్దగా ప్రాధాన్యత లేకపోయినా... దక్షిణాఫ్రికాకు మాత్రం వచ్చే ఏడాది జరిగే వన్డే వరల్డ్‌కప్‌నకు అర్హత సాధించేందుకు ప్రతీ మ్యాచ్‌ గెలుపు ద్వారా లభించే 10 'సూపర్‌ లీగ్‌' పాయింట్లు ఎంతో అవసరం. ఈ నేపథ్యంలో మరో ఆసక్తికర పోరు ఖాయం. పేస్‌ బౌలర్‌ దీపక్‌ చహర్‌ వెన్ను నొప్పితో మిగిలిన రెండు మ్యాచ్‌లకు దూరం కాగా, అతని స్థానంలో స్పిన్‌ బౌలింగ్‌ ఆల్‌రౌండర్‌ వాషింగ్టన్‌ సుందర్‌ను సెలక్టర్లు ఎంపిక చేశారు. తొలి వన్డేలోనూ చహర్‌ బరిలోకి దిగలేదు.

షహబాజ్‌కు అవకాశం దక్కేనా!

40 ఓవర్లకు కుదించిన మొదటి వన్డేలో భారత్‌ కేవలం 9 పరుగులతో ఓడింది. ఇన్నింగ్స్‌ చివర్లో సామ్సన్‌కు మరికొన్ని బంతులు ఆడే అవకాశం వచ్చి ఉంటే ఫలితం భిన్నంగా ఉండేదేమో. కాబట్టి ఓవరాల్‌గా చూస్తే అదే జట్టును కొనసాగించే అవకాశం కనిపిస్తోంది. మన బ్యాటింగ్‌ బృందంలో సామ్సన్‌ తన సత్తా ఏమిటో చూపించగా, శ్రేయస్‌ అయ్యర్‌ కూడా వన్డేలకు తాను సరైనవాడినని నిరూపించుకున్నాడు. అయితే గత మ్యాచ్‌లో విఫలమైన టాప్‌–4 ఈసారి ఎలా ఆడతారన్నది చూడాలి. ఓపెనర్లు ధావన్, గిల్‌ ప్రభావం చూపించాల్సి ఉండగా... తొలి వన్డేలో మరీ పేలవంగా ఆడిన రుతురాజ్, ఇషాన్‌ కిషన్‌లు ఏమాత్రం రాణిస్తారనేది కీలకం. ఆల్‌రౌండర్‌ శార్దుల్‌ రెండు విధాలా ఆకట్టుకోవడం సానుకూలాంశం. కుల్దీప్‌ యాదవ్‌ కూడా మరోసారి తన భిన్నమైన బౌలింగ్‌తో ప్రత్యర్థిని నిలువరించగలడు. అయితే రెండో స్పిన్నర్‌గా రవి బిష్ణోయ్‌ స్థానంలో షహబాజ్‌ అహ్మద్‌కు చాన్స్‌ దక్కే అవకాశాలు కనిపిస్తున్నాయి. షహబాజ్‌ ఇప్పటివరకు భారత్‌ తరఫున అరంగేట్రం చేయలేదు. ఇద్దరు పేసర్లు అవేశ్, సిరాజ్‌ మరోసారి కొత్త బంతిని పంచుకోవడం ఖాయం. ఇటీవల వన్డేల్లో ఎంతో మెరుగుపడిన సిరాజ్, చివరి ఓవర్లలో మరింత కట్టుదిట్టంగా బౌలింగ్‌ చేయడం సానుకూలాంశం. చహర్‌ స్థానంలో ఎంపికైన సుందర్‌కు తుది జట్టులో అవకాశం దక్కకపోవచ్చు.

రెండు మార్పులతో...

వన్డే సూపర్‌ లీగ్‌ పాయింట్లలో దక్షిణాఫ్రికా ప్రస్తుతం 11వ స్థానంలో కొనసాగుతోంది. నేరుగా అర్హత సాధించేందుకు టాప్‌–8లో నిలవాల్సి ఉండగా ఆ జట్టుకు ప్రతీ వన్డే కీలకం కానుంది. రెండో వన్డేతో పాటు చివరి మ్యాచ్‌లో కూడా గెలిస్తేనే జట్టు పరిస్థితి మెరుగవుతుంది. అయితే లక్నో మ్యాచ్‌లోనూ అదృష్టవశాత్తూ గెలిచిన ఆ జట్టు మరో విజయాన్ని అందుకుంటుందా అనేది ఆసక్తికరం. పూర్తి స్థాయి జట్టే అందుబాటులో ఉన్నా, భారత్‌ను ఓడించేందుకు సఫారీ టీమ్‌ తీవ్రంగా శ్రమించింది. ఇలాంటి స్థితిలో జట్టులో అందరూ రాణించాల్సి ఉంది. కెప్టెన్‌ బవుమా జట్టుకు పెద్ద బలహీనతగా మారగా, ఆల్‌రౌండర్‌ మార్క్‌రమ్‌ గత కొంత కాలంగా వన్డేల్లో ఘోరంగా విఫలమవుతున్నాడు. మలాన్, వికెట్‌ కీపర్‌ క్వింటన్‌ డికాక్‌ రూపంలో చెప్పుకోదగ్గ ఓపెనర్లు ఉండటం కాస్త నయం. గత మ్యాచ్‌లోనూ వీరిద్దరు శుభారంభం అందించగా, ఆ తర్వాత టీమ్‌ తడబడింది. మిల్లర్, క్లాసెన్‌ ఆదుకోవడంతో పరిస్థితి మెరుగైంది. మరోసారి ఈ జోడీపై దక్షిణాఫ్రికా అమితంగా ఆధారపడుతోంది. ఆల్‌రౌండర్‌ ప్రిటోరియస్‌ గాయంతో దూరం కావడం జట్టు సమతుల్యతను దెబ్బ తీసింది. ఈ నేపథ్యంలో జట్టులో రెండు మార్పులు కనిపిస్తున్నాయి. వేన్‌ పార్నెల్, షమ్సీ స్థానాల్లో మరో ఇద్దరు పేస్‌ బౌలింగ్‌ ఆల్‌రౌండర్లు జాన్సెన్, ఫెలుక్‌వాయోలకు అవకాశం దక్కవచ్చు. రబడ, కేశవ్‌ మహరాజ్‌ ప్రభావం చూపిస్తుండగా... ఇన్‌గిడి మరింత మెరుగైన ప్రదర్శన ఇవ్వాల్సి ఉంది.

పిచ్, వాతావరణం

బ్యాటింగ్‌కు అనుకూలమైన పిచ్‌. ఇక్కడ జరిగిన ఐదు వన్డేల్లో నాలుగింటిలో భారీ స్కోర్లే నమోదయ్యాయి. బౌలర్లు ఎప్పుడూ ప్రభావం చూపలేకపోయారు. మ్యాచ్‌ రోజు కొన్ని చినుకులు పడే అవకాశం ఉన్నా... ఆటకు అంతరాయం కలగకపోవచ్చు.

షఫాలీ, స్మృతి గెలిపించారు

- బంగ్లాదేశ్‌పై 59 పరుగులతో భారత్‌ ఘన విజయం
- ఆసియా కప్‌ టి20 టోర్నీలో సెమీస్‌కు చేరువ



షఫాలీ వర్మ

సిల్హెట్‌: మహిళల ఆసియా కప్‌ టి20 టోర్నీలో భారత జట్టు మళ్లీ గెలుపు బాట పట్టింది. శుక్రవారం అనూహ్యంగా పాకిస్తాన్‌ చేతిలో ఓడిన అనంతరం వెంటనే కోలుకున్న టీమ్‌ మరో విజయంతో సెమీఫైనల్‌కు చేరువైంది. శనివారం జరిగిన పోరులో భారత్‌ 59 పరుగుల తేడాతో బంగ్లాదేశ్‌ జట్టును చిత్తు చేసింది. టాస్‌ గెలిచిన భారత్‌ ముందుగా 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 159 పరుగులు చేయగా, ఆ తర్వాత బంగ్లా 20 ఓవర్లలో 7 వికెట్లకు 100 పరుగులకే పరిమితమైంది.

గాయంతో హర్మన్‌ప్రీత్‌ తప్పుకోవడంతో స్మృతి మంధాన కెప్టెన్‌గా వ్యవహరించగా, చాలా కాలంగా ఫామ్‌లో లేక ఇబ్బంది పడుతున్న షఫాలీ వర్మ ఎట్టకేలకు సత్తా చాటి 'ప్లేయర్‌ ఆఫ్‌ ద మ్యాచ్‌'గా నిలడం విశేషం. షఫాలీ వర్మ (44 బంతుల్లో 55; 5 ఫోర్లు, 2 సిక్స్‌లు), స్మృతి (38 బంతుల్లో 47; 6 ఫోర్లు) కలిసి జట్టుకు శుభారంభం అందించారు. పవర్‌ప్లేలో 59 పరుగులు చేసిన జట్టు స్కోరు 10 ఓవర్లలో 91 పరుగులకు చేరింది. తొలి వికెట్‌కు 72 బంతుల్లోనే 96 పరుగులు జోడించిన అనంతరం సమన్వయలోపంతో స్మృతి రనౌట్‌ కావడంతో ఈ భాగస్వామ్యానికి తెర పడింది. అనంతరం 40 బంతుల్లో షఫాలీ అర్ధసెంచరీ పూర్తయింది. చివరిసారిగా 2021 మార్చిలో హాఫ్‌ సెంచరీ సాధించిన షఫాలీ మరో 19 మ్యాచ్‌ల తర్వాత అర్ధసెంచరీని అందుకుంది. 11 పరుగుల వ్యవధిలో బంగ్లా 3 వికెట్లు తీసినా... జెమీమా రోడ్రిగ్స్‌ (24 బంతుల్లో 35 నాటౌట్‌; 4 ఫోర్లు) ధాటిగా ఆడి భారత్‌కు మెరుగైన స్కోరు అందించింది. అనంతరం ఏ దశలోనూ బంగ్లాదేశ్‌ లక్ష్యాన్ని ఛేదించే దిశగా సాగినట్లు అనిపించలేదు. కెప్టెన్‌ నిగార్‌ సుల్తానా (36; 5 ఫోర్లు), ఫర్జానా హఖ్‌ (30; 3 ఫోర్లు) ఫర్వాలేదనిపించగా... షఫాలీ, దీప్తి చెరో 2 వికెట్లు పడగొట్టారు. భారత్‌ తమ చివరి లీగ్‌ మ్యాచ్‌లో సోమవారం థాయ్‌లాండ్‌తో తలపడుతుంది.

పాక్‌ రెండో విజయం



బాబర్‌ ఆజమ్‌

క్రైస్ట్‌చర్చ్‌: ముక్కోణపు టి20 క్రికెట్‌ టోర్నీలో పాకిస్తాన్‌ జట్టు రెండో విజయం సాధించింది. న్యూజిలాండ్‌తో శనివారం జరిగిన మ్యాచ్‌లో పాక్‌ ఆరు వికెట్ల తేడాతో గెలిచింది. 'ప్లేయర్‌ ఆఫ్‌ ద మ్యాచ్‌' బాబర్‌ ఆజమ్‌ (53 బంతుల్లో 79 నాటౌట్‌; 11 ఫోర్లు) పాక్‌ విజయంలో కీలకపాత్ర పోషించాడు. ముందుగా న్యూజిలాండ్‌ 20 ఓవర్లలో 8 వికెట్లకు 147 పరుగులు చేసింది. కాన్వే (36; 2 ఫోర్లు, 2 సిక్స్‌లు) , విలియమ్సన్‌ (31; 1 ఫోర్‌), చాప్‌మన్‌ (32; 3 ఫోర్లు, 2 సిక్స్‌లు) రాణించారు. పాక్‌ బౌలర్లలో హారిస్‌ రవూఫ్‌ (3/28), వసీమ్‌ (2/20), నవాజ్‌ (2/44) ఆకట్టుకున్నారు. అనంతరం పాక్‌ 18.2 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 149 పరుగులు చేసి గెలిచింది.

పట్నాను నిలువరించిన పుణేరి పల్టన్‌



బెంగళూరు: ప్రొ కబడ్డీ లీగ్‌లో శనివారం మూడు మ్యాచ్‌లు జరగ్గా... చివరి నిమిషం వరకు హోరాహోరీగా సాగిన రెండు మ్యాచ్‌లు 'డ్రా'గా ముగిశాయి. మాజీ చాంపియన్‌ పట్నా పైరేట్స్‌తో జరిగిన మ్యాచ్‌ను పుణేరి పల్టన్‌ 34–34తో 'డ్రా' చేసుకోగా... గుజరాత్‌ జెయింట్స్, తమిళ్‌ తలైవాస్‌ మ్యాచ్‌ కూడా 31–31తో సమంగా ముగిసింది. మూడో మ్యాచ్‌లో హరియాణా స్టీలర్స్‌ 41–33తో బెంగాల్‌ వారియర్స్‌ను ఓడించింది. పట్నాతో మ్యాచ్‌లో పుణేరి ఆటగాళ్లు అస్లాం ఇనామ్‌దార్‌ 7, మోహిత్‌ గోయత్‌ 8, ఆకాశ్‌ 6 పాయింట్లు స్కోరు చేశారు. పట్నా జట్టులో రోహిత్‌ గులియా (6), సచిన్‌ (8) రాణించారు. తలైవాస్‌తో మ్యాచ్‌లో గుజరాత్‌ రెయిడర్‌ రాకేశ్‌ 13 పాయింట్లతో అదరగొట్టాడు. బెంగాల్‌తో మ్యాచ్‌లో హరియాణా రెయిడర్‌ మంజీత్‌ ఏకంగా 19 పాయింట్లు సాధించాడు. నేడు జరిగే మ్యాచ్‌ల్లో జైపూర్‌ పింక్‌ పాంథర్స్‌తో పట్నా పైరేట్స్‌; బెంగాల్‌ వారియర్స్‌తో తెలుగు టైటాన్స్‌; పుణేరి పల్టన్‌తో బెంగళూరు బుల్స్‌ తలపడతాయి.

సినిమా



నాగార్జున
అఖిల్‌

కథ రెడీ

తండ్రీకొడుకు నాగార్జున, అఖిల్‌ కాంబినేషన్‌లో ఓ మల్టీస్టారర్‌ ఫిల్మ్‌ రూపుదిద్దుకోనున్న సంగతి తెలిసిందే. ఈ సినిమాకు మోహన్‌ రాజా దర్శకత్వం వహించనున్నారని తెలుస్తోంది. ఆల్రెడీ ఈ సినిమాకు సంబంధించిన స్క్రిప్ట్‌ వర్క్‌ పూర్తి చేశారట మోహన్‌ రాజా. ప్రస్తుతం ఫైనల్‌ టచ్‌ ఇచ్చే పనిలో ఉన్నారట. కాగా ఈ మధ్య వరుసగా యాక్షన్‌ సినిమాలతో బిజీగా గడిపారు నాగార్జున. ఓ చిన్న బ్రేక్‌ తర్వాత ఈ సినిమాను ఆరంభించాలనే ఆలోచనలో ఉన్నారట నాగార్జున. ఈలోపు అఖిల్‌ కూడా తన తాజా చిత్రం 'ఏజెంట్‌'ను దాదాపు పూర్తి చేసేస్తారట. ఆ తర్వాత తండ్రితో కలిసి చేయనున్న సినిమా సెట్స్‌లో అడుగుపెడతారని టాక్‌. ఇదిలా ఉంటే.. ఇది నాగార్జున కెరీర్‌లో వందో చిత్రం అనే టాక్‌ కూడా వినిపిస్తోంది. అయితే ఈ విషయంపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

జీవితకాల ప్రయాణం ఆరంభం



రవి ప్రఖ్య, నీలిమ గుణ

ప్రముఖ దర్శకుడు గుణశేఖర్‌ పెద్ద కుమార్తె, నిర్మాత నీలిమ గుణ త్వరలో కోడలిగా కొత్తింట్లో అడుగు పెట్టనున్నారు. రవి ప్రఖ్యాతో నీలిమ ఏడడుగులు వేయనున్నారు. కుటుంబసభ్యులు, సినీ ప్రముఖుల సమక్షంలో శనివారం రవి–నీలిమల నిశ్చితార్థం జరిగింది. "నా జీవితకాల ప్రయాణం ఆరంభమైంది" అనే క్యాప్షన్‌తో నిశ్చితార్థం ఫొటోను షేర్‌ చేశారు నీలిమ. "ఈ రోజు మాకు ఎంతో ప్రత్యేకమైనది. నా కుమార్తె నీలిమ లగ్న పత్రిక వేడుక జరిగిందని తెలియజేస్తున్నందుకు చాలా సంతోషంగా ఉంది. కాబోయే ఈ దంపతులపై ఆ దేవుడి ఆశీస్సులు ఉండాలి" అని ట్వీట్‌ చేశారు గుణశేఖర్‌. మరోవైపు నీలిమ గుణ నిర్మించిన 'శాకుంతలం' చిత్రం రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఈ చిత్రంలో సమంత, దేవ్‌ మోహన్‌ ప్రధాన పాత్రలు పోషించారు. 'దిల్‌' రాజు సమర్పణలో రానున్న ఈ సినిమా ప్రస్తుతం పోస్ట్‌ ప్రొడక్షన్‌ వర్క్స్‌ జరుగుతోంది.

ఈ నెలలోనే నిన్నే పెళ్లాడతా



విశ్వక్‌ సేన్, అమన్, సిద్ధు జొన్నలగడ్డ

అమన్‌ (హీరోయిన్‌ రకుల్‌ ప్రీత్‌ తమ్ముడు), సిద్ధికా శర్మ జంటగా వైకుంఠ బోను దర్శకత్వంలో వెలుగోడు శ్రీధర్‌ బాబు, బొల్లినేని రాజశేఖర్‌ నిర్మించిన చిత్రం 'నిన్నే పెళ్లాడతా'. ఈ సినిమా ఈ నెల 14న రిలీజ్‌ కానుంది. ఈ చిత్రం ప్రీ రిలీజ్‌ ఈవెంట్‌కు విశ్వక్‌ సేన్, సిద్ధు జొన్నల గడ్డ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సాయికుమార్‌ మాట్లాడుతూ– ''వైకుంఠ ఈ సినిమాను చాలా బాగా తీశాడు. ఇందులో నాకు మంచి డైలాగ్స్‌ ఉన్నాయి.'' అన్నారు. ''ఈ సినిమాలో నటించిన ప్రతి ఒక్కరికీ మంచి గుర్తింపు రావాలి'' అన్నారు విశ్వక్‌ సేన్. ''అమన్‌ నాకు మంచి మిత్రుడు. మంచి కథను సెలక్ట్‌ చేసుకున్న ఈ నిర్మాతలకు ఈ సినిమా గొప్ప విజయం సాధించిపెట్టాలి'' అన్నారు సిద్ధు జొన్నలగడ్డ. ''మంచి సినిమాకు నన్ను హీరోగా ఎంపిక చేసిన దర్శక–నిర్మాతలకు థ్యాంక్స్‌'' అన్నారు అమన్. ''సినిమా డైలాగ్స్, మేకింగ్‌ బాగుంటాయి'' అన్నారు వైకుంఠ. ''దర్శకుడు మాకు చెప్పిన కథను చెప్పినట్టుగా చక్కగా తెరకెక్కించాడు'' అన్నారు బొల్లినేని రాజశేఖర్‌ చౌదరి, వెలుగోడు శ్రీధర్‌ బాబు. కో ప్రొడ్యూసర్‌ సాయి కిరణ్‌ కోనేరి, నటుడు గగన్‌ విహారి, మ్యూజిక్‌ డైరెక్టర్‌ నవనీత్‌ పాల్గొన్నారు.

పవర్‌ఫుల్‌ సూర్య



ఇంద్రసేన

ఇంద్రసేన హీరోగా నటించిన తాజా చిత్రం 'శాసన సభ'. తెలుగు, హిందీ, తమిళ, మలయాళ, కన్నడ భాషల్లో వేణు మడికంటి దర్శకత్వంలో తులసీరామ్‌ సాప్పని, షణ్ముగం సాప్పని ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇటీవల ఇంద్రసేన ఫస్ట్‌ లుక్‌ని విడుదల చేశారు. ''యూనివర్శల్‌ కథాంశంతో రూపొందుతున్న పాన్‌ ఇండియా పొలిటికల్‌ థ్రిల్లర్‌ ఇది. ఇందులో సూర్య అనే పాత్ర చేశారు ఇంద్రసేన. ఇటీవల విడుదల చేసిన ఆయన పవర్‌ఫుల్‌ లుక్‌కి మంచి స్పందన లభిస్తోంది. కేజీఎఫ్, కేజీఎఫ్‌–2 చిత్రాల సంగీత దర్శకుడు రవి బస్రూర్‌ మా చిత్రానికి స్వరాలందించారు. ప్రస్తుతం నిర్మాణానంతర కార్యక్రమాలు జరుగుతున్నాయి'' అని చిత్ర యూనిట్‌ పేర్కొంది.



ఇక ఎక్కువ సినిమాలు చేస్తా

విశ్వంత్‌ దుడ్డుంపూడి, మాళవికా సతీషన్‌ హీరో హీరోయిన్లుగా సంతోష్‌ కంభంపాటి దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'బాయ్‌ఫ్రెండ్‌ ఫర్‌ హైర్‌'. వేణు మాధవ్‌ పెద్ది, కె నిరంజన్‌ రెడ్డి నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 14న విడుదల కానుంది. ఈ సందర్భంగా జరిగిన విలేకర్ల సమావేశంలో మాళవికా సతీషన్‌ మాట్లాడుతూ – ''ఈ చిత్రంలో నా పాత్ర పేరు దివ్య. ఎమోషన్, కామెడీ.. ఇలా అన్ని కోణాలను ఈ క్యారెక్టర్‌లో చూపించే అవకాశం లభించింది. నా రియల్‌ లైఫ్‌కు చాలా దగ్గరగా ఉండే పాత్ర ఇది. జనరల్‌గా అమ్మాయిల వెంట అబ్బాయిలు పడుతుంటారు. కానీ కథలోని క్యారెక్టర్‌ రీత్యా ఈ సినిమాలో హీరో వెంట నేను పడుతుంటాను. టైటిల్‌ బోల్డ్‌గా అనిపిస్తున్నప్పటికీ కథలో మంచి ఎమోషనల్‌ జర్నీ ఉంది. డిఫరెంట్‌ కాన్సెప్ట్‌ కూడా. దీంతో ఈ సినిమా ప్రేక్షకులకు నచ్చుతుందనే నమ్మకం ఉంది. నిర్మాతలు వేణు, నిరంజన్‌ రెడ్డి గార్లు ఈ సినిమాకు బ్యాక్‌ బోన్స్‌. నిర్మాణంపరంగా ఎక్కడ వారు రాజీ పడలేదు'' అని అన్నారు. ఇంకా మాట్లాడుతూ– ''తెలుగు పరిశ్రమ ఎవరినైనా స్వాగతిస్తుంది. అదే ఈ ఇండస్ట్రీ గొప్పదనం. చదువుకుంటున్న కారణంగా సినిమాలు చేసే విషయంలో మొన్నటివరకూ కాస్త స్లోగా ఉన్నాను. ఇప్పుడు చదువు పూర్తయింది. సో.. ఇకపై ఎక్కువ సినిమాలు చేస్తాను. యాక్టర్స్‌లో అడివి శేష్, నాగశౌర్య, అఖిల్‌గార్లంటే ఇష్టం. అలాగే నాకు డిఫెన్స్‌ ఆఫీసర్‌గా, ఓ స్పోర్ట్స్‌ డ్రామా, ఓ బయోపిక్, రాజమౌళిగారి డైరెక్షన్‌లో ఓ సినిమా చేయాలని ఉంది'' అన్నారు మాళవికా సతీషన్‌ అన్నారు.

'గాడ్‌ఫాదర్‌' ఆ రేంజ్‌ బ్లాక్‌బస్టర్‌

– చిరంజీవి



ఎస్‌.వి. ప్రసాద్, సత్యదేవ్, చిరంజీవి, మోహన్‌రాజా

"ఎన్ని సినిమాలు చేసినా ఎంత అనుభవం ఉన్నా ప్రతి సినిమా ఓ ప్రత్యేకమైన అనుభూతే. ఓ సినిమాకు ఎంత డబ్బులు వచ్చాయన్నది కాదు.. ఎంతమంది చూసి వావ్‌ అన్నారన్నది కూడా అంతే ముఖ్యం. చాలాకాలం తర్వాత ఓ 'ఇంద్ర', ఓ 'ఠాగూర్‌' రేంజ్‌ బ్లాక్‌బస్టర్‌ 'గాడ్‌ ఫాదర్‌'" అని చిరంజీవి అన్నారు. చిరంజీవి హీరోగా నటించిన తాజా చిత్రం 'గాడ్‌ ఫాదర్‌'. ఈ చిత్రంలో నయనతార, సల్మాన్‌ఖాన్, సత్యదేవ్‌ కీలక పాత్రలు పోషించారు. కొణిదెల సురేఖ సమర్పణలో ఆర్బీ చౌదరి, ఎన్వీ ప్రసాద్‌ నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 5న రిలీజ్‌ అయింది. ఈ సందర్భంగా శనివారం జరిగిన 'గాడ్‌ ఫాదర్‌' బ్లాక్‌బస్టర్‌ సక్సెస్‌ సెలబ్రేషన్స్‌లో చిరంజీవి మాట్లాడుతూ– ''గాడ్‌ ఫాదర్‌' సినిమాకు కొంత మంది దర్శకుల పేర్లు అనుకున్నాం. ఫైనల్‌గా దర్శకుడు మోహన్‌ రాజా రావడం నాకు ఈ సినిమాపై మరింత హోప్‌ వచ్చింది. ఆ తర్వాత సత్యానంద్‌గారిని ఇన్‌వాల్వ్‌ చేశాను. నా ఇన్‌పుట్స్‌ కూడా ఉన్నాయి. ముందుగా ఓ క్లైమాక్స్‌ షూట్‌ చేశాం. ఆ తర్వాత మళ్లీ క్లైమాక్స్‌ను రీ షూట్‌ చేశాం. సినిమాను నేను ఓ క్రిటిక్‌గా చూసినప్పుడు తప్పులు తెలుస్తాయని నా గట్‌ ఫీలింగ్‌. 'గాడ్‌ ఫాదర్‌' చిత్రంలో చిరంజీవి కళ్లతో యాక్ట్‌ చేశారు అని అంటుంటే ఆ క్రెడిట్‌ టీమ్‌ అందరిదీ'' అన్నారు.


దర్శకుడు బాబీ మాట్లాడుతూ – ''రెండు రోజుల క్రితమే నిశ్శబ్ద విస్ఫోటనంకి మీనింగ్‌ తెలిసింది నాకు. ఎవడు పడితే వాడు మాటి మాటికి, సరిసాటి రానోళ్లందరూ మాట్లాడుతుంటే ఒక చిరునవ్వుతో ఆయన (చిరంజీవి) ఆ క్షణం ఆ పని అలా జరిగేలా ముందుకు వెళ్తున్నారు చూడండి.. అది నిశ్శబ్ద విస్ఫోటనం అంటే. 153 సినిమాలకు ఆయన చిరునవ్వే నిదర్శనం'' అన్నారు ఛాయాగ్రాహకుడు ఛోటా కె. నాయుడు మాట్లాడుతూ – ''ఇండియన్‌ స్క్రీన్‌పై చిరంజీవి గారితో పోలిక పెట్టడానికి ఎవరూ సరిపోరు. ఆల్‌ స్టార్స్‌ చిరంజీవిగారే. రీసెంట్‌గా అభిమానంతో ఫొటోలు తీసుకుంటుంటే... ఆయన ఎవరో.. మాట్లాడేవాడు మహాపండితుడు. ఆయన అలా మాట్లాడవచ్చా అండీ. అది తప్పు కదా. అలాంటి వాడిని కూడా ఆయన (చిరంజీవి) ఇంటికి ఆహ్వానిస్తుంటే అది కదా సంస్కారం. ఇది కదా మేం నేర్చుకుంటున్నాము'' అన్నారు.

దర్శకుడు మోహన్‌ రాజా మాట్లాడుతూ– ''ప్రాజెక్ట్‌లో చిరంజీవిగారు ఇన్‌వాల్వ్‌ అవుతున్నారు అని ఎవరైనా అంటే కొడతాను. ఆయన అనుభవాన్ని ఉపయోగించుకోలేకపోతే మేం ఫూల్స్‌. ప్రతి సీన్‌లోనూ ఆయన ఇన్‌పుట్‌ ఉంది. అందుకే ఈ సినిమా బ్లాక్‌ బస్టర్‌ అయ్యింది'' అన్నారు.

నిర్మాత ఎన్వీ ప్రసాద్‌ మాట్లాడుతూ– ''మీకు ఎవ్వరికీ తెలియని విషయం ఆయన్ను (చిరంజీవి) అడగకుండా కూడా నేను చెబుతున్నాను. 'అమ్ముడుపోయారు.. అమ్ముడుపోయారు అంటున్నారు. మద్రాస్‌లో ప్రసాద్‌ ల్యాబ్‌ పక్కన ఉండే కృష్ణా గార్డెన్‌ అమ్మి ప్రజారాజ్యం పార్టీ క్లోజింగ్‌ రోజున ఆయన అప్పులు అన్నీ తీర్చారు. అంత పెద్ద ప్రాపర్టీని అమ్మిన వ్యక్తి ఆయన. ఈ రోజుకీ ఉదయం ఐదు గంటలకు నిద్రలేచి పని చేసే వ్యక్తి గురించి ఎవరు పడితే వారు మాట్లాడుతుంటారు. ఏదంటే అది రాస్తుంటారు. ఆయన స్పెషల్‌ పర్సన్‌ కాబట్టి ఏదంటే అది రాయొచ్చు. అదో హక్కు అయిపోయింది. ప్రజారాజ్యంలో నుంచి పుట్టిన బాధ, ఆవేశమే ఈ రోజు జనసేన. ఆ రోజు చిరంజీవిగారి గురించి ఏం మాట్లాడారో దానికి సమాధానమే జనసేన. సార్‌.. మీరు సహనంగా, వినయంగా.. దండాలు పెడుతూనే ఉండండి. మేం కాదనం. దయచేసి కొన్ని విషయాల్లో మనం కొంతమందిని వదులుకోవాల్సి ఉంది. సోషల్‌ మీడియాలో కానీ, మీడియా వ్యక్తులు కానీ ఒక వ్యక్తి గురించి మాట్లాడుకునేప్పుడు ఒకసారి ఆలోచించండి'' అన్నారు.

రచయిత అనంత శ్రీరామ్‌ మాట్లాడుతూ – ''ఈ సందర్భంగా రామాయణంలోని ఓ సంఘటన నాకు గుర్తుకు వస్తోంది. చూడామణి, నగలు.. వీటి వల్ల ఆనవాలు చూపించవచ్చు కానీ.. నిజంగా నేను సీతనే చూశాను అని రాముడికి చెప్పి నమ్మించాలంటే మీ ఇద్దరికే తెలిసిన మీ మధ్య జరిగిన ఓ సన్నివేశాన్ని నాకు చెబితే ఆ సన్నివేశాన్ని నేను రాముడికి చెబుతా'' అని సీతతో హనుమంతుడు అంటాడు. అప్పుడు సీత.. ''ఓ రోజు నేను రాముడి ఒడిలో నిద్రిస్తున్నప్పుడు ఓ కాకి వచ్చి నా గుండెలమీద పొడుస్తుంటే రాముడి నిద్ర చెడకూడదని నేను అలాగే భరిస్తూ ఉన్నాను. కానీ నా రక్తపు చుక్క తగిలి రాముడు నిద్రలేచి చూస్తుండే సరికి కాకి మళ్లీ పొడవటానికి వస్తుంది. అంత శాంతమూర్తి కూడా కోపంతో ఓ గరికను లాగి ఆ కాకిమీదకు బ్రహ్మాస్త్రంగా వేశాడు'' అంటూ ఓ సన్నివేశం హనుమంతుడికి చెబుతుంది. ఇక్కడ నేను చెప్పేది ఏమిటంటే... నేను బ్రహ్మాస్త్రం అయ్యాను అని చెప్పి గరిక గర్వపడే కంటే..ఓ వ్యక్తి మంత్రించడం వల్ల నేను బ్రహ్మాస్త్రం అయ్యాను అని గరిక వినయంగా ఒప్పుకుంటే... ఆ గరిక విలువ, రాముడి విలువ పెరుగుతుంది. రాముడి విలువ పెరగదు... తగ్గదు.. ఆ రాముడి విలువ ఎప్పుడూ అలానే ఉంటుంది'' అన్నారు.

ఎడిటర్‌ మోహన్, ఎగ్జిక్యూటివ్‌ ప్రొడ్యూసర్‌ వాకాడ అప్పారావు, నటీనటులు కస్తూరి, మురళీ మోహన్, సునీల్, మురళీ శర్మ, డైలాగ్‌ రైటర్‌ లక్ష్మీ భూపాల్‌ తదితరులు పాల్గొన్నారు.



సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 16+32 పేజీల ఆదివారం అనుబంధం | వెల: ₹ 7.00 | సంపుటి: 15 | సంచిక: 198

SUNDAY Special | ఆదివారం 9-10-2022

SIMULTANEOUSLY PRINTED AT VIJAYAWADA | DELHI | BANGALORE | CHENNAI | HYDERABAD | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL



శివసేన పేరు, గుర్తు వాడొద్దు

అంధేరి ఈస్ట్ అసెంబ్లీ స్థానానికి జరగబోయే ఉప ఎన్నికలో శివసేన పేరు, గుర్తు వాడవద్దని ఏక్‌నాథ్ షిండే, ఉద్ధవ్ ఠాక్రే వర్గాలను ఎన్నికల సంఘం ఆదేశించింది.

- వివరాలు 6లో



రూ.852 కోట్ల విలువైన డ్రగ్స్ స్వాధీనం

మహారాష్ట్రలోని సహావా షెవా నౌకాశ్రయంలో, పాకిస్తాన్ నుంచి వస్తూ గుజరాత్ తీరానికి దూరంగా ఉన్న ఓ పడవలో రూ.852 కోట్ల విలువైన డ్రగ్స్‌ను గస్తీ దళం స్వాధీనం చేసుకుంది.

- వివరాలు 6లో



ప్రేమోన్మాది ఘాతుకం

ప్రేమోన్మాది చేతిలో ఓ యువతి దారుణ హత్యకు గురైంది. తన ప్రేమను నిరాకరించిందని కిరాతకంగా హత్య చేశాడు. కాకినాడ జిల్లాలో ఈ ఘటన జరిగింది.

వివరాలు 3లో



రష్యాకు మరో ఎదురుదెబ్బ

రష్యా ప్రధాన భూ భాగంతో క్రిమియా ద్వీపకల్పాన్ని కలిపే వంతెన భారీ పేలుడుతో దెబ్బతింది. యుద్ధ సామగ్రి సరఫరాకు ఈ వంతెన కీలకం.

వివరాలు 6లో

వికేంద్రీకరణే విశాఖ వాణి

మద్దతుగా 15న భారీ ర్యాలీకి సన్నాహాలు

- దిక్కులు పిక్కటిల్లేలా గర్జిస్తూ మన ఆకాంక్షను చాటాలని నేతల పిలుపు
- నాన్ పొలిటికల్ జేఏసీ సమావేశంలో ఏకగ్రీవ తీర్మానం
- సీఎం జగన్ తీసుకున్న మూడు రాజధానుల నిర్ణయానికి సంఘీభావం
- రాజీనామాలకు సిద్ధమన్న ఎమ్మెల్యేలు ధర్మశ్రీ, అవంతి
- ఇకపై నియోజకవర్గాలు, మండలాల వారీగా సమావేశాలు
- పాలనా రాజధానిగా విశాఖ ఆవశ్యకతపై కార్యక్రమాలు



వికేంద్రీకరణకు మద్దతుగా చేతులెత్తి సంఘీభావం తెలుపుతున్న నేతలు

సాక్షి, విశాఖపట్నం: వికేంద్రీకరణకు మద్దతుగా, కేంద్రీకరణకు వ్యతిరేకంగా విశాఖ ప్రజలు దిక్కులు పిక్కటిల్లేలా గర్జించడానికి రంగం సిద్ధమైంది. ఇందులో భాగంగా విశాఖపట్నంలో ఈ నెల 15న భారీ ర్యాలీ నిర్వహించాలని నాన్ పొలిటికల్ జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) నిర్ణయించింది. అన్ని వర్గాల వారు పాల్గొనే ఈ ర్యాలీని నగరంలోని డాబా గార్డెన్స్ అంబేడ్కర్ జంక్షన్ నుంచి చేపట్టనున్నారు. వికేంద్రీకరణకు మద్దతుగా నాన్ పొలిటికల్ జేఏసీ ఏర్పడ్డాక..

మిగతా 2వ పేజీలో ▶

వికేంద్రీకరణే ప్రజాభీష్టం

- తణుకు రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు
- సీఎం అంగీకరిస్తే మంత్రి పదవికి రాజీనామా చేస్తా: మంత్రి కారుమూరి

నరసన్నపేటలో రిలే దీక్షలు ప్రారంభం

2లో

'ఆక్వా'లో ఏమిటీ దందా?

- ఫీడ్ ధర పెంపు, ఆక్వా ధరల పతనంపై సీఎం జగన్ ఆగ్రహం
- ముగ్గురు మంత్రులు, సీనియర్ అధికారులతో కమిటీ ఏర్పాటు

■ ఆక్వా రైతుల ఫిర్యాదులపై సీఎం వైఎస్ జగన్ సీరియస్‌గా స్పందించారు. ఆక్వా ధరల పతనం, ఆక్వా ఫీడ్ ధర పెంపుపై రైతులు, రైతు సంఘాల నేతలు సీఎంకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదులను తీవ్రంగా పరిగణించిన సీఎం.. ముగ్గురు మంత్రులు, సీనియర్ అధికారులతో సాధికారత కమిటీ ఏర్పాటు చేశారు.

- వివరాలు 3లో ▸





గ్రామాల్లో అభివృద్ధి కనిపించటం లేదా?

- బాగుపడ్డ స్కూళ్లు, ఇంగ్లిష్ మీడియం, డిజిటల్ క్లాస్‌లు గతంలో ఉన్నాయా?
- పంచాయతీకి రూ.20 లక్షల చొప్పున బడ్జెట్ నుంచి 3వేల కోట్లు ఇస్తున్నాం
- పంచాయతీల విద్యుత్ బకాయిలు చెల్లించటం కూడా నేరమేనా?
- టీడీపీపై మంత్రి ముత్యాలనాయుడు మండిపాటు



3లో


ఆ అగ్రిమెంట్‌లో తప్పేముంది?

- పెద్దపెద్ద ప్రాజెక్టుల్లో ఈ తరహా నిష్పత్తి సర్వసాధారణం
- 65 మంది భూ యజమానులం ఇష్టపూర్వకంగానే ఒప్పందం చేసుకున్నాం..
- దీనిలో ఎలాంటి రాజకీయాలూ వద్దు... దుష్ప్రచారాన్ని తక్షణం ఆపండి.. దసపల్లా భూములపై వాటి యజమానులు, డెవలపర్ సంస్థ స్పష్టీకరణ



4లో







క్లుప్తంగా

బైక్ ర్యాలీలో ఎమ్మెల్యే కాలికి గాయం



నర్సీపట్నం/గొలుగొండ: బైక్ ర్యాలీలో నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ ప్రమాదానికి గురయ్యారు. మూడు రాజధానులకు మద్దతుగా అనకాపల్లి జిల్లా నర్సీపట్నం నియోజకవర్గం గొలుగొండ మండలంలో శనివారం ఎమ్మెల్యే ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ పప్పుశెట్టిపాలెం దగ్గరకు వచ్చేసరికి వెనుక వస్తున్న బైక్ ఎమ్మెల్యే బైక్‌ను ఢీకొట్టడంతో ఆయన కింద పడిపోయారు. కాలికి దెబ్బ తగలడంతో వెంటనే నాయకులు, కార్యకర్తలు నర్సీపట్నంలోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. ఎడమ కాలుకు గాయం కావడంతో డాక్టర్ కట్టు కట్టారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే సతీమణి కళావతి, పిల్లలు, కుటుంబ సభ్యులు ఆస్పత్రికి చేరుకున్నారు. మెరుగైన వైద్యం కోసం ఎమ్మెల్యేను విశాఖ తీసుకెళ్లారు.

ఎమ్మెల్యేల రాజీనామా నిర్ణయం హర్షణీయం

741వ రోజు రిలే నిరాహార దీక్షలో బహుజన నాయకులు

తాడికొండ: వికేంద్రీకరణకు మద్దతుగా ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ రాజీనామా చేయడం, మంత్రి ధర్మాన ప్రసాదరావు రాజీనామా చేసేందుకు సిద్ధపడడం హర్షణీయమని బహుజన పరిరక్షణ సమితి నాయకులు అన్నారు. గుంటూరు జిల్లా తుళ్లూరు మండలం తాళ్లాయపాలెం సీడ్ యాక్సెస్ రోడ్డు జంక్షన్‌లో మూడు రాజధానులకు మద్దతుగా బహుజన పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహారదీక్షలు శనివారం నాటికి 741వ రోజుకు చేరుకున్నాయి. పలువురు మాట్లాడుతూ.. చంద్రబాబు అండ్ కో కులపిచ్చి పరాకాష్టకు చేరిందన్నారు. సీఎం వైఎస్ జగన్ మూడు ప్రాంతాల సమానాభివృద్ధి కోసం తీసుకున్న నిర్ణయం దేశానికే రోల్ మోడల్ కానుందన్నారు. రెండుకళ్ల సిద్ధాంతంతో ముందుకెళుతున్న చంద్రబాబును ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. అధికారాన్ని అడ్డుపెట్టుకొని రూ.కోట్లు దోపిడీ చేసిన బాబును జైల్లో పెట్టాలన్నారు.

వికేంద్రీకరణకు మద్దతుగా నరసన్నపేటలో రిలే దీక్షలు

ఏ త్యాగాలకైనా సిద్ధం: కృష్ణదాస్




వికేంద్రీకరణకు మద్దతుగా ప్లకార్డులు ప్రదర్శిస్తున్న కృష్ణదాస్ తదితరులు

నరసన్నపేట: పాలన వికేంద్రీకరణే తమ నినాదమని, విశాఖను పాలనా రాజధాని చేసేంత వరకూ ఏ త్యాగాలకైనా సిద్ధమని వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ చెప్పారు. వికేంద్రీకరణకు మద్దతుగా శ్రీకాకుళం జిల్లా నరసన్నపేటలో శనివారం ఏర్పాటు చేసిన రిలే దీక్షలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కృష్ణదాస్ మాట్లాడుతూ ఒక్కచోటే అభివృద్ధిని కేంద్రీకరిస్తే రాష్ట్రంలో మిగిలిన ప్రాంతాలు నష్టపోతాయని అన్నారు. మూడు రాజధానులతో ఆ సమస్య ఉండదన్నారు. అమరావతి రైతుల ముసుగులో పెయిడ్ ఆర్టిస్టులు చేస్తున్న పాదయాత్ర మోసపూరితమైనదని, వారిని ఉత్తరాంధ్రలోకి అడుగు పెట్టనీయబోమని స్పష్టం చేశారు. కృష్ణదాస్‌తో పాటు డీసీసీబీ చైర్మన్ కరిమి రాజేశ్వరరావు తదితరులు మొదటి రోజు దీక్షలో పాల్గొన్నారు.

మూడు రాజధానులు కోరుతూ ఉపమాక ఆలయంలో మోకాళ్ల ప్రదక్షిణ

నక్కపల్లి: మూడు రాజధానులు కోరుతూ అనకాపల్లి జిల్లా పాయకరావుపేట నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు ఉపమాక వేంకటేశ్వరస్వామి ఆలయంలో పూజలు చేశారు. 101 కొబ్బరి కాయలు కొట్టి, మోకాళ్లతో ప్రదక్షిణ చేశారు. కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, జెడ్పీటీసీ సభ్యురాలు గోసల కాసులమ్మ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



వికేంద్రీకరణే ప్రజాభీష్టం

- తణుకు రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తల స్పష్టీకరణ
- సీఎం జగన్ నిర్ణయానికి ప్రజా మద్దతు ఉంది
- రాజధానికి భూములివ్వడానికి అమరావతి రైతులు నిరాకరించారు
- భూములివ్వబోమంటూ ఉద్యమాలు చేశారని వక్తల వెల్లడి
- ఆనాటి రైతుల ఉద్యమాల వీడియోలు ప్రదర్శన
- సీఎం అంగీకరిస్తే మంత్రి పదవికి రాజీనామా చేస్తా : మంత్రి కారుమూరి



తణుకులో నిర్వహించిన రౌండ్‌టేబుల్ సమావేశంలో మంత్రి కారుమూరి, వంక రవీంద్రనాథ్, తదితరులు

తణుకు అర్బన్: రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి కోరుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి తెస్తున్న పాలన వికేంద్రీకరణకు అన్ని ప్రాంతాల ప్రజలు మద్దతు తెలుపుతున్నారని, వారి అభీష్టం కూడా మూడు రాజధానులేనని పలువురు మేధావులు చెప్పారు. మద్రాసు, హైదరాబాద్ మాదిరిగా పాలన, అభివృద్ధి కేంద్రీకృతం కాకుండా సీఎం జగన్ వికేంద్రీకరణ నిర్ణయం తీసుకోవడం ముదావహమని అన్నారు. పాలన వికేంద్రీకరణకు మద్దతుగా శనివారం పశ్చిమగోదావరి జిల్లా తణుకులో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. పలువురు రాజకీయ నాయకులు, మేధావులు, న్యాయవాదులు, ఉపాధ్యాయులు తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఆనాడు రాజధాని కోసం చంద్రబాబుకు భూములివ్వడానికి అమరావతి రైతులు వ్యతిరేకత తెలిపారని, భూములివ్వబోమంటూ ఉద్యమాలు కూడా చేశారని సమావేశంలో వక్తలు వివరించారు. ఆనాటి ఉద్యమాల వీడియోలను ప్రదర్శించారు. ఈ సమావేశంలో రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు, ఎంఎస్‌ఎంఈ కార్పొరేషన్ చైర్మన్ వంక రవీంద్రనాథ్, రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ గుబ్బల తమ్మయ్య, రాష్ట్ర సంచార జాతుల కార్పొరేషన్ చైర్మన్ పెండ్ర వీరన్న, ఇండియన్ మెడికల్ అసోసియేషన్‌కు చెందిన డాక్టర్ బి.రమేష్‌కుమార్, డాక్టర్ కుదారి ఆనంద్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వెలగల సాయిబాబారెడ్డి, డాక్టర్ దాట్ల సుందరరామరాజు, డాక్టర్ బి.దుర్గామహేశ్వరరావు, డాక్టర్ బంగారు రవిరాజు, డాక్టర్ జి.సుబ్బారావు, డాక్టర్ గుడ్ల సతీష్, ఏఎంసీ మాజీ చైర్మన్ చిట్టూరి శ్రీవెంకట సుబ్బారావు, పట్టణ అధ్యక్షుడు మంగెన సూర్య తదితరులు పాల్గొన్నారు. చంద్రబాబు హయాంలో అమరావతి ప్రాంతంలో తమ భూములు ఇవ్వబోమంటూ రైతులు చేసిన పోరాటాల వీడియోలను ఈ సమావేశంలో ప్రదర్శించారు. ఈ సమావేశంలో ప్రముఖుల అభిప్రాయాలు వారి మాటల్లోనే..

ఉద్యమాన్ని నడిపిస్తా

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అంగీకరిస్తే మంత్రి పదవికి రాజీనామా చేసి మూడు రాజధానుల ఉద్యమాన్ని నడిపిస్తా. రాష్ట్రాభివృద్ధిపై సీఎం జగన్‌మోహన్‌రెడ్డి దూరదృష్టితో ప్రణాళికలు రూపొందించారు. హైదరాబాద్ వంటి కేంద్రీకృత అభివృద్ధి దుస్థితి ఆంధ్ర రాష్ట్రానికి రాకూడదన్నది సీఎం అభిప్రాయం. అమరావతిని మాత్రమే అభివృద్ధి చేస్తే ఉత్తరాంధ్ర, రాయలసీమ పరిస్థితి ఏమిటని ఆ ప్రాంతాల వారు ప్రశ్నిస్తున్నారు. ప్రతిపక్ష నేత చంద్రబాబు రియల్ ఎస్టేట్ వ్యాపారంతో పాటు ఆయన బినామీల కోసం మూడు పంటలు పండే భూములను భయపెట్టి దోచుకున్నారు. దీనిపై అప్పట్లో రైతులంతా ఎదురుతిరిగిన మాట వాస్తవం కాదా?

– మంత్రి కారుమూరి నాగేశ్వరరావు

మెజారిటీ ప్రజలు మూడు రాజధానులు కోరుతున్నారు

మెజారిటీ ప్రజలు మూడు రాజధానులు కోరుతున్నారు. మూడు రాజధానులతోనే రాష్ట్రం పురోగతి సాధిస్తుంది. మూడు ప్రాంతాల్లోనూ అధికంగా పెట్టుబడులు వచ్చి యువతకు ఉపాధి లభిస్తుంది. అందుకే ప్రజలంతా పాలన వికేంద్రీకరణ జరగాలని కోరుకుంటున్నారు.

– వంక రవీంద్రనాథ్

అన్ని ప్రాంతాల్లోనూ వనరులు

అన్ని ప్రాంతాల్లోనూ వనరులు ఏర్పాటు చేస్తేనే ఆ ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయి. ఒక ప్రాంతాన్ని మాత్రమే అభివృద్ధి చేస్తే మరో హైదరాబాద్ అవుతుందనడంలో సందేహం లేదు. అందుకే మూడు రాజధానులు ఉండాలని అందరం కోరుకుంటున్నాం.

– రంభ రాంబాబు, లెక్చరర్, తణుకు

విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు మెరుగవుతాయి

వికేంద్రీకరణతో రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలూ అభివృద్ధి చెందుతాయి. ఒకే ప్రాంతాన్ని అభివృద్ధి చేసేకన్నా మూడు రాజధానులను ఏర్పాటుచేసి మూడు ప్రాంతాలను అభివృద్ధి చేస్తే విద్య, వైద్య రంగం అభివృద్ధితో పాటు ఉపాధి అవకాశాలు మెరుగవుతాయి. ముఖ్యంగా వైద్య విభాగంలో నూతన సంస్కరణలు వస్తాయి. రాజధానుల చుట్టూ వ్యాపార, వాణిజ్య రంగం విస్తృతంగా అభివృద్ధి చెందుతుంది. తద్వారా అత్యాధునిక సౌకర్యాలతో కూడిన వైద్య సంస్థలు అందుబాటులోకి వస్తాయి. ఒకే ప్రాంతం అభివృద్ధి వద్దు, మూడు ప్రాంతాలు ముద్దు అంటున్న ప్రజల మనోభావాలను రాజకీయ నాయకులు కూడా అర్థం చేసుకోవాలి. గతంలో హైదరాబాద్‌ను ఒక్కదానినే అభివృద్ధి చేసి ఎంత తప్పు చేశామో అందరికీ తెలిసిన విషయమే. అటువంటి పొరపాటు మళ్లీ జరగకుండా మేధావులందరూ ముందుకు రావాలి.

– డాక్టర్ కుదారి ఆనంద్, ఐఎంఏ ఉపాధ్యక్షుడు

వికేంద్రీకరణతోనే పరిపాలన సౌలభ్యం

వికేంద్రీకరణతోనే పరిపాలన సౌలభ్యం కలుగుతుందని రాజ్యాంగం చెబుతున్నా చంద్రబాబు కేవలం వ్యక్తిగత స్వార్థంతో వ్యవహరిస్తున్నారు. రాష్ట్ర ప్రజలెవ్వరూ చంద్రబాబును నమ్మే స్థితిలో లేరు. ఆంధ్రవాసులకు పదేళ్లపాటు ఉమ్మడి రాజధానిగా హైదరాబాద్‌ను ఉపయోగించుకునే అవకాశం ఉన్నప్పటికీ, చంద్రబాబు ఓటుకు నోటు కేసులో దొరికిపోయి అర్ధరాత్రి పారిపోయి వచ్చారు. ఆయన బినామీలను కాపాడుకునేందుకే రైతు పాదయాత్ర పేరిట డ్రామా యాత్ర చేస్తున్నారు. విశాఖ, కర్నూలుల్లో ఉన్న వసతులను సద్వినియోగం చేసుకుని రాజధానులు ఏర్పాటు చేస్తే ప్రభుత్వ ఖజానాకు భారం తగ్గుతుంది. లక్షల కోట్ల ఖర్చుతో అమరావతిని పూర్తిస్థాయి రాజధానిగా చేసే కన్నా విశాఖ, కర్నూలు ప్రాంతాల్లో రాజధానులు ఏర్పాటుచేయడం మంచిది.

– వెలగల సాయిబాబారెడ్డి, తణుకు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు

వికేంద్రీకరణతోనే అన్ని ప్రాంతాల అభివృద్ధి

- విశాఖ పౌర గ్రంథాలయంలో మేధావుల సదస్సులో వక్తలు
- అభివృద్ధి కేంద్రీకృతమైతే మిగతా ప్రాంతాలు నష్టపోతాయి
- ఉత్తరాంధ్ర అత్యంత వెనుకబడిన ప్రాంతం
- ఉత్తరాంధ్ర అభివృద్ధే ధ్యేయమనే పంథాలో ముందుకు పోవాలి



విశాఖపట్నంలోని పౌర గ్రంథాలయంలో నిర్వహించిన ఉత్తరాంధ్ర వెనుకబాటుతనం-వాస్తవాలపై సదస్సులో విద్యావేత్తలు, మేధావులు

సీతంపేట (విశాఖ ఉత్తర): పాలన వికేంద్రీకరణతోనే రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల అభివృద్ధి సాధ్యమవుతుందని పలువురు వక్తలు స్పష్టం చేశారు. అభివృద్ధి మొత్తం ఒకే చోట కేంద్రీకృతమైతే మిగతా ప్రాంతాలు నష్ట పోతయని తెలిపారు. వికేంద్రీకరణతో అన్ని ప్రాంతాల సమానాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలకు తమ మద్దతు ఉంటుందని ప్రకటించారు. ఉత్తరాంధ్ర వెనుకబాటుకు గత పాలకుల నిర్లక్ష్యమే కారణమని పేర్కొన్నారు. అన్ని వనరులూ ఉన్నప్పటికీ విద్య, వ్యాపార, వాణిజ్య, రాజకీయ, సామాజిక, పారిశ్రామిక, ఉపాధి రంగాల్లో వెనుకబడిందన్నారు. అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు, మేధావులు, అధికారులు ఉత్తరాంధ్ర అభివృద్ధికి కృషి చెయ్యాలని కోరారు. అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం ఆధ్వర్యంలో 'ఉత్తరాంధ్ర వెనుకబాటుతనం – వాస్తవాలు' అనే అంశంపై విశాఖ పౌర గ్రంథాలయంలో మేధావుల సదస్సు నిర్వహించారు. విద్యావేత్తలు, పలు ప్రజా సంఘాలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, కార్మిక నాయకులు, కళాకారులు, విశ్రాంత ఉద్యోగులు ఈ సదస్సులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మానవ హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పప్పల రామ్మోహనరావు, విశ్రాంత జిల్లా జడ్జి బొడ్డేపల్లి రామారావు, సంఘం కార్యనిర్వాహక అధ్యక్షులు సనపల రవీంద్ర భరత్, రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యులు గొండు సీతారాం, కార్మిక సంఘాల నాయకులు మెట్ట రామారావు తదితరులు పాల్గొన్నారు.

వికేంద్రీకరణ నిర్ణయం చారిత్రాత్మకం



ఉత్తరాంధ్రలో నీటి వనరులు, ఖనిజ సంపద, మానవ వనరులు ఉన్నప్పటికీ ఈ ప్రాంతం వెనుకబాటు అందరినీ కలచివేస్తోంది. సీఎం జగన్ తీసుకున్న పరిపాలన వికేంద్రీకరణ నిర్ణయం చారిత్రాత్మకం. ఉత్తరాంధ్రవాసిగా స్వాగతిస్తున్నా. 1940లో శ్రీబాగ్ ఒప్పందం ద్వారా వికేంద్రీకరణ అంశాన్ని ముందుకు తీసుకువచ్చారు. ఈరోజు ఆ ఒప్పందం గురించి మాట్లాడితే నేరంగా చూసే పరిస్థితి కన్పిస్తోంది. రాజకీయాలను పక్కన పెట్టి అన్ని ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి అందరూ కలిసి రావాలి.

– పప్పల రామ్మోహనరావు, అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు

బుందేల్ ఖండ్ తరహా ప్యాకేజీ ఇవ్వాలి



ప్రకృతి వనరులు, సముద్రతీరం, అటవీ, ఖనిజ సంపద ఉన్నప్పటికీ వాటి ఫలాలు ఇక్కడి వారికి అందడం లేదు. రాజకీయాలకు, వర్గాలకు అతీతంగా ఉత్తరాంధ్ర అభివృద్ధే ధ్యేయమనే పంథాలో ముందుకు పోవాలి. రాష్ట్ర విభజన చట్టంతో బుందేల్‌ఖండ్ తరహా ప్యాకేజీ ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. దేశంలోనే అత్యంత పేద ప్రాంతం బుందేల్ ఖండ్. అటువంటిదే మన ఉత్తరాంధ్ర కూడా. ఇంతవరకు ఆ తరహా ప్యాకేజీ అందుకోలేదు. అధికార వికేంద్రీకరణ వల్ల ఉత్తరాంధ్ర అభివృద్ధి చెందుతుంది.

– బి.రామారావు, విశ్రాంత జిల్లా జడ్జి, మేధావుల ఫోరం కన్వీనర్

అది రియల్ ఎస్టేట్ వ్యాపారుల యాత్ర

అమరావతి యాత్రపై ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్



సాక్షి, భీమవరం: అమరావతి రాజధాని పేరుతో టీడీపీ, జనసేన, బీజేపీ తదితర పార్టీల నాయకులు చేపట్టిన పాదయాత్ర కేవలం రియల్ ఎస్టేట్ వ్యాపారుల యాత్ర అని పశ్చిమగోదావరి జిల్లా భీమవరం ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ చెప్పారు. శనివారం ఆయన ఇక్కడ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. కేవలం రాజకీయ లబ్ధి కోసం చేస్తున్నందునే ఆ యాత్రకు ప్రజలు, రైతుల మద్దతు లేదని, భీమవరంలో నిర్వహించిన యాత్రను చూస్తే అర్థమవుతుందని అన్నారు. ఇప్పటికైనా ఈ యాత్రకు మద్దతిస్తున్న రాజకీయ పార్టీలు పునరాలోచన చేసుకుని మూడు రాజధానులకు మద్దతివ్వాలని ఎమ్మెల్యే కోరారు. గతంలో మద్రాసు, హైదరాబాద్‌ల వల్ల జరిగిన నష్టం పునరావృతం కాకూడదని, రాష్ట్రం నలుమూలలా అభివృద్ధి చెందాలనే సంకల్పంతోనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మూడు రాజధానుల నిర్ణయం తీసుకున్నారని, దీనికి ప్రజలంతా మద్దతిస్తున్నారని చెప్పారు. రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న తరుణంలో లక్షల కోట్లు వెచ్చించి రాజధాని నిర్మాణం చేపట్టడం మంచిది కాదని చెప్పారు. తక్కువ ఖర్చుతో మూడు ప్రాంతాల్లో రాజధానులు త్వరితగతిన ఏర్పాటు చేయవచ్చునని వివరించారు. చంద్రబాబు నాయుడు తన బినామీలకు లబ్ధి చేకూర్చడానికి ప్రజలను మోసగిస్తున్నారని విమర్శించారు. ఆయన ఇచ్చిన 600 హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసగించినందుకే టీడీపీని 23 అసెంబ్లీ సీట్లకు పరిమితం చేశారన్నారు. జనసేన అధినేత పవన్ కల్యాణ్‌కు రాజకీయ నాయకుడిగా ప్రజల మద్దతు లేదని, సినీ నటుడిగా మాత్రమే అభిమానిస్తున్నారని తెలిపారు. డీసీఎంఎస్ చైర్మన్ వేండ్ర వెంకటస్వామి, ఎంపీపీ పేరిచర్ల విజయనర్సింహరాజు, జెడ్పీటీసీ సభ్యుడు కాండ్రేగుల నర్సింహారావు, వైఎస్సార్‌సీపీ నరసాపురం పార్లమెంట్ మహిళా కన్వీనర్ గూడూరి ఉమాబాల ఈ సమావేశంలో పాల్గొన్నారు.

నిరసన వెల్లువెత్తక ముందే యాత్ర విరమించండి

అమరావతి పాదయాత్రపై మంత్రి అమర్‌నాథ్

- యాత్రలో విద్వేషాలు రెచ్చగొట్టేలా ప్రవర్తిస్తున్నారు
- జరగరానిది జరిగితే బాబుదే బాధ్యత
- మెజారిటీ ప్రజలు సీఎం జగన్ నిర్ణయానికి మద్దతిస్తున్నారు
- ఈ అంశాన్ని రెఫరెండంగా భావిస్తే టీడీపీ ఎమ్మెల్యేలంతా రాజీనామా చేయాలి

సాక్షి, విశాఖపట్నం: అమరావతి రైతుల పేరిట చేస్తున్న యాత్రలో ఉద్యమకారులు ప్రాంతీయ విద్వేషాలను రెచ్చగొట్టేలా ప్రవర్తిస్తున్నారని పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ ఆరోపించారు. తొడలు చరుస్తూ, చెప్పులు చూపిస్తూ యాత్ర సాగిస్తున్నారన్నారు. కోర్టు పాదయాత్రకు అనుమతినిచ్చిందని, వారిని తొడగొట్టమన్నాయా? చెప్పులు చూపించమన్నాయా అని ప్రశ్నించారు. వికేంద్రీకరణకు మద్దతుగా శనివారం ఇక్కడ జరిగిన జేఏసీ సమావేశం అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. పాదయాత్రలో పాల్గొంటున్న వారి చేష్టలకు రెచ్చిపోయి ప్రజలు తిరగబడి జరగరానిది ఏదైనా జరిగితే ఆ యాత్రను వెనక ఉండి నడిపిస్తున్న టీడీపీ అధినేత చంద్రబాబే బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ప్రజల నుంచి నిరసన వెల్లువెత్తక ముందే పాదయాత్రను విరమించుకోవాలని సూచించారు. వికేంద్రీకరణకు మద్దతిస్తే వారిని నెత్తికెత్తుకుంటామని చెప్పారు. వికేంద్రీకరణతో అమరావతితో పాటు రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలూ అభివృద్ధి చెందుతాయని, చంద్రబాబు అండ్ కో మాత్రం అమరావతిలోని 29 గ్రామాలే అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నారని విమర్శించారు. మూడు ప్రాంతాల్లోని మెజారిటీ ప్రజలు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిర్ణయానికి మద్దతు పలుకుతుంటే, ప్రతిపక్షనేత చంద్రబాబు నానా యాగీ చేస్తున్నారన్నారు. ఈ అంశాన్ని టీడీపీ రెఫరెండంగా భావిస్తే ఆ పార్టీ ఎమ్మెల్యేలంతా రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే ఉమ్మడి విశాఖకు చెందిన ఎమ్మెల్యేలు కరణం ధర్మశ్రీ, ముత్తంశెట్టి శ్రీనివాసరావు వికేంద్రీకరణకు మద్దతుగా రాజీనామాలకు సిద్ధపడిన విషయాన్ని గుర్తు చేశారు. మూడు రాజధానులు, విశాఖ పాలన రాజధాని నిర్ణయానికి సంఘీభావంగా నాన్ పొలిటికల్ జేఏసీ ఈనెల 15న విశాఖ గర్జన పేరిట భారీ ర్యాలీ నిర్వహించాలని నిర్ణయించిందన్నారు. ఈ ర్యాలీ అనంతరం ఉద్యమం ఉధృతానికి కార్యాచరణ రూపొందిస్తారని చెప్పారు. ఈ వారం రోజుల్లో మేధావులు, రైతులు, పారిశ్రామికవేత్తలు, అధ్యాపక, విద్యార్థి, ఉద్యోగ, న్యాయవాద, కార్మిక సంఘాల నాయకులతో అన్ని ప్రాంతాల్లో సమావేశాలు నిర్వహిస్తారని మంత్రి అమర్‌నాథ్ తెలిపారు.

విశాఖను ద్వేషించకండి

అమరావతిని ప్రేమించండి.. కానీ విశాఖను ద్వేషించవద్దని భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు జనసేన అధినేత పవన్ కల్యాణ్‌కు హితవు పలికారు. విశాఖ పాలన రాజధాని కాకుండా అడ్డుపడవద్దని కోరారు. ఈ ప్రాంతవాసులు విశాఖను పాలన రాజధానిగా వదులుకోవడానికి సిద్ధంగా లేరన్నారు. రాజధాని సాధన కోసం పెద్ద ఎత్తున ఉద్యమించబోతున్నారని చెప్పారు. చంద్రబాబుకు విశాఖ ఓట్లు, సీట్లు కావాలి కానీ, విశాఖ అభివృద్ధి వద్దా అని ప్రశ్నించారు.

వికేంద్రీకరణే విశాఖ వాణి

▶ మొదటి పేజీ తరువాయి

శనివారం విశాఖలోని ఓ హోటల్‌లో నిర్వహించిన తొలి రౌండ్ టేబుల్ సమావేశం ఈ మేరకు ఏకగ్రీవంగా తీర్మానించింది. వికేంద్రీకరణతోనే రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల అభివృద్ధి సాధ్యమని అభిప్రాయపడింది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీసుకున్న మూడు రాజధానుల నిర్ణయానికి సంపూర్ణ సంఘీభావాన్ని ప్రకటించింది. వికేంద్రీకరణకు మద్దతుగా తమ ఎమ్మెల్యే పదవులకు రాజీనామా చేయడానికి సిద్ధమని ప్రభుత్వ విప్, చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ, మాజీ మంత్రి, భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి (అవంతి) శ్రీనివాసరావులు ఈ సమావేశంలో ప్రకటించారు. జేఏసీ చైర్మన్ లజపతిరాయ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, మేధావులు, పారిశ్రామిక, విద్యావేత్తలు, ఉద్యోగ, కార్మిక, న్యాయవాద సంఘాల నేతలు, జర్నలిస్టు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు హాజరయ్యారు. తొలుత లజపతిరాయ్ మాట్లాడుతూ.. విశాఖను పరిపాలనా రాజధానిగా చేయాలన్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ నిర్ణయానికి అందరూ సహకరించాలని కోరారు. విశాఖ పాలనా రాజధాని అయ్యేంత వరకు ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. అభివృద్ధి అంతా ఒకే ప్రాంతానికి పరిమితం కాకుండా రాష్ట్ర సమగ్రాభివృద్ధి జరగాలని రాష్ట్ర ప్రజలంతా కోరుకుంటున్నారని చెప్పారు. జేఏసీ కో చైర్మన్ దేవుడు మాట్లాడుతూ అసమానతలతో కూడిన కేంద్రీకరణ వల్ల ఉత్తరాంధ్ర ప్రజలు చాలా నష్టపోయారని, అందుకే ఆర్థిక, సామాజిక వికేంద్రీకరణ జరగాలని చెప్పారు. ఇందుకు హైదరాబాదే ఉదాహరణ అన్నారు. సీఎం జగన్ తీసుకున్న వికేంద్రీకరణ నిర్ణయం అమలు కాకుండా ప్రతిపక్షాలు అనేక అడ్డంకులు సృష్టిస్తున్నాయని, వాటిని సమైక్యంగా తిప్పికొడదామని పిలుపునిచ్చారు. వికేంద్రీకరణ, విశాఖ పాలనా రాజధాని కోసం స్వల్ప, దీర్ఘకాలిక ప్రణాళికలు రూపొందించాలని ఉత్తరాంధ్ర రక్షణ వేదిక అధ్యక్షుడు ఎస్ఎస్ శివశంకర్ సూచించారు. అన్ని వర్గాలను కలుపుకుని ఉద్యమాన్ని ఉధృతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, వీఎంఆర్‌డీఏ చైర్‌పర్సన్ అక్కరమాని విజయనిర్మల, మాజీ ఎమ్మెల్యే రెహమాన్, ప్రైవేటు విద్యా సంస్థల ప్రతినిధి ఎస్.రవీంద్ర, ఐఎన్‌టీయూసీ నేత మంత్రి రాజశేఖర్, వీజేఎఫ్ అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు, మత్స్యకార నేత శాంతారాం, ఏయూ రిటైర్డ్ ప్రొఫెసర్లు సీహెచ్ వెంకట్రావు, విజయ్‌కుమార్, రిటైర్డ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

ఉప్పెనలా తరలిరావాలి



ఈనెల 15 విశాఖలో వికేంద్రీకరణకు మద్దతుగా నిర్వహించ తలపెట్టిన భారీ ర్యాలీకి ప్రజలు ఉప్పెనలా తరలి వచ్చి, తమ ఆకాంక్షను తెలియజేయాలి. ఆదివారం నుంచి మండల, వార్డు, నియోజకవర్గాల స్థాయిలో సమావేశాలు నిర్వహించి విశాఖ పాలనా రాజధాని ఆవశ్యకతను అన్ని వర్గాల ప్రజలకు తెలియజేయాలి.

– గుడివాడ అమర్‌నాథ్, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి

స్పీకర్ ఫార్మాట్‌లో రాజీనామా చేస్తున్నా..



మూడు రాజధానులకు మద్దతుగా నేను స్పీకర్ ఫార్మాట్‌లో రాజీనామా లేఖ సిద్ధం చేశాను. దానిని జేఏసీ చైర్మన్ లజపతిరాయ్‌కు అందజేస్తున్నా. వికేంద్రీకరణను వ్యతిరేకిస్తున్న టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు కూడా తన పదవికి రాజీనామా చేయాలి. అప్పుడు ఎన్నికలకు వెళదాం. ఆ ఎన్నికల్లో గెలిచిన వారి నిర్ణయాన్ని ప్రజల మనోభావాలుగా గుర్తించడానికి టీడీపీ సిద్ధమా?

– కరణం ధర్మశ్రీ, ప్రభుత్వ విప్, చోడవరం ఎమ్మెల్యే

అత్యధికులు వికేంద్రీకరణ వైపే మొగ్గు



రాష్ట్రంలో 75 శాతం మంది వికేంద్రీకరణకే మొగ్గు చూపుతున్నారు. కేవలం 5 శాతం మంది మాత్రమే వ్యతిరేకిస్తున్నారు. 20 శాతం మంది తటస్థంగా ఉన్నారు. ఉమ్మడి విశాఖ జిల్లాలో 80 శాతం మంది అనుకూలంగా, 15 శాతం మంది తటస్థంగా, 5 శాతం ప్రజలు వ్యతిరేకంగా ఉన్నారు. రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో మూడు రాజధానులకు అనుకూలంగా ర్యాలీలు నిర్వహించాలి. విశాఖ రాజధాని అయితే రాష్ట్రమంతటికీ మేలు జరుగుతుంది.

– బాలమోహన్‌దాస్, ఏఎన్‌యూ పూర్వ వైస్ చాన్సలర్

అవసరమైతే రాజీనామా చేస్తా



విశాఖను పాలనా రాజధానిగా చేయడానికి మద్దతుగా అవసరమైతే తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తాను. సంపద అంతా అమరావతిలోనే కేంద్రీకృతమైతే భవిష్యత్తులో ప్రత్యేక ఉత్తరాంధ్ర, ప్రత్యేక రాయలసీమ ఉద్యమాలు తలెత్తే ప్రమాదం ఉంది. విశాఖలో రాజధాని ఏర్పాటుకు ప్రైవేటు భూములు అవసరం లేదు. ప్రభుత్వ భూముల్లోనే ఏర్పాటు చేసుకోవచ్చు. రాష్ట్ర విభజన సమయంలోనే విశాఖను రాజధానిగా చేయాల్సింది. కానీ చంద్రబాబు స్వార్థంతో చేయలేదు.

– అవంతి శ్రీనివాసరావు, భీమిలి ఎమ్మెల్యే

హేళన, సవాళ్లతో యాత్రలా?



అమరావతి రైతుల పేరిట చేస్తున్న పాదయాత్రలో ఉత్తరాంధ్ర వాసులను హేళన చేస్తున్నారు. సవాళ్లు విసురుతున్నారు. పాదయాత్ర అంటే ఇలా చేస్తారా? టీడీపీ సహా మరికొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు పాదయాత్రకు నిధులిచ్చి ప్రోత్సహిస్తున్నారు. వికేంద్రీకరణతోనే అన్ని ప్రాంతాల అభివృద్ధి సాధ్యం. మూడు రాజధానులకు అడ్డంకులు సృష్టిస్తున్న వారికి మన నిరసన తెలపాల్సిందే.

– వరుదు కల్యాణి, ఎమ్మెల్సీ

బాబు నేతృత్వంలోనే పాదయాత్ర



చంద్రబాబు నేతృత్వంలోనే అమరావతి రైతుల పేరిట పాదయాత్ర జరుగుతోంది. అమరావతే అభివృద్ధి చెందాలని పనిగట్టుకుని ఎల్లో మీడియా అదేపనిగా వారికి మద్దతు ఇస్తూ ప్రచారం చేస్తోంది. ఏపీకి ఆర్థిక పరిపుష్టి వికేంద్రీకరణతోనే సాధ్యం. ఒకే ప్రాంతంలో అభివృద్ధి కేంద్రీకృతమైతే ఇతర ప్రాంతాల వారంతా చాలా నష్టపోతారనడంలో సందేహం లేదు.

– కేకే రాజు, నెడ్‌క్యాప్ చైర్మన్

క్లుప్తంగా

పలువురు ఐఏఎస్‌ల బదిలీ


సాక్షి, అమరావతి: రాష్ట్రంలో పలువురు ఐఏఎస్ అధికారులను బదిలీ చేశారు. అలాగే ప్రొబేషన్ పూర్తి చేసుకున్న 2020 బ్యాచ్‌కు చెందిన ఐఏఎస్‌లను సబ్-కలెక్టర్లుగా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సమీర్ శర్మ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం శ్రీకాకుళం జాయింట్ కలెక్టర్‌గా ఉన్న విజయ సునీతను సివిల్ సప్లయిస్ డైరెక్టర్‌గా, పార్వతీపురం సబ్-కలెక్టర్ భావనను గ్రామ, వార్డు సచివాలయాల అదనపు డైరెక్టర్‌గా నియమించారు. పెనుకొండ సబ్-కలెక్టర్ ఎం.నవీన్‌ను శ్రీకాకుళం జాయింట్ కలెక్టర్‌గా, నర్సాపురం సబ్-కలెక్టర్ విష్ణు చరణ్‌ను పార్వతీపురం ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్‌గా బదిలీ చేశారు. తెనాలి సబ్-కలెక్టర్ నిధి మీనా మధ్యాహ్న భోజన పథకం డైరెక్టర్‌గా, రంపచోడవరం సబ్-కలెక్టర్ కట్ట సింహాచలంను ఏపీసీఆర్‌డీఏ అడిషనల్ కమిషనర్‌గా, పాలకొండ ఆర్డీవో కె. హేమలతను పార్వతీపురం ఆర్డీవోగా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

2020 బ్యాచ్‌కు చెందిన ఐఏఎస్‌ల పోస్టింగ్‌లు : తెనాలి సబ్ కలెక్టర్‌గా గీతాంజలి శర్మ, రంపచోడవరానికి శుభం బన్సాల్, నరసాపురానికి సూర్యతేజ, టెక్కలికి రాహుల్ కుమార్ రెడ్డి, పాలకొండకు నూర్‌కొమర్, ఆదోనికి అభిషేక్‌కుమార్, విజయవాడకు అదితిసింగ్, పెనుకొండకు కార్తిక్, గూడూరుకు శోభికా, కందుకూరుకు మాధవన్‌ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

ఆర్టీసీ దసరా ఆదాయం రూ. 5,09,19,203

బస్టాండ్(విజయవాడ పశ్చిమ): దసరా శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఏపీఎస్ ఆర్టీసీ కృష్ణా రీజియన్ నుంచి రూ.5,09,19,203 ఆదాయం వచ్చిందని ఆర్టీసీ జోనల్ చైర్ పర్సన్ తాతినేని పద్మావతి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలోని పలు ప్రాంతాలతో పాటు బెంగళూరు, చెన్నై, హైదరాబాద్ వంటి దూర ప్రాంతాలకు 2,050 ప్రత్యేక బస్సులు నడిపారని పేర్కొన్నారు. 1,84,405 మంది ప్రయాణికులు ఈ ప్రత్యేక బస్సుల్లో ప్రయాణించారని వివరించారు.

'అరుణాచలం' దర్శనానికి ఆర్టీసీ సర్వీసులు



సాక్షి, అమరావతి: ఏపీఎస్ ఆర్టీసీ అంతర్రాష్ట్ర పుణ్య క్షేత్రాల సందర్శనపై దృష్టి సారించింది. తిరువణ్ణామలై (అరుణాచలం) క్షేత్రానికి ఆదివారం పౌర్ణమి దర్శనం, గిరి ప్రదక్షిణకు ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసింది. ఈ బస్సులు పౌర్ణమి ముందు రోజు బయల్దేరి పౌర్ణమి నాడు అరుణాచలేశ్వరుని దర్శనం, గిరి ప్రదక్షిణ ముగించుకొని ఆ రోజు రాత్రి బయలుదేరి, మరుసటి రోజు ఉదయానికి స్వస్థలాలకు చేరుకుంటాయి. ఈ ప్రత్యేక బస్సులకు కూడా సాధారణ చార్జీలే వసూలు చేస్తున్నారు. ఈ నెల 7, 8 తేదీల్లో కడప, ప్రొద్దుటూరు, జమ్మలమడుగు, పుంగనూరు, నెల్లూరు, నరసరావుపేట నుంచి 11 బస్సులు విజయవంతముగా పూర్తి (సీటింగ్) సామర్థ్యంతో నడిచాయి. 9వ తేదీన కూడా నడవనున్నాయి. వచ్చే కార్తీక మాసంలో పంచారామాలతో పాటు కార్తీక పౌర్ణమికి అరుణాచలానికి మరిన్ని ప్రాంతాల నుంచి బస్సులు నడపడంతోపాటు రిజర్వేషన్ సౌకర్యం కల్పించారు.

'ఆక్వా'లో ఏమిటీ దందా?

ఫీడ్ ధర పెంపు, ఆక్వా ధరల పతనంపై సీఎం వైఎస్ జగన్ ఆగ్రహం

- రైతులు, రైతు సంఘాల నేతల ఫిర్యాదుపై తక్షణ స్పందన
- ముగ్గురు మంత్రులు, సీనియర్ అధికారులతో కమిటీ ఏర్పాటు
- వ్యాపారులు సిండికేట్‌గా మారి ధరలు తగ్గించేస్తున్నారని రైతుల ఆవేదన
- ఫీడ్ ధరలు పెంచేశారని ఫిర్యాదు
- తన దృష్టికి వచ్చిన అంశాలను తీవ్రంగా పరిగణించిన ముఖ్యమంత్రి
- రైతులకు నష్టం కలిగిస్తే ఊరుకోబోమని హెచ్చరిక
- వారంలో సమస్యలు పరిష్కరించాలని మంత్రుల కమిటీకి ఆదేశం
- మంత్రులు, అధికారులతో కమిటీ ఏర్పాటు చేస్తూ సీఎస్ ఉత్తర్వులు జారీ
- ఆక్వా రైతుల కోసం ఇప్పటికే ఎన్నో చర్యలు తీసుకున్న ప్రభుత్వం



సాక్షి, అమరావతి : ఆక్వా రైతుల ఫిర్యాదులపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సీరియస్‌గా స్పందించారు. ఆక్వా ధరల పతనం, ఆక్వా ఫీడ్ ధర పెంపుపై రైతులు, రైతు సంఘాల నేతలు ముఖ్యమంత్రికి ఫిర్యాదు చేశారు. వ్యాపారులు సిండికేట్‌గా మారి ధరలు తగ్గించేస్తున్నారని వాపోయారు. ఈ ఫిర్యాదులను తీవ్రంగా పరిగణించిన సీఎం.. ముగ్గురు మంత్రులు, సీనియర్ అధికారులతో సాధికారత కమిటీ ఏర్పాటు చేశారు. వారంలోగా సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు. ఎవరైనా సరే రైతులకు నష్టం కలిగిస్తే ఊరుకోబోమని హెచ్చరించారు. ఆక్వా రైతులకు అండగా నిలిచేందుకు ప్రత్యేక చట్టాలు తీసుకొచ్చినా, సిండికేట్‌గా మారి రైతులను నష్టపరచడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో సీఎం ఆదేశాల మేరకు మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, బొత్స సత్యనారాయణ, సీదిరి అప్పలరాజుతో పాటు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, పర్యావరణ, అటవీ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, పశు సంవర్ధక, మత్స్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, మత్స్యశాఖ కమిషనర్‌లతో సాధికారత కమిటీ ఏర్పాటు చేస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ సమీర్ శర్మ ఉత్తర్వులు జారీ చేశారు. మత్స్యశాఖ కమిషనర్ కమిటీ సభ్య కన్వీనర్‌గా వ్యవహరిస్తారు. ఈ కమిటీ ఆక్వా ఫీడ్ సరఫరా, ఆక్వా ఫీడ్ ధర, ఆక్వా కొనుగోలు ధర.. సంబంధిత అంశాలను అధ్యయనం చేయడంతో పాటు రైతులు నష్టపోకుండా ఎటువంటి చర్యలు తీసుకోవాలనే అంశాలపై వారంలోగా ప్రభుత్వానికి నివేదిక సమర్పించాలి.

ఆక్వా రైతుల కోసం, ఫిష్ ఫీడ్ కోసం ప్రత్యేక చట్టం

- ఆక్వా రైతుల ప్రయోజనాలను పరిరక్షించడానికి 'ఆంధ్రప్రదేశ్ ఆక్వాకల్చర్ సీడ్ (క్వాలిటీ కంట్రోల్) చట్టం-2020ని రాష్ట్ర ప్రభుత్వం రూపొందించింది. ఆక్వా సీడ్‌లో నకిలీకి ఆస్కారం లేకుండా నాణ్యమైన సీడ్‌ను మాత్రమే రైతులకు సరఫరా చేసేలా చర్యలు చేపట్టింది. నకిలీ, అక్రమ పద్ధతుల్లో సాగుతున్న సీడ్ వ్యాపారాలను నిరోధించేందుకు చట్టం ద్వారా చర్యలు తీసుకుంది.
- ఫిష్ ఫీడ్ నాణ్యతకు ప్రత్యేక చట్టం చేసింది. ఆక్వా కల్చర్ నిర్వహణ వ్యయంలో 60 శాతం ఫీడ్‌కు ఖర్చు అవుతుంది. దేశం మొత్తం మీద ఫిష్ ఫీడ్‌లో క్వాలిటీ కంట్రోల్ కోసం ఎలాంటి నియంత్రణ యంత్రాంగం అందుబాటులో లేదు. ఈ నేపథ్యంలో ఫిష్ ఫీడ్‌కు సంబంధించి.. అధిక ధరలు, సిండికేట్ వ్యవహారాలను నియంత్రించడానికి, మత్స్య పరిశ్రమ మనుగడ కోసం ఏపీ ప్రభుత్వం ఏకంగా ఈ చట్టాన్ని తీసుకొచ్చింది. ప్రత్యేకంగా చేపల మేత పరిశ్రమల్లో అనైతిక, చట్టవిరుద్ధమైన పద్ధతులను నిరోధించడానికి, చేపల మేత వ్యాపారంలో నాణ్యత నియంత్రణ చర్యలను అమలు చేయడానికి దేశంలోనే తొలిసారిగా ఫిష్ ఫీడ్ (క్వాలిటీ, కంట్రోల్) చట్టం-2020 తీసుకువచ్చింది.

నాణ్యత, ధరల పర్యవేక్షణకూ చట్టం

- ఆక్వా రైతుల ప్రయోజనాలను పరిరక్షించడమే లక్ష్యంగా కొత్తగా ముఖ్యమంత్రి అధ్యక్షతన ఆంధ్రప్రదేశ్ ఆక్వాకల్చర్ డెవలప్‌మెంట్ అథారిటీ (ఏపీఎస్‌డీఏ) ఏర్పాటు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా చట్టం చేసింది. ఈ చట్టం ద్వారా ఆక్వాకల్చర్‌కు సంబంధించిన అన్ని రకాల కార్యకలాపాలు, ఉత్పత్తులు, సేవల ఏకీకృత డెలివరీ మెకానిజం ఒకే గొడుకు కిందకు తీసుకు వచ్చింది.
- ఆక్వాకల్చర్ ఇన్‌పుట్‌ల (విత్తనం, మేత) నాణ్యత, ధర, ఉత్పత్తుల ధరల పర్యవేక్షణ, నియంత్రణను ఈ అథారిటీ చూస్తుంది. ఆక్వా కల్చర్ వాటాదారులకు ఆన్‌లైన్ ప్రక్రియ ద్వారా లైసెన్స్‌లు, ఎండార్స్‌మెంట్‌ల జారీని సులభతరం చేస్తుంది. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ద్వారా ఆక్వా ఉత్పత్తుల వాణిజ్యం, ఎగుమతి కోసం అనుకూలమైన వాతావరణాన్ని ప్రోత్సహిస్తుంది.

ప్రత్యేకంగా యూనివర్సిటీ

- మత్స్య పరిశ్రమ, ఆక్వాకల్చర్ సమగ్రాభివృద్ధి కోసం ఆ రంగంలో నిపుణుల అవసరాన్ని ప్రభుత్వం గుర్తించింది. ఇందులో భాగంగా అత్యధిక ప్రాధాన్యతనిస్తూ ప్రత్యేక చట్టం ద్వారా ఆంధ్రప్రదేశ్ ఫిషరీస్ యూనివర్సిటీని పశ్చిమ గోదావరి జిల్లాలో ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. రాష్ట్రంలో ఆక్వా రంగ అభివృద్ధికి ఈ యూనివర్సిటీ ఎంతగానో దోహదపడుతుంది.
- కోవిడ్ సంక్షోభ సమయంలో కూడా 2020లో ప్రభుత్వం ఆక్వా రైతులకు అండగా నిలబడేందుకు పలు చర్యలు తీసుకుంది. రొయ్యలు దిగుమతి చేసుకునే దేశాల్లో నిషేధం కారణంగా.. ధరలు గణనీయంగా పడిపోవడంతో పాటు రైతులు తమ ఉత్పత్తులను అమ్ముకోలేని పరిస్థితి తలెత్తింది. ఆ పరిస్థితుల్లో ప్రభుత్వం జోక్యం చేసుకుని, శీతల గిడ్డంగులను, ప్రాసెసింగ్ ప్లాంట్లను వెంటనే తెరిపించడంతో పాటు రైతుల ఉత్పత్తులకు తగిన ధరలను నిర్ణయించింది.

బ్యాంకుల ద్వారా భరోసా

- ప్రైవేట్ రంగంలో అధిక వడ్డీలకు అప్పులు తెచ్చుకునే పరిస్థితి లేకుండా.. ఆక్వా రైతులకు కిసాన్ క్రెడిట్ కార్డులు జారీ. మత్స్య శాఖ ఆధ్వర్యంలో బ్యాంకుల నుంచి రుణాలు. ఈ-మత్స్యకార పోర్టల్‌లో అందుబాటులో జిల్లాలు, సెక్టార్, బ్యాంకుల వారీగా రుణాలు పొందిన వారి వివరాలు. ఇప్పటి వరకు 19,059 కిసాన్ క్రెడిట్ కార్డుల జారీ. రూ.2,673 కోట్ల రుణం మంజూరు.
- కొత్తగా 27 ఇంటిగ్రేటెడ్ ఆక్వా కల్చర్ ల్యాబ్‌లు. ఇప్పటికే ఉన్న మరో 8 ల్యాబ్‌ల ఆధునికీకరణ. తద్వారా అన్ని కోస్తా జిల్లాల్లోని 35 ప్రాంతాల్లో ల్యాబ్‌లు. నీరు, మట్టి విశ్లేషణ చేయడంతో పాటు వివిధ రకాల పరీక్షల కోసం రూ.50 కోట్లు కేటాయింపు. ఈ ల్యాబ్‌ల్లో 14 ఆక్వా ల్యాబ్‌లు కాగా, 3 మొబైల్.. మిగతావి ఇంటిగ్రేటెడ్ ఆక్వా ల్యాబ్‌లు. 2022 ఆఖరుకు అందుబాటులోకి ఆక్వా ల్యాబ్‌లు.

ఆక్వా రైతుల సంక్షేమ కోసం ఎన్నో నిర్ణయాలు

- ఆక్వా రైతులకు అండగా నిలబడేందుకు ఉత్పాదక వ్యయాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం నాణ్యమైన విద్యుత్‌ను 24 గంటల పాటు యూనిట్ రూ.1.50 చొప్పున సరఫరా చేస్తోంది.
- 2016లో ఆక్వా రైతులకు పవర్ టారిఫ్ యూనిట్ రూ.4.63 నుంచి రూ.7 కాగా.. 2016 నుంచి 2018 మే వరకు యూనిట్ రూ.3.86 చొప్పున సరఫరా చేశారు. 2108 జూన్ నుంచి 2019 జూన్ వరకు రూ.2కే యూనిట్ సరఫరా చేయగా, జూలైలో ప్రస్తుత ప్రభుత్వం యూనిట్ ధరను రూ.1.50కి తగ్గిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. 2019-20 నుంచి 2021-22 వరకు రాష్ట్ర ప్రభుత్వం ఆక్వా రైతులకు విద్యుత్ సబ్సిడీ కింద రూ.2,377.52 కోట్లు ఇచ్చింది.
- గ్రామ స్థాయిలో రైతు భరోసా కేంద్రాల ద్వారా అండగా నిలుస్తోంది. రాయితీతో కూడిన ఫీడ్ వంటి ఇన్‌పుట్స్ అందించడంతో పాటు, ఆక్వా సాగులో అత్యాధునిక, వినూత్న విధానాల్లో శిక్షణ. దీనికోసం ఆర్బీకే స్థాయిలో దాదాపు 732 మంది విలేజ్ ఫిషరీస్ అసిస్టెంట్లను నియామకం.
- ఆక్వా రైతుల ఉత్పత్తులకు లాభదాయకమైన ధర కల్పించేందుకు ఈ-క్రాప్ (ఇ-ఫిష్) బుకింగ్ సౌకర్యం. ఈ-ఫిష్ యాప్ సహకారంతో సుమారు 4.02 లక్షల హెక్టార్లలో మత్స్య, రొయ్యల సాగు విస్తీర్ణం నమోదు.
- ఇ-మత్స్యకార పోర్టల్ సహాయంతో ఫార్మర్ ఫీల్డ్ స్కూల్ ఏర్పాటు. తద్వారా ఆక్వా సాగులో సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించడంతో పాటు, అత్యాధునిక సౌకర్యాల వినియోగం పైన శిక్షణ. ఆర్బీకేల ద్వారా రూ.13.27 కోట్ల విలువైన 2,473 మెట్రిక్ టన్నుల ఫీడ్ సరఫరా.

గ్రామాల్లో అభివృద్ధి కనిపించటం లేదా?

తెలుగుదేశం, దాని మిత్రపక్ష మీడియాపై మండిపడ్డ మంత్రి ముత్యాలనాయుడు

విశాఖపట్నం (దొండపర్తి): ఒకవైపు గ్రామాల్లో అభివృద్ధి కనిపిస్తుండటంతో పంచాయతీల విషయంలో ఏ రకంగా దుష్ప్రచారం చేయాలో తెలియక 'ఈనాడు' పత్రిక ఇష్టానుసారం కథనాలు రాస్తోందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్‌శాఖ మంత్రి బూడి ముత్యాలనాయుడు ఆగ్రహం వ్యక్తంచేశారు. పంచాయతీల నిధులు మళ్లించారంటూ... పీడీ ఖాతాల్లో జమ చేశారంటూ... విద్యుత్ బకాయిలు చెల్లించేస్తున్నారంటూ పొంతన లేని కథనాలు రాయడంపై ఆయన మండిపడ్డారు. స్థానిక ప్రభుత్వ అతిథి గృహంలో శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రభుత్వాన్ని ఎలాగైనా అప్రదిష్టపాలు చేసి, చంద్రబాబును మళ్లీ సీఎంను చేయాలన్న తాపత్రయంతో పచ్చ పత్రికలు తప్పుడు కథనాలు ప్రచురిస్తున్నాయని మండిపడ్డారు. 'ఊళ్లలో ఇంతకు ముందెన్నడూ లేని అభివృద్ధి జరుగుతోంది. కార్పొరేట్ స్కూళ్లకు దీటుగా ప్రభుత్వ స్కూళ్లు కొత్త రూపం తెచ్చుకున్నాయి. ఊరికి ఇంగ్లిష్ మీడియం చదువులు, డిజిటల్ క్లాస్‌రూమ్‌లు వచ్చాయి. అదే ఊళ్లో కాస్త ముందుకెళితే నిత్యం కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు అందుబాటులో ఉండే విలేజ్ హెల్త్ క్లినిక్ కనిపిస్తోంది. అక్కడే పరీక్షలు చేయటంతో పాటు ఇంకాస్త మెరుగైన చికిత్స అవసరమనిపిస్తే వాళ్లే టెలీ కన్సల్టింగ్ చేయిస్తున్నారు. అదే ఊళ్లో రైతు అవసరాలు తీర్చే ఆర్బీకే, దూరాభారాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా గ్రామ సచివాలయం అన్నీ కనిపిస్తున్నాయి. వీటన్నిటి విలువ దాదాపు 40 లక్షల కోట్ల రూపాయలు. గ్రామాల్లో ఇంత అభివృద్ధిని గతంలో కనీసం ఊహించారా? వీటన్నిటినీ తట్టుకోలేక రాష్ట్రంలో కేవలం 10 శాతం ఉన్న టీడీపీ సర్పంచ్‌లను రోడ్డు మీదకు తీసుకువచ్చి ప్రభుత్వంపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారు. దీన్ని జనం గ్రహించలేదనుకుంటున్నారా?'' అని మంత్రి ఆగ్రహం వ్యక్తంచేశారు.

దివాళాకోరు తనానికి నిదర్శనం

మొన్నటిదాకా పంచాయతీల ఖాతాల్లోకి నిధులింకా జమ చేయలేదని, వాటన్నిటినీ మళ్లించేశారని రాసిన 'ఈనాడు'... ఇపుడు పీడీ ఖాతాల్లో వేశాక కూడా ఆందోళనలంటూ వార్తలు రాయటం దివాలాకోరుతనానికి నిదర్శనమని ముత్యాలనాయుడు వ్యాఖ్యానించారు. 'గ్రామాల్లో ఉపాధి హామీ పనులు కూడా గతంలోకన్నా ఇప్పుడే ఎక్కువ జరుగుతున్నాయి. ఉపాధి హామీ నిధులు కాకుండా, కేంద్రం ఇచ్చే ఆర్థిక సంఘం నిధులు కాకుండా రాష్ట్ర బడ్జెట్ నుంచి సొంతంగా పంచాయతీకి రూ.20 లక్షల చొప్పున దాదాపు రూ.3,000 కోట్లు ఇచ్చి అభివృద్ధి చేస్తున్నాం. గ్రామాల్లో మౌలిక సదుపాయాలు, ఇతర అవసరాల నిమిత్తం ఇస్తున్న ఈ నిధులను గ్రామ అవసరాలకు అనుగుణంగా ఖర్చు చేయాల్సిన బాధ్యత, చేసే అధికారం సర్పంచులకే ఉంది' అని వివరించారు. గ్రామాల్లో ఇంత అభివృద్ధి జరుగుతోంది కాబట్టే తెలుగుదేశం, దాని మిత్రపక్ష మీడియా జీర్ణించుకోలేకపోతోందన్నారు. పంచాయతీల విద్యుత్ బకాయిలు చెల్లించడాన్ని కూడా ఏదో తప్పు చేస్తున్నట్లుగా చూపించడాన్ని విమర్శించారు. 'పంచాయతీలు విద్యుత్ బిల్లులు చెల్లించకుండా డిస్కంలకు బకాయి పడ్డాయి. వాటిని తీర్చాలి కదా? డిస్కంలు కూడా పని చేయాలి కదా? అవి ఆర్థికంగా బాగుంటేనే కదా రాష్ట్రానికి కరెంట్ ఇవ్వగలిగేది? ఈ మాత్రం కూడా తెలియనట్లుగా పనికిమాలిన విమర్శలు చేస్తే ఎలా? విద్యుత్ బిల్లుల బకాయిలు చెల్లించటం నేరమా? మొన్నటిదాకా డబ్బులు వేయలేదని, మళ్లించేశారని రాశారు. ఇప్పుడు పీడీ ఖాతాల్లో డిపాజిట్ చేశారు కదా? ఇది కూడా తప్పేనంటారా' అని ప్రశ్నించారు. విద్యుత్ బకాయిలు చెల్లించాలని కేంద్రమే పేర్కొన్నదని గుర్తుచేశారు. చంద్రబాబు డిస్కంలను గాలికి వదిలేసి నిధులన్నీ మళ్లించేశారని, తమ ప్రభుత్వం వచ్చాకే బకాయిలు చెల్లిస్తూ డిస్కంలను గాడిలో పెడుతోందని వివరించారు.

గ్రామీణ స్థానిక సంస్థల ఖాతాల్లో రూ.569.01 కోట్లు

- పంచాయతీ, మండల, జిల్లా పరిషత్‌ల వారీగా పీడీ ఖాతాల్లో నగదు జమ
- ఉత్తర్వులు జారీ చేసిన పంచాయతీరాజ్ శాఖ
- ఈ నెల 4నే మరో రూ.379.34 కోట్లు జమ చేసిన ప్రభుత్వం

సాక్షి, అమరావతి: రాష్ట్రంలోని గ్రామీణ స్థానిక సంస్థల ఖాతాల్లో ప్రభుత్వం శనివారం మరో రూ.569.01 కోట్ల 15వ ఆర్థిక సంఘం నిధులను విడుదల చేసింది. రాష్ట్రంలోని గ్రామ పంచాయతీ, మండల, జిల్లా పరిషత్‌ల వారీగా వాటి బ్యాంకు పీడీ ఖాతాల్లో శనివారం నిధులు జమ చేసింది. సర్పంచుల పేరుతో ఆయా గ్రామ పంచాయతీల బ్యాంకు ఖాతాల్లో రూ.395.92 కోట్లు.. మండల పరిషత్‌ల వారీగా ఎంపీడీవో పేరుతో ఉండే పీడీ ఖాతాల్లో రూ.85.83 కోట్లు.. జెడ్పీ సీఈవో పేరుతో ఆయా జిల్లా పరిషత్‌ల పీడీ ఖాతాల్లో రూ.87.25 కోట్లు ప్రభుత్వం వేసింది. ఈ మేరకు పంచాయతీరాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి గోపాలకృష్ణ ద్వివేది, పంచాయతీరాజ్ శాఖ ఇన్‌చార్జి కమిషనర్ శాంతిప్రియ పాండే వేర్వేరుగా ఉత్తర్వులు జారీ చేశారు. 2021-22 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన రెండో విడత 15 ఆర్థిక సంఘం నిధులను కేంద్ర ప్రభుత్వం ఈ ఏడాది సెప్టెంబర్‌లో విడుదల చేసిన విషయం తెలిసిందే. కాగా, గత ఆర్థిక సంవత్సరం 15వ ఆర్థిక సంఘం నిధులకు సంబంధించి రూ.379.34 కోట్లను కూడా ఈ నెల 4న ప్రభుత్వం ఆయా గ్రామ పంచాయతీ, మండల, జిల్లా పరిషత్‌ల వారీగా పీడీ ఖాతాల్లో జమ చేసింది.

పాలన వికేంద్రీకరణతోనే రాష్ట్రాభివృద్ధి

హనుమంత్ నాయక్

సాక్షి, అమరావతి: పాలన వికేంద్రీకరణతోనే రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని వైఎస్సార్‌సీపీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు మేరాజోత్ హనుమంత్ నాయక్ తెలిపారు. ఇందుకు మూడు ప్రాంతాల్లోని 26 జిల్లాలను అభివృద్ధి చేయడమే ఏకైక మార్గమన్నారు. గుంటూరు జిల్లా తాడేపల్లిలో శనివారం హనుమంత్ నాయక్ మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలోని మూడు ప్రాంతాలను అభివృద్ధి చేయాలన్న సీఎం వైఎస్ జగన్ లక్ష్యాన్ని అన్ని వర్గాల ప్రజలు స్వాగతిస్తున్నారని చెప్పారు. అమరావతిని ఏకైక రాజధానిగా అభివృద్ధి చేయాలన్న టీడీపీ ఆలోచన విధ్వంసకరమని మండిపడ్డారు. కొంతమంది వ్యాపారులకు రాష్ట్ర సంపదను దోచిపెట్టడం కోసమే టీడీపీ అమరావతిని ఏకైక రాజధానిగా ఉంచాలని పట్టుబడుతోందన్నారు. అమరావతి పేరుతో చేస్తున్న పాదయాత్రకు కర్త, కర్మ, క్రియ చంద్రబాబేనని విమర్శించారు. తన 40 ఏళ్ల రాజకీయ జీవితంలో చంద్రబాబుకు ఏనాడూ గిరిజనులను అభివృద్ధి చేయాలనే ఆలోచనే రాలేదన్నారు.

ప్రేమోన్మాది చేతిలో యువతి దారుణ హత్య

తన ప్రేమను నిరాకరించిందని నడిరోడ్డుపై కత్తితో పొడిచిన యువకుడు

- కాకినాడ ప్రభుత్వాస్పత్రికి తరలించిన పోలీసులు.. అప్పటికే మృతి
- యువతి శరీరంపై 48 కత్తి పోట్లు
- పోలీసుల అదుపులో నిందితుడు
- ఘటనపై సీఎం జగన్ తీవ్ర దిగ్భ్రాంతి
- యువతి కుటుంబానికి అండగా ఉండాలని అధికారులకు ఆదేశం

సాక్షి, అమరావతి/కరప/కాకినాడ క్రైం/కొవ్వూరు: ప్రేమోన్మాది చేతిలో ఓ యువతి దారుణ హత్యకు గురైంది. తన ప్రేమను నిరాకరించిందన్న కక్షతో పట్టపగలు అతి కిరాతకంగా హత్య చేశాడు. కాకినాడ జిల్లా పెదపూడి మండలం కాండ్రేగుల సమీపంలో శనివారం ఈ దారుణం జరిగింది. కోనసీమ జిల్లా కె.గంగవరం మండలం గంగవరానికి చెందిన కాదా రాంబాబు బతుకుదెరువు కోసం హైదరాబాద్‌లో ఉంటున్నారు. ఆయన కుమార్తె దేవిక(21) కాకినాడ జిల్లా కరప మండలం కూరాడలోని అమ్మమ్మ కొప్పిశెట్టి చంద్రమ్మ ఇంటి వద్ద ఉంటూ కాకినాడ పీఆర్ కళాశాలలో డిగ్రీ చదువుతోంది. తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలం బాలవరం గ్రామానికి చెందిన గుబ్బల వెంకటసూర్యనారాయణ కూరాడలోని తన మేనమామ ఇంటి వద్ద ఖాళీగా ఉంటున్నాడు. కొంత కాలంగా దేవిక వెంటపడుతూ తనను ప్రేమించాలని వేధిస్తున్నాడు. వేధింపులు భరించలేక దేవిక ఈ విషయాన్ని బంధువులకు, పెద్దలకు చెప్పడంతో వారు యువకుడిని మందలించారు. అతడి మేనమామ కూడా యువకుడిని మందలించి ఏదైనా పనిచేసుకోవాలంటూ హైదరాబాద్‌కు పంపారు. కొద్దికాలానికే మళ్లీ అతను ఇక్కడికొచ్చాడు. ఈ నేపథ్యంలో శనివారం ఉదయం దేవిక కరపలోని ఓ షాపులో వస్తువులు తీసుకుని తిరిగి కూరాడకు బైక్‌పై బయలుదేరింది. పెదపూడి మండలం కాండ్రేగుల, కూరాడ గ్రామాల మధ్యలో ఆమె బైక్‌ను వెంకట సూర్యనారాయణ ఆపి.. తన బ్యాగ్‌లోంచి కత్తి తీసి దేవికను అత్యంత కిరాతకంగా నరికివేశాడు. పరిసర పొలాల్లో పనిచేసుకుంటున్న రైతులు, కూలీలు వచ్చి సూర్యనారాయణను పట్టుకుని చెట్టుకు కట్టేసి కొట్టారు. ఈ సమాచారం తెలుసుకున్న కాకినాడ రూరల్ సీఐ శ్రీనివాస్, పెదపూడి ఎస్ఐ వాసులు ఘటన స్థలానికి చేరుకుని రక్తపు మడుగులో కొన ఊపిరితో ఉన్న దేవికను 108లో కాకినాడ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించి అప్పటికే ఆమె మృతిచెందినట్లు ధ్రువీకరించారు. ఆమె శరీరంపై 48 కత్తి పోట్లున్నాయి. నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిందితుడి బ్యాగ్‌లో యాసిడ్ బాటిల్ కూడా ఉంది. సీఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో పెదపూడి, కరప పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. ఎంపీ వంగా గీత, ఎమ్మెల్యే కురసాల కన్నబాబు తదితరులు ఆస్పత్రిలో మృతదేహాన్ని పరిశీలించి, దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు.



కాండ్రేగుల సమీపంలో ప్రేమోన్మాది వెంకటసూర్యనారాయణను చెట్టుకుకట్టేసిన స్థానికులు (ఇన్‌సెట్) హత్యకు గురైన దేవిక

దిశ చట్టం ప్రకారం కఠిన చర్యలు: సీఎం జగన్

దేవిక హత్య ఘటనపై సీఎం వైఎస్ జగన్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. దిశ చట్టం ప్రకారం నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆదేశించారు. చట్టంలో పేర్కొన్న విధంగా త్వరతగతిన కేసు విచారణ పూర్తిచేసి, నిర్ణీత సమయంలోగా చార్జిషీటు దాఖలు చేయాల్సిందిగా పోలీసులకు స్పష్టం చేశారు. నిందితులు రెడ్ హేండెడ్‌గా పట్టుబడ్డ కేసుల విషయంలో దిశ చట్టంలో పేర్కొన్న మార్గదర్శకాల ప్రకారం ముందుకు సాగాలని సీఎం సూచించారు. తద్వారా నేరం చేసిన వ్యక్తికి కఠిన శిక్ష పడేలా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. బాధిత కుటుంబానికి తోడుగా నిలవాల్సిందిగా అధికారులను సీఎం జగన్ ఆదేశించారు.

వారంలోనే చార్జ్‌షీట్



ప్రేమోన్మాది చేతిలో దారుణ హత్యకు గురైన దేవిక మృతదేహాన్ని కాకినాడ ప్రభుత్వాస్పత్రిలో రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ చూసి తీవ్ర ఆవేదన చెందారు. మృతురాలి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ పూర్తి స్థాయి విచారణ జరిపి వారం రోజుల్లో చార్జిషీటు దాఖలు చేయాలని పోలీసుల్ని ఆదేశించినట్టు తెలిపారు. యువతి కుటుంబానికి అండగా ఉంటామన్నారు.

నిందితుడిపై రౌడీ షీటు: ఎస్పీ



దేవిక హత్య కేసులో నిందితుడు గుబ్బల వెంకటసత్యనారాయణపై రౌడీ షీటు తెరిచినట్టు జిల్లా ఎస్పీ రవీంద్రనాథ్‌బాబు చెప్పారు. కాకినాడలో ఆయన మీడియాతో మాట్లాడుతూ హత్యోదంతంపై వారం రోజుల్లో చార్జిషీటు దాఖలు చేస్తామని ఎస్పీ చెప్పారు. విచారణ కోసం ఫాస్ట్‌ట్రాక్ కోర్టు ఏర్పాటుకు అభ్యర్థిస్తామన్నారు. న్యాయశాఖ పరంగా కేసు విచారణను త్వరితగతిన పూర్తి చేసేందుకు న్యాయాధికారులను సంప్రదిస్తామన్నారు.

హోం మంత్రి ఆరా

దేవికను ప్రేమోన్మాది హతమార్చిన ఘటనపై రాష్ట్ర హోం మంత్రి తానేటి వనిత స్పందించారు. ఘటనపై ఆమె పోలీసు ఉన్నతాధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. నిందితుడిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. యువతి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

సర్పంచ్‌లను బిచ్చగాళ్లుగా చేశారు!

చంద్రబాబు నాయుడు

సాక్షి, అమరావతి: పంచాయతీల నిధులను మళ్లించి రాష్ట్ర ప్రభుత్వం సర్పంచులను బిచ్చగాళ్లుగా మార్చేస్తుందని టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు శనివారం ఓ ప్రకటనలో విమర్శించారు. రాజ్యాంగబద్ధంగా తమకు లభించిన హక్కుల కోసం సర్పంచ్‌లు చేపట్టిన నిరసనలను అణచివేయడం దారుణమని తెలిపారు. దారిమళ్లించిన 14,15 ఆర్థిక సంఘం నిధులు రూ. 8,700కోట్లను పంచాయతీ ఖాతాల్లో జమ చేయాలన్నారు.

మీ స్థలం ఎక్కడుంది మహారాజా!

- ఆస్పత్రిలో గజం స్థలం కూడా రాజులది లేదు
- మీ స్థలం ఉంటే నిరూపించండి
- నిబంధనల మేరకే ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిగా పెద్దాస్పత్రి
- డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి



విజయనగరం ఫోర్ట్: 'విజయనగరంలోని పెద్దాస్పత్రికి అశోక్ గజపతిరాజు భూములు ఇచ్చి ఉంటే అందుకు సంబంధించిన రుజువులు చూపించాలి. వాస్తవంగా అక్కడ వారికి సంబంధించి ఒక గజం స్థలం కూడా లేదు. ఆస్పత్రి పూర్తిగా ప్రభుత్వ స్థలంలో ఉంది. ఇందుకు మా వద్ద పూర్తి ఆధారాలు ఉన్నాయి. అందువల్ల అది ఇకపై ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిగా కొనసాగుతుంది' అని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి స్పష్టం చేశారు. స్థానిక ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాకు ప్రభుత్వ వైద్య కళాశాల వచ్చినందున నిబంధనల ప్రకారమే సర్వజన ఆస్పత్రిగా మార్చామని స్పష్టం చేశారు. 100 పడకలు ఉన్న ఆస్పత్రి సామర్థ్యం 500 నుంచి 750 పడకలకు పెరుగుతుందని, దీన్ని ఓర్చుకోలేక అశోక్‌గజపతిరాజు అసూయతనాన్ని బయట పెట్టుకున్నారని విమర్శించారు. దీనికి చంద్రబాబు, లోకేష్‌లు వంతపాడుతున్నారని మండిపడ్డారు. విజయనగరంలో పీవీజీ రాజు పేరును అశోక్‌గజపతిరాజు, విజయవాడలో ఎన్టీఆర్ పేరును చంద్రబాబు ఆట బొమ్మలా వాడుకోవడం పరిపాటి అని ఆయన విమర్శించారు.

ఘనంగా ఎస్ఆర్ఎం రెండో స్నాతకోత్సవం



చంద్రశేఖర్‌కు గౌరవ డాక్టరేట్‌ను ప్రదానం చేస్తున్న ఎస్ఆర్ఎం వర్సిటీ ప్రతినిధులు

మంగళగిరి: ఇంజనీరింగ్ పట్టభద్రులైన విద్యార్థులు నూతన ఆవిష్కరణలకు ప్రాణం పోయాలని కేంద్ర శాస్త్ర సాంకేతిక మంత్రిత్వశాఖ కార్యదర్శి డాక్టర్ శ్రీవారి చంద్రశేఖర్ సూచించారు. ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీ రెండో స్నాతకోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోవిడ్ తర్వాత భారత్‌లో పరిశోధనా రంగం ఎంతో మెరుగైందని చెప్పారు. వీసీ ప్రొఫెసర్ మనోజ్ అరోరా మాట్లాడుతూ స్నాతకోత్సవంలో 1,147 మంది విద్యార్థులకు డిగ్రీలు ప్రదానం చేశామన్నారు. ఎంబీఏ, బీటెక్, బీబీఏ కోర్సుల్లో ప్రతిభ కనబర్చిన 20 మందికి బంగారు, వెండి పతకాలను అందజేశారు. డాక్టర్ శ్రీవారి చంద్రశేఖర్‌కు గౌరవ డాక్టరేట్ ప్రదానం చేశారు. వర్సిటీ వ్యవస్థాపక కులపతి డాక్టర్ టీఆర్ పారివేందర్, ప్రెసిడెంట్ డాక్టర్ సత్యనారాయణన్, రిజిస్ట్రార్ డాక్టర్ ప్రేమ్‌కుమార్ పాల్గొన్నారు.

ADMISSION GUIDANCE -2022
At Lowest Package
MBBS
MD/MS
UNDER NRI / INSTITUTIONAL QUOTA
INDIA & GERMANY
Ph:9703403489



దేవోక్తి లేనియెడల జనులు కట్టులేక తిరుగుదురు. ధర్మశాస్త్రము ననుసరించువాడు ధన్యుడు.

– క్రైస్తవ ధర్మం

ఆ అగ్రిమెంట్‌లో తప్పేముంది?

పెద్దపెద్ద ప్రాజెక్టుల్లో ఈ తరహా నిష్పత్తి సర్వసాధారణం

65 మంది భూ యజమానులం ఇష్టపూర్వకంగానే ఒప్పందం చేసుకున్నాం

- విశాఖ, హైదరాబాద్‌లో 30:70 కంటే తక్కువతో ఒప్పందం జరిగిన ప్రాజెక్టులున్నాయి
- అవ్యాన్ రియల్టర్స్ నుంచి అష్యూర్ డెవలపర్స్‌కు ఒక్క రూపాయి కూడా రాలేదు
- ప్రాజెక్టు వ్యయం, సమయం దృష్టిలో పెట్టుకునే 30:70 అగ్రిమెంట్ చేసుకున్నాం
- ఇరవై ఏళ్లుగా పడుతున్న ఇబ్బందులు తొలగుతున్నందుకు సంతోషంగా ఉంది
- ఈ భూములు 22ఏలో ఉన్నా... సుప్రీంకోర్టు వరకూ అనుకూల ఆర్డర్లున్నాయి
- ఆ ఉత్తర్వుల ఆధారంగా గత ప్రభుత్వ హయాంలోనే 70 రిజిస్ట్రేషన్లు జరిగాయి
- సుప్రీంకోర్టు.. ధిక్కార ఉత్తర్వులిచ్చింది కాబట్టే ఈ ప్రభుత్వం 22ఏ నుంచి తొలగిస్తామంది
- ఇప్పటికైనా అలా చేస్తున్నందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు
- దీన్లో ఎలాంటి రాజకీయాలూ వద్దు... దుష్ప్రచారాన్ని తక్షణం ఆపండి
- దసపల్లా భూములపై వాటి యజమానులు, డెవలపర్ సంస్థ స్పష్టీకరణ



హైకోర్టు తీర్పును సవాలు చేస్తూ ప్రభుత్వం దాఖలు చేసిన స్పెషల్ లీవ్ పిటిషన్‌ను కొట్టివేస్తూ 2012 మొదట్లో సుప్రీం కోర్టు వెలువరించిన ఉత్తర్వులివి.



సుప్రీంకోర్టు ఉత్తర్వులను సవాలు చేస్తూ దాఖలైన రివ్యూ పిటిషన్‌ను అదే సంవత్సరంలో కొట్టివేస్తూ సర్వోన్నత న్యాయ స్థానం ఇచ్చిన తీర్పు.




రివ్యూ పిటిషన్‌ను కొట్టివేయటాన్ని సవాలు చేస్తూ దాఖలైన క్యూరేటివ్ పిటిషన్‌ను కూడా 2014లో సుప్రీం కోర్టు కొట్టివేసిన ఉత్తర్వులివి.



రివ్యూ, క్యూరేటివ్ పిటిషన్లను సైతం సుప్రీంకోర్టు కొట్టివేసిన తరవాత... ఇక హైకోర్టు తీర్పును అమలు చేయటం తప్ప ప్రభుత్వం చేయగలిగిందేమీ లేదని అప్పటి అడ్వకేట్ జనరల్ పి. వేణుగోపాల్ నాటి రాష్ట్ర ప్రభుత్వానికి 2015లో ఇచ్చిన అభిప్రాయమిది.

విశాఖపట్నంలోని దసపల్లా భూములకు సంబంధించి కొద్దిరోజులుగా తెలుగుదేశం పార్టీ, దాని మిత్రపక్షాలు చేస్తున్న దుష్ప్రచారాన్ని.... పుంఖానుపుంఖాలుగా ఎల్లో మీడియా వెలువరిస్తున్న పొంతనలేని కథనాల్ని ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న ఫ్లాట్ల యజమానులు, డెవలపర్లు ఖండించారు. ఇది పూర్తిగా కొందరు వ్యక్తుల ప్రయివేటు వ్యవహారమైనా... ఆ వ్యక్తులకు– డెవలపర్‌కు మధ్య జరిగిన ఒప్పందం పూర్తిగా వారికి సంబంధించినదే అయినా... దాన్ని కూడా తప్పుబడుతూ కథనాలు వెలువరించటంపై వారు విస్మయం వ్యక్తంచేశారు. నిజానికి భూ యజమానితో డెవలప్‌మెంట్ ఒప్పందం చేసుకున్నపుడు డెవలప్ చేసే నిర్మాణంలో తనకు ఎంత వాటా ఇవ్వాలనేది డెవలపర్ ఇష్టం. దానికి అంగీకరించాలా? వద్దా? అనేది భూ యజమానుల ఇష్టం. ఈ వాటా ఒకో ప్రాంతాన్ని బట్టి ఒక్కో రకంగా ఉంటుంది. డెవలపర్ నిర్మించబోయే బిల్డింగ్ స్థాయిని బట్టి ఈ వాటా మారుతుంటుంది. మరీ హైఎండ్ నిర్మాణాలైతే భూ యజమానికి తక్కువ వాటా ఇవ్వటం, సాధారణ నిర్మాణాలైతే కొంత ఎక్కువ వాటా ఇవ్వటం పరిపాటి. ఎందుకంటే హైఎండ్ నిర్మాణాలకు ఎక్కువ ఖర్చవుతుంది. దాన్ని డెవలపరే భరించాల్సి ఉంటుంది కనక. వీటన్నిటినీ దృష్టిలో పెట్టుకునే తాము ఒప్పందం చేసుకున్నా... అందులో విజయసాయి రెడ్డికి సంబంధం ఉందని, ప్రభుత్వం తప్పు చేసిందనే రీతిలో దారుణమైన కథనాలు వెలువరిస్తూ చేస్తున్న దుష్ప్రచారాన్ని వారు ఖండించారు. దీనిపై తమ వాదన కూడా వినాలంటూ శనివారమిక్కడ వాస్తవాలను వారు మీడియా ముందుంచారు. ఆ వివరాలివీ...



సాక్షి, విశాఖపట్నం

దసపల్లా భూముల విషయంలో ఎలాంటి రాజకీయ ప్రమేయం లేదని ఆ భూములను డెవలప్‌మెంట్‌కు తీసుకున్న అష్యూర్ డెవలపర్స్ ప్రతినిధులు స్పష్టం చేశారు. కోర్టుల్లో న్యాయపోరాటం చేస్తూ 20 ఏళ్లుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ప్రభుత్వం తమకు అనుకూలంగా నిర్ణయం తీసుకోవటం వల్ల ఆ ఇబ్బందులన్నీ తొలగిపోతున్నాయి కనక తాము 65 మందీ కలిసి ఇష్టపూర్వకంగా డెవలప్‌మెంట్ కోసం ఒప్పందం చేసుకున్నామని భూ యజమానులు స్పష్టంచేశారు. సుప్రీం కోర్టు దాకా తాము చేసిన న్యాయ పోరాటాన్ని... సుప్రీం కోర్టు తీర్పునిచ్చినా అమలు చేయకపోవటంతో చివరకు ప్రభుత్వం కోర్టు ధిక్కారం ఎదుర్కోవాల్సి రావటాన్ని, ఆ నేపథ్యంలో విధిలేక కోర్టు నిర్ణయాన్ని అమలు చేయటాన్ని ఈ సందర్భంగా వారు పరోక్షంగా గుర్తుచేశారు. శనివారమిక్కడ ఓ హోటల్లో మీడియా సమావేశం నిర్వహించి వాస్తవాలు వివరించారు. ఇటీవల కొందరు చేస్తున్న ఆరోపణలను, దుష్ప్రచారాన్ని ఇకనైనా ఆపాలని కోరారు. భూములు కొనుగోలు చేసినప్పటి నుంచి.. ఇటీవల జరిగిన అగ్రిమెంట్ వరకూ ప్రతి అంశం అందరి ఆమోదయోగ్యంతో, పారదర్శకంగా నిర్వహించినట్లు స్పష్టం చేశారు.

ఇంకా ఏమన్నారంటే...

అందరం ఇష్టపూర్వకంగానే ఒప్పందం చేసుకున్నాం

– జాస్తి బాలాజీ, భూ యజమాని

మా కుటుంబ సభ్యులకు ఇందులో ప్లాట్లున్నాయి. మా 65 మందిలో చాలా మంది బిల్డర్లు ఉన్నారు. ఈ ప్రాజెక్టు చేసేందుకు అందులో కొందరు ముందుకొచ్చారు కూడా. కాకపోతే మాలో మాకు విభేదాలు తలెత్తకుండా ఉండేందుకు బయటవాళ్లకు డెవలప్‌మెంట్‌కు విశాఖలో సిగ్నేచర్ భవనమైన ఆక్సిజన్ టవర్స్‌ను నిర్మించిన లాన్సమ్ ఉమేష్ మాకు ముందు నుంచీ పరిచయం ఉన్నారు. కాబట్టి వారిని సంప్రదించగా ప్రాజెక్టు డిజైన్‌తో ముందుకొచ్చారు. 20 ఫ్లోర్స్ కడతామని చెప్పారు. ఈ ప్రాజెక్టు వ్యయాన్ని దృష్టిలో పెట్టుకొని ఈ తరహాలో అగ్రిమెంట్ కుదుర్చుకున్నాం. భూములు 22ఏలో ఉన్నప్పటికీ.. పెండింగ్ రిజిస్ట్రేషన్‌లో ఉన్నా ఫర్వాలేదనే ఉద్దేశంతో వివిధ ప్రాంతాల్లో ఉన్న వారందరితో మాట్లాడి అగ్రిమెంట్‌కు వెళ్లాం. సుప్రీంకోర్టు... కోర్టు ధిక్కార పిటిషన్లో కూడా ఆదేశాలిచ్చింది కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం కచ్చితంగా 22ఏ నుంచి తొలగిస్తుందనే నమ్మకంతో అడుగులు వేశాం. అందరి ఇష్టపూర్వకంగానే అగ్రిమెంట్ కుదుర్చుకున్నాం తప్ప దీన్లో ఎవ్వరి బలవంతమూ లేదు.

ప్రభుత్వ నిర్ణయంతో ప్రతి ఒక్కరం ఆనందంగా ఉన్నాం

– కంకటాల మల్లిక్, భూ యజమాని

1996 నుంచి దసపల్లా హిల్స్‌లో నివాసముంటున్నాం. దసపల్లా ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్‌కు కార్యవర్గ సభ్యుడిగా కూడా ఉన్నా. గడిచిన 22 సంవత్సరాలుగా కోర్టు వివాదం వల్ల క్రయ విక్రయాలకు సంబంధించి దసపల్లాలో ఉన్న ప్రతి ఒక్కరం తీవ్ర ఇబ్బందులు పడుతూనే ఉన్నాం. 1990లో మా ఇల్లు పడగొట్టి కొత్తది కట్టేందుకు కూడా చాలా అవస్థలు పడ్డాం. అప్పట్లో మేం హైకోర్టుకు వెళ్లి అనుమతి తీసుకుని కట్టుకున్నాం. రెండు దశాబ్దాలకు పైగా వీటిని అమ్మలేక పోతున్నాం.. కొనలేకపోతున్నాం.. వీలునామా రాసినా ఇబ్బందులు తప్పటం లేదు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు 22ఏ నుంచి ఈ భూముల్ని తొలగించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకోవటం వల్ల దసపల్లాలో నివాసముంటున్న ప్రతి ఒక్కరూ సంతోషపడ్డాం.

గత ప్రభుత్వ హయాంలో 70 వరకూ రిజిస్ట్రేషన్లు జరిగాయి

– సుబ్బరాజు, భూ యజమాని, రాణి కమలాదేవి అడ్వకేట్

భూముల టైటిల్ కోసం సుప్రీం కోర్టు వరకూ వెళ్లాం. ప్రతి కోర్టులోనూ, ప్రతి కేసులోనూ మాకే అనుకూలంగా తీర్పు వచ్చింది. 22ఏ నుంచి తొలగించాలని 2014లోనే సుప్రీం కోర్టు ఆదేశాలిచ్చింది. కానీ కలెక్టర్ అమలు చేయలేదు. కోర్టు ఆయనకు నెల రోజుల జైలు శిక్ష కూడా విధించింది. దసపల్లా భూముల్లో చాలా వరకూ రాణి కమలాదేవి విక్రయించేశారు. 22ఏ నుంచి వీటిని తొలగించాలని 65 మంది ప్లాట్ ఓనర్స్ కోర్టుకి వెళితే... అనుకూలంగా తీర్పు వచ్చింది. అయితే.. రిజిస్టర్ చేసి.. 22ఏ నుంచి డాక్యుమెంట్లు రిలీజ్ చేయాలని కోర్టు స్పష్టం చేసినా.. సబ్‌రిజిస్ట్రార్లు మాత్రం చెయ్యలేదు. దీంతో మరోసారి కోర్టుకి వెళ్లాం. 22ఏలో ఉన్నప్పటికీ కోర్టు ఆర్డర్లు ఉంటే రిజిస్టర్ చేసుకోవచ్చు. గత ప్రభుత్వ హయాంలో 60 నుంచి 70 వరకూ ఈ తరహా రిజిస్టర్లు జరిగాయి. ఇప్పుడు అదే పద్ధతిలో మేం చేసుకుంటున్నాం.

విశాఖ, హైదరాబాద్‌లో ఇదే మాదిరిగా ఎన్నో ప్రాజెక్టులు

– ఉమేష్, అష్యూర్ డెవలపర్స్ భాగస్వామి

దసపల్లా భూముల అభివృద్ధికి సంబంధించి ఒక చదరపు గజానికి 12 అడుగులు భూ యజమానికి ఇవ్వాలని ఒప్పందం చేసుకున్నాం. అంటే 30: 70 నిష్పత్తిలో భూ యాజమానులకు, డెవలపర్లకు మధ్య ఒప్పందం కుదిరింది. ఈ నిష్పత్తి కొత్తదేమీ కాదు. విశాఖపట్నం, హైదరాబాద్ ఇతర నగరాల్లో 30 కంటే తక్కువ శాతం కూడా భూ యజమానులకు ఇచ్చిన సందర్భాలున్నాయి. హైదరాబాద్‌లో నేను చేసిన రెండు ప్రాజెక్టుల్లో 25:75 నిష్పత్తిలో ఒప్పందం కుదుర్చుకున్నాం. ఈ ప్రాజెక్టు విషయానికి వస్తే.. మొత్తం 1500 నుంచి 1800 అపార్ట్‌మెంట్స్ కట్టాలి. ఇందుకు ఎనిమిదేళ్లకి పైగా అవుతుంది. ఈ సమయంలో అన్ని ధరలూ పెరుగుతాయి. పైగా.. దసపల్లా భూములు కొండ ప్రాంతంలో ఉన్నాయి. పైపెచ్చు నగరం నడిబొడ్డున ఉన్నాయి కాబట్టి కంట్రోల్డ్ బ్లాస్ట్ చేసి రాళ్లని తొలగించలేం. రోప్ కటింగ్ లేదా కెమికల్ బ్లాస్ట్ చెయ్యాల్సి ఉంటుంది. ఇది ఖర్చుతో కూడుకున్న వ్యవహారం. పైగా భారీ ప్రాజెక్టుల్లో ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ రావడం, అపార్ట్‌మెంట్స్ సేల్స్ అవ్వడం మొదలైనవి చాలా ఆలస్యమవుతాయి. దీనివల్ల బిల్డర్లకు ఫైనాన్షియల్ ప్రెజర్స్ ఉంటాయి. నాణ్యత, మౌలిక సదుపాయాలు.. ఇలా వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకొని ఈ తరహా ఒప్పందం చేసుకున్నాం. దీనికి ప్లాట్ల యజమానులందరూ అంగీకరించిన తర్వాతే అగ్రిమెంట్ జరిగింది తప్ప.. రాజకీయ ఒత్తిడుల వల్లనేనంటూ వస్తున్న ఆరోపణల్లో ఒక్క శాతం కూడా నిజం లేదు. గతంలో ఎన్టీఆర్ ట్రస్టుకి పనిచేశాను. కానీ రాజకీయాల్లో లేను. అదేవిధంగా రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి నాకు 25 సంవత్సరాలుగా తెలుసు. ఆయన ప్రగతి భారతి ట్రస్టు స్థాపించిన నేపథ్యంలో... ఎన్టీఆర్ ట్రస్టు మాదిరిగానే ఇక్కడా ఎక్కువగా సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నా. అంతే తప్ప.. ఈ భూముల విషయంలోగానీ, రాజకీయం, బిజినెస్ విషయంలోగానీ ఆయన ప్రమేయం ఏమాత్రం లేదు.

ఏ సంస్థ నుంచి ఒక్క రూపాయి రాలేదు...

– గోపీనాథరెడ్డి, అష్యూర్ డెవలపర్స్ భాగస్వామి

ఇటీవల వస్తున్న కథనాల్లో వాస్తవం లేదు. అవ్యాన్ రియల్టర్ల నుంచి నిధులు వచ్చాయన్న ఆరోపణలు పూర్తిగా అబద్ధం. అవ్యాన్ డెవలపర్స్ నుంచి అష్యూర్ డెవలపర్స్‌కి ఈ ప్రాజెక్టు విషయంలో ఒక్క రూపాయి కూడా రాలేదు. కోవిడ్ సమయంలో ఇతర అవసరాల కోసం వచ్చిన మొత్తాన్ని దసపల్లా భూముల కోసం వచ్చినట్లుగా చూపిస్తూ దుష్ప్రచారం చేస్తున్నారు. దసపల్లా భూముల అభివృద్ధి ఒప్పందం విషయంలో ఏ విధమైన అవకతవకలు గానీ, రాజకీయ ప్రమేయం కానీ లేదు. పూర్తిగా బిజినెస్ పద్ధతిలోనే జరిగిన డీజీపీఏ అగ్రిమెంట్ ఇది. అంచనాల ప్రకారం సుమారు 29 లక్షల చదరపు టడుగులు నిర్మించవచ్చు. ఇందులో 9 లక్షల అడుగుల వరకూ భూ యజమానులకు ఇస్తున్నాం.



జనతంత్రం

వర్ధెల్లి మురళి

అనిశ్చిత ప్రాభవం!

రాజకీయ రంగంలో తెలంగాణ అస్తిత్వాన్ని భారత్ మింగేసింది. ఇప్పుడు దేశంలో అతిపెద్ద జాతీయ పార్టీగా ఉన్న భారతీయ జనతా పార్టీ తెలంగాణపై పట్టు కోసం సర్వశక్తులూ ఒడ్డేందుకు సిద్ధమైంది. దాన్ని అడ్డుకునేందుకు తెలంగాణ రాష్ట్ర సమితి భారత్ రాష్ట్ర సమితి (బీఆర్ఎస్)గా పరావర్తనం చెందింది. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్ ఇప్పుడు 'అబ్ దిల్లీ దూర్ నహీ' అనే కొత్త నినాదాన్ని వినిపిస్తున్నది. ఇక తెలంగాణలో అన్నీ జాతీయ పార్టీలే! బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్‌లకు తోడు సీపీఐ, సీపీఎం, బీఎస్పీ, ఎఐఎమ్ఐఎమ్ వంటి చిన్నకారు సన్నకారు పార్టీలది కూడా జాతీయ హోదానే! ఎమ్ఐఎమ్‌కు మూడు నాలుగు రాష్ట్ర శాసనసభల్లో ప్రాతినిధ్యం ఉన్నందువల్ల అది కూడా జాతీయ పార్టీగానే చలామణీ అవుతున్నది. వైఎస్ షర్మిల పార్టీ ఒక్కటే ప్రాంతీయ పార్టీ. కొన్ని మరీ చిన్న పార్టీలు ఉన్నా లేనట్టే లెక్క. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శుల విలాసం, నివాసం హైదరాబాదే కానీ, తెలంగాణలో ఆ పార్టీకి సైన్ బోర్డ్ కూడా మిగల్లేదు.

టీఆర్ఎస్ దక్షిణాదిలోని ఒక ప్రాంతీయ పార్టీ. ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు ఉప ప్రాంతీయ పార్టీగా కూడా పిలిచేవారు. అటువంటి పార్టీ ఉత్తరాదికి విస్తరించి అతి బలాఢ్యుడైన శత్రువును ఢీకొట్టగలదా? ఇప్పుడిదొక చర్చనీయాంశంగా మారింది. ఎందుకంటే, శ్రీశ్రీ చెప్పినట్టు 'అభాగ్యులం మేము, సరిహద్దులు దొరకని సంధ్యలలో మా సంచారం. అన్నీ సమస్యలే. సందేహాలే మాకు'. అప్పుడెప్పుడో 13 శతాబ్దాలకు పూర్వం ఉత్తరాది చక్రవర్తి హర్షవర్ధనుడు దక్షిణాదిపైకి దండెత్తి వచ్చాడట! దక్కన్ ప్రాంత చాళుక్య రాజు రెండో పులకేశి ఆ చక్రవర్తిని నర్మదా నది ఆవలి దాకా తరిమి తరిమి కొట్టాడట! 'కనోజ్ (హర్షుని రాజధాని) బహుత్ దూర్ హై' అని భావించి ఉంటాడు. అందుకని అక్కడి దాకా వెళ్లే ఆలోచన రెండో పులకేశి చేయలేదు.

స్వతంత్ర భారతదేశ చరిత్రలో కూడా దక్షిణాది నాయకుడెవరూ జాతీయ పార్టీని స్థాపించే ప్రయత్నం చేయలేదు. ఒక్క శ్రీమాన్ చక్రవర్తుల రాజగోపాలాచారి మాత్రమే నెహ్రూ విధానాలతో విభేదించి స్వతంత్ర పార్టీని స్థాపించారు. ప్రకాశం పంతులు, ఎన్‌జీ రంగా, గౌతు లచ్చన్న, బెజవాడ రామచంద్రారెడ్డి వగైరా ఆంధ్రా నాయకులు ఆయనకు అండగా నిలబడ్డారు. పార్టీ ప్రభావం మాత్రం ఉత్తరాదిలోనే ఎక్కువగా కనిపించింది. 1967–71 మధ్యకాలంలో 44 సీట్లతో లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్షంగా కూడా పనిచేసింది. స్పష్టమైన సిద్ధాంతాలు, విధానాల ప్రాతిపదిక మీద 'స్వతంత్ర పార్టీ' ఆవిర్భవించింది. సోషలిస్టు తరహా ఆర్థిక విధానాలకు ఆ పార్టీ బద్ధవ్యతిరేకి. పీవీ నరసింహారావు అమలుచేసిన ఆర్థిక సరళీకరణను ముప్ఫయ్యేళ్లు ముందుగానే 'స్వతంత్ర పార్టీ' ప్రవచించింది. కాలంతోపాటు కాకుండా ముప్ఫయ్యేళ్లు ముందు నడిచి అనతికాలంలోనే కాలధర్మం చెందింది. ఆ తర్వాత మరో దక్షిణాది నాయకుడు ఎవరూ జాతీయ పార్టీ పెట్టే ప్రయత్నం చేయలేదు. ఎమ్‌జీ రామచంద్రన్ నాయకత్వంలో ఏర్పడిన అన్నా డీఎమ్‌కే పార్టీకి ముందు ఆల్ ఇండియా అని తగిలించినప్పటికీ ఆ పార్టీ నాయకులెప్పుడూ రాజధాని ఎక్స్‌ప్రెస్‌ను ఎక్కే ఆలోచన చేయలేదు. ఎన్టీ రామారావు మాత్రం నేషనల్ పార్టీ కోసం కొన్ని కలలు కన్న తర్వాత నేషనల్ ఫ్రంట్‌తో సరిపెట్టుకున్నారు.

ఇన్నాళ్ల తర్వాత తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ దక్షిణాది జాతీయ పార్టీ అనే గాండీవాన్ని దసరా నాడు జమ్మిచెట్టు దించారు. ఈ సాహసం వెనుక కేసీఆర్ లక్ష్యం ఏమిటి? సవాలక్ష సందేహాల్లో మొదటి సందేహం, ప్రశ్నల పరంపరలో మొదటి ప్రశ్న ఇదే! గుజరాత్ మోడల్‌ను ప్రచారం చేసుకొని మోదీ అధికారంలోకి వచ్చాడు. తెలంగాణా మోడల్‌ను మేము జాతీయ రాజకీయాల్లో ప్రచారం చేసుకుంటామని వివిధ సందర్భాల్లో టీఆర్ఎస్ నాయకులు చెప్పుకొచ్చారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మోదీ మోడల్‌ను ఓడించడమా? కేసీఆర్ మోడల్‌ను గెలిపించడమా? ఏది టీఆర్ఎస్ ప్రధాన లక్ష్యం కానున్నది? వైరుధ్యం లేనట్టు కనిపిస్తున్న ఈ రెండంశాలూ ఒకటి కాదు. సినిమాల్లో బాలకృష్ణ డైలాగ్ మాదిరిగా 'బోత్ ఆర్ నాట్ సేమ్!' ఈ రెండు లక్ష్యాల్లో ఒక్కో దానికి ఒక్కో రకమైన కార్యాచరణ అవసరమవుతుంది.

మోదీని ఓడించడమే ప్రధాన లక్ష్యంగా ఉంటే, మరో జాతీయ పార్టీ కాంగ్రెస్‌ను బలహీనపరచాలనుకోవడం సరైన వ్యూహం కాకపోవచ్చు. కాంగ్రెస్ ఎంత దిగజారినా, ఇప్పటికీ సుమారు 170 లోక్‌సభ స్థానాల్లో బీజేపీని ముఖాముఖి ఎదుర్కొగల స్థితిలో ఉన్నది. కేరళలోని 20 స్థానాల్లో పోటీ కాంగ్రెస్ – లెఫ్ట్ కూటమిల మధ్యనే ఉంటుంది. ఇంకో ఇరవై సీట్లలో ప్రాంతీయ పార్టీలతో ప్రధాన పోటీలో ఉండగల స్థితిలో ఉన్నది. కాలం కలిసొస్తే ట్రిపుల్ డిజిట్‌ను అందుకోగల సామర్థ్యం ప్రతిపక్షాల్లో ఒక్క కాంగ్రెస్‌కు మాత్రమే ఉన్నది. సమాజ్‌వాది పార్టీ సుమారు 50 సీట్లలో బీజేపీకి పోటీ ఇవ్వగలదు. తృణమూల్ కాంగ్రెస్ 40 సీట్లలో, ఆర్‌జేడీ 25 సీట్లలో, బీజేడీ 20 స్థానాల్లో బీజేపీని ఎదుర్కొంటాయి. ఏపీ, తమిళనాడు రాష్ట్రాల్లో రెండు జాతీయ పార్టీలకూ ఠికానా లేదు. పైన చెప్పిన పార్టీలతో పోలిస్తే బీఆర్ఎస్ (టీఆర్ఎస్) ముఖాముఖి బీజేపీతో తలపడేది తక్కువ సీట్లలోనే! తెలంగాణలో హైదరాబాద్ పోను మిగిలిన 16 స్థానాల్లో ఇప్పుడున్న పరిస్థితి ప్రకారం ఎక్కువ చోట్ల త్రిముఖ పోటీ ఉంటుంది. తెలంగాణకు బయట బీఆర్ఎస్ బలంగా నిలబడగలిగిన లోక్‌సభ సీటు ఇప్పటికైతే ఒక్కటి కూడా లేదు.

బీఆర్ఎస్‌కు ఆంధ్రప్రదేశ్‌లో మద్దతు లభిస్తుందనుకోవడం భ్రమే అవుతుంది. తెలంగాణ 'ఇచ్చిన' కాంగ్రెస్‌నే నామరూపాలు లేకుండా చేశారు అక్కడి జనం. ఇక 'తెచ్చిన' కేసీఆర్‌ను ఆదరిస్తారంటే నమ్మడం కష్టం. అందుకు వాళ్ల కారణాలు వాళ్లకు ఉన్నాయి. ఉమ్మడి మద్రాసు రాష్ట్రం నుంచి విడిపోయిన తర్వాత ఒక మహానగరం లేని పరిస్థితిలో ఎలా ఉన్నదో అరవయ్యేళ్ల అనంతరం ఏపీ విభజన తర్వాత కూడా అదే పరిస్థితిలో ఉన్నది. విద్య, వైద్యం, ఉపాధి రంగాల్లో ఆశ్రయం కల్పించగల మహానగరం ఆవశ్యకతను ఇప్పుడు అందరూ గుర్తిస్తున్నారు. ఆధునిక ఆర్థిక వ్యవస్థలకు మహానగరాలే గ్రోత్ ఇంజన్లుగా మారుతున్నాయి. విలీనం – విభజన వంటి ప్రయోగాలు లేకుండా ఈ అరవయ్యేళ్లలో విశాఖపట్టణంపై ఫోకస్ పెట్టివుంటే అదొక మహానగరంగా అభివృద్ధి చెంది ఉండేదనీ, తాము మోసపోయామని వాళ్లు భావిస్తున్నారు.



> ఇన్నాళ్ల తర్వాత తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ దక్షిణాది జాతీయ పార్టీ అనే గాండీవాన్ని దసరా నాడు జమ్మిచెట్టు దించారు. ఈ సాహసం వెనుక కేసీఆర్ లక్ష్యం ఏమిటి? సవాలక్ష సందేహాల్లో మొదటి సందేహం, ప్రశ్నల పరంపరలో మొదటి ప్రశ్న ఇదే! గుజరాత్ మోడల్‌ను ప్రచారం చేసుకొని మోదీ అధికారంలోకి వచ్చాడు. తెలంగాణా మోడల్‌ను మేము జాతీయ రాజకీయాల్లో ప్రచారం చేసుకుంటామని వివిధ సందర్భాల్లో టీఆర్ఎస్ నాయకులు చెప్పుకొచ్చారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మోదీ మోడల్‌ను ఓడించడమా? కేసీఆర్ మోడల్‌ను గెలిపించడమా? ఏది టీఆర్ఎస్ ప్రధాన లక్ష్యం కానున్నది? వైరుధ్యం లేనట్టు కనిపిస్తున్న ఈ రెండంశాలూ ఒకటి కాదు. సినిమాల్లో బాలకృష్ణ డైలాగ్ మాదిరిగా 'బోత్ ఆర్ నాట్ సేమ్!' ఈ రెండు లక్ష్యాల్లో ఒక్కో దానికి ఒక్కో రకమైన కార్యాచరణ అవసరమవుతుంది.

ఇటువంటి పరిస్థితుల్లో బీఆర్ఎస్‌కు ఆంధ్రప్రదేశ్ టఫ్ టాస్క్‌గానే ఉండబోతున్నది. కర్ణాటకలో జేడీఎస్ మీద కేసీఆర్ ఆశలు పెట్టుకున్నట్టు కనిపిస్తున్నది. అక్కడ కాంగ్రెస్ – బీజేపీల మధ్య ఏర్పడిన పోటాపోటీ వాతావరణంలో జేడీఎస్ పలుకుబడి నానాటికీ క్షీణిస్తున్నది. మహారాష్ట్ర, తమిళనాడు, గుజరాత్ రాష్ట్రాల్లోని తెలుగు ప్రాంతాలపై నమ్మకం పెట్టుకోవడం కూడా కష్టం. ఆయా రాష్ట్రాల్లోని ప్రధానస్రవంతి రాజకీయాలకు భిన్నంగా భాషాపరమైన మైనారిటీలు వ్యవహరించడం సాధారణంగా జరగదు. మోదీ ప్రభుత్వాన్ని వచ్చే ఎన్నికల్లో ఓడించడమే బీఆర్ఎస్ ప్రధాన లక్ష్యమైతే కేసీఆర్ గతంలో చెప్పినట్టు ఫెడరల్ ఫ్రంట్ ప్లస్ కాంగ్రెస్ కూటమే మెరుగైన ప్రత్యామ్నాయమవుతుంది. అప్పుడు కేసీఆర్ జాతీయపార్టీ అవసరం ఉండదు.

ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ అంపశయ్య మీద ఉన్నదనే అభిప్రాయం బీఆర్ఎస్ పార్టీలో ఉన్నది. పార్టీ ఎగ్జిక్యూటివ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇదే అభిప్రాయాన్ని బహిరంగంగానే చెప్పారు. ఇక కాంగ్రెస్ పార్టీ కోలుకునే పరిస్థితి లేదనే అంచనాతో ఆ స్థానాన్ని తమ జాతీయ పార్టీ భర్తీ చేయాలని వారు భావిస్తున్నారు. తెలుగు సినిమాలు కంటెంట్‌తో పాన్ ఇండియా సినిమాలుగా వెలుగుతున్న విషయాన్ని కేటీఆర్ పదేపదే గుర్తుచేస్తున్నారు. కంటెంట్‌తోనే పాన్ ఇండియా పార్టీ కూడా సక్సెస్ కొట్టగలదనే ధీమా ఆయనలో ఉన్నది. తెలంగాణా అభివృద్ధి మోడలే ఆ కంటెంట్! అధికారంలోకి వచ్చిన తర్వాత తాము అమలు చేసిన అభివృద్ధి కార్యక్రమాలను విస్తృతంగా ప్రచారం చేసి దేశం దృష్టిని ఆకర్షించాలని బీఆర్ఎస్ ప్లాన్ చేసుకుంటున్నది. ముఖ్యంగా రైతులను, దళిత వర్గాలను ఫోకస్ సెక్షన్లుగా ఎంపిక చేసుకున్నట్లు కనిపిస్తున్నది. రైతు బంధు, దళిత బంధు, సాగునీరు, తాగునీరు, నిరంతర విద్యుత్ వంటి అంశాలనూ, తెలంగాణలోని సంక్షేమ పథకాలనూ విస్తృతంగా ప్రచారం చేయాలని భావిస్తున్నారు.

ఇక్కడే ఒక సమస్య ఉన్నది. తాము అమలు చేసిన పథకాలు దేశమంతటా జైత్రయాత్రకు ఉపకరిస్తాయని ఒకపక్క ఆ పార్టీ నేతలు నమ్ముతున్నారు. మరోపక్క మునుగోడు అసెంబ్లీ ఉపఎన్నికల కోసం రెండు గ్రామాలకో ఎమ్మెల్యేను, పది గ్రామాలకో మంత్రిని నియమించి పద్మవ్యూహాన్ని ప్రయోగిస్తున్నారు. ఎందుకింత కురుక్షేత్ర యుద్ధ సన్నద్ధత? అధికారంలో ఉన్న పార్టీ ఒక అసెంబ్లీ ఉపఎన్నికలో గెలవడం కోసం ఆపసోపాలు పడవలసిన పరిస్థితి ఎందుకొచ్చింది? పైగా అక్కడ అధికార పార్టీకే ఎక్కువ అనుకూలతలున్నాయి. కాంగ్రెస్ తరపున గెలిచిన అభ్యర్థి బీజేపీ తరపున పోటీ చేస్తున్నాడు. ఆ పార్టీకి అక్కడ పెద్దగా బలం లేదు. హుజూరాబాద్‌లో మాదిరిగా కాంగ్రెస్ పార్టీ పూర్తిగా చేతులెత్తేసే పరిస్థితి లేదు. ఆ పార్టీ పునాదులు బలంగానే ఉన్నాయి. గట్టిగానే పోటీలో నిలబడగలుగుతుంది. రెండు ప్రతిపక్షాల మధ్య ఓట్ల చీలిక అధికార పార్టీకి రాచబాటే కదా! అయినా ఎందుకో ఆ ధీమా కనిపించడం లేదు. ఈ పరిస్థితి మునుగోడుకే పరిమితమా? రాష్ట్రమంతటా ఉన్నదా అనేది ఇంకా అంతుబట్టడం లేదు.

ఇప్పుడు మన సమాజంలో మిలీనియల్స్ తరం, ఆ తర్వాతి (Z) తరం క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నాయి. వారి ఆలోచనలే సమాజ అభిప్రాయంగా రూపుదిద్దుకుంటున్నాయి. సోషల్ మీడియాను పరిపాలిస్తున్నది వారే! వారి దృష్టిలో ప్రభుత్వ పాలన, సంక్షేమాలకు అర్థాలు మారిపోయాయి. సామాజిక పెన్షన్లు హక్కులుగా మారిపోయాయి. నేటి యువతరం తారకమంత్రం సాధికారత. వెనుకబడిపోయిన సమస్త వర్ణాలు, వర్గాలు, మహిళలు సాధికారతను కోరుకుంటున్నారు. నాణ్యమైన విద్య, నాణ్యమైన వైద్యం, ఎదిగేందుకు సమానమైన అవకాశాలు అందుబాటులో ఉండటమే సాధికారత మార్గాలుగా యువతరం భావిస్తున్నది. మారుతున్న ఆలోచనల్ని గ్రహించి పబ్లిక్ పల్స్ పట్టుకోగలిగితే బీఆర్ఎస్‌కు ప్రయోజనం కలగవచ్చు. డిసెంబర్‌లో పార్టీ మొదటి బహిరంగ సభ జరిగి పార్టీ ప్రణాళిక విడుదలయ్యే వరకు ఊహాగానాలు, సందేహాలు సందడి చేస్తూనే ఉంటాయి.

ఆ పార్టీ ప్రణాళిక కార్యక్రమం పబ్లిక్‌లో విడుదలై కంటెంట్ నచ్చితే, కేసీఆర్ పంచ్ డైలాగులు పేలితే బొమ్మ పాన్ ఇండియా హిట్ కావచ్చు. అవుతుందనే ఆశిద్దాం. బీఆర్ఎస్ హడావిడి ఇండియాలో ఏమోగానీ తెలంగాణలో గులాబీ పార్టీకి కొంత మేరకు ఉపయోగపడవచ్చని రాజకీయ పరిశీలకుల అభిప్రాయం. మైనారిటీల ఓట్లు, లెఫ్ట్ భావజాలం ఓట్లు (కమ్యూనిస్టు పార్టీల ఓట్ల కంటే ఇవే ఎక్కువ) కాంగ్రెస్‌ను కాదని గులాబీ పార్టీ వెనుక సమీకృతమయ్యే అవకాశాలుంటాయి. అందుకోసమే కాంగ్రెస్ పార్టీని జీవచ్ఛవంగా అభివర్ణిస్తున్నారు. మోదీ ప్రభుత్వం కూడా ఈ మూడేళ్లలో వ్యతిరేక ఓటును బాగానే సంపాదించుకున్నది. అవీ గులాబీ ఖాతాలో పడవచ్చు. రాష్ట్ర ప్రభుత్వ వ్యతిరేకతను కేంద్ర ప్రభుత్వ వ్యతిరేకత న్యూట్రలైజ్ చేయవచ్చు. వెరసి రాష్ట్రంలో కొంత ఉపయోగం జరగవచ్చు. చిన్న పామునైనా పెద్ద కర్రతో కొట్టాలనే సామెత తెలిసిందే. రాష్ట్రస్థాయి లక్ష్యసాధన కోసం జాతీయ స్థాయి ఆయుధం ధరిస్తే తప్పేమున్నది?

vardhelli1959@gmail.com

గ్రహం అనుగ్రహం

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, శరదృతువు, ఆశ్వయుజ మాసం; **తిథి:** పౌర్ణమి రా.2.23 వరకు, తదుపరి బ. పాడ్యమి, **నక్షత్రం:** ఉత్తరాభాద్ర సా.5.16 వరకు, తదుపరి రేవతి; **వర్జ్యం:** లేదు; **దుర్ముహూర్తం:** సా.4.05 నుండి 4.53 వరకు; **సూర్యోదయం:** 5.55; **సూర్యాస్తమయం:** 5.41; **రాహుకాలం:** సా.4.30 నుంచి 6.00 వరకు; **యమగండం:** ప.12.00 నుంచి 1.30 వరకు

మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షి బదులుగా ఇతర దినపత్రికలు వేస్తున్న యెడల టోల్ ఫ్రీ నెంబర్‌కు ఉ. 7.00 గం.ల నుండి రా. 8.00 గం.ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.

టోల్ ఫ్రీ నం: 1800 425 9899

అక్రమ రిజిస్ట్రేషన్లు.. సబ్ రిజిస్ట్రార్, తహసీల్దార్ అరెస్టు

మరో ముగ్గురు వీఆర్‌వోలు కూడా..

- ఇదే వ్యవహారంలో గత నెలలో ఏడుగురి అరెస్టు
- ఒకరి పేరుతో ఉన్న భూములకు వారికి తెలియకుండా మరొకరికి రిజిస్ట్రేషన్లు
- చిత్తూరులో రూ.50 కోట్లకు పైగా విలువ చేసే భూములకు అక్రమ రిజిస్ట్రేషన్లు
- సబ్ రిజిస్ట్రార్‌ను సస్పెండ్ చేసిన రిజిస్ట్రేషన్ల శాఖ


తహసీల్దార్ సుబ్రహ్మణ్యం


సబ్ రిజిస్ట్రార్ శ్రీధర్ గుప్తా

చిత్తూరు అర్బన్/చిత్తూరు కార్పొరేషన్: ఓ స్థలానికి సంబంధించి యజమాని ఒకరైతే.. వాళ్లకే తెలియకుండా మరొకరి పేరిట రూ.కోట్లు విలువ చేసే భూములను అక్రమ రిజిస్ట్రేషన్లు చేస్తున్న ముఠాను గత నెలలో చిత్తూరు పోలీసులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. తాజాగా ఇదే కేసులో చిత్తూరు జిల్లాకు చెందిన తహసీల్దార్ ఐ.సుబ్రహ్మణ్యం, సబ్ రిజిస్ట్రార్ జె.శ్రీధర్ గుప్తా, వీఆర్‌వోలు ధనుంజయ, ఎం.శివనారాయణ, కె.బాబును శనివారం పోలీసులు అరెస్టు చేశారు. ఈ వివరాలను ఎస్పీ రిషాంత్‌రెడ్డి ఓ ప్రకటనలో మీడియాకు వెల్లడించారు. చిత్తూరు నగరంలో దాదాపు రూ.50 కోట్లకు పైగా విలువ చేసే భూములు, ఇంటి స్థలాలను రిజిస్ట్రేషన్ శాఖ, రెవెన్యూ శాఖ అధికారుల సాయంతో సురేంద్రబాబు తదితరులు ఓ ముఠాగా ఏర్పడి వేరేవారికి కట్టబెట్టారు. దీంతో సురేంద్రబాబుతో పాటు మొత్తం ఏడుగురిని సెప్టెంబర్ 30న అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ కేసులో మరిన్ని అక్రమాలు జరిగినట్లు ఎస్పీ రిషాంత్‌రెడ్డి దృష్టికి రావడంతో ఆయన లోతుగా దర్యాప్తు చేయించారు.

అక్రమాలు బయటపడింది ఇలా..

చిత్తూరుకు చెందిన బాలగురునాథంకు చెందిన ఐదెకరాల స్థలాన్ని సురేంద్రబాబు ముఠా.. యాదమరి మండలం మాధవరం పంచాయతీకి చెందిన ఎబినైజర్, పూపతమ్మ, మురళి, శివకుమార్, చిట్టిబాబు, చిత్తూరుకు చెందిన నితీష్‌కు రూ.75 లక్షలకు అమ్మేశారు. తాము మోసపోయామని, ఎలాంటి లింకు డాక్యుమెంట్లు లేకుండా విలువైన స్థలాలను తమకు రిజిస్ట్రేషన్ చేసి ఏమార్చారని ఎబినైజర్ గత నెల 25న యాదమరి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ కేసును విచారించిన పోలీసులు ఎబినైజర్ కొన్న స్థలం బాలగురునాథంకు చెందిందిగా గుర్తించారు. ఈ భూమిని గ్రామకంతం భూమిగా పేర్కొంటూ ధ్రువీకరణ పత్రాలు ఇవ్వడంలో రెండేళ్ల క్రితం చిత్తూరు తహసీల్దార్‌గా పనిచేసి, ప్రస్తుతం పుత్తూరు తహసీల్దార్‌గా ఉన్న ఐ.సుబ్రహ్మణ్యం, చిత్తూరు వీఆర్‌వోలు ధనంజయ, కె.బాబు, శివనారాయణ కీలకపాత్ర పోషించినట్టు పోలీసుల దర్యాప్తులో తేలింది. అలాగే రిజిస్ట్రేషన్ శాఖలో ఈకేవైసీ చేయడం, ఉద్యోగుల లాగిన్, పాస్‌వర్డ్‌తోపాటు ప్రభుత్వ సమాచారాన్ని దళారులకు ఇవ్వడంలో ఇక్కడ పనిచేసే అధికారులు, సిబ్బంది హస్తం ఉన్నట్లు వెల్లడైంది. దీంతో సబ్ రిజిస్ట్రార్ శ్రీధర్ గుప్తాను పోలీసులు అరెస్టు చేశారు. అరెస్టయిన ప్రభుత్వ అధికారులు నకిలీ రిజిస్ట్రేషన్ల కుంభకోణంలో పెద్ద మొత్తంలో నగదు రూపేణా లబ్ధి పొందినట్టు ఆధారాలు సేకరించారు. ఈ అరెస్టులు ఇంతటితో ఆగవని, మరికొంతమంది హస్తం ఉందని, వారిని కూడా త్వరలోనే అరెస్టు చేస్తామని ఎస్పీ రిషాంత్ రెడ్డి తెలిపారు.

సబ్ రిజిస్ట్రార్‌ను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు..

చిత్తూరు అర్బన్ జాయింట్-1 సబ్ రిజిస్ట్రార్ శ్రీధర్ గుప్తాను సస్పెండ్ చేస్తూ స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ శాఖ డీఐజీ గిరిబాబు ఉత్తర్వులు జారీ చేశారు. నకిలీ రిజిస్ట్రేషన్లపై స్పందించిన ఆయన జిల్లా రిజిస్ట్రార్ శ్రీనివాసరావును విచారణ అధికారిగా నియమించారు. విచారణలో శ్రీధర్ గుప్తా అక్రమాలకు పాల్పడ్డారని తేలింది. దీంతో ఆయనను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. విచారణ పూర్తయ్యే వరకు చిత్తూరు దాటివెళ్లవద్దని ఆదేశించారు.

ఆ అర్హత కేసీఆర్‌కు లేదు: సోము వీర్రాజు

నెల్లూరు (బారకాసు): గతంలో ఆంధ్రులను పాలేగాళ్లు.. ద్రోహులుగా వర్ణించిన కేసీఆర్‌కు జాతీయ పార్టీ పెట్టే అర్హత లేదని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సోమువీర్రాజు అన్నారు. శనివారం నెల్లూరులోని పార్టీ జిల్లా కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రాన్ని సక్రమంగా నడపలేని వ్యక్తి జాతీయ స్థాయిలో కొత్త పార్టీ పెట్టడం విడ్డూరంగా ఉందన్నారు. జాతి అంటే అర్థం తెలియని వ్యక్తి కేసీఆర్ అనీ, అలాంటి వ్యక్తికి జాతీయ పార్టీ పెట్టే నైతిక హక్కు లేదన్నారు. మతి భ్రమించడంతోనే కేటీఆర్ ఆర్‌ఎస్‌ఎస్ అధినేతపై అనవసర వ్యాఖ్యలు చేశారని మండిపడ్డారు. కేసీఆర్ కుమార్తె కవిత ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో చిక్కుకున్నారని, వీరి కుటుంబ పాలనకు తెలంగాణలో రాబోయే రోజుల్లో ఓటమిపాలు కానుందని వ్యాఖ్యానించారు. ఎన్నికల తర్వాత బీఆర్‌ఎస్ పార్టీ వీఆర్‌ఎస్ తీసుకోవాల్సి ఉంటుందన్నారు.

శ్రీవారి సర్వ దర్శనానికి 48 గంటలు

గోగర్భం డ్యామ్ వద్దకు చేరుకున్న క్యూ లైన్

తిరుమల: తిరుమల శ్రీవారి దర్శనానికి శనివారం భక్తులు పోటెత్తారు. పెరటాసి నెల మూడో శనివారం కావడంతో రద్దీ పెరిగిపోయింది. వైకుంఠం క్యూ కాంప్లెక్స్-2, నారాయణగిరి ఉద్యానవనాల్లోని అన్ని షెడ్లు నిండిపోయాయి. క్యూలైన్లు గోగర్భం డ్యాం వద్దకు చేరుకున్నాయి. సర్వదర్శనానికి 48 గంటలు పడుతోంది. నడకమార్గంలో భక్తులు భారీగా తిరుమలకు వస్తున్నారు. శుక్రవారం అర్ధరాత్రి వరకు 70,007 మంది స్వామి వారిని దర్శించుకున్నారు. 42,866 మంది తలనీలాలు సమర్పించారు. శ్రీవారికి కానుకల రూపంలో రూ.4.25 కోట్లు లభించాయి.

స్వామి వారిని దర్శించుకున్న ప్రముఖులు

శ్రీవారిని శనివారం ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా, ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ దుర్గాప్రసాదరావు, కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శివశంకరే గౌడ, తమిళనాడు మాజీ సీఎం పన్నీర్ సెల్వం, పుదుచ్చేరి హోం మంత్రి నమశ్శివాయం, విశాఖ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ, సినీ నటి గౌతమి, తెలంగాణ ప్రభుత్వ విప్ వినయ్ భాస్కర్, ఇండియన్ క్రికెటర్ కేదార్ జాదవ్ దర్శించుకున్నారు.


ఆలయం వెలుపల జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా

హత్యాయత్నం కేసులో మహిళా ఎస్‌ఐ అరెస్ట్

- జడ్జి అరెస్ట్‌కు హైకోర్టు అనుమతి కోరిన పోలీసులు
- ఓ కానిస్టేబుల్, జడ్జి కారు డ్రైవర్ సైతం అరెస్ట్
- రియల్టర్‌ను హతమార్చేందుకు నిందితుల విఫల యత్నం

అల్లిపురం (విశాఖ దక్షిణ): రియల్ ఎస్టేట్ వ్యాపారిని హత్య చేసేందుకు ప్రయత్నించిన కేసులో ప్రత్యక్ష సంబంధం ఉన్న ఆనందపురం క్రైం ఎస్‌ఐ నాగమణితో పాటు భీమిలి ఫస్ట్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కారు డ్రైవర్ అప్పలరెడ్డిని మహారాణిపేట పోలీసులు శనివారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. సీఐ జి.సోమశేఖర్ శనివారం తెలిపిన వివరాల ప్రకారం.. ఈ ఏడాది జూన్ 19న మహారాణిపేట కలెక్టర్ కార్యాలయం సమీపంలోని ఓ అపార్ట్‌మెంట్‌లో నివసిస్తున్న రియల్ ఎస్టేట్ వ్యాపారి రాజేష్‌పై కోస్టల్ బ్యాటరీ వద్ద ఇద్దరు వ్యక్తులు దాడి చేశారు. ఈ ఘటనలో నిందితులైన గనగళ్ల రాజు, కూర్మాన రామస్వామిలను జూలై 1న అరెస్ట్ చేశారు. నిందితులిచ్చిన సమాచారం మేరకు ఆనందపురం క్రైం కానిస్టేబుల్ ప్రమోద్, మరో నిందితుడు తరుణ్‌లను జూలై 4న అరెస్ట్ చేశారు.

తీగ లాగితే..: రియల్ ఎస్టేట్ వ్యాపారిపై తొలుత దాడి జరిగినట్టు భావించిన పోలీసులు ఆ తరువాత లోతైన విచారణ జరిపారు. తీగ లాగితే డొంక కదిలిన చందంగా.. రియల్ ఎస్టేట్ వ్యాపారిని హతమార్చేందుకు నిందితులు ప్రయత్నించినట్టు తేలింది. దీంతో కేసును హత్యాయత్నం చేసినట్టుగా మార్పు చేశారు. నిందితుల కాల్‌డేటా ఆధారంగా ఆరిలోవ చినగదిలికి చెందిన కిలాని జ్యోతి రఘునాథ్, ఫిషింగ్ హార్బర్ ప్రాంతంలోని గొల్లవీధికి చెందిన వాడమొదుల క్రాంతికుమార్, వాడమొదుల మహేష్ (ఎలకడు), కొత్త జాలరిపేటకు చెందిన గుంటు హరి (ఫకీర్)ను కూడా అరెస్ట్ చేశారు. తాజాగా కేసుతో ప్రత్యక్ష సంబంధం ఉన్న భీమిలి ఫస్ట్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి సోదరి, ఆనందపురం క్రైం ఎస్‌ఐ నాగమణితో పాటు జడ్జి కారు డ్రైవర్ అప్పలరెడ్డిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఫస్ట్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జిని కూడా అరెస్ట్ చేసేందుకు హైకోర్టు ఆదేశాల కోసం వేచి ఉన్నట్టు పోలీసులు తెలిపారు.

ముప్పుతిప్పలు చూపించిన నిందితులు: ఈ కేసులో పోలీసులే నిందితులు కావడంతో చాలా అడ్డంకులు సృష్టించారు. పరారైన తరువాత తొలుత విజయవాడ, తరువాత చెన్నై, బెంగళూరు, హైదరాబాద్, ఒడిశా తదితర ప్రాంతాలను, 8 సిమ్ కార్డులను మారుస్తూ పోలీసులను తప్పుదోవ పట్టించారు. ఫోన్ కాల్‌లో కాకుండా వాట్సప్ కాల్‌లో మాట్లాడుకోవడం ద్వారా పోలీసులకు సమాచారం తెలియకుండా జాగ్రత్త పడ్డారు. చివరకు నిందితులు ఒడిశాలో ఉన్నట్టు అందిన సమాచారంతో డీసీపీ సుమిత్ గౌడ్ సారథ్యంలోని బృందం వారిని ఎట్టకేలకు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించింది.

మంత్రి సురేష్‌కు అరుదైన గౌరవం

ప్రతిష్టాత్మక ఐఈటీఈ ఫెలోగా ఎన్నిక



సాక్షి, అమరావతి: రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్‌కు అరుదైన గౌరవం లభించింది. ఆయన ప్రతిష్టాత్మక ఇన్‌స్టిట్యూషన్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ టెలికమ్యూనికేషన్ ఇంజనీర్స్(ఐఈటీఈ) ఫెలోగా ఎన్నికయ్యారు. సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ (ఎస్‌ఐఆర్‌వో) గుర్తింపుతో 1953లో ఏర్పడిన ఈ సొసైటీలో సైన్స్ అండ్ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్స్, టెలికమ్యూనికేషన్, ఐటీ రంగాలకు చెందిన నిష్ణాతులు సభ్యులుగా ఉంటారు. ఢిల్లీ కేంద్రంగా ఉన్న ఈ సంస్థ తరఫున 1.25 లక్షల మందికి పైగా నిపుణులు దేశ, విదేశాల్లో 63 కేంద్రాల ద్వారా సేవలు అందిస్తున్నారు. మంత్రి డాక్టర్ సురేష్‌ను ఐఈటీఈ సొసైటీ విజయవాడ కేంద్రం నిర్వహించే కార్యకలాపాల్లో పాల్గొనాలని కోరింది. డాక్టర్ సురేష్ కర్ణాటకలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(ఎన్‌ఐటీ)లో సివిల్ ఇంజనీరింగ్ పూర్తి చేసి భారతీయ రైల్వేలో చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. ఆయన తన ఉద్యోగానికి రాజీనామా చేసి దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రోత్సాహంతో రాజకీయాల్లోకి వచ్చారు. రాజకీయాల్లో బిజీగా ఉన్నా ఇంజనీరింగ్‌లో పరిశోధనలు చేసి కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్‌లో పీహెచ్‌డీ అందుకున్నారు.

వీఆర్వో సంస్థ సేవలు ప్రశంసనీయం

- రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎం.గంగారావు
- పెదకాకానిలో ఘనంగా విలేజ్ రీ కన్‌స్ట్రక్షన్ ఆర్గనైజేషన్ గోల్డెన్ జూబ్లీ వేడుకలు


మాట్లాడుతున్న హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎం గంగారావు తదితరులు

పెదకాకాని: నిరుపేద కుటుంబాల్లో వెలుగులు నింపిన విలేజ్ రీ కన్‌స్ట్రక్షన్ ఆర్గనైజేషన్ (వీఆర్వో) సేవలు ప్రశంసనీయమని రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎం.గంగారావు అన్నారు. వీఆర్వో సంస్థ గోల్డెన్ జూబ్లీ వేడుకలు పెదకాకానిలోని సంస్థ కార్యాలయ ఆవరణలో శనివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎం.గంగారావు, ప్రత్యేక అతిథిగా తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ చైర్మన్ జి.చంద్రయ్య, ఆహ్వాన అతిథిగా రాష్ట్ర అడ్వకేట్ జనరల్ సుబ్రహ్మణ్యం శ్రీరామ్ హాజరయ్యారు. వీఆర్వో సంస్థ ప్రెసిడెంట్, విశ్రాంత ఐఏఎస్ అధికారి టి.గోపాలరావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో జస్టిస్ గంగారావు మాట్లాడుతూ బెల్జియంకు చెందిన ఫాదర్ విండీ ఎస్‌జె ఇండియాలో వీఆర్వో సంస్థను ఏర్పాటు చేసి ప్రకృతి విపత్తుల సమయంలో సాయం చేయడం అభినందనీయమన్నారు. తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ చైర్మన్ జస్టిస్ జి.చంద్రయ్య మాట్లాడుతూ దేశాభివృద్ధిలో స్వచ్ఛంద సంస్థల పాత్ర కీలకమైనదని తెలిపారు. తొలుత ఫాదర్ విండీ, రాబర్ట్‌వోచర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. సంస్థలో విశేష సేవలు అందిస్తున్న ప్రతినిధులను సత్కరించారు. కార్యక్రమంలో వీఆర్వో సంస్థ బెల్జియం సభ్యులు తయోవాస్, రాంకుబట్టు, షబీనా, రూతురోజన్, సంస్థ డైరెక్టర్ పీటర్ డానియెల్, అసోసియేట్ డైరెక్టర్ వేళాంగిణి రాజు, బార్ అసోసియేషన్ చైర్మన్ గంటా రామారావు పాల్గొన్నారు.

జేసీ ప్రభాకర్‌రెడ్డిని రెండోరోజూ ప్రశ్నించిన ఈడీ

సాక్షి, హైదరాబాద్: మనీలాండరింగ్‌కు పాల్పడినట్లు అభియోగాలు ఎదుర్కొంటున్న తాడిపత్రి మునిసిపల్ చైర్‌పర్సన్ జేసీ ప్రభాకర్‌రెడ్డిని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అధికారులు హైదరాబాద్ కార్యాలయంలో శనివారం వరుసగా రెండోరోజు సైతం సుదీర్ఘంగా ప్రశ్నించారు. శుక్రవారం దాదాపు 9 గంటలపాటు విచారించిన అధికారులు... శనివారం ఉదయం 10 గంటల నుంచే ఆయనను ప్రశ్నించడం ప్రారంభించారు. స్క్రాప్‌గా కొన్న బీఎస్-3 వాహనాలను బీఎస్-4 వాహనాలుగా పేర్కొంటూ తప్పుడు పత్రాలు సృష్టించడమే కాకుండా వాటిని విక్రయించేందుకు డమ్మీ కంపెనీలు సృష్టించి భారీ ఎత్తున మనీలాండరింగ్‌కు పాల్పడినట్లు ఈడీ అధికారులు అనుమానిస్తున్నారు. అమ్మకాలు, నిధుల మళ్లింపునకు సంబంధించిన ఆధారాలు ముందుంచి జేసీని అధికారులు ప్రశ్నించారు. జేసీ కుటుంబం నిర్వహిస్తున్న జటాధర ఇండస్ట్రీస్ పేరుతో వాహనాలు కొనుగోలు చేసినట్లు తెలిసింది. తప్పుడు పత్రాల సృష్టికి సంబంధించి గతంలో ఏపీ రవాణా శాఖ నమోదు చేసిన కేసుల వివరాలను కూడా ఈడీ అధికారులు సేకరించినట్లు తెలిసింది.

3 రోజుల పాటు మల్లన్న స్పర్శ దర్శనం రద్దు


క్యూలైన్‌లో భక్తులు

శ్రీశైలం టెంపుల్: వరుస సెలవుల నేపథ్యంలో శ్రీశైల క్షేత్రానికి శనివారం భక్తులు పోటెత్తారు. రద్దీ దృష్ట్యా శని, ఆది, సోమవారాల్లో 3 రోజుల పాటు మల్లన్న స్పర్శ దర్శనాన్ని ఆలయాధికారులు తాత్కాలికంగా రద్దు చేశారు. స్వామివారి గర్భాలయ అభిషేకాలు కూడా నిలిపివేశారు. మల్లన్న అలంకార దర్శనానికి అవకాశం కల్పిస్తున్నారు. రద్దీ దృష్ట్యా భక్తులందరికీ స్వామిఅమ్మవార్ల సౌకర్యవంతమైన దర్శనం కల్పించేందుకు స్పర్శ దర్శనం నిలుపుదల చేసినట్లు ఆలయాధికారులు తెలిపారు. మంగళవారం నుంచి యథావిధిగా స్పర్శ దర్శనాలు, గర్భాలయ అభిషేకాలు కొనసాగుతాయి.

కవి 'అనామధేయుడు' మృతి

రాజమండ్రి: 'అనామధేయుడు' పేరుతో చిరపరిచితుడైన కవి జొరిగే వెంకట నారాయణమూర్తి (51) కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన శనివారం ఉదయం రాజమండ్రిలో మృతి చెందారు. జేవీఎన్ మూర్తిగా చిరపరిచితుడు అయిన ఆయన.. విద్యార్థి దశ నుంచే రాడికల్ ఉద్యమాల వైపు ఆకర్షితుడయ్యారు. పీపుల్స్‌వార్ రాజకీయాల్లో అజ్ఞాతవాసం గడిపారు. విరసంలో కార్యవర్గ సభ్యుడిగా, 'అరుణతార'కు మేనేజర్‌గా పనిచేశారు. విజయవాడ సమీపంలోని పోరంకి జేవీఎన్ స్వస్థలం అయినా.. ఆయన జీవితమంతా ఒంగోలులో గడిచింది. రాజమండ్రి పార్కులో పడి ఉన్న మూర్తి మృతదేహాన్ని ఆయన జేబులో ఉన్న సెల్ సాయంతో పోలీసులు గుర్తించారు.

బెయిల్ పిటిషన్ల విచారణపై స్పష్టత

కీలక తీర్పు వెలువరించిన హైకోర్టు ధర్మాసనం

- పిటిషన్‌ను మొదటిసారి ఏ జడ్జి కొట్టేస్తారో ఆయనే రెండోసారీ విచారించాలి
- ఆ జడ్జి పదవీ విరమణచేస్తే రోస్టర్ ప్రకారం విచారణ
- హైకోర్టు స్టాండింగ్ ఆర్డర్-282 సుప్రీంకోర్టు తీర్పునకు విరుద్ధం
- అందువల్ల దాన్ని కొట్టేస్తున్నాం
- హైకోర్టు ధర్మాసనం తీర్పు



సాక్షి, అమరావతి : బెయిల్ పిటిషన్ల విచారణకు సంబంధించి హైకోర్టు మరింత స్పష్టతనిస్తూ కీలక తీర్పు వెలువరించింది. బెయిల్ కోసం ఎవరైనా హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేసుకున్నప్పుడు ఆ వ్యాజ్యాలను మొదటిసారి ఏ న్యాయమూర్తి అయితే విచారించి కొట్టేస్తారో, అదే న్యాయమూర్తి ఆ వ్యక్తులు రెండోసారి దాఖలు చేసుకునే బెయిల్ పిటిషన్లను విచారించాల్సి ఉంటుందని హైకోర్టు స్పష్టంచేసింది. ఒకవేళ ఆ న్యాయమూర్తి అందుబాటులో లేకపోవడం, పదవీ విరమణ చేయడం వంటి సందర్భాల్లో రెండోసారి దాఖలు చేసే బెయిల్ పిటిషన్‌ను రోస్టర్ ప్రకారం బెయిల్ పిటిషన్ల సబ్జెక్టు ఎవరికి ఉంటుందో ఆ న్యాయమూర్తే విచారిస్తారని స్పష్టంచేసింది. ఒకవేళ మొదటిసారి బెయిల్ పిటిషన్‌ను విచారించిన ధర్మాసనంలోని ఇద్దరు న్యాయమూర్తుల్లో ఒకరు అందుబాటులో లేకపోవడమో, పదవీ విరమణ చేయడమో చేసి ఉంటే, రెండో న్యాయమూర్తి ఏ ధర్మాసనంలో ఉంటే ఆ ధర్మాసనానికి ఆ బెయిల్ పిటిషన్‌ను పంపాల్సి ఉంటుందని తెలిపింది. మొదటిసారి బెయిల్ పిటిషన్‌ను విచారించిన న్యాయమూర్తే రెండోసారి దాఖలుచేసే బెయిల్ పిటిషన్‌ను విచారించాల్సిన అవసరంలేదన్న హైకోర్టు స్టాండింగ్ ఆర్డర్ (ఎస్ఓ)-282 సుప్రీంకోర్టు తీర్పునకు విరుద్ధమని తేల్చిచెప్పింది. అందువల్ల ఆ ఎస్ఓను కొట్టేస్తున్నట్లు హైకోర్టు తెలిపింది. ఈ నేపథ్యంలో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజే) నుంచి పాలనాపరమైన అనుమతి తీసుకుని ఈ విధానం అమలు విషయంలో తగిన ఉత్తర్వులు జారీచేయాలని రిజిస్ట్రీని ఆదేశించింది. ఈ మేరకు ప్రధాన న్యాయమూర్తి (సీజే) జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రా, న్యాయమూర్తి జస్టిస్ డీవీఎస్ఎస్ సోమయాజులు ధర్మాసనం ఇటీవల తీర్పునిచ్చింది.

ఆ జడ్జి వద్దకే మా వ్యాజ్యాలు పంపండి..

రెండు వేర్వేరు కేసుల్లో ఇద్దరు వ్యక్తులు బెయిల్ కోసం హైకోర్టులో క్రిమినల్ పిటిషన్లు దాఖలు చేశారు. రోస్టర్ ప్రకారం ఇవి న్యాయమూర్తి జస్టిస్ చీమలపాటి రవి ముందు విచారణకు వచ్చాయి. పిటిషనర్ల తరఫు న్యాయవాదులు స్పందిస్తూ, గతంలో పిటిషనర్ల బెయిల్ పిటిషన్లపై న్యాయమూర్తి జస్టిస్ సత్తి సుబ్బారెడ్డి విచారించి వాటిని కొట్టేశారని తెలిపారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గతంలో పిటిషనర్ల బెయిల్ పిటిషన్లను ఏ న్యాయమూర్తి అయితే విచారించారో రెండోసారి కూడా అదే న్యాయమూర్తి విచారించాల్సి ఉందన్నారు. అందువల్ల ఈ వ్యాజ్యాలను సత్తి సుబ్బారెడ్డి వద్దకే పంపాలని కోరారు. దీంతో జస్టిస్ రవి ఈ రెండు వ్యాజ్యాలను కూడా ప్రధాన న్యాయమూర్తి అనుమతితో గతంలో ఏ న్యాయమూర్తి విచారించారో ఆ న్యాయమూర్తి ముందే ఉంచాలని రిజిస్ట్రీని ఆదేశించారు. దీంతో రిజిస్ట్రీ ఈ వ్యాజ్యాలను పాలనపరమైన నిర్ణయం నిమిత్తం సీజే ముందుంచింది. హైకోర్టు స్టాండింగ్ ఆర్డర్స్-282 ప్రకారం బెయిల్ పిటిషన్లు గతంలో విచారించిన న్యాయమూర్తి వద్దకే వెళ్లాల్సిన అవసరంలేదని, రోస్టర్ ప్రకారం ప్రస్తుతం ఎవరు బెయిల్ పిటిషన్లను విచారిస్తున్నారో వారి వద్దకే వెళ్లాల్సి ఉంటుందని రిజిస్ట్రీ వర్గాలు ప్రధాన న్యాయమూర్తికి వివరించాయి.

రిజిస్ట్రీతో విభేదించిన సీజే..

అయితే, హైకోర్టు స్టాండింగ్ ఆర్డర్‌తో సీజే విభేదించారు. ఇది సుప్రీంకోర్టు తీర్పునకు విరుద్ధమని స్పష్టంచేశారు. హైకోర్టు స్టాండింగ్ ఆర్డర్స్, సుప్రీంకోర్టు తీర్పునకు మధ్య వైరుధ్యం ఉన్న నేపథ్యంలో ఈ వ్యాజ్యాలపై న్యాయపరమైన ఆదేశాలు జారీచేసేందుకు వాటిని ధర్మాసనం ముందుంచాలని సీజే పాలనాపరమైన ఆదేశాలు జారీ చేశారు. దీంతో రోస్టర్ ప్రకారం ఈ వ్యాజ్యాలు సీజే జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రా నేతృత్వంలోని ధర్మాసనం ముందు విచారణకు వచ్చాయి. ఈ సందర్భంగా అటు పిటిషనర్ల తరఫు న్యాయవాదులు, ఇటు రాష్ట్ర పబ్లిక్ ప్రాసిక్యూటర్ యర్రంరెడ్డి నాగిరెడ్డి వాదనలు వినిపిస్తూ.. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ఓ వ్యక్తి లేదా వ్యక్తులు దాఖలు చేసే బెయిల్ పిటిషన్‌ను మొదటిసారి ఏ న్యాయమూర్తి విచారిస్తారో ఆ న్యాయమూర్తే ఆ వ్యక్తి లేదా వ్యక్తులు రెండోసారి దాఖలు చేసే బెయిల్ పిటిషన్ కూడా విచారించాల్సి ఉంటుందన్నారు.

'సుప్రీం' తీర్పు చాలా స్పష్టంగా ఉంది..

ధర్మాసనం కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తంచేసింది. షహజాద్ హసన్ వర్సెస్ ఇష్తిక్ హసన్‌ఖాన్ కేసులో సుప్రీంకోర్టు 1987లో ఈ విషయంపై తీర్పునిచ్చిందని, ఆ తరువాత ఈ తీర్పును పునరుద్ఘాటిస్తూ సుప్రీంకోర్టు 1989, 1992, 2002, 2010, 2014, 2019 సంవత్సరాల్లో పలు తీర్పులిచ్చిందని ధర్మాసనం గుర్తుచేసింది. సుప్రీంకోర్టు తీర్పుల నేపథ్యంలో బెయిల్ పిటిషన్లను ఎవరు విచారించాలన్న దానిపై చాలా స్పష్టత ఉందని తెలిపింది. దీంతో సుప్రీంకోర్టు తీర్పునకు విరుద్ధంగా ఉన్న హైకోర్టు స్టాండింగ్ ఆర్డర్-282ను కొట్టేస్తున్నట్లు ధర్మాసనం తన తీర్పులో పేర్కొంది. సీఆర్‌పీసీ సెక్షన్లు 438, 439, 389 కింద గానీ, మరే ఇతర చట్టం కిందైనా గానీ దాఖలు చేసుకునే బెయిల్ పిటిషన్‌ను మొదట ఏ న్యాయమూర్తి అయితే విచారించి కొట్టేస్తారో, అదే న్యాయమూర్తి ఆ తరువాత న్యాయమూర్తే ఆ వ్యక్తి లేదా వ్యక్తులు దాఖలు చేసుకునే బెయిల్ పిటిషన్/బెయిల్ పిటిషన్లను విచారించాల్సి ఉంటుందని తేల్చిచెప్పింది. ఈ తీర్పును పాటించేందుకు వీలుగా తగిన ఉత్తర్వులు జారీచేయాలని రిజిస్ట్రీని ధర్మాసనం ఆదేశించింది. ప్రస్తుత తమ తీర్పునకు అనుగుణంగా తమ ముందున్న క్రిమినల్ పిటిషన్లను గతంలో ఏ న్యాయమూర్తి విచారించారో ఆ న్యాయమూర్తి ముందుంచాలని రిజిస్ట్రీని ధర్మాసనం ఆదేశించింది.

దక్షిణ మధ్య రైల్వే
మమ్మల్ని అనుసరించండి @SCRailwayIndia
ద.మ.రైల్వే టెండరు ప్రకటనల వివరాలకు మా వెబ్‌సైట్: www.scr.indianrailways.gov.inలో చూడవచ్చును

ఓపెన్ ఇ-టెండరు నోటీసు నం.B/E.EGS/08/2022 తేది: 07-10-2022

దిగువ తెలిపిన పనుల కోసం భారత రాష్ట్రపతి తరఫున దిగువ సంతకందారు దిగువ తెలిపిన తేదీల నాడు 15.00 గం. వరకు ఇ-టెండరు కోరుతున్నారు.

క్ర.సం.:1, టెండరు నం. B/E.29/I/EGS/17/22-23 పని పేరు: విజయవాడ డివిజన్- సీనియర్ డివిజనల్ ఫైనాన్స్ మేనేజర్, విజయవాడ ఆఫీస్‌కు మరమ్మతులు - ఎలక్ట్రికల్ జనరల్ పోర్షన్ పనులు. పూర్తి చేయవలసిన కాలం: 6 నెలలు, టెండరు విలువ: రూ.1587319/-, బయానా/ బిడ్ సెక్యూరిటీ: రూ.31800/-, టెండరు డాక్యుమెంట్ ధర: లేదు, ముగింపు తేది: 31-10-2022.

క్ర.సం.:2, టెండరు నం. B/E.29/I/EGS/18/22-23 పని పేరు: విజయవాడ & కాకినాడ-మెయింటెనెన్స్ డిపోస్/షెడ్ యార్డ్ వాషింగ్/ సిక్‌లైన్‌లో HOG కోచ్‌ల నిర్వహణ కోసం 750 Volts పవర్ సప్లయ్ ఏర్పాటు చేయుట. పూర్తి చేయవలసిన కాలం: 12 నెలలు, టెండరు విలువ: రూ.24431082/-, బయానా/ బిడ్ సెక్యూరిటీ: రూ.272200/-, టెండరు డాక్యుమెంట్ ధర: లేదు, ముగింపు తేది: 28-10-2022.

కాబోయే టెండరుదార్లు ఏదైనా టెండరు కొరకు ఏవైనా మార్పులు/ సవరణలు గమనించేందుకు టెండరు ముగింపు తేదికి ముందు వెబ్‌సైట్ www.ireps.gov.in చూడవలసిందిగా సూచించబడుతున్నారు.

డివిజనల్ రైల్వే మేనేజర్ (ఎలక్ట్రికల్), విజయవాడ

టెండరు నోటీసు నం.CRS/E.12/2022-23

దిగువ తెలిపిన టెండరు నం.కు సంబంధించి భారత రాష్ట్రపతి తరఫున వ్యవహరిస్తున్న ADEE/CRS/TPTY వారు ఇ-టెండర్లు కోరుతున్నారు. ముగింపు తేది దిగువ తెలిపిన తేదీన 10.00 గం. వరకు ఉంటుంది. బిడ్డర్లు ముగింపు తేది మరియు సమయం వరకు మాత్రమే తమ అసలు/ సవరించిన బిడ్లను దాఖలు చేయవలెను. ఈ టెండరుకు సంబంధించి మాన్యువల్ ఆఫర్లు అనుమతించబడవు మరియు ఏదైనా అట్టి మాన్యువల్ ఆఫర్లు అందితే తిరస్కరించబడతాయి.

క్ర.సం.:1, టెండరు నం.CRS-E-12-2022-23 పని పేరు: CRS/TPTY 2 [illegible] రూ.48,31,398/-, [illegible] రూ.96,700/-, పూర్తి చేయవలసిన కాలం: 24 నెలలు, ముగింపు తేది: 05-11-2022న 10.30 గం. [illegible] www.ireps.gov.in [illegible]

[illegible]

క్ర.సం.:1, టెండరు నం.77-CAO-C-SC-2022 తేది:30-09-2022 [illegible] అంచనా వ్యయం: రూ.4,27,22,011.73, బయానా: రూ.3,63,600.00, పూర్తిచేయు కాలవ్యవధి: 06 (ఆరు) నెలలు, తెరుచు తేది: 24-10-2022న 15.00 గం.

క్ర.సం.:2, టెండరు నం.78-CAO-C-SC-2022 తేది:03-10-2022 [illegible] అంచనా వ్యయం: రూ.46,40,29,707.14, బయానా: రూ.24,70,200.00, పూర్తిచేయు కాలవ్యవధి: 18 (పద్దెనిమిది) నెలలు, తెరుచు తేది: 28-10-2022న 15.00 గం.

క్ర.సం.:3, టెండరు నం.79-CAO-C-SC-2022 తేది:03-10-2022 పని పేరు: SCR కన్‌స్ట్రక్షన్ ఆర్గనైజేషన్- సికింద్రాబాద్ డివిజన్- కాజీపేట మరియు కొండపల్లి స్టేషన్ల మధ్య ప్రతిపాదిత 3వ లైన్ - వరంగల్ (మినహా) మరియు నెక్కొండ (మినహా) స్టేషన్ల మధ్య కి.మీ. 373.00 నుండి కి.మీ. 407.00 వరకు ట్రీ లైన్స్ 3RP/20RP మార్పు కోసం SWP/LWR/CWR కు రైల్ జాయింట్స్ వెల్డింగ్ కోసం సింగిల్ షాట్ క్రూసిబుల్ ఉపయోగించడం ద్వారా ఆటోమేటిక్ ట్యాపింగ్ థింబిల్‌తో 60 kg/60Kg (UIC)/ 60E1-R 260 రైల్ జాయింట్స్ అండ్ ఇన్-సిటు వెల్డింగ్ కొరకు AT వెల్డ్ పోర్షన్స్ సరఫరా చేయుట. అంచనా వ్యయం: రూ.2,15,30,612.00, బయానా: రూ.2,57,700.00, పూర్తిచేయు కాలవ్యవధి: 06 (ఆరు) నెలలు, తెరుచు తేది: 28-10-2022న 15.00 గం.

క్ర.సం.:4, టెండరు నం.80-CAO-C-SC-2022 తేది:03-10-2022 పని పేరు: SCR కన్‌స్ట్రక్షన్ ఆర్గనైజేషన్- సికింద్రాబాద్ డివిజన్- కాజీపేట మరియు కొండపల్లి స్టేషన్ల మధ్య ప్రతిపాదిత 3వ లైన్-దోర్నకల్ జంక్షన్ మరియు మోటుమర్రి (మినహా) స్టేషన్ల మధ్య అంటే కి.మీ. 460.00 నుండి కి.మీ. 520.00 మధ్య ప్రతిపాదిత అలైన్‌మెంట్/ స్టేషన్ యార్డుల పొడవునా మెషీన్‌తో పగులగొట్టిన, పరిశుభ్రమైన, గట్టి, యాంగులర్ మరియు మన్నికైనా బ్లాస్ట్ బల్లాస్ట్ సరఫరా మరియు పేర్చటం. అంచనా వ్యయం: రూ.17,79,43,735.00, బయానా: రూ.10,39,700.00, పూర్తిచేయు కాలవ్యవధి: 13 (పదమూడు) నెలలు, తెరుచు తేది: 28-10-2022న 15.00 గం.

[illegible] www.ireps.gov.in [illegible]

A1173

డిప్యూటీ చీఫ్ ఇంజినీర్/ కన్‌స్ట్రక్షన్/ సికింద్రాబాద్

తదుపరి టెండరు నిబంధనలు / వివరాల కోసం మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కోసం దయచేసి వెబ్‌సైట్ https://www.ireps.gov.in చూడగలరు www.scr.indianrailways.gov.in

తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి
టెండరు ప్రకటన

ఒక సంవత్సర కాలానికి మద్రాస్ రిఫైనరీస్ లిమిటెడ్, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్, మనాలి, చెన్నై, తమిళనాడు నుండి గ్యాస్ ప్లాంట్, TTD, తిరుమల-517504కి LP బల్క్ గ్యాస్ రవాణా చేసేందుకుగాను సర్వీసులు అందించేందుకు ఇ-టెండరు కోరబడుతుంది. డౌన్‌లోడ్ ప్రారంభం: 10-10-2022, ముగింపు: 25-10-2022. బయానా మొత్తం: రూ.1,25,000/-. టెండరు ప్రకటన మరియు టెండరు వివరాల కొరకు వెబ్‌సైట్ http://www.tirumala.org మరియు https://tender.apeprocurement.gov.in కి లాగాన్ కావలెను. వివరాల కోసం సంప్రదించండి ఫోన్: 0877-2263668.

Roc No.PR4/13947/Adv.No.241/PRO/2022, Dt:08.10.2022 — ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్

INDIAN RED CROSS SOCIETY
ANDHRA PRADESH STATE BRANCH,
RAJ BHAVAN, VIJAYAWADA

NOTICE OF THE ANNUAL GENERAL MEETING

Notice under Rule 11 (4) (Schedule-II) of IRCS, Branch Committees Rules, 2017, is hereby given that the **Annual General Meeting of the Indian Red Cross Society,** Andhra Pradesh State Branch will be held **at 11.30 AM on 28th October, 2022 at S.S. Convention, Pitchaiah Street, Y.V.Rao Hospital Road, Labbipet, Vijayawada-520010, A.P.,** to transact the business as prescribed therein.

Sd/- A.K.PARIDA, I.A.S.(Retd.)
General Secretary & CEO

ANDHRA PRADESH STATE COUNCIL OF HIGHER EDUCATION
ATMAKUR (V), MANGALAGIRI (M), GUNTUR DIST.

APICET ADMISSIONS - 2022 NOTIFICATION

Eligible and qualified candidates of APICET-2022 seeking admission into 1st Year MBA/ MCA Post Graduation Programs offered under the Government / Private / Minority / Unaided Institutions in the state of Andhra Pradesh for the academic year 2022-23 are informed to register on line at **cets.apsche.ap.gov.in** from **09-10-2022 to 12-10-2022** and upload scanned copies of valid ICET-2022 score card and all other relevant Certificates. OC/BC candidates have to pay the processing fee of Rs.1200/- and SC/ST candidates Rs.600/- through online payment. For all other details refer to the detailed notification placed on the website: **cets.apsche.ap.gov.in**
(Note: No Separate Notification will be issued for the counselling process)

Date: 08-10-2022 — CONVENOR, ICET ADMISSIONS-2022

GOVERNMENT OF ANDHRA PRADESH
DEPARTMENT OF TECHNICAL EDUCATION
APPOLYCET-2022 ADMISSIONS
SPOT ADMISSIONS NOTIFICATION

The Qualified/not qualified/not appeared in **APPOLYCET-2022** and eligible candidates, desirous of seeking admission into Diploma Courses are informed that Spot admissions for the leftover vacancies will be conducted on **13-10-2022** at respective institutions / Polytechnics. For complete information refer the website: **https://appolycet.nic.in**

Date : **08-10-2022**
Place: **Mangalagiri**

Sd/- C. Naga Rani, I.A.S.,
Convenor & DTE

GOVERNMENT OF ANDHRA PRADESH
MUNICIPAL ADMINISTRATION DEPARTMENT
MACHILIPATNAM MUNICIPAL CORPORATION
'e' - PROCUREMENT NOTICE

Tender Notice No's	Item No's	Name of the Work	E.C.V. Rs. in Lakhs
13/MMC/GGMP/2022-23	41 Works	Providing CC roads, CC drains and pipelines various places in Machilipatnam Municipal Corporation.	1,63,31,008/-

1) Bid document Download starting Date : 07-10-2022 10:30 PM
2) Bid document Download End Date : 25-10-2022 10:00 AM
3) Last Date & time for Receipt of Bids : 25-10-2022 10:30 AM
4) Technical Bid opening date : 25-10-2022 11:00 AM

Name and Address : **Municipal Commissioner, Machilipatnam**
Pin Code : No. 521 001, Fax : 08672-222856
Further details can be seen @ 'e' procurement market place **www.eprocurement.gov.in**

Sd/- (G. Chandraiah)
Municipal Commissioner,
Machilipatnam Municipal Corporation

క్లుప్తంగా...

ఉప ఎన్నికలో శివసేన పేరు, గుర్తు వాడొద్దు

షిండే, ఠాక్రే వర్గాలకు ఈసీ ఆదేశం

న్యూఢిల్లీ: అంధేరీ ఈస్ట్ అసెంబ్లీ స్థానానికి జరగబోయే ఉప ఎన్నికలో శివసేన పేరు, ఎన్నికల గుర్తు 'విల్లు, బాణం'ను ఏక్‌నాథ్ షిండే, ఉద్ధవ్ ఠాక్రేవర్గాలు ఉపయోగించుకోకుండా ఎన్నికల సంఘం(ఈసీ) నిషేధం విధించింది. పార్టీ పేరు, ఎన్నికల గుర్తు వాడుకోవద్దని రెండు వర్గాలను ఆదేశించింది. ఈ మేరకు శనివారం మధ్యంతర ఉత్తర్వు జారీ చేసింది. ఈ ఉప ఎన్నిక కోసం ఏవైనా మూడు నచ్చిన పేర్లను, అందుబాటులో ఉన్న గుర్తుల్లో కొన్నింటిని ఎంపిక చేసుకొని, సోమవారంలోగా తమకు తెలియజేయాలని సూచించింది. వాటిని రెండు వర్గాల అభ్యర్థులకు కేటాయిస్తామని పేర్కొంది. పార్టీ ఎన్నికల గుర్తును తమ అభ్యర్థికే కేటాయించాలని షిండే వర్గం కోరగా ఈసీ తిరస్కరించింది. శివసేన ఈ ఏడాది జూన్‌లో రెండుగా చీలిపోయిన సంగతి తెలిసిందే. అసలు శివసేన తమదంటూ షిండే, ఠాక్రే వర్గాలు వాదిస్తున్నాయి. దీనిపై ఎన్నికల సంఘమే నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు తేల్చిచెప్పింది. పార్టీపై హక్కును నిరూపించుకోవడానికి అక్టోబర్ 7లోగా ఆధారాలు సమర్పించాలని ఇరువర్గాలకు ఈసీ ఆదేశించింది.

నేటి నుంచి ఉద్ధవ్ వర్గం 'మహా ప్రబోధన్ యాత్ర'

థానె: శివసేన ఉద్ధవ్ ఠాక్రే వర్గం ఆదివారం నుంచి మహా ప్రబోధ్ యాత్ర ద్వారా జన బాహుళ్యంలోకి వెళ్లేందుకు ఏర్పాట్లు చేసుకుంది. సీఎం షిండే కంచుకోటగా ఉన్న థానె నుంచే యాత్రకు శ్రీకారం చుట్టనుంది. రాష్ట్ర వ్యాప్తంగా ర్యాలీలు చేపట్టి, ప్రజల మద్దతు కూడగట్టేందుకు, తమ కార్యకర్తల్లో ఉత్తేజం నింపేందుకు ఈ యాత్రను తలపెట్టినట్లు ఉద్ధవ్ వర్గం నేత చింతామణి ఖర్నీస్ చెప్పారు. ప్రస్తుత సీఎం ఏక్‌నాథ్ షిండే తిరుగుబాటుతోనే శివసేన, కాంగ్రెస్, ఎన్సీపీల సంకీర్ణ మహా వికాస్ అఘాడీ ప్రభుత్వం జూన్‌లో పతనమైన విషయం తెలిసిందే.

సీబీఐ తర్వాత.. ఇక ఈడీ వంతు: తేజస్వీ

న్యూఢిల్లీ/పట్నా: రైల్వే కుంభకోణంలో తన తల్లిదండ్రులు లాలూ ప్రసాద్ యాదవ్, రబ్రీ దేవిల పేర్లను చేరుస్తూ సీబీఐ చార్జిషీటు వేయడంపై బిహార్ ఉప ముఖ్యమంత్రి తేజస్వీ యాదవ్ స్పందించారు. ఇందులో కొత్తేమీ లేదని వ్యాఖ్యానించారు. బీజేపీ దెబ్బతిన్నప్పుడల్లా ఇవి జరగడం మామూలేనని పేర్కొన్నారు. 'బిహార్‌లో అధికారం కోల్పోవడంతో బీజేపీకి మాతో సమస్యలు ఏర్పడుతున్నాయి. మరోవైపు, బీజేపీకి దీటుగా ప్రతిపక్ష పార్టీలన్నీ కలిసి మహాఘత్ బంధన్ ఏర్పాటు చేస్తున్నాయి. ఈ పరిణామాలతోనే దర్యాప్తు సంస్థలను మాపైకి ఉసి గొలుపుతూ అధికార దుర్వినియోగానికి పాల్పడుతోంది. ఈ డ్రామా 2024 ఎన్నికల దాకా సాగుతుందన్న విషయం పిల్లల్ని అడిగినా చెబుతారు'అని కేంద్రాన్ని ఆయన ఎద్దేవా చేశారు. సీబీఐ తర్వాత ఇక ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు రంగంలోకి దిగుతారంటూ ఆయన వ్యాఖ్యానించారు. సీబీఐ, ఈడీలు తన నివాసంలో కార్యాలయాలు తెరవాలని కోరారు.

పదికి చేరిన 'ఐర్లాండ్' మృతుల సంఖ్య

లండన్: ఐర్లాండ్‌లో డొనెగల్ కౌంటీలోని క్రీస్‌లౌలో గ్యాస్ స్టేషన్‌లో శుక్రవారం జరిగిన పేలుడు ఘటనలో మృతుల సంఖ్య పదికి చేరింది. శిథిలాల తొలగింపు ప్రక్రియ కొనసాగుతోంది. పేలుడుకు గల కారణాలపై ఐరిష్ పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ఈ ఘటనలో నలుగురు పురుషులు, ముగ్గురు మహిళలు, ఇద్దరు యువకులు, ఒక బాలిక మృతిచెందిందని అధికారులు చెప్పారు. మరో 8 మంది గాయాలపాలయ్యారని, ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని తెలిపారు.

ఇరాన్‌లో ఆందోళనలు.. మరో ఇద్దరు మృతి

సులిమానియా: ఇరాన్‌లో నాలుగు వారాలుగా కొనసాగుతున్న ప్రభుత్వ వ్యతిరేక నిరసనల్లో మరో ఇద్దరు చనిపోయారు. నిరసనకారులు ప్రభుత్వ వ్యతిరేక నినాదాలతో కుర్దిష్ ప్రాబల్య సనందాజ్ పట్టణంలో శనివారం ప్రదర్శన చేపట్టారు. నిరసనలో భాగంగా కారు హారన్ మోగించిన ఓ వ్యక్తి భద్రతా బలగాల కాల్పుల్లో చనిపోయారని మానవహక్కుల సంఘాలు తెలిపాయి. నిరసనకారులను చెదరగొట్టేందుకు బలగాలు జరిపిన కాల్పుల్లో మరో వ్యక్తి చనిపోయాడని పేర్కొన్నాయి. హిజాబ్ ధరించలేదనే కారణంతో మోరల్ పోలీసులు అరెస్ట్ చేసిన మహ్సా అమిని(22) అనే కుర్దిష్ మహిళ కస్టడీలో మృతి చెందింది. నిరసనగా సెప్టెంబర్ 17 నుంచి ఆందోళనలు మొదలయ్యాయి.

హోం మంత్రి సమక్షంలో 40 టన్నుల డ్రగ్స్ ధ్వంసం

గువాహటి: నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో(ఎన్సీబీ) తదితర విభాగాలు ఈశాన్య రాష్ట్రాల్లో స్వాధీనం చేసుకున్న సుమారు 40,000 కిలోల డ్రగ్స్‌ను అధికారులు శనివారం హోం మంత్రి అమిత్ షా వర్చువల్‌గా పర్యవేక్షించగా ధ్వంసం చేశారు. అస్సాం రాజధాని గువాహటిలో జరిగిన కార్యక్రమంలో ఎన్సీబీ స్వాధీనం చేసుకున్న 11 టన్నుల డ్రగ్స్‌ను ధ్వంసం చేయగా, అస్సాం ప్రభుత్వ విభాగాలు స్వాధీనం చేసుకున్న 8 వేల కిలోల డ్రగ్స్‌కు నిప్పుపెట్టారు. అరుణాచల్‌ప్రదేశ్‌లో 4,000 కిలోలు, మేఘాలయలో 1,600 కిలోలు, మణిపూర్‌లో 1,900 కిలోలు, మిజోరంలో 1,500 కిలోలు, త్రిపురలో 12,000 కిలలో డ్రగ్స్‌ను అధికారులు ధ్వంసం చేశారని హోం మంత్రి కార్యాలయం ట్వీట్ చేసింది.

రష్యాకు మరో ఎదురుదెబ్బ

- క్రిమియా వంతెనపై భారీ పేలుడు
- రష్యా ప్రధాన భూభాగంతో కలిపే కీలక వారధి


వంతెన పేలుడు దృశ్యం

ఖర్కీవ్: ఉక్రెయిన్‌పై కొనసాగిస్తున్న యుద్ధంలో రష్యాకు తాజాగా మరో ఎదురుదెబ్బ తగిలింది. రష్యా ప్రధాన భూభాగంతో క్రిమియా ద్వీపకల్పాన్ని కలిపే వంతెనపై శనివారం పేలుడు సంభవించి కొంతభాగం దెబ్బతింది. దక్షిణ ఉక్రెయిన్‌లో రష్యా బలగాలకు అవసరమైన యుద్ధ సామగ్రి రవాణాకు ఈ వంతెనే కీలకం. వంతెనను పేల్చేస్తామంటూ పలుమార్లు హెచ్చరికలు చేసిన ఉక్రెయిన్ ఘటనపై అధికారికంగా స్పందించలేదు. అక్కడి అధికారులు, పలువురు నేతలు మాత్రం ఈ ఘటనపై హర్షం వ్యక్తం చేశారు. పేలుడు ఘటనపై ప్రత్యేక స్టాంప్ విడుదల చేస్తామని ఉక్రెయిన్ పోస్టల్ శాఖ ప్రకటించింది. గత మేలో రష్యా యుద్ధనౌక మునిగిపోయినప్పుడు పోస్టల్ శాఖ స్టాంపులను విడుదల చేయడం గమనార్హం. ఘటనపై రష్యా ఎటువంటి ప్రకటన చేయలేదు. ఉక్రెయిన్‌లో స్వాధీనం చేసుకున్న లేమన్ వంటి ప్రాంతాలను కోల్పోయిన రష్యాకు ఇది షాకిచ్చే పరిణామం. ఘటనాస్థలిని రష్యా నిఘా అధికారులు పరిశీలించారు. 'ట్రక్కు బాంబు పేలుడుతో వంతెనలోని వాహనాలు రాకపోకలు సాగించే రెండు సెక్షన్లు పాక్షికంగా దెబ్బతిన్నాయి. ఇంధనం తీసుకెళ్తున్న ఏడు రైల్వే వ్యాగన్లకు మంటలు అంటుకున్నాయి. ముగ్గురు చనిపోయారు'అని తెలిపారు. ఘటనతో రైళ్లు, వాహనాల రాకపోకలను కొద్దిగంటలపాటు నిలిపివేశారు. తాత్కాలిక మరమ్మతుల అనంతరం తిరిగి రాకపోకలను ప్రారంభించారు. 2014లో క్రిమియాను ఆక్రమించిన రష్యా కెర్చ్ జలసంధి మీదుగా యూరప్‌లోనే అత్యంత పొడవైన, 12 మైళ్ల వంతెనను 2018లో నిర్మించింది. రైళ్లు, ఇతర వాహనాలు రాకపోకలకు వీలుగా వంతెనపై రెండు వేర్వేరు సెక్షన్లున్నాయి. ఉక్రెయిన్‌లో తమ సేనలకు ఎయిర్ ఫోర్స్ చీఫ్ జనరల్ సెర్గీ సురోవికిన్ నేతృత్వం వహిస్తారని వంతెనపై పేలుడు సంభవించిన కొద్ది గంటల్లోనే రష్యా అధికారికంగా ప్రకటించింది. సురోవికిన్ ఇప్పటి వరకు దక్షిణ ఉక్రెయిన్‌లో సేనలకు నాయకత్వం వహిస్తున్నారు. బ్రిడ్జి బాంబింగ్ నేపథ్యంలో ఉక్రెయిన్‌పై కౌంటర్ టెర్రరిజం ఆపరేషన్ చేపట్టాలని రష్యా ప్రజాప్రతినిధులు అధ్యక్షుడు పుతిన్‌ను కోరారు. పుతిన్ ఇందుకు సానుకూలంగా స్పందించిన పక్షంలో అధికార యంత్రాంగానికి విస్తృత అధికారులు దఖలు పడతాయి.

ఖర్కీవ్‌పై క్షిపణుల పరంపర

ఉక్రెయిన్‌లోని రెండో అతిపెద్ద నగరం ఖర్కీవ్‌పైకి శనివారం వేకువజామునుంచే రష్యా క్షిపణులు దూసుకొచ్చాయి. ఖర్కీవ్ సమీపంలోని మూడు పట్టణాల్లోని నివాస ప్రాంతాల్లో పడటంతో ఒకరు చనిపోయారు. ఈ దాడుల్లో రష్యా ఎస్–300 క్షిపణులను ప్రయోగించినట్లు అధికారులు వెల్లడించారు. పేలుడు సామగ్రి నిండుకోవడం వల్లే ప్రధానంగా గగనతలం నుంచి భూమిపై లక్ష్యాలను ఛేధించటానికి వాడే ఈ క్షిపణులను రష్యా ప్రయోగించినట్లు భావిస్తున్నారు. సుమీ ప్రాంతంపై రష్యా ఫిరంగులు, క్షిపణులతో దాడులు కొనసాగించింది.

ఖెర్సన్ నుంచి పౌరుల తరలింపు

ఉక్రెయిన్ బలగాల తీవ్ర ప్రతిఘటనతో రష్యా బెంబేలెత్తుతోంది. ఇటీవల రఫరెండంతో కలిపేసుకున్న నాలుగు ప్రాంతాల్లో ఒకటైన ఖెర్సన్ నుంచి పౌరులను రష్యాలోని ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నట్లు అక్కడి అధికారులు ప్రకటించారు. చిన్నారులు, వృద్ధులు తదితరులకు దక్షిణ రష్యాలో ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఉక్రెయిన్ బలగాలతో హోరాహోరీ తప్పదన్న ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు భావిస్తున్నారు.

రష్యా ఆయిల్ కొనొద్దని ఎవరూ కోరలేదు

చమురు మంత్రి హర్‌దీప్ స్పష్టీకరణ

వాషింగ్టన్: ప్రపంచంలోనే మూడో అతిపెద్ద చమురు దిగుమతిదారు అయిన భారత్ తనకు అనువైన దేశం నుంచి చమురును దిగుమతి చేసుకుంటుందని చమురు శాఖ మంత్రి హర్‌దీప్ సింగ్ పురి వ్యాఖ్యానించారు. రష్యా నుంచి చమురును కొనుగోలు చేయొద్దని భారత్‌ను ఏ దేశం కోరలేదని స్పష్టంచేశారు. శుద్ధ ఇంధనంకు సంబంధించి వాషింగ్టన్‌లో అమెరికా ఇంధన మంత్రి జెన్నీఫర్ గ్రాహోల్మ్‌తో భేటీ సందర్భంగా హర్‌దీప్ మీడియాతో మాట్లాడారు. ' పెట్రోల్, డీజిల్ వినియోగం అత్యంత ఎక్కువగా ఉండే భారత్ విషయంలో ఇలాంటి చర్చ అనవసరం. తనకు అనువైన దేశం నుంచే భారత్ చమురును దిగుమతి చేసుకుంటుంది. ఇండియా–అమెరికా గ్రీన్ కారిడార్ ఆలోచనపై జెన్నీఫర్ సానుకూలంగా స్పందించారు' అని హర్‌దీప్ చెప్పారు. ఉక్రెయిన్ యుద్ధం దరిమిలా రష్యాపై గుర్రుగా ఉన్న పశ్చిమదేశాలు ఆంక్షల కొరడా ఝులిపించాయి. దీంతో తక్కువ ధరకే అందివచ్చిన రష్యా చమురును భారత్ భారీస్థాయిలో దిగుమతిచేసుకున్న విషయం విదితమే.

కార్పొరేట్లకు కాదు, గుత్తాధిపత్యాలకే వ్యతిరేకం

- కాంగ్రెస్ నేత రాహుల్ స్పష్టీకరణ
- గౌతమ్ అదానీకి రాజస్తాన్ సర్కారు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వట్లేదు
- ఆయనకు తప్పుడు మార్గాల్లో ప్రయోజనం చేకూరిస్తే వ్యతిరేకిస్తా
- పెట్టుబడులు వస్తుంటే కాదనడం సరైన పద్ధతి కాదు


మీడియాతో రాహుల్

తురువెకెరె/జైపూర్: ప్రముఖ పారిశ్రామికవేత్త గౌతమ్ అదానీకి రాజస్తాన్‌లోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వడం లేదని ఆ పార్టీ నేత, ఎంపీ రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. కార్పొరేట్లకు తాను వ్యతిరేకం కాదని, కేవలం గుత్తాధిపత్యాలను మాత్రమే వ్యతిరేకిస్తున్నానని పేర్కొన్నారు. ఒకవేళ రాజస్తాన్ ప్రభుత్వం తప్పుడు మార్గాల్లో అదానీకి ప్రయోజనం చేకూరిస్తే మాత్రం తాను కచ్చితంగా వ్యతిరేకిస్తానని రాహుల్ తేల్చిచెప్పారు. ఆయన శనివారం కర్ణాటకలో మీడియాతో మాట్లాడారు. ''రాజస్తాన్‌లో రూ.60,000 కోట్లకు పైగా పెట్టుబడులు పెడతానని అదానీ ప్రకటించారు. ఈ ఆఫర్‌ను ఏ ముఖ్యమంత్రి కూడా తిరస్కరించలేరు. భారీ ఎత్తున పెట్టుబడులు వస్తుంటే కాదనడం సరైన పద్ధతి కాదు. బడా వ్యాపారవేత్తల ప్రయోజనం కోసం రాజకీయ అధికారాన్ని దుర్వినియోగం చేయకూడదన్నదే నా ఉద్దేశం. దేశంలో ముగ్గురు నలుగురు వ్యాపారవేత్తలు ప్రతి వ్యాపారంలో గుత్తాధిపత్యం సాధించేలా అధికారంలో ఉన్న వ్యక్తులు రాజకీయంగా తోడ్పాటు అందిస్తుండడాన్ని నేను వ్యతిరేకిస్తున్నా. కార్పొరేట్లకు, వ్యాపారాలకు నేను ఎంతమాత్రం వ్యతిరేకం కాదు. దేశంలో కొందరు మాత్రమే అన్ని వ్యాపారాలను పూర్తిగా హస్తగతం చేసుకోవడాన్ని తప్పుపడుతున్నా. ఎందుకంటే అలాంటి విధానం మన దేశాన్ని బలహీనపరుస్తుంది. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఇప్పుడు అదే పని చేస్తోంది. ఎంపిక చేసుకున్న కొందరు వ్యాపారవేత్తలకు మాత్రమే మేలు చేయాలని ఆరాట పడుతోంది'' అని రాహుల్ గాంధీ ఆరోపించారు.

పెట్టుబడులు వద్దంటారా?: జైరామ్ రమేశ్

రాజస్తాన్ సీఎం గెహ్లోట్‌తో గౌతమ్ అదానీ సమావేశంపై మీడియా లేనిపోని రాద్ధాంతం చేస్తోందని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరామ్ రమేశ్ చెప్పారు. ఈ మేరకు శనివారం ట్వీట్ చేశారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టొద్దని ఏ ముఖ్యమంత్రి అయినా చెబుతారా? అని ప్రశ్నించారు. రాజస్తాన్‌లో అదానీకి ప్రత్యేక నిబంధనలు, విధానాలు ఏవీ లేవని అన్నారు. మోదీ పాలనలోని ఆశ్రిత పెట్టుబడిదారీ విధానానికి గెహ్లోట్ వ్యతిరేకమేనని జైరామ్ రమేశ్ వివరించారు. రాజస్తాన్‌లో భారీ ఎత్తున పెట్టుబడులు పెట్టబోతున్నట్లు గౌతమ్ అదానీ శుక్రవారం ప్రకటించిన సంగతి తెలిసిందే. అదానీపై రాజస్తాన్ సీఎం అశోక్ గెహ్లోట్ ప్రశంసల వర్షం కురిపించడం పట్ల బీజేపీ నాయకులు వ్యంగ్యంగా స్పందిస్తున్నారు. అదానీ ప్రధాని మోదీకి బాగా కావాల్సిన మిత్రుడని రాహుల్ గాంధీ విమర్శిస్తుంటారని, మరి ఇప్పుడేమంటారని నిలదీస్తున్నారు.

అదానీ, అంబానీ, జై షా.. ఎవరొచ్చినా స్వాగతిస్తాం: అశోక్ గెహ్లోట్

గౌతమ్ అదానీ అయినా, ముకేశ్ అంబానీ అయినా, కేంద్ర హోంమంత్రి అమిత్ షా తనయుడు జై షా అయినా.. ఎవరైనా సరే తమ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ముందుకొస్తే కచ్చితంగా ఆహ్వానిస్తామని రాజస్తాన్ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లోట్ ఉద్ఘాటించారు. పెట్టుబడులు రావాలని, తద్వారా తమ రాష్ట్రంలో యువతకు ఉద్యోగ అవకాశాలు దక్కాలని కోరుకుంటున్నామని చెప్పారు. అదానీతో తన భేటీపై బీజేపీ నేతలు చేస్తున్న విమర్శలను గెహ్లోట్ ఖండించారు. శుక్రవారం జరిగింది ప్రైవేట్ కార్యక్రమం కాదని, పెట్టుబడుల సదస్సు అని, 3,000 మంది ప్రతినిధులు పాల్గొన్నారన్నారు. పెట్టుబడులకు అవరోధాలు సృష్టించవద్దని బీజేపీ నేతలకు హితవు పలికారు.

ఖర్గే, థరూర్ ప్రజాదరణ ఉన్న నాయకులు

- వారిని అవమానించడం దారుణం
- కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాహుల్

తురువెకెరె: కాంగ్రెస్ అధ్యక్ష పదవికి పోటీపడుతున్న మల్లికార్జున ఖర్గే, శశి థరూర్.. ఇద్దరూ ప్రజల్లో మంచి ఆదరణ, హోదా ఉన్న నాయకులేనని పార్టీ నేత రాహుల్ గాంధీ చెప్పారు. అధ్యక్షుడిగా ఎన్నికైన వారిని గాంధీ కుటుంబం రిమోట్ కంట్రోల్‌తో ఆడించడం ఖాయమంటూ విమర్శలు చేయడం దారుణమని, అది వారిని అవమానించడమే అవుతుందని అన్నారు. భారత్ జోడో యాత్ర సందర్భంగా రాహుల్ శనివారం మీడియా సమావేశంలో మాట్లాడారు. బీజేపీతో పాలనతో దేశ ప్రజలు విసుగెత్తిపోయారని పేర్కొన్నారు. నిరుద్యోగం, ధరల పెరుగుదల, ఆర్థిక అసమానతలు జనాన్ని కుంగదీస్తున్నాయని వాపోయారు. అందుకే భారత్ జోడో యాత్రలో లక్షలాది మంది పాల్గొంటున్నారని వెల్లడించారు. కాంగ్రెస్ తదుపరి అధ్యక్షుడు గాంధీ కుటుంబం చెప్పినట్లల్లా ఆడాల్సిందేనంటూ కొందరు చేస్తున్న విమర్శలను రాహుల్ తిప్పికొట్టారు. పార్టీ అధ్యక్ష ఎన్నికలో మీరు ఎందుకు పోటీ చేయడం లేదని మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా.. అందుకు గల కారణాలను 2019లోనే తన రాజీనామా లేఖలో తెలియజేశానని అన్నారు. భారత్ జోడో యాత్ర ద్వారా ప్రజలతో మమేకం కావాలని కోరుకుంటున్నానని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన విద్యా విధానాన్ని తమ పార్టీ వ్యతిరేకిస్తున్నట్లు వివరించారు. ఈ విధానం మన దేశ చరిత్ర, సంస్కృతిని వక్రీకరించేలా ఉందన్నారు. విద్యను కేంద్రీకృతం చేయడం కాదు, వికేంద్రీకరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మన దేశ చరిత్ర, సంప్రదాయాలు, భాషలను ప్రతిబింబించే విద్యా విధానం కావాలన్నారు. దేశంలో విద్వేషాలు, హింసను రెచ్చగొట్టేవారిపై పోరాటం సాగిస్తున్నామని తెలిపారు.

అధికారం కోసం కాదు

తుమకూరు: భారత్ జోడో పాదయాత్ర 2024లో జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో విజయం కోసం కాదని రాహుల్ చెప్పారు. మతం పేరుతో దేశాన్ని చీల్చడానికి బీజేపీ సాగిస్తున్న ప్రయత్నాలను తిప్పికొట్టడానికి, ఆ పార్టీ అధికార దుర్వినియోగాన్ని అడ్డుకోవడానికే యాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఏనాడూ ఒక కులం, ఒక మతం కోసం పని చేయలేదని, దేశంలో అన్ని వర్గాల సంక్షేమం కోసం కృషి చేసిందని రాహుల్ చెప్పారు. తనను పనికిరానివాడు అని చిత్రీకరించడానికి బీజేపీ నాయకులు రూ.కోట్లు ఖర్చు చేసి ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. కానీ, తానేంటో ప్రజలకు తెలుసని అన్నారు. శనివారం రాహుల్ దాదాపు 25 కిలోమీటర్ల దూరం నడిచారు. పెద్దసంఖ్యలో జనం పాల్గొన్నారు.


వాయుసేన వార్షికోత్సవాల్లో భాగంగా చండీగఢ్ గగనతలంలో విన్యాసాల సందర్భంగా నిప్పులు చిమ్ముతూ దూసుకెళ్తున్న సీ-130జే హెర్క్యులస్ యుద్ధవిమానం

ముంబై, గుజరాత్ తీరాల్లో రూ.852 కోట్ల డ్రగ్స్ పట్టివేత

ముంబై/అహ్మదాబాద్: వేర్వేరు తీరప్రాంతాల్లో రూ.852 కోట్ల విలువైన మాదక ద్రవ్యాలు అధికారుల చేతికి చిక్కాయి. మహారాష్ట్రలోని నవీ ముంబై పొరుగున ఉండే నహావా షెవా నౌకాశ్రయంలో ఆపిల్ పండ్ల కంటైనర్‌లో యాభై కేజీల అత్యంత నాణ్యమైన కొకైన్ మాదకద్రవ్యాన్ని రెవెన్యూ ఇంటెలిజెన్స్ అధికారులు గురువారం స్వాధీనం చేసుకున్నారు. ఇటుకల్లా ఒక్కోటి కేజీ బరువుండేలా ప్యాక్‌చేసిన డ్రగ్స్‌ను గ్రీన్ ఆపిల్స్ మధ్యలో అధికారులు కనుగొన్నారు. సముద్రమార్గ కంటైనర్లలో ఇంతటి భారీ స్థాయిలో డ్రగ్స్ దొరకడం ఇటీవలి కాలంలో ఇదే తొలిసారి కావడం గమనార్హం. ఈ డ్రగ్స్‌ను దక్షిణాఫ్రికా నుంచి స్మగ్లర్లు భారత్‌కు తరలించారు. మొత్తంగా 50.23 కేజీల బరువున్న ఈ డ్రగ్స్ అంతర్జాతీయ విపణిలో ఏకంగా రూ.502 కోట్ల ధర పలుకుతాయని రెవిన్యూ ఇంటెలిజెన్స్ అధికారి ఒకరు శనివారం చెప్పారు. వశీలో ఇటీవల దక్షిణాఫ్రికా నుంచి బత్తాయి పండ్ల మాటున 198 కేజీల మెథ్, 9 కేజీల కొకైన్‌ను కంటైనర్‌లో తెప్పించిన దిగుమతిదారు వీటిని తెప్పించాడు. గత వారం నమోదైన కేసులో ఇప్పటికే ఇతడిని పోలీసులు అరెస్ట్‌చేయడం తెల్సిందే.

గుజరాత్‌లో మరో 50 కేజీలు

పాకిస్తాన్ నుంచి వస్తూ గుజరాత్ తీరానికి దూరంగా సముద్రజలాల్లో అడ్డగించిన ఒక పడవలో రూ.350 కోట్ల విలువైన 50 కేజీల హెరాయిన్‌ను భారత తీర గస్తీ దళం, ఉగ్ర వ్యతిరేక దళాలు స్వాధీనంచేసుకున్నాయి. శుక్రవారం అర్ధరాత్రి నుంచి శనివారం ఉదయం వేళ ఈ ఆపరేషన్ నిర్వహించారు. అల్ సకర్ పడవలో ఉన్న ఆరుగురు పాకిస్తానీయులను అరెస్ట్‌చేసి అధికారులు విచారిస్తున్నారు. ఉత్తరభారతం, పంజాబ్‌కు డ్రగ్స్‌ను సరఫరా చేసే పాకిస్తాన్ డ్రగ్ మాఫియా ఈ సరకును పంపించాడని తెలుస్తోంది.

మదర్సాలో 12 ఏళ్ల విద్యార్థినిపై టీచర్ వేధింపులు

ఇండోర్: మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో ఓ మదర్సాలో 12 ఏళ్ల విద్యార్థినిపై 52 ఏళ్ల ఉపాధ్యాయుడు వేధింపులకు పాల్పడ్డాడు. నిందితుడిపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసినట్లు చందన్‌నగర్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ అభయ్ తెలిపారు. బాధితురాలి తండ్రి, చిన్నాన్నను కొట్టినందుకు ఉపాధ్యాయుడి ఇద్దరు కుమారులపై కేసు పెట్టినట్లు చెప్పారు. బాధితురాలి కుటుంబం ఫిర్యాదు ప్రకారం.. బాలిక గత నెలలో మదర్సాలో చేరింది. పాఠాలు చెప్పే నెపంతో ఉపాధ్యాయుడు ఆమెను అసభ్యంగా తాకేవాడు. ఈ విషయం తల్లిదండ్రులకు చెప్పింది. నిలదీసేందుకు వెళ్లిన బాలిక తండ్రి, చిన్నాన్నను నిందితుడి కుమారులు కొట్టారు.

మా పార్టీని కాంగ్రెస్‌లో విలీనం చేయాలట

- ప్రశాంత్ కిశోర్ ఈ సలహా ఇచ్చాడు
- జేడీ(యూ) చీఫ్ నితీశ్ వెల్లడి

సితాబ్ దియారా: తమ జేడీ(యూ) పార్టీని కాంగ్రెస్ పార్టీలో విలీనం చేయాలని ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ సలహా ఇచ్చాడని జేడీ(యూ) చీఫ్, బిహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ వెల్లడించారు. సామాజికవేత్త జయప్రకాశ్ నారాయణ్ జన్మస్థలి సితాబ్ దియారాలో పర్యటించిన నితీశ్ శనివారం అక్కడి మీడియాతో మాట్లాడారు. ' రెండు వారాల క్రితం ప్రశాంత్ కిశోర్ నా వద్దకు వచ్చారు. నేనేం అతడిని పిలవలేదు. జేడీయూను కాంగ్రెస్‌లో కలిపేస్తే మంచిదని నాలుగైదేళ్ల క్రితమే నాకు సలహా ఇచ్చాడు. ఇప్పుడేమో చాలాసేపు ఏవేవో అంశాలు మాట్లాడుతున్నాడు. నాకప్పుడే అర్థమైంది ప్రశాంత్ బీజేపీ తరఫున పనిచేస్తున్నాడని ' అని నితీశ్ చెప్పారు. '10–15 రోజుల క్రితం నితీశే నన్ను పిలిచారు. తన జేడీయూ పార్టీకి సారథ్యం వహించాలని కోరారు. నేను తిరస్కరించా. మళ్లీ జేడీయూలో చేరలేనని చెప్పా' అని మంగళవారం ప్రశాంత్ కిశోర్ వ్యాఖ్యానించిన నాలుగు రోజులకే నితీశ్ స్పందించడం గమనార్హం. ఐ–ప్యాక్‌కు సారథ్యం వహిస్తూ 2018లో జేడీయూలో చేరిన ప్రశాంత్‌కు జాతీయ పౌరసత్వం సవరణ చట్టంపై నితీశ్‌తో అభిప్రాయ భేదాలొచ్చాయి. దీంతో పార్టీ నుంచి ప్రశాంత్‌ను బహిష్కరించారు.

మహారాష్ట్రలో ఘోర బస్సు ప్రమాదం

12 మంది సజీవ దహనం, 43 మందికి గాయాలు


పూర్తిగా కాలిపోయిన బస్సు

నాసిక్: ప్రయాణికులతో వెళ్తున్న ప్రైవేట్ బస్సు ట్రక్కు ట్రైలర్‌ను ఢీకొట్టిన ఘటనలో మంటలు చెలరేగి బస్సులోని ఇద్దరు చిన్నారులు సహా 12 మంది సజీవ దహనమయ్యారు. మరో 43 మంది గాయపడ్డారు. మహారాష్ట్రలోని నాసిక్–ఔరంగాబాద్ హైవేపై నాదుర్‌నాకా సమీపంలో శనివారం ఉదయం 5.15 గంటల సమయంలో దుర్ఘటన సంభవించింది. యావత్మాల్ నుంచి ముంబై వైపు వెళ్తున్న ప్రైవేట్ లగ్జరీ బస్సు ట్రక్కు ట్రైలర్‌ను, ఆపై కార్గో వ్యాన్‌ను ఢీకొట్టింది. దీంతో బస్సులో వేగంగా వ్యాపించిన అగ్నికీలలు రెండేళ్ల వయస్సున్న ఇద్దరు చిన్నారులు సహా 12 మందిని బలి తీసుకున్నాయి. మరో 43 మంది గాయపడ్డారు. సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది వచ్చి మంటలను అదుపులోకి తెచ్చారు. బస్సు పూర్తిగా తగులబడిపోయింది. క్షతగాత్రులను నాసిక్‌లోని వేర్వేరు ఆస్పత్రులకు తరలించారు. దుర్ఘటనపై ప్రధాని మోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు రూ.2 లక్షల చొప్పున, క్షతగాత్రులకు రూ.50 వేల చొప్పున పరిహారం ప్రకటించారు. మహారాష్ట్ర సీఎం షిండే ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించారు. మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల పరిహారం అందజేస్తామన్నారు. క్షతగాత్రులకు ఉచితంగా వైద్య సాయం అందజేస్తామని చెప్పారు.

ఈశాన్య రాష్ట్రాల్లో పెట్టుబడులు పెరగాలి

ఎన్‌ఈసీ ప్లీనరీ సమావేశాల్లో కేంద్ర ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి మంత్రి కిషన్ రెడ్డి



గువాహటి నుంచి సాక్షి ప్రత్యేక ప్రతినిధి: ఈశాన్య రాష్ట్రాల్లో పర్యాటకాభివృద్ధికి ఉన్న విస్తృత అవకాశాలను ప్రోత్సహించే లక్ష్యంతో త్వరలో టూరిజం టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటుచేయనున్నట్లు కేంద్ర సాంస్కృతిక, పర్యాటక, ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి శాఖల మంత్రి కిషన్ రెడ్డి వెల్లడించారు. గువాహటిలో శనివారం ప్రారంభమైన రెండు రోజుల 70వ ఈశాన్య రాష్ట్రాల మండలి(ఎన్‌ఈసీ) ప్లీనరీ సమావేశాల్లో ఆయన ప్రారంభోపన్యాసం చేశారు. 'ఈశాన్య రాష్ట్రాల్లో పెట్టుబడులకు అనువైన వాతావరణ కల్పనకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేయాలి. ప్రైవేట్ పెట్టుబడులను ఆకర్షించేందుకు ఈశాన్య రాష్ట్రాలతో కలిపి అంతర్జాతీయ పెట్టుబడిదారుల సదస్సు(గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమిట్)ను నిర్వహించేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నాం' అని కిషన్ రెడ్డి అన్నారు. 'ఈశాన్య రాష్ట్రాల్లో పెట్టుబడిదారులకు అనువైన విధానపర నిర్ణయాలు, భూ బ్యాంకు డిజిటలీకరణ(అందుబాటులో ఎక్కడ ఎంత భూమి ఉంది), పెట్టుబడుల నిబంధనల సరళీకరణ, సింగిల్ విండో నిబంధనల ద్వారా పెట్టుబడిదారులకు అనుకూల వాతావరణాన్ని సృష్టించాలి. ప్రతి రాష్ట్రంలో ఇన్వెస్టర్స్ ఫెసిలిటేషన్ సెంటర్ పెట్టాలి' అని కిషన్ రెడ్డి సూచించారు. 'ఈశాన్య రాష్ట్రాల్లో జాతీయ రహదారుల అభివృద్ధికి మరో రూ.80వేల కోట్లు ఖర్చు చేయనున్నాం. 19 కొత్త రైల్వే ప్రాజెక్టుల అభివృద్ధికి రూ.60 వేల కోట్లు ఖర్చు పెట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేశాం. ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి లేకుండా దేశాభివృద్ధి సంపూర్ణం కాదు' అని మంత్రి వ్యాఖ్యానించారు. ' ఈ రాష్ట్రాల్లో శాంతి స్థాపన కోసం, రాజకీయ స్థిరత్వం కోసం కేంద్రం ప్రయత్నిస్తోంది' అని ఆయన అన్నారు.

బాల్య వివాహాల్లో జార్ఖండ్ టాప్

రాంచీ: చిన్నతనంలోనే బాలికలకు వివాహాలవుతున్న రాష్ట్రాల్లో జార్ఖండ్ దేశంలోనే మొదటి స్థానంలో నిలిచింది. ఈ రాష్ట్రంలో 18 ఏళ్లు నిండకుండానే 5.8% మంది బాలికలకు పెళ్లిళ్లవుతున్నాయి. ఈ విషయంలో దేశవ్యాప్త సరాసరి 1.9% కాగా, కేరళలో 0.0% గా ఉంది. కేంద్ర హోం శాఖ నిర్వహించిన శాంపిల్ సర్వే–2020లో ఈ విషయం వెల్లడైంది. సర్వే వివరాలను రిజిస్ట్రార్ జనరల్ అండ్ సెన్సస్ కమిషనర్ వెల్లడించారు. జార్ఖండ్‌లో బాల్య వివాహాలు పల్లెల్లో 7.3%, పట్టణ ప్రాంతాల్లో 3% జరుగుతున్నాయి. 21 ఏళ్లు రాకుండానే బాలికలకు వివాహాలవుతున్న రాష్ట్రాల్లో పశ్చిమ బెంగాల్ మొదటిస్థానంలో నిలిచింది. ఈ రాష్ట్రంలో 21 ఏళ్లు రాకుండా 54.0% మంది యువతులకు మూడుముళ్లు పడుతుండగా, జార్ఖండ్‌లో ఇది 54.6% గా ఉంది. ఈ విషయంలో జాతీయ స్థాయి సగటు 29.5% మాత్రమే. జార్ఖండ్ మరో అపప్రథ కూడా మూటగట్టుకుంది. మంత్రాల నెపంతో ఇక్కడ 2015లో 32 హత్యలు చోటుచేసుకోగా 2018లో 18 మంది, 2019, 2020ల్లో 15 మంది చొప్పున హత్యకు గురయినట్లు నేషనల్ క్రైం రికార్డ్స్ బ్యూరో(ఎన్సీఆర్‌బీ) తెలిపింది.

సరైన స్పందన కరువు

లేవనెత్తిన సమస్యల విషయంలో ఆప్ సర్కార్ తీరుపై లెఫ్టినెంట్ గవర్నర్

న్యూఢిల్లీ: ఢిల్లీ ఎక్సయిజ్ పాలసీ, విద్యుత్ సబ్సిడీ తదితర సమస్యలపై వివరణ కోరగా కేజ్రీవాల్ నేతృత్వంలోని ఆప్ సర్కార్ నుంచి సరైన స్పందన లేదని ఢిల్లీ లెఫ్టినెంట్(ఎల్‌జీ) గవర్నర్ వినయ్ కుమార్ సక్సేనా అసహనం వ్యక్తంచేశారు. 'ఆప్ సర్కార్ ప్రకటనలు, ప్రసంగాలతోనే సరిపుచ్చుతోంది. ప్రజా సంక్షేమం దానికి పట్టడం లేదు. పాలన సరిగా లేదు' అని శుక్రవారం తాజాగా సీఎం కేజ్రీవాల్‌కు రాసిన మరో లేఖలో ఎల్‌జీ అసంతృప్తి వ్యక్తంచేశారు. ' పరిపాలనలో రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న పొరపాట్లను ఎత్తిచూపుతున్నాను. ఢిల్లీ ఎక్సయిజ్ పాలసీ, స్వయంగా రాష్ట్రపతి పాల్గొన్న కార్యక్రమానికి సీఎం, మంత్రులు గైర్హాజరవడం, విద్యుత్ సబ్సిడీ, ఉపాధ్యాయ నియామకాలు తదితర సమస్యలపై ఆప్ సర్కార్‌ను నిలదీయడం తప్పా?. ప్రశ్నించిన ప్రతిసారీ విషయాన్ని తప్పుదోవ పట్టిస్తూ నన్ను మీరు, మీ మంత్రులు లక్ష్యంగా చేసుకుంటున్నారు. రాజ్యాంగం ద్వారా సంక్రమించిన బాధ్యతలు, విధులను ఆప్ ప్రభుత్వం సక్రమంగా నిర్వర్తించడంలేదు' అని సీఎంకు రాసిన లేఖలో ఎల్‌జీ సక్సేనా వ్యాఖ్యానించారు. దీనిపై ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ స్పందించారు. ' నాకు ఎల్‌జీ నుంచి మరో ప్రేమలేఖ అందింది. ఎల్‌జీ మాటున బీజేపీ దేశ రాజధాని వాసుల జీవనాన్ని చిన్నాభిన్నం చేయాలని చూస్తోంది. నేను బతికి ఉన్నంతకాలం అలా జరగనివ్వను' అని కేజ్రీవాల్ వ్యాఖ్యానించారు. తన లేఖను ప్రేమలేఖ అంటూ కేజ్రీవాల్ వ్యాఖ్యానించడంతో ఎల్‌జీ మరోసారి స్పందించారు. 'నా లేఖను ఎగతాళి చేశారు. మీరు అన్నట్లు అది ప్రేమ లేఖ కాదు. పరిపాలన లేఖ' అని అన్నారు.

సాక్షి విజయవాడ సిటీ
ఎన్టీఆర్ జిల్లా

ఆదివారం | 9 | అక్టోబర్ | 2022



మీడియా ప్రజల పక్షాన నిలవాలి

గాంధీనగర్: మీడియా ప్రజల పక్షానే ఉండాలని ఏపీ హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ ఎం. సత్యనారాయణ కోరారు. విజయవాడలో శనివారం జరిగిన సదస్సులో ఆయన ప్రసంగించారు.



సుబ్బారాయుడి సన్నిధిలో భక్తుల రద్దీ

మోపిదేవి: కృష్ణాజిల్లా మోపిదేవిలోని వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి వారి ఆలయం శనివారం రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చిన భక్తులతో కిటకిటలాడింది.

'బులియన్ మర్చంట్స్ సంఘ రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా గంగాధర్



తిరువూరు: ఏపీ గోల్డ్, డైమండ్ బులియన్ మర్చంట్స్ అసోసియేషన్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా తిరువూరు చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు కొత్తూరు గంగాధర్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయనను అసోసియేషన్‌కు చెందిన పలువురు సభ్యులు అభినందించారు.

న్యూస్‌రీల్

విజయవాడ సబ్ కలెక్టర్‌గా అదితిసింగ్

గాంధీనగర్ (విజయవాడ సెంట్రల్): ఎన్టీఆర్ జిల్లా విజయవాడ సబ్ కలెక్టర్‌గా అదితి సింగ్ నియమితులయ్యారు. ఇక్కడ సబ్ కలెక్టర్‌గా పనిచేసిన జి.ఎస్.ఎస్.ప్రవీణ్‌చంద్ మే నెలలో బదిలీ అయ్యారు. అప్పటి నుంచి ఇన్‌చార్జి సబ్‌కలెక్టర్‌గా డీఆర్వో కె.మోహన్‌కుమార్ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ప్రస్తుతం విజయవాడ సబ్ కలెక్టర్‌గా 2020 బ్యాచ్ ఐఏఎస్ అధికారి అదితిసింగ్‌ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

23న శ్రీ మహాలక్ష్మి యాగం

ఇంద్రకీలాద్రి (విజయవాడ పశ్చిమ): దుర్గమ్మ సన్నిధిలో ధన త్రయోదశిని పురస్కరించుకుని ఈ నెల 23వ తేదీన శ్రీ మహాలక్ష్మి యాగం, 24వ తేదీన దీపావళి సందర్భంగా ధనలక్ష్మి పూజ జరుగుతాయి. 23వ తేదీ ఉదయం ఎనిమిది గంటలకు ఇంద్రకీలాద్రిపై రుద్ర హోమం యాగశాలలో మహా లక్ష్మి యాగం జరుగుతుందని ఆలయ వైదిక కమిటీ తెలిపింది. 24వ తేదీన ప్రదోషకాలంలో అమ్మవారి ప్రధాన ఆలయంలో ధన లక్ష్మి పూజ నిర్వహిస్తామని పేర్కొంది. దీపావళి పండుగ రోజు సాయంత్రం అమ్మవారి ఆలయంతో పాటు మల్లేశ్వర స్వామి వారి బాలాలయం, ఇతర ఉపాలయాల వద్ద దీపాలంకరణ జరుగుతుందని, అమ్మవారి పంచ హారతుల సేవ అనంతరం రాజగోపురం ఎదుట బాణసంచా వెలిగిస్తారని వివరించింది. సాయంత్రం ఏడు గంటలకు అమ్మవారి ప్రధాన ఆలయంతో పాటు ఉపాలయాలను మూసివేస్తారని తెలిపింది.

కృష్ణా జిల్లాలో 10 మి.మీ. వర్షపాతం

చిలకలపూడి (మచిలీపట్నం): కృష్ణా జిల్లాలో శనివారం పది మిల్లీమీటర్ల సగటు వర్షపాతం నమోదైంది. గుడివాడ మండలంలో అత్యధికంగా 60.2 మిల్లీమీటర్లు, మచిలీపట్నంలో అత్యల్పంగా 0.2 మిల్లీమీటర్లు వర్షం కురిసింది. మండలాల వారీగా.. పెదపారుపూడి మండలంలో 48.2 మిల్లీమీటర్లు, గుడ్లవల్లేరు 41.2, పెనమలూరు 20.6, నందివాడ 19.8, ఉంగుటూరు 14.6, కంకిపాడు 14.2, గన్నవరం, పెడన 7.2, బాపులపాడు 5.6 మిల్లీమీటర్ల వర్షం పడింది. బంటుమిల్లి మండలంలో 3.2 మిల్లీమీటర్లు, కోడూరు 2.6, పామర్రు 2.4, ఉయ్యూరు 1.4, నాగాయలంక 1.0, అవనిగడ్డ 0.8, మొవ్వ మండలంలో 0.4 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. చల్లపల్లి, ఘంటసాల, గూడూరు, కృత్తివెన్ను, మోపిదేవి, పమిడిముక్కల, తోట్లవల్లూరు మండలాల్లో వర్షపాతం నమోదుకాలేదు.

మానసికంగా ఆరోగ్యంగా ఉండాలి



లబ్బీపేట (విజయవాడ తూర్పు): ప్రతి ఒక్కరికీ మానసిక ఆరోగ్యం ఎంతో ముఖ్యమని రాష్ట్ర వైద్య విద్య సంచాలకుడు, రాష్ట్ర మెంటల్ హెల్త్ సీఈఓ డాక్టర్ వి.వినోద్ కుమార్ అన్నారు. ప్రపంచ మానసిక ఆరోగ్య వారోత్సవాలను పురస్కరించుకుని ఇండియన్ సైకియాట్రిక్ సొసైటీ ఆంధ్రప్రదేశ్ శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన పోస్టర్‌ను ఆయన శనివారం డీఎంఈ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ వినోద్‌కుమార్ మాట్లాడుతూ మానసిక కుంగుబాటుకు గురైతే, ఆరోగ్య సమతుల్యత దెబ్బతింటుందన్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యకరమైన జీవనశైలితో మానసికంగా దృఢంగా ఉండాలని సూచించారు. నెగిటివ్ ఆలోచనలను విడనాడి పాజిటివ్ దృక్పథంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు వైద్య విద్య సంచాలకులు డాక్టర్ ఎం.రాఘవేంద్రరావు, డాక్టర్ వరప్రసాద్, మానసిక వైద్య నిపుణులు డాక్టర్ ఇండ్ల రామసుబ్బారెడ్డి, డాక్టర్ వి.రాధికారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దుర్గమ్మ సన్నిధిలో భక్తుల రద్దీ

● అమ్మవారి దర్శనానికి 3 గంటలు ● మొదలైన రూ.500 టికెట్ల విక్రయాలు ● టికెట్ల విక్రయంతో రికార్డు ఆదాయం

ఇంద్రకీలాద్రి (విజయవాడ పశ్చిమ): ఇంద్రకీలాద్రికి భక్తులు తరలివస్తున్నారు. దసరా ఉత్సవాలు ముగిసి మూడు రోజులు గడిచినా భవానీమాల ధారులు, సాధారణ భక్తుల రద్దీ కొనసాగుతూనే ఉంది. సర్వ దర్శనం క్యూలైన్‌లో అమ్మవారి దర్శనానికి మూడు గంటల సమయం పడుతోంది. శనివారం తెల్లవారుజాము నాలుగు గంటలకు ఆలయ అర్చకులు కనకదుర్గ అమ్మవారికి నిత్యపూజలు నిర్వహించారు. అనంతరం భక్తులను, భవానీలను దర్శనానికి అనుమతించారు. శుక్రవారం రాత్రి నుంచి క్యూలైన్‌లోనే వేచి ఉన్న భక్తులు, భవానీలు ఘాట్‌రోడ్డు మీదగా కొండపైకి చేరుకున్నారు. క్యూలైన్లు భక్తులతో కిటకిటలాడాయి. మధ్యాహ్నం అమ్మవారికి మహానివేదన నిమిత్తం అర్ధగంట పాటు అన్ని దర్శనాలను నిలిపివేశారు. రద్దీ నేపథ్యంలో కొండపైకి ప్రయివేటు వాహనాలను అనుమతించలేదు. దసరా ఉత్సవాల నిమిత్తం ఏర్పాటు చేసిన క్యూలైన్లు, ప్రసాదాల కౌంటర్లు ఆదివారం వరకు యథావిధిగా ఉంటాయని ఆలయ అధికారులు తెలిపారు. సీతమ్మ వారి పాదాలు, పున్నమి ఘాట్, పద్మావతి ఘాట్లలో భక్తుల పుణ్యస్నానాలు కొనసాగుతున్నాయి. భవానీలతో పాటు వారి కుటుంబ సభ్యులు స్నానఘాట్లలో జల్లు స్నానాలు ఆచరిస్తున్నారు.

చిందర వందరగా ఇరుముడి సామగ్రి

రెండు రోజులుగా భవానీమాలధారుల తాకిడి పెరిగింది. అమ్మవారి దర్శనం పూర్తి చేసుకున్న భవానీలు ఆలయం బయటకు వచ్చి కొబ్బరి కాయలు సమర్పించిన అనంతరం కళావేదిక వద్ద ఖాళీ స్థలంలో ఇరుముడి బియ్యం, ఇతర పూజా సామగ్రిని వదిలేస్తున్నారు. దీంతో ఆ ప్రాంతమంతా చిందర వందరగా మారింది. భక్తులు ఆ పూజా సామగ్రిని తొక్కుకుంటూ వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఆదివారం కూడా భవానీలు, భక్తుల రద్దీ కొనసాగే అవకాశం ఉందని ఆలయ అధికారులు భావిస్తున్నారు.



పుణ్యస్నానాలు ఆచరిస్తున్న భవానీలు, భక్తులు



దుర్గమ్మ దర్శనానికి వస్తున్న భవానీమాలధారులు

రికార్డు స్థాయిలో ఆదాయం

అంతరాలయ దర్శన టికెట్లను శనివారం నుంచి విక్రయించారు. క్యూలైన్‌లోని టికెట్ల కౌంటర్లతో పాటు ఘాట్‌రోడ్డులో ఏర్పాటు చేసిన కౌంటర్, ప్రొటోకాల్ కార్యాలయంలో రూ.500 టికెట్లను దేవస్థానం భక్తులకు అందుబాటులో ఉంచింది. భక్తుల రద్దీ అధికంగా ఉండటంతో రూ.300, రూ.100 టికెట్ల విక్రయాలు భారీగా జరిగాయి. టికెట్ల విక్రయాల ద్వారా శనివారం ఒక్క రోజే రూ.15 లక్షలకు పైగా ఆదాయం వచ్చిందని ఆలయ అధికారులు పేర్కొన్నారు.

శనివారం సాయంత్రానికి ఆలయ ప్రాంగణంలో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరిచి భక్తులకు ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు.

■ బొమ్మా.. బాపూనమ్మా





ఈ బాలగాంధీ పేరు ప్రణీత్. ఊరు చిత్తూరు. ఒకటో తరగతి చదువుతున్నాడు. తల్లిదండ్రులు దసరా పనుల కోసం విజయవాడ వచ్చారు. పనిలో పనిగా బాలుడికి గాంధీ వేషం వేసి రథం సెంటర్‌లో యాచనకు నిలబెట్టారు. ఈ బాలుడికి యాచించడం తెలియక బొమ్మలు, పిల్లలతో ఆడుకుంటూ కాలక్షేపం చేస్తున్నాడు. దుర్గగుడికి వచ్చిన భక్తులు ఈ బాలగాంధీతో ఫొటోలు దిగుతూ, తమకు తోచినంత దానం చేస్తున్నారు.

– సాక్షి ఫొటోగ్రాఫర్, విజయవాడ

మొండి బకాయిలు



వివిధ సంస్థల నుంచి రావాల్సిన బకాయిల వివరాలు

సంస్థ	ఆస్తి వివరాలు	బకాయి (రూ.కోట్లలో)
త్రిపుర సుందరీ కాటన్ ప్రెస్	ఖాళీ స్థలం	4.20
వి.వి.రామకృష్ణ	ప్రైవేట్ ఆస్తి	3.42
అన్నపురెడ్డి అచ్చిరెడ్డి అండ్ అదర్స్	ప్రైవేట్ ఆస్తి	2.11
డి.ఆర్.కోటేశ్వరరావు	ప్రైవేట్ ఆస్తి	1.99
వై.నాగేశ్వరరావు	ప్రైవేట్ ఆస్తి	1.92
చంద్రశేఖర్,మధుసూదన్, కృష్ణ	ప్రైవేట్ ఆస్తి	1.33
పెదరాల వెంకటేశ్వరరావు	ప్రైవేట్ సంస్థ	1.26
సిద్ధార్థ మహిళా కళాశాల హాస్టల్	ప్రైవేట్ ఆస్తి	1.25
సిద్ధార్థ ఆర్ట్ అండ్ సైన్స్ కళాశాల	ప్రైవేట్ ఆస్తి	1.08

- వీఎంసీకి 22 ఏళ్లుగా వసూలుకాని పన్నులు
- సీడీఎంఏ టాప్ డిఫాల్టర్లలో ప్రైవేటు సంస్థలు
- వసూలు కావాల్సిన బకాయిలు మొత్తం రూ.64.14 కోట్లు

పటమట (విజయవాడ తూర్పు): విజయవాడ నగర పాలక సంస్థకు వసూలు కావాల్సిన పన్నులు రూ.కోట్లలో పేరుకుపోతున్నాయి. అవి ఏటా మొండి బకాయిలుగా మిగిలిపోతున్నాయి. కార్పొరేషన్ అధికారులు సైతం ఈ బకాయిల వసూలుపై శ్రద్ధ చూపడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రైవేటు వ్యక్తులు, సంస్థలు ఏళ్ల తరబడి పన్నులు చెల్లించకున్నా చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని నగర ప్రజలు ఆరోపిస్తున్నారు. ఆయా సంస్థలు, వ్యక్తులు సైతం సక్రమంగా పన్నులు చెల్లించక పోగా, ఏదో ఒక సాకుతో కోర్టులను ఆశ్రయిస్తూ తాత్సారం చేస్తున్నాయన్న విమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి. ముఖ్యంగా ఖాళీ స్థలాలకు సంబంధించి వసూలు కావాల్సిన పన్నులు రూ.కోట్లలో పేరుకుపోయాయి. 2022–23 ఆర్థిక సంవత్సరానికి రూ.176 కోట్ల పన్నులు వసూలు కావాలన్నది లక్ష్యం. మొదటి అర్ధ సంవత్సరం ముగిసే నాటికి రూ.90.94 కోట్లు మాత్రమే వసూలయ్యాయి. వివిధ సంస్థల ఆస్తులకు సంబంధించి 2000 నుంచి 2023వ సంవత్సరం వరకు రూ.64.14 కోట్ల వరకు పన్నులు పెండింగ్‌లో ఉన్నాయి. ప్రైవేటు వ్యక్తులు, సంస్థల నుంచి రూ.38.40 కోట్లు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థల నుంచి రూ.25.74 కోట్ల బకాయిలు వసూలు కావాల్సి ఉంది. కమిషనర్ అండ్ డైరెక్టర్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ (సీడీఎంఏ) టాప్ డిఫాల్టర్లుగా పలు ప్రైవేటు సంస్థలు నిలిచాయన్న ప్రచారం ఉంది. అయినా సంబంధిత సంస్థల నుంచి బకాయిల వసూలుకు నగర పాలక సంస్థ అధికారులు చర్యలు చేపట్టడం లేదన్న ఆరోపణలు వస్తున్నాయి.

నోటీసులు ఇచ్చాం

పెండింగ్ బకాయిలు వసూలు చేసేందుకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నాం. ఖాళీ స్థలాల యజమానులకు ఇప్పటికే పలు మార్లు నోటీసులు ఇచ్చాం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థల నుంచి రావాల్సిన బకాయిలపై ప్రత్యేక దృష్టి సారించాం. ఆస్తి పన్నులు గత ఏడాది కంటే ఈ ఏడాది ఆశాజనకంగా వసూలయ్యాయి. ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ వరకు రూ.90.66 కోట్ల ఆస్తిపన్ను వసూలు చేశాం. రానున్న కాలంలో పన్నుల వసూలులో మరింత వేగం పెంచుతాం.

– డి.వెంకటలక్ష్మి, డెప్యూటీ కమిషనర్ (రెవెన్యూ), వీఎంసీ

వెంకటేశ్వర స్వామి సేవలో జస్టిస్ మల్లికార్జునరావు

తిరుమలగిరి/పెనుగంచిప్రోలు (జగ్గయ్యపేట): జగ్గయ్యపేట మండలం తిరుమలగిరి గ్రామంలో కొలువైన వాల్మీకోద్భవ వెంకటేశ్వరస్వామిని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ టి.మల్లికార్జునరావు శనివారం సతీసమేతంగా దర్శించుకున్నారు. ఆలయానికి వచ్చిన న్యాయమూర్తికి అర్చకులు, అధికారులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. ప్రత్యేక పూజల అనంతరం అర్చకులు ఆశీర్వచనం చేసి స్వామి చిత్ర పటం, ప్రసాదాలు అందజేశారు. ఆలయ ఏసీ దాసరి శ్రీరామవరప్రసాదరావు, చైర్మన్ రాదా సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు. వేదాద్రి గ్రామంలోని యోగానంద లక్ష్మీ నరసింహ స్వామి, ముక్త్యాల గ్రామంలోని భవానీ ముక్తేశ్వర స్వామిని, పెనుగంచిప్రోలు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ తిరుపతమ్మ తల్లిని కూడా జస్టిస్ టి.మల్లికార్జునరావు కుటుంబ సమేతంగా దర్శించుకుని పూజలు చేశారు. తిరుపతమ్మ ఆలయ చైర్మన్ ఇంజం చెన్నకేశవరావు, ఏఈఓ తిరుమలేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.



జస్టిస్ మల్లికార్జునరావుకు స్వామి చిత్ర పటం అందజేస్తున్న ఏసీ శ్రీరామవరప్రసాదరావు

నేషనల్ మెడిసిన్ బ్రోచర్ ఆవిష్కరణ



నేషనల్ మెడిసిన్ బ్రోచర్ ఆవిష్కరిస్తున్న ఎన్ఎంఏ ప్రతినిధులు

గాంధీనగర్ (విజయవాడ సెంట్రల్): నేషనల్ మెడికల్ అసోసియేషన్ (ఎన్ఎంఏ) ఆంధ్రప్రదేశ్ విజయవంతంగా 30 సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా వచ్చే నెల 13వ తేదీన ముందస్తు వార్షిక వేడుకలు నిర్వహిస్తామని సంస్థ వ్యవస్థాపక కార్యదర్శి డాక్టర్ కె.వి.రమణరాజు, పూర్వ అధ్యక్షుడు డాక్టర్ సి.ఎస్.మూర్తి తెలిపారు. గవర్నర్‌పేటలోని ప్రశాంతి హాస్పిటల్స్ ఆవరణలో శనివారం ఎన్ఎంఏ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎన్ఎంఏ ప్రత్యేక సావనీర్ 'నేషనల్ మెడిసిన్' బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఎన్ఎంఏ ఆంధ్రప్రదేశ్ నూతన అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ పి.వి.ఎస్.విజయభాస్కర్, డాక్టర్ వేముల భానుప్రకాష్, కోశాధికారి డాక్టర్ బి.వెంకటరమణ, రాష్ట్ర శాఖ ఉపాధ్యక్షులు డాక్టర్ ఎ.వి.ఎస్.కె.ప్రసాద్, డాక్టర్ మురళీమోహన్, కార్యదర్శి డాక్టర్ డి.పద్మజ, జిల్లా శాఖ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ జి.చినరాజు, డాక్టర్ రత్నప్రియదర్శిని తదితరులు పాల్గొన్నారు.

సామాన్యులకు సాధికారత కల్పించాలి

ఆర్టీఐ కమిషనర్ హరిప్రసాద్‌రెడ్డి

పామర్రు: సామాన్య ప్రజలకు సాధికారత కల్పించేందుకు తీసుకొచ్చిన చట్టాల్లో ఒకటైన పౌర సమాచార హక్కు చట్టంపై అందరూ బాధ్యతగా వ్యవహరించాలని ఆర్టీఐ కమిషనర్ ఉల్చాల హరిప్రసాద్‌రెడ్డి సూచించారు. స్థానిక తహసీల్దార్, ఎంపీడీఓ, పోలీస్‌స్టేషన్ తదితర కార్యాలయాలను ఆయన శనివారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్యాలయాలకు సంబంధించిన రికార్డులు, రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. పౌరుల హక్కులకు భంగం కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. సమాచార హక్కు చట్టం రిజిస్టర్లను తప్పనిసరిగా అమలు చేయాలన్నారు. ప్రజలకు జవాబుదారీగా ఉండేందుకు ప్రతి ప్రభుత్వ ఉద్యోగి బాధ్యతగా విధులు నిర్వర్తించాలని సూచించారు. 6(1), 2 దరఖాస్తుదారులకు ఇస్తున్న సమాచారం, 4(2బీ) రిజిస్టర్ల నమోదు వంటి వివరాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వి.వి.భరత్‌రెడ్డి, ఎంపీడీఓ వై.రామకృష్ణ, ఎంపీడీఓ కార్యాలయం సూపరింటెండెంట్ ప్రమీల తదితరులు పాల్గొన్నారు.



తహసీల్దార్ కార్యాలయంలో రికార్డులను తనిఖీ చేస్తున్న ఆర్టీఐ కమిషనర్ హరిప్రసాద్‌రెడ్డి

ఐస్టా టెన్నిస్ టోర్నీ ప్రారంభం

విజయవాడ స్పోర్ట్స్: స్థానిక ఇందిరాగాంధీ మునిసిపల్ కార్పొరేషన్ స్టేడియంలో ఐస్టా జాతీయ టెన్నిస్ టోర్నీ శనివారం ప్రారంభమైంది. అఖిల భారత సీనియర్ టెన్నిస్ ప్లేయర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 14వ తేదీ వరకు జరిగే ఈ పోటీల్లో 35 ప్లస్, 45 ప్లస్, 55 ప్లస్, 65 ప్లస్, 70 ప్లస్ విభాగాల్లో క్రీడాకారులు తలపడతారు. శనివారం జరిగిన 35 ప్లస్ క్వాలిఫయింగ్ రౌండ్ సింగిల్స్ విభాగంలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఐ.అశోక్‌రెడ్డి, వై.రాము, జె.శ్రీనివాసరావు, తెలంగాణకు చెందిన ఐ.గిరీష్‌కుమార్‌రెడ్డి, పి.రాజ, హరీష్‌బాబు, కె.నరసింహ విజేతలుగా నిలిచారు.

SBI 1673 PO VACANCIES
Notification Released
Qlf: Any Graduate, Age: 20-30 years
FINAL YEAR / SEMESTER OF THEIR GRADUATION MAY ALSO APPLY
Last Date : 12-10-2022
Batches on 10-10-2022 (10 am - 1 pm)
Sreedhar's COLLEGE FOR COMPETITIVE EXAMS
Suryaraopet, VIJAYAWADA-2.
Ph 2438383,2441177,9392668899
www.sreedharscce.com



అందరికీ అందుబాటులో ఇసుక... పారదర్శక విధానంలో ప్రభుత్వం నిర్దేశించిన ధరకే నాణ్యమైన ఇసుక...

యన్.టి.ఆర్. జిల్లాలో నియోజకవర్గాల వారీగా రీజనబుల్ రవాణా ఛార్జీలతో కలిపి టన్నుకు ప్రభుత్వం నిర్దేశించిన ఇసుక ధరల వివరాలు ప్రక్కన ప్రకటిస్తున్నాం. జిల్లాలో ఇంతకన్నా ఎక్కువ ధరకు ఎవరైనా మీ నియోజకవర్గాల్లో అమ్మితే SEB ఫోన్ నెంబర్ - 93929 17733 కు ఫిర్యాదు చేయండి.. ఎవరైనా ఇంతకన్నా ఎక్కువ ధరకు అమ్మితే 2 లక్షల వరకు జరిమానా, 2 ఏళ్ల జైలు శిక్ష. రెండూ విధిస్తారు. అన్ని రీచ్‌ల వద్ద ఇసుక గరిష్ఠ అమ్మకపు ధర టన్నుకు రూ. 475/- మాత్రమే...

నియోజకవర్గం పేరు	టన్ను ఇసుక ధర	నియోజకవర్గం పేరు	టన్ను ఇసుక ధర
విజయవాడ వెస్ట్	రూ.645/-	జగ్గయ్యపేట	రూ. 755/-
విజయవాడ సెంట్రల్	రూ.645/-	తిరువూరు	రూ. 880/-
విజయవాడ ఈస్ట్	రూ.725/-	మైలవరం	రూ. 745/-
నందిగామ	రూ.680/-		

★ రాష్ట్రవ్యాప్తంగా ఇసుక మరింత తక్కువ ధరకు అందేలా అన్ని ఓపెన్ రీచ్‌లు అందుబాటులోకి వచ్చాయి..
★ ఇసుక బ్లాక్ మార్కెటింగ్, ట్రాన్స్ పోర్టర్ల సిండికేట్ లకు చెక్ పెడుతూ ఆన్ లైన్‌లో, ఆఫ్ లైన్ తో పాటు గ్రామ/వార్డు సచివాలయాల ద్వారా ఇసుక బుకింగ్ మరియు డోర్ డెలివరీ సదుపాయం..
★ www.andhrasand.com ద్వారా ఇసుక ఆన్‌లైన్ లో బుక్ చేసుకునే సదుపాయం కల్పించిన JPVL సంస్థ..
★ అందరికీ అందుబాటు ధరలో నాణ్యమైన ఇసుక పారదర్శకంగా అందించడమే ప్రభుత్వ లక్ష్యం..

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, గనులు మరియు భూగర్భ శాఖ

ఫిర్యాదుల కోసం టోల్‌ఫ్రీ నెంబర్ 14500

వినియోగదారుల కోసం హెల్ప్ లైన్ నెంబర్ 97000 09944

శ్రీ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, విద్యుత్, అటవీ పర్యావరణం, సైన్స్ & టెక్నాలజీ, గనులు, భూగర్భ వనరుల శాఖామాత్యులు

శ్రీ వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి

రోడ్డు ప్రమాదంలో గుర్తుతెలియని మహిళ దుర్మరణం

కృష్ణలంక (విజయవాడ తూర్పు): గుర్తు తెలియని వాహనం ఢీకొని ఓ మహిళ దుర్మరణం చెందిన ఘటన కృష్ణలంక పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం మేరకు.. గుర్తు తెలియని మహిళ శనివారం తెల్లవారు జాము ఐదు గంటల సమయంలో కనకదుర్గ వారధి వద్ద పారెస్ట్ చెక్‌పోస్ట్ సమీపంలో రోడ్డు దాటుతుండగా బెంజిసర్కిల్ వైపు నుంచి గుంటూరు వైపు వెళ్తున్న గుర్తు తెలియని వాహనం ఢీకొట్టి వెళ్లిపోయింది. ఈ ప్రమదంలో తీవ్రంగా గాయపడిన మహిళ అక్కడికక్కడే మృతి చెందింది. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మహిళ మృతదేహాన్ని ప్రభుత్వాస్పత్రి మార్చురీకి తరలించారు. మృతురాలి వివరాలు తెలిపే ఆధారాలు ఏవీ లభించలేదని, ఆమె వయస్సు 60 సంవత్సరాలు ఉంటుందని పోలీసులు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

IDBI BANK IDBI BANK LTD
Website: www.idbibank.in

OFFICE PREMISES REQUIRED AT PORANKI, PENAMALURU MANDAL, KRISHNA DISTRICT, AP

Bank desires to acquire office premises on long lease at Poranki, Penamaluru Mandal, Krishna District, Andhra Pradesh, having Carpet Area of around 1000 to 1500 Sq.ft., should preferably be on Ground Floor and located strategically on the main road having frontage visibility, adequate power supply and parking facility. Interested parties owning suitable premises may apply to The General Manager & Senior Regional Head- RBG, Vijayawada within 10 days (excluding the date of advertisement). Proposals received by 6.00 pm on 19th October, 2022 will only be accepted. Proforma and other details can be downloaded from our website www.idbibank.in under Notices-Tenders or collected from any of our branches.

Vijayawada Sd/-
09th October, 2022 Chief General Manager - Hyderabad Zone

కాంగ్రెస్ నేత మల్లికార్జునఖర్గేకు స్వాగతం



గన్నవరం: కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత మల్లికార్జునఖర్గేకు శనివారం కృష్ణాజిల్లా గన్నవరం విమానాశ్రయంలో ఆ పార్టీ నేతలు స్వాగతం పలికారు. విజయవాడలో జరగనున్న పార్టీ కార్యక్రమంలో పాల్గొనేందుకు ఆయన సాయంత్రం ఇక్కడికి విచ్చేశారు. విమానాశ్రయంలో ఖర్గేకు పీసీసీ అధ్యక్షుడు శైలజనాథ్, రాజ్యసభ సభ్యుడు కేవీపీ రామచంద్రరావు, పార్టీ నేతలు కొప్పుల రాజు, జేడీ శీలం, గిడుగు రుద్రరాజు, సెరివెళ్ల ప్రసాద్, మస్తాన్‌వలీ, రాజీవ్‌రతన్ తదితరులు స్వాగతం పలికారు. అనంతరం మల్లికార్జునఖర్గే విజయవాడ బయలుదేరి వెళ్లారు.

ముగ్గురు పిల్లలు సహా తల్లి అదృశ్యం

చిట్టినగర్ (విజయవాడ పశ్చిమ): ముగ్గురు పిల్లలతో తల్లి అదృశ్యమైన ఘటనపై విజయవాడ కొత్తపేట పోలీస్ స్టేషన్‌లో శనివారం కేసు నమోదైంది. పోలీసుల కథనం మేరకు.. ఉత్తరప్రదేశ్‌కు చెందిన జాన్‌కర్ అజయ్ పాత రాజరాజేశ్వరిపేట మహంకాళమ్మ గుడి ప్రాంతంలో నివసిస్తున్నాడు. జీవనోపాధి నిమిత్తం 20 ఏళ్ల కిందట వలస వచ్చాడు. అజయ్ రాయనపాడు వర్క్ షాపులో కాంట్రాక్టు ఉద్యోగి. భార్య స్వప్న, కుమార్తెలు ఎస్తేర్ రాణి, షారోన్, కుమారుడు సందీప్‌తో కలిసి నివసిస్తున్నాడు. వారి ఇంటి సమీపంలో నివసించే వెంకటేశ్వరరావుతో స్వప్నకు కొంత కాలంగా వివాహేతర సంబంధం కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో గతంలో స్వప్న ఓ సారి ఇంటి నుంచి వెళ్లిపోయి, తిరిగి వచ్చింది. శుక్రవారం ఉదయం అజయ్ డ్యూటీకి వెళ్లి రాత్రి తొమ్మిది గంటల సమయంలో తిరిగి ఇంటికి వచ్చాడు. ఇంట్లో భార్య, పిల్లలు కనిపించకపోవడంతో లోపలకు వెళ్లి చూడగా బీరువాలో బట్టలు కూడా లేవు. దీంతో కొత్తపేట పోలీసులకు అజయ్ ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు.

రూ.10 లక్షల గుట్కా స్వాధీనం

వీరులపాడు (నందిగామ): మండలంలోని పెద్దాపురం గ్రామ సమీపంలో నిషేధిత గుట్కా ప్యాకెట్లను పట్టుకున్నామని నందిగామ రూరల్ సీఐ నాగేంద్రకుమార్ తెలిపారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఆయన శనివారం విలేకరులతో ఈ కేసు వివరాలు తెలిపారు. మండలంలోని పెద్దాపురం గ్రామ సమీ పంలో ఎస్ఐ సోమేశ్వరరావు సిబ్బందితో కలిసి శనివారం ఉదయం వాహనాల తనిఖీ చేపట్టారు. ఆ సమయంలో తెలంగాణ రాష్ట్రం ఎర్రుపాలెం వైపు నుంచి విజయవాడ వైపు వస్తున్న వాహనాన్ని అనుమానించి, తనిఖీ చేశారు. పెద్ద మొత్తంలో నిషేధిత గుట్కా ప్యాకెట్లతో పాటు ఆరు తెలంగాణ మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు. గుట్కా ప్యాకెట్ల విలువ రూ.10 లక్షల వరకు ఉంటుందని గుర్తించారు. ఈ గుట్కాను విజయవాడ వన్‌టౌన్‌లోని నవదీప్ ఏజెన్సీకి తరలిస్తున్నారని తెలుసుకుని, అందులో పని చేస్తున్న గుమస్తా పైలా దుర్గారావు, వాహనం డ్రైవర్ చిన్నాల హరికిషోర్‌ను అదుపులోకి తీసుకున్నారు. మొత్తం నలుగురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ సమావేశంలో ఎస్ఐ సోమేశ్వరరావు పాల్గొన్నారు.

గుర్తు తెలియని కారు ఢీకొని వ్యక్తి దుర్మరణం



గుణదల (విజయవాడ తూర్పు): గుర్తు తెలియని వాహనం వేగంగా వచ్చి ఢీకొన్న ప్రమాదంలో ఓ వ్యక్తి దుర్మరణం చెందాడు. ఈ ఘటన విజయవాడ క్రీస్తు రాజపురం ప్రాంతంలో ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. సేకరించిన వివరాల ప్రకారం క్రీస్తురాజపురం ప్రాంతానికి చెందిన దేశి సురేష్ (38), శివాని దంపతులకు ఒక కుమారుడు ఉన్నాడు. శివాని గృహిణి కాగా సురేష్ కారు డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. ఆదివారం సాయంత్రం 7 గంటల సమయంలో సురేష్ స్థానికంగా ఓ ప్రైవేటు స్కూలు ఎదుట రోడ్డుపై ఉండగా గుర్తు తెలియని కారు వేగంగా వచ్చి ఢీ కొట్టింది వెళ్లిపోయింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన అతడిని స్థానికులు గమనించి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న మాచవరం పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. కొద్ది సేపటికే సురేష్ మృతి చెందినట్లు వైద్యులు వెల్లడించారు. ప్రమాదానికి కారణమైన కారు నడిపిన వ్యక్తి వివరాలు తెలియలేదు. సీసీ కెమెరా ఫుటేజీల ఆధారంగా పోలీసులు వివరాలు సేకరిస్తున్నారు. 5వ డివిజన్ వైఎస్సార్ సీపీ యూత్ ప్రెసిడెంట్‌గా చురుగ్గా వ్యవహరించే సురేష్‌ను ఎవరైనా కావాలనే కారుతో ఢీ కొట్టి పరారయ్యారా అనే కోణంలోనూ విచారణ చేస్తున్నారు.

ప్రత్యేక గ్రీవెన్స్‌లో నాలుగు అర్జీలకు పరిష్కారం

గాంధీనగర్ (విజయవాడ సెంట్రల్): ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు ప్రత్యేక గ్రీవెన్స్‌లో నాలుగు అర్జీలకు పరిష్కారం చూపారు. కలెక్టర్ కార్యాలయం నుంచి శనివారం జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా ప్రత్యేక స్పందన నిర్వహించారు. స్పందనలో పునరావృతమవుతున్న అర్జీలకు సంబంధించిన అర్జీదారులు, అధికారులతో కలెక్టర్ మాట్లాడి ఆ సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఢిల్లీరావు మాట్లాడుతూ.. స్పందన అర్జీలకు తొలి దశలోనే నాణ్యమైన పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు. పునరావృతమవుతున్న (రీ ఓపెన్) అర్జీలపై బాధితులు సంతృప్తి చెందేలా పరిష్కారం చూపాలన్నారు. పదే పదే అర్జీలు సమర్పిస్తున్న వారిని గుర్తించి కారణాలు అడిగి తెలుసుకుంటున్నామన్నారు. సమస్యల పరిష్కారంలో అధికారుల లోపం ఉంటే సరిదిద్ది అర్జీదారులు సంతృప్తి చెందేలా పరిష్కరిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ప్రత్యేక గ్రీవెన్స్ ద్వారా ప్రతి సమస్యకూ స్పష్టమైన పరిష్కారం ఇవ్వాలన్నదే తమ లక్ష్యమని తెలిపారు. విజయవాడ రూరల్ మండలం రామవరప్పాడు గ్రామానికి చెందిన ఎస్.కృష్ణబాబు, విజయవాడ గుణదలకు చెందిన వి.శోభారాణి, వీరులపాడు మండలం జుజ్జూరు గ్రామానికి చెందిన కె.వెంకటలక్ష్మి నరసింహ సత్యసాయిబాబు, కంచికచర్ల మండలం కునికినపాడు గ్రామానికి చెందిన సీహెచ్.దుర్గ భవానితో కలెక్టర్ జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడి వారి అర్జీలను పరిష్కరించారు.

సాక్షి సండే క్లాసిఫైడ్స్

AUTO MOBILES

VEHICLE FOR SALE

■ JCB Cat (424) Model 2005 * Hitachi-70 imported * Tractor Ferguson with Trolley. Working Condition Vehicles for Sale. 94948 01001, 84980 98079

■ అశోక్ లైలాండ్ 12 టైర్ల మోడల్ 2011(15), 14 టైర్ల మోడల్ 2013 (15), 22 టైర్ల ట్రాలీలు మోడల్ 2009 (5) అన్ని ఓపెన్ బాడీలు గల లారీలు అమ్మబడును. సంప్ర॥ 9381785067

EDUCATION

■ శ్రీనివాస డిఫెన్స్ ఎడ్యుకేషన్: 100% పాస్ గ్యారంటీ ISO 9001:2015 Certified. APOSS ద్వారా 10th, Inter, నాగార్జున, ఆంధ్రా యూనివర్శిటీ ద్వారా BA, B.Com, B.Sc, MA, M.Com, M.Sc. ✆ 99493 08940

■ ఒకే సం.లో Reg./Distance 10th, Inter Degree, PG, B.Tech, Dip, Ag. B.Sc, MBA, MCA, ANM, GNM, BSc. Nursing, BAMS, BHMS. D/B Pharmacy Lateral Entry Previous Date Adm. ✆ 91214 53156

COACHING

■ GATE EXAM - 2023 / 2024 ONLINE Coaching With Study Material and Practice Tests. First 50 Students Will Get 50% Fees Discount. Vishwa estd.2005 by IIT Alumni. For Registrations. Contact : (044) 22501245, 63742 44262.

HOME TUITION

■ ప్రత్యూష (ఆన్‌లైన్ & హోమ్) ట్యూషన్స్: LKG to PG, NEET, IIT, EAMCET, B.Tech, CA-CPT, BITSAT ఆల్ ట్యూటర్స్ కావాలన్నా సంప్ర॥ VJA. ✆ 92900 05677, 74165 35749

SPOKEN HINDI / ENGLISH

■ Learn Online / Offline Spoken Hindi / English & French within 30 Days. 100% Guarantee for all ages. Free Demo. Cont : ✆ 98495 42456

DISTANCE EDUCATION

■ Prabhas College, Vja : Admissions : MBA, MCA, MA, M.Com, M.Sc., BA, B.Com, B.Sc., B/M.Lis, B.Ed.,(R) L.D. : 15.10.22 ✆ 0866-253367, 2532525, 94418 02525

REAL ESTATE

■ గొల్లపూడి ఎటికిన్‌సన్ స్కూల్ రోడ్డులో 15000 SFT ఆఫీసులకు, బ్యాంకులకు, స్కూలుకు గోడౌన్‌కు అద్దెకు / అమ్మకంనకు కలదు. పార్కింగ్ సౌకర్యం కలదు. ✆ 98485 05544

■ గొల్లపూడి, రాయనపాడు, భవానీపురం పరిసర ప్రాంతాలలో మీ ప్లాట్లు, స్థలాలు, ఇళ్లు, అపార్ట్‌మెంట్లు అమ్మదలిచిన, కొనదలిచిన వారు సంప్ర. ✆ 92488 98888

■ విజయవాడ బెంజిసర్కిల్‌కు 10 km దూరంలో మరియు గుంటూరు, నర్సరావుపేటకు 6 km దూరంలో ఓపెన్‌ప్లాట్స్ అతితక్కువ ధరలో వున్నవి. సంప్ర: 89782 64652, 96859 99449

WANTED

■ కృష్ణాజిల్లాలో వెంచర్స్‌కు, ఫామ్‌ల్యాండ్‌కు అనువైన పొలములు అమ్మదలచిన వారు, కొనదలచిన వారు సంప్రదించండి. ✆ 92926 02024, 93926 02024

FOR SALE

■ Centrally Located 1000 Capacity Running Function Hall for Sale in Tiruvuru (NTR District) for details call ✆ 79892 22208, 98851 25422

FLAT FOR SALE

■ విజయవాడ, R.L.Pet, 6th Line, అయోధ్య నగర్, పద్మావతి నిలయంలో 2 BHK Flat (డైనింగ్ హాల్‌తో) 2 & 4 వీలర్ పార్కింగ్‌తో అమ్మకమునకు కలదు. ✆ 89854 57273

■ విజయవాడ, బందరురోడ్డు, బృందావన్ కాలనీ రవి కిరణ్ టవర్స్‌లో 3 BHK ఫ్లాట్ కారు & బైక్ పార్కింగ్ సౌకర్యాలతో అమ్మకము. ✆ 98481 29345

■ కానూరు : కెనడి స్కూల్ వెనుక, శ్రీరామ్‌నగర్ 1వ రోడ్డులో గ్రూప్ హౌస్ నందు న్యూ 2 BHK ఫ్లాట్స్ గృహ ప్రవేశంకు సిద్ధం : ✆ 94406 54164 / 85558 65222

■ 2 BHK 4th Floor, EF 1213 Sq.ft. & 3 BHK 1st Floor, NF 1490 Sq.ft, Vaishnava Bharati Homes, Donka Road, Patamata, VJA. ✆ 98665 96797, 98483 92729

■ న్యూ 2 BHK & 3 BHK ఫ్లాట్ గృహప్రవేశమునకు సిద్ధముగా విజయవాడ ఆయుష్ హాస్పిటల్ దగ్గర శ్రీ కనకదుర్గా నగర్ కాలనీ నందు కలవు. PVR Constructions. సంప్ర ✆ 97034 19192

■ విజయవాడ, పాయకాపురం, వాంబే కాలనీ రోడ్, పైపుల్ రోడ్ జంక్షన్ దగ్గర, న్యూ 2 B/R ఫ్లాట్స్ లిఫ్ట్, కార్ పార్కింగ్ సౌకర్యంతో అమ్మబడును. (2 ఫ్లాట్స్ మాత్రమే కలవు) ✆ 94910 01333

■ కానూరు, మురళీనగర్, బల్లెంవారి వీధిలో 3 BHK (1400 Sft) కబోర్డ్స్, సిసి కెమెరాస్‌తో గృహప్రవేశానికి సిద్ధంగా గలవి అమ్మకం. సంప్ర: ✆ 91107 91243, 9885 000 558

■ SNపురం,గిరిపురంలో 4 BHK మారుతి నగర్‌లో 4 BHK,రామకృష్ణాపురంలో 2 BHK ఫ్లాట్స్ అమ్మకం.పైపులరోడ్‌లో 1st ఫ్లోర్‌లో షాపులు అమ్మకం ✆9440320398, 93943 24991, 92945 61111

■ విజయవాడ, మాచవరం డౌన్ సబ్ పోస్టాఫీసు వెనుక రోడ్డులో న్యూ 2 BHK (1151 S.ft) ఫ్లాట్ అన్ని సౌ॥ గృహప్రవేశంకు సిద్ధం. ✆ 77993 36399

■ తాడేపల్లి YSR CP ఆఫీస్ ప్రక్క రోడ్డులో శ్రీవాణి రెసిడెన్సీ, 3వ ఫ్లోర్‌లో వెస్ట్‌ఫేస్ 1050sft గల 2 BHK ఫ్లాట్, లిఫ్ట్, జనరేటర్, కారు పార్కింగ్‌తో అమ్మకము. ✆ 99851 34999

■ 2 BHK, Flat for Sale W/F, Aamani apts, Surrounded by reputed schools kanchukotavari St. Gayatrinagar, Near Benz circle, VJA (No Brokers) 94407 66825

■ తాడేపల్లి వారధి 2 & 3 BHK సేల్ మైలవరం 100 గ॥ 3.20 వేలు. కనిగిరిలో 532 గ॥ 3.75 వేలు 2 లక్షలు చెల్లించి ఫ్లాట్ రిజిస్ట్రేషన్ 12 & 36 నెలలు వాయిదాలు. లక్కీ డ్రాలో గెలిచిన వారికి వాయిదాలు రద్దు. 90327 20320

■ ధరణికోట-అమరావతిలో బుద్ధుని విగ్రహం దగ్గర MSL డెవలపర్స్ వారి బృందావనము CRDA అప్రూవల్ పొందిన ఫైనల్ లే-అవుట్ నందు ప్లాట్లు అమ్మకము కలవు. బ్యాంక్ లోన్ సౌకర్యం కలదు. సంప్ర॥ 99485 58089

■ విజయవాడ కొత్తగా నిర్మించిన 3 బెడ్రూమ్‌లతో కూడిన అధునిక ఫ్లాట్ 1660 చ.అ. గన్నవరం గాంధీ సెంటర్ సమీపంలో విమానాశ్రయం & HCL నుండి 1.5 కి.మీ. సాయంత్రం 7 PM తర్వాత ఫోన్ చేయండి WhatsApp లో, 0013144221017.

HOUSE FOR SALE

■ కంచికచర్ల రామాలయం వీధి, వాటర్ ట్యాంక్ దగ్గర వెస్ట్‌ఫేస్, 132 చ॥గ॥ 4 ఫ్లోర్ల బిల్డింగ్ మొత్తం 4000 Sft అమ్మకం. సంప్ర. ✆ 92464 13593

■ విజయవాడ 1 టౌన్ ఇస్లాంపేట, అబ్దుల్ ఖాదర్ స్ట్రీట్ కమర్షియల్ ఏరియాలో 182 చ॥గ॥ల జి+1 బిల్డింగ్ తూర్పు ఫేస్ గలది అమ్మబడును. ✆ 93922 02901, 94412 07517

■ యనమలకుదురులో 90 చ॥గ॥లో 2 BHK ఇండిపెండెంట్ హౌస్ లు : 42 లక్షలు & 65 చ॥గ॥లో G+1 హౌస్ లు : 38 లక్షలు. UC ✆ 99630 46666

■ విజయవాడ రామలింగేశ్వర నగర్ రథం రోడ్ నందు 98 గజాలు పడమర ఫేసింగ్ రెండు పోర్షన్ల రేకుల ఇల్లు అమ్మకానికి సిద్ధముగా వున్నది. 92907 91885

■ గేటెడ్ కమ్యూనిటీ నందు 188 చ॥గ॥లలో నిర్మించిన 1850 చ॥అ॥ ఇండిపెండెంట్ హౌస్ 40 అ॥ రోడ్డు, క్లబ్ హౌస్ మొ॥ సౌకర్యాలతో 82 లక్షలు మాత్రమే. బ్యాంక్ లోన్ సౌకర్యం ✆ 99128 94567

LAND FOR SALE

■ కొండపల్లి ఇండస్ట్రియల్ ఏరియా నందు 3 వేలు / 6 వేలు చ॥గ॥లలో, 10 వేల అడుగుల బిల్ట్ ఏరియా గల స్థలం అమ్మకం. ✆ 98481 29345

■ Open Land-1000 Sq yrd, Etukuru Road @ 9000/sq yrd Call- 88733 88766 .

PLOT FOR SALE

■ విజయవాడ, బందరు రోడ్డు దగ్గరలో తారు రోడ్డు ఫేసింగ్‌తో ఎన్నో సినిమాలు తీసిన ఊరికి ఆనుకొని ఓపెన్ ప్లాట్స్ కలవు. (వెంచర్‌లో ఇళ్ళ నివాసం కలవు) సంప్ర: ✆ 93470 98897

■ బందరు రోడ్డు హైవే ప్రక్కన కంకిపాడులో 50 ఎ॥ గేటెడ్ కమ్యూనిటీ వెంచర్‌లో ఓపెన్ ప్లాట్లు అమ్మకం, క్లబ్ హౌస్, ఓపెన్ థియేటర్, స్విమ్మింగ్ పూల్, బ్యాంక్ సౌకర్యం. ✆ 99859 40379.

■ విజయవాడ ఎయిర్‌పోర్ట్, ఐటి పార్క్ దగ్గరలో హౌసింగ్ కమ్యూనిటీ నందు CRDA ప్లాట్లు, హౌస్‌లు అమ్మకము బ్యాంక్‌లోను కలదు. రిజి ఫ్రీ. ✆ 85008 38589, 93951 52789

■ VJA, బెంజిసర్కిల్‌కి 10కి.మీ. దూరంలో CRDA LP No. 16/22 గేటెడ్ కమ్యూనిటీలో ఫ్లాట్స్ & హౌసెస్, విల్లాస్ 80% బ్యాంక్ లోన్, స్పాట్ రిజిస్ట్రేషన్. ✆ 94404 83810, 97054 33765

■ చిన్న పెట్టుబడితో 10 సెంట్ల భూమి కేవలం 3,60,000/- మాత్రమే. 40 ఎర్రచందనం మొక్కల సాగుతో స్పాట్ రిజిస్ట్రేషన్ మరియు పట్టాదారు పాస్‌పుస్తకంతో ✆ 99128 94567

■ రామవరప్పాడు వద్ద గేటెడ్ కమ్యూనిటీలో, క్లబ్ హౌస్ & స్విమ్మింగ్ పూల్‌తో చ॥గ॥ రూ. 13,500/- & హౌస్ రూ. 40 laks@ 93948 92988

■ బందరు రోడ్డు, ఈడ్పుగల్లు గ్రామం, ఉప్పులూరు రోడ్డులో CRDA లే-అవుట్ L.P. No. 2/2011 గల 200 గ॥ 4 ప్లాట్లు అమ్మకం. స్పాట్ రిజిస్ట్రేషన్. సంప్ర: ✆ 90632 53949.

■ రామలింగేశ్వర నగర్ (యనమలకుదురు) సాయిబాబా గుడి వెనుక, ముప్పవరపు లక్ష్మీపతి రోడ్ నందు, 206 చదరపు గజముల తూర్పు ఫేస్ స్థలము అమ్మకము (నో బ్రోకర్స్) 94407 66825

■ బందరురోడ్‌లో ఈడుపుగళ్ళు మరియు గోశాలలో తక్షణ గృహ నిర్మాణానికి అనువైన APCRDA ప్లాట్స్ బ్యాంక్ లోన్ సౌకర్యంతో కలవు. మార్కెటింగ్ సిబ్బంది కావలెను. సంప్ర॥ 91107 53627

■ HYD to ముంబై హైవే రోడ్ సదాశివపేట, వికారాబాద్ మెయిన్‌రోడ్ ఫేసింగ్ 128+12 ఎకరాలు. DTCP ప్లాట్లు కలవు. 10 Lakhs ఇన్వెస్ట్‌మెంట్ 30 వేలు రెంటల్స్ ప్రతి నెల ✆ 96037 78555

■ VJA, మంగళగిరి, కంచికచర్ల, గన్నవరం, బందరురోడ్, బెంజిసర్కిల్‌కి 5 కి.మీ. CRDA, DTCP ఫామ్‌హౌస్, శ్రీ గంధం మొక్కలతో ఇళ్ళ ప్లాట్స్ చ॥గ॥ 1,900/- నుండి 17,500/-, ఇండిపెండెంట్ హౌసెస్ కలవు. ✆ 96031 45395

■ 200 గ॥ ఓపెన్ ప్లాట్ ITI కాలేజ్ ఎదురుగా ప్రశాంతినగర్ H.No.54-18/2-46/4 విజయవాడలో ప్లాట్ అమ్మకానికి కలదు.సంప్ర: 9441748191

■ హైదరాబాద్‌లో పసుమాముల, హయత్‌నగర్ దంటూరు,గౌరెల్లి, తారమతిపేట్, బాటసింగారం, కోహెడ ప్రాంతాలలో ప్లాట్లు కొనబడును. ఫోన్ : 9700663584 / 9391125860.

PROPERTY FOR SALE

■ 600 Sq.yds Commercial Building For Sale @ Mangalagiri, GT Road,Opp to : R&B Bungalow, Adithi Centre. Ph: 8125559060.

LEASE

■ 10 ఎకరాల రోడ్ ఫేస్ ల్యాండ్ లీజుకు ఇవ్వబడును డైరీ ఫాం, కోళ్ల ఫారం, నర్సరీ, ఇంటిగ్రేటెడ్ ఫామ్స్, అగ్రికల్చర్ ల్యాండ్, కౌలుకు + నీళ్లు, గుడివాడ, భీమవరం రోడ్డు కోరుకొల్లు దగ్గర ఫోన్ 9849848378.

LEASE / RENT

■ విజయవాడ, గవర్నర్‌పేట, అప్సరా థియేటర్ వెనుక, న్యూ కమర్షియల్ షాప్స్/ గోడౌన్స్ అద్దెకు ఇవ్వబడును. ఫోన్ 9912610210 / 9703331686.

TO-LET

■ Poranki Building Rent 2400 Sft G+F 40ft nr Priya Pickles @ Rs 35K. Phone: 9440229588 8790922666

■ 3 BHK For Rent in Abhinav Enclave Ballemvari Veedhi Ramavarappadu, Facilities:Generator,Lift, Carparking. Ph: 98480 75914 / 9912025496, For Employed only

TO-LET COMMERCIAL

■ విజయవాడ, గంగూరులోని వెంకటాద్రి ఆయిల్స్ నందు 30,000 చ॥అ॥ల గోడౌన్ అద్దెకు కలదు. వివరాలకు సంప్రదించండి. ✆ 93921 29606

■ విజయవాడ, సీతారాంపురం, శ్రీనివాసరావు వీధిలో డో.నెం. 33-10-4విలో I and II ఫ్లోర్స్ క్లినిక్‌లకు గోడౌన్లకు, ఆఫీసులకు అద్దెకు కలదు. ✆ 98481 51606

■ Ground Floor 1000 sft. Showrooms / Shops Fully Furnished, Near MG Road in Moghalrajpuram, Opp. PVP Mall, Vijayawada ✆ 92480 44455 / 56

■ 5000 Sft Godown for Rent / Lease. Near Ramavarappadu Flyover Birdge. Contact: ✆ 94400 23834.

■ Commercial Space for Banks / Office 2200 Sqft., Area: Eluru road, Durgagraharam, Kothavantena Road, Vja. Contact : 9666024888

■ విజయవాడ, జవహర్ ఆటోనగర్, JDR ఇండస్ట్రియల్ ఎస్టేట్స్‌లో 1450 చ.అ. షెడ్డు 60 HP కరెంటు + ఖాళీ స్థలము, అన్ని వసతులతో ఇండస్ట్రీకి అనువైనది అద్దెకు కలదు. ✆ 94406 08199

■ విజయవాడ మహానాడు రోడ్డులో నుండి ఆయుష్ హాస్పిటల్‌కి వెళ్ళుదారిలో మెయిన్‌రోడ్డు మీద 8000 చ॥అ॥ అన్ని కమర్షియల్ పర్పస్‌లకు అద్దెకు గలదు. సంప్ర: 94401 72041

ENGINEER/ ARCHITECT

■ బిల్డింగ్స్, వాస్తు ప్లాన్స్, CRDA / VMC/ DTCP లే-అవుట్, పర్మిషన్స్ ఇప్పించబడును. supervision of all civil works , valuations, survey works. ✆ 99496 43105, 79952 60294

BUILDING CONSTRUCTION

■ 18 సం॥లు కన్‌స్ట్రక్షన్ రంగంలో సివిల్ ఇంజనీర్ అనుభవంతో మా(మీ) ఆలోచన విధానానికి 100% క్వాలిటీ మెటీరియల్స్‌తో అతి తక్కువ SFT రేటుకు కాంట్రాక్ట్ పద్ధతిలో బిల్డింగ్స్ కట్టించి ఇవ్వబడును. KSB Constructions, విజయవాడ. 99881 76888

WATER PROOFING

■ బాత్‌రూమ్ లీకేజి వర్క్స్, టైల్స్ తీయకుండా గ్రీజర్ గ్రేటింగ్, స్లాబ్ లీకేజ్, వాల్ క్రాక్స్, చెదలు, బొద్దింకలకు పెస్ట్ కంట్రోల్ చేయబడును. ✆ 90141 66880, 90141 80031.

■ శ్రీ లక్ష్మీ వాటర్ ప్రూఫింగ్ వర్క్స్: L & T టెక్నీషియన్స్‌చే స్లాబ్, సెల్లార్స్, వాటర్ ట్యాంక్స్, బాత్‌రూత్ లీక్స్, వాల్స్ చెమ్మలు నివారించబడును. ✆ 9000 100 578

SERVICES

■ సువర్ణ అవకాశం. కొత్త ప్యూచర్స్‌తో మా కంపెనీ Android Phone & Laptop కొని ప్రతి నెలా క్యాష్ బ్యాక్ పొందండి. సంప్ర॥ ✆ 97911 11797.

■ పర్సనల్, బిజినెస్, ప్రాపర్టీ ల్యాండ్స్ & వ్యవసాయ భూములపై మార్టిగేజ్ చేసుకొని అతి తక్కువ వడ్డీకివారం రోజులలో రుణం ఇవ్వబడును. ఏజెంట్స్‌కావలెను. 8295861229, 7419172339.

BUSINESS OFFER

■ వెస్ట్రన్‌గ్లోబల్ ట్రేడర్స్ జీరో మార్కెట్ రిస్క్‌తో అత్యుత్తమ పెట్టుబడి ప్రణాళికలు ISO సర్టిఫైడ్ కంపెనీతో రోజువారి డబ్బు సంపాదించండి. ఫోన్ : 7288821115/1116.

■ ద్వారకా ఎంటర్‌ప్రైజెస్: పేపర్ ప్లేట్స్&LED మిషిన్స్‌పై ప్రతి నెల అధిక ఆదాయం, అద్భుత అవకాశం, ఉచిత ముడి పదార్థాలు, 100% తిరిగి కొనుగోలు ఒప్పందం. ఫోన్: 9310515624, 8600496710.

■ Invest Forex Trading with Land Security Good Monthly Returns 9962111129.

■ స్త్రీ/పు మీ ఆఫీసు/ ఇంటి వద్ద 10 సం॥ జాబ్ బిజినెస్ కెరియర్ ప్లాన్ ద్వారా ప్రతి నెల జీత భత్యాలు + 10 సం॥ వరకు ఫిక్స్‌డ్ ఆదాయంతో మీ జీవిత లక్ష్యాలను సాధించండి! 7013544075 / 7386036562

■ శుభవార్త: బిజినెస్ సాంప్రదాయ పద్ధతిలో ఖర్చిలేని కారం, పసుపు, ధనియాలు, మిరియాలు, సొంటి, చికెన్, మటన్ అన్ని రకముల మసాలాలు పాడులకు ఐర్సెగా, హోల్ సేల్ ధరలు సంప్ర: మార్కెటింగ్ టీం కమిషన్స్‌పై సంప్ర.8328269759.

ASTROLOGY

■ సువర్ణసాయి జ్యోతిష్యపీఠము : వస్తువు పోయినా, ఎవరైనా తప్పిపోయినా, పెళ్ళి, పిల్లలు, అనారోగ్యం, నాగదోషం, భార్య భర్తల సమస్యలకు వాక్కు చెప్పబడును. VJA ✆ 91338 97455

HEALTHCARE

■ పక్షవాతము చికిత్స వనరు మందు నెల్లూరు జిల్లా నందు పక్షవాతం, నరాల బలహీనత, మూర్ఛ, నడుము, మెడ, మోకాళ్లు, మణికట్టు నొప్పులకు మందు ఉచితంగా ఇవ్వబడును. 89198 65881.

ఆయుర్వేదము

■ మోకాళ్ళ నొప్పులు, కీళ్ళవాతం, ఆయాసం, పిల్లల పాల ఉబ్బసం, మూత్రపిండాలు పనిచేయక రక్తంలో క్రియాటిన్ % తగ్గడానికి ఏ సైడ్ ఎఫెక్ట్ లేని మూలికా వైద్యం 9390889215

PHYSIOTHERAPY

■ ఆషా ఫిజియోథెరపి క్లినిక్:పక్షవాతం, ఇతర వ్యాధులకు అత్యాధునిక పరికరములతో చికిత్స చేయబడును. అడ్రస్ : డా. బాబు హంస్పేస్, ఎస్.బి. హౌస్, డొంకరోడ్,పటమట✆97038 76916

FURNITURE

■ సిటీ ఫర్నిచర్: 6 1/2 బీరువా 6,500/- 6x4 మంచం + పరుపు 6000/- డైనింగ్ టేబుల్ + 4 కుర్చీలు 7,500/- 4x2 ఆఫీస్ టేబుల్ 3,500/- ఐరన్ ర్యాక్ 6x3x13 - 1500/- డ్రెస్సింగ్ టేబుల్ + స్టూల్ 2,500/-. సంప్ర॥ ✆ 99661 09136, 90320 68675

MODULAR KITCHENS

■ Karthik Modulars: All Types of Modular Kitchens & Interior Works. Manufacturing Factory. మీ ఇంటికి కబోర్డ్స్, UPVC, WPVC విండోస్ అమర్చబడును. ✆ 95812 94146

PEST CONTROL

■ Dr. Pest Management Solutions చెదల నివారణలో అనుభవం కలిగిన సంస్థ: ఏలూరు రోడ్డు, కొత్తవంతెన సెంటర్, విజయవాడ. సంప్ర॥ ✆ 99480 93509, 92917 01348

■ Anti Pest Co. చెదల నివారణ సంస్థ. చెదలకు, బొద్దింకలకు, నల్లులకు వాసన & మరకలు లేకుండా గ్యారంటీ ట్రీట్మెంట్ సర్వీస్ చేయబడును. ✆ 93989 18329, 70362 94328

వాటర్ ప్రూఫ్

■ తులసి వాటర్ ప్రూఫింగ్: నీరు కారుట, గోడ చెమ్మ, కబోర్డ్ చెమ్మ, వాల్ క్రాక్స్, స్లాబ్, సెల్లార్, బాత్‌రూమ్స్ లీకేజిలు 100% నివారణ. శానిటరీ, ప్లంబింగ్ వర్క్స్ చేయబడును. ✆ 90597 77882

WANTED

■ Jr. Accountent, Sal: 8,000-10,0000/- Graphic Designer, Sal: 8,000-13,000/-, Workders Sal: 8,000-10,000/-, Arundel pet, VJA. ✆ 9666200448, 9951888817.

■ VJAలో నూతనంగా ప్రారంభించిన రియల్ ఎస్టేట్ సంస్థకు రిసెప్షనిస్ట్, అకౌంటెంట్, టెలీకాలర్స్, సైట్ సూపర్‌వైజర్స్, మార్కెటింగ్ సిబ్బంది కావలెను. ✆ 95507 05919, 8555 887 278

■ ట్రైనింగ్ ఉద్యోగ అవకాశాలు ఇంటర్నెట్ రంగంపై ఆసక్తి గల ఫీల్డ్ వర్క్‌లో పని చేయుటకు బెస్ట్ పాసైన యువకులు కావలెను. సంప్ర॥ ✆ 9291 666 788, 9494 668 331.

■ Hiring freshers for Software Development Company at Vijayawada. Software Engineers-8, Qual: B.E, Exp: 0-5years. Email resume to hr.shifansolutions@gmail.com

■ మ్యారేజ్ సంస్థలో పనిచేయుటకు కంప్యూటర్ నాలెడ్జ్ గల లేడీ ఇన్‌చార్జ్ 25,000/-, లేడీ రిసెప్షనిస్ట్ & టెలికాలర్స్ 15,000/-, ఏదైనా డిగ్రీ. సంప్ర॥ విజయవాడ-7 ✆ 87905 99799

■ బ్యాంక్ అనుబంధ సంస్థకు రిటైర్డ్, VRS, స్టేట్ / సెంట్రల్ ఎంప్లాయీస్, గృహిణులు, టీచర్స్, R/E వారు కావలెను. వ: 35-70, Q: Inter+ జీ:15-30 వేలు ✆ 94934 02143.

■ విజయవాడ, లయోలా కాలేజ్ దగ్గర క్లినిక్ నందు రిసెప్షనిస్ట్, Lab, నర్సింగ్ సిస్టర్స్, మార్కెటింగ్ మరియు వాచ్‌మెన్, ఇంట్లో పనిచేయు వారు కావలెను. భార్య భర్తలకు ప్రాధాన్యత. ✆ 8142 666 222

■ విజయవాడ తాడేపల్లి సమీపంలో పని చేయుటకు సెక్యూరిటీ గార్డులు కావలెను. డ్యూటీ: 12 గం॥లు, జీతం: 12,000/- వ: 50 సం.లోపు. 4 వీక్లీ ఆఫ్స్. ✆ 8309807283

■ విజయవాడ గుణదల సెంటర్ ప్రముఖ శానిటరీ & టైల్స్ షోరూం నందు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, ఆఫీస్ బాయ్ కావలెను. సంప్ర॥ ✆ 97051 91517

■ కేబుల్ ఆఫీసు నందు కంప్యూటర్ నాలెడ్జి మరియు టెలీకాలర్స్ లేడీస్ కావలెను. 1 టౌన్ వార్కి ప్రాధాన్యత. కేబుల్ టెక్నీషియన్స్ (స్ప్రైసింగ్) కావలెను. ✆ 9291 666 788

■ Female Tally Prime Full Experienced Accountact for Working two hours at Sitaramapuram. ✆ 92472 88381. E-mail: laldodda@gmail.com

■ Lady హెల్పర్లు, Auto డ్రైవర్ & సేల్స్ స్టాఫ్ కావలెను. అశోకా ఎంటర్‌ప్రైజెస్, విజయవాడ. ✆ 99080 40043

■ మహిళా టెలికాలర్స్ కావలెను. విజయవాడ, కంకిపాడు ఉయ్యూరులో గల ప్రముఖ సంస్థ వారికి ఫ్రెషర్స్ మరియు అనుభవజ్ఞులు కావలెను.జీతం:9,000-12,000 ✆ 91214 01447

■ వి.ఐ. కంపెనీలో P/F టైం వర్కు చేయుటకు ఇంటర్, డిగ్రీ, MBA బి.టెక్, అభ్యర్థులు గృహిణులు 50 మంది కావలెను, P/T 10K, F/T 20K ఆదాయం వర్క్ ఫ్రం హోం. ✆ 73309 69390

■ పోరంకిలోని ప్రముఖ హోటల్ నందు పనిచేయుటకు సూపర్‌వైజర్లు, వంటమాస్టర్లు కావలెను. టైం : ఉ ॥ 5 గం॥ల నుండి మ॥ 2 గం॥ల వరకు, మ॥ గం॥ 1-30 ని॥ల నుండి రా॥ గం॥ 11-30 ని॥ల వరకు, సూపర్‌వైజర్ జీతం : రూ. 12,000/-, సం ॥ 98652 03080

■ సామూస్ టెక్స్‌టైల్స్ & రెడీమేడ్స్ మది లీపట్నం నందు పనిచేయుటకు : సేల్స్ మెన్ & హెల్పర్స్ కావలెను. ✆ 92464 51778

■ విజయవాడ, ఆటోనగర్‌లో C&F ఏజెన్సీ నందు పనిచేయుటకు 30 సం॥లోపు వయస్సుగల ఆఫీస్ బాయ్ కావలెను. ✆ 84979 86678, 91333 55456

■ స్వీట్‌మ్యాజిక్, Opp : డి.వి. మేనర్, M.G. రోడ్, విజయవాడ, క్యాషియర్స్ (Male)కావలెను. ఈ రోజు, రేపు బయోడేటాతో పై అడ్రస్సునందు సంప్రదించండి.

■ ఎలక్ట్రీషియన్స్ మరియు హెల్పర్స్ కావలెను, వయస్సు 18-30 సం॥లోపు, హౌస్ వైరింగ్‌లో అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత. సంప్ర: ✆ 83329 45498

■ పూజిత జాబ్ కన్సల్టెన్సీ: Any Jobs & Any Qly, సెక్యూ., డంప్యూ, టెలీకాలర్స్, రిసెప్షనిస్ట్, హెల్పర్స్, హౌస్ కీపింగ్, మా.ఎగ్జి, ఆ.బాయ్స్ కావలెను. ✆ 98668 96601, 89788 56384

■ Wanted Field Sales Executives in our Steel Pipes Manufacturing Company all over AP & Telangana. Candidates Whoever is intersted or Experienced in Iron & Steel Market. Venue : Plot No. 45, Iron Complex, Bhavani Puram, VJA-12. ✆ 91212 85045

■ Join as LIC Agent earn Rs. 15,000/- pm + Stipend. P/Full time. Vehicle & Housing Loan. Qulf : SSC to B.Tech. Age : 21 above ✆ 98858 23566

■ ప్రముఖ ప్రింటింగ్ కంపెనీ నందు వర్క్ చేయుటకు సూపర్‌వైజర్స్ మరియు హెల్పర్స్ కావలెను. ✆ 99123 41914, 99123 41915

■ స్త్రీలకు బ్యూటీషియన్ కోర్సు నేర్పబడును. Time హాస్పిటల్ దగ్గర, కానూరు, విజయవాడ. సంప్రదించండి ✆ 90523 28329

■ విజయవాడలో OMINI, TEMPO అంబులెన్స్ నడుపుటకు డ్రైవర్లు కావలెను, జీతం, కమీషన్ ఇవ్వబడును సంప్ర॥ ✆ 94403 46704, 91608 65497

■ విజయవాడలో రియల్ ఎస్టేట్ ఆఫీస్‌లోకి అనుభవం గల లేడీస్ & ఏజెంట్లు కావలెను భోజన సౌకర్యం కలదు. సంప్ర॥ ✆ 92926 02024, 93926 02024

■ NRI ల తల్లిదండ్రులను మరియు వృద్ధులను వారి ఇంటివద్దనే వుంటూ వారి అన్ని పనులను చూసుకొనుటకు, కేర్‌టేకర్స్ ఆయాలు, హెల్పర్లు కావలెను. Sal : 14-20K వసతి + భోజనం కలదు. ✆ 91608 35559, 78158 35561

■ అనుభవం గల సెక్యూరిటీ సూపర్‌వైజర్స్ (12 గం) 17 వేలు & సెక్యూరిటీ గార్డ్స్ (12 గం) 14,500/- & లేడీ గార్డ్ (8 గం) 11 వేలు వెంటనే కావలెను ✆ 73965 52767, 98494 47895

■ ప్రముఖ సంస్థలో పనిచేయుటకు అర్జెంటుగా సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. డ్యూటీ : 8 గం॥, 12 గం॥, జీతం : 13,000 వయస్సు : 25-55 yrs, స్థలం : నిడమానూరు, బందరురోడ్డు. సంప్ర ✆ 94925 68885

■ గుణదల నందు గల మీ సేవ ఆఫీసులో ఆపరేటర్‌గా పనిచేయుటకు అనుభవం కలిగిన కంప్యూటర్ ఆపరేటర్స్ కావలెను. సంప్ర॥ ✆ 89776 31989, 83283 91989

■ Exclusive job opportunity from a reputed organization for retired, VRS & Graduated house wifes. Age:35-65 Sal. 10k to 30 k (+incentives) ✆ 7386841171

■ శుభవార్త: ప్రముఖ బ్యాంక్ అనుబంధ సంస్థలో P/F Time ప్రాంఛైజీగా చేయుటకు VRS, Rtd, హౌస్ వైఫ్స్, బిజినెస్ పీపుల్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం + బోనస్. వ: 35 + ✆ 89779 31101

■ కైలాష్ ఆటోమొబైల్స్‌లో పని చేయుటకు వర్కర్స్, గోడౌన్ స్టాఫ్, హెల్పర్స్ కావలెను. డోరు నెం. 27-23-174/బి, నవరంగ్ థియేటర్ దగ్గర, కాంగ్రెస్ ఆఫీస్ రోడ్డు. ✆ 98482 94029

■ లేడీ హెల్పర్స్‌గా ఫ్రైవుడ్ తలుపులు, ఐస్క్రీమ్ షాపు నందు (సీతారామపురం) 9.30 am to 8 pm లేదా 10am to 8.30 pm చేయుటకు కావలెను. జీ:10,000/-. ✆ 92472 88381.

■ Full Stack JAVA / PYTHON Trainer కావలెను. ఆకర్షణీయమైన వేతనం, కాంట్రాక్ట్ / ఫుల్ టైం అవకాశం. సంప్ర॥ ✆ 90100 24191.

■ విజయవాడ, ఆటోనగర్ సమీపంలో సెక్యూరిటీ గార్డులుగా పనిచేయుటకు సెక్యూరిటీ గార్డులు కావలెను. 8 గం. డ్యూటీ, 12 వేలు జీతం. ✆ 95020 64738, 7569453744.

■ సెక్యూరిటీగార్డులు హనుమాన్ జంక్షన్ గన్నవరం (పొట్టిపాడు టోల్‌ప్లాజా దగ్గర) కి కావలెను. జీ : 9500+3000 PF, ESI, 10th, 45Y, 8 గం॥✆ 93911 14057

■ మస్కిటో నెట్‌డోర్స్ తయారు చేయుటకు వర్కర్స్ కావలెను. వయస్సు 18 టు 30, పురుషులు మాత్రమే. సూర్యారావు పేట, విజయవాడ. ✆ 74021 43999

■ IOCL పెట్రోల్‌బంక్ నందు పని చేయుటకు సేల్స్ పర్సన్స్ కావలెను. పైలెట్ సర్వీసు స్టేషన్, MG Road, G.Pet, VJA-2✆ 94412 49912, 92463 75420

■ PPDV Engineering College Requires Lab Programer / Techician. Qual : B.Sc., / Diploma / B.Tech. in CSE / ECE / ME / EEE. Contact : 94929 59926, email : ppdvcet@gmail.com

■ మొగల్‌రాజపురం, జమ్మిచెట్టు సెంటర్లో ఆఫీసు నందు 2 వీలర్ కలిగిన ఆఫీస్ బోయ్ కావలెను. సంప్రదించండి ✆ 78158 35561

■ A Reputed Plywood Company, Vijayawada Require Sales Executive. Send Resume to uvplyhyd@gmail.com ✆ 9160018839.

■ విజయవాడలో ప్రముఖ రియల్ ఎస్టేట్ కంలో పని చేయుటకు లేడీ టెలికాలర్స్ మరియు లేడీ ఆఫీస్ అసిస్టెంట్ కావలెను. Inter, డిగ్రీ+, జీతం : 9000+ ఇన్సెంటివ్స్. సంప్ర. 8096262737, 9494242027

■ లక్ష్మీ గ్రూప్ ఆఫ్ కంపెనీ రాజమండ్రి కొరకు పురుషులు కావలెను. A:18-30, Q:10th/ఇంటర్, జీతం: ట్రైనింగ్‌లో 10,000/- అనంతరం 12-18 వేలు, రూము+భోజనం, జాయినింగ్ ఫ్రీ. 98495 85757

■ విజయవాడ, అయోధ్యనగర్‌లో గల చేయూత స్పెషల్ స్కూల్ నందు ఇన్‌ఛార్జిగా పనిచేయుటకు అనుభవజ్ఞులైన స్త్రీలు కావలెను. Qly: Any PG with Computer Knowledge. ✆ 94404 21781

■ గర్ల్స్ హాస్టల్‌కు లేడీ వర్కర్స్, బేబీకేర్ ఆయాలు కావలెను. జీతం: 10,000/-, మాంటిస్సోరి కాలేజ్ గర్ల్స్ హాస్టల్, Opp: AIR, విజయవాడ. ✆ 9642235234, 9121523486.

■ విజయవాడలోని ప్రముఖ సంస్థ నందు కౌంటర్ స్టాఫ్, అకౌంటెంట్స్, లేడీ టెలీకాలర్స్, లేడీ టైలర్స్ కావలెను. సంప్ర॥ ✆ 92464 74837

■ Wanted, Office Assistant, Telecallers (Female), Helpers (F) శ్రీ శక్తి ప్రింటర్స్, గాంధీనగర్, విజయవాడ. ✆ 94944 74289, 97041 57607

■ To Teach 3rd to 6th Telugu, English, Maths, EVS and 7th to 10th English, Maths, P.S. Chaitra (E.M.) School, Patamata, VJA ✆ 63003 06030

■ కెరీర్ వాక్ వారిచే నిరుద్యోగ యువతులకు (Girls) Typing, M.S. Office, Tallyలో ఉచిత శిక్షణ. గవర్నర్‌పేట, విజయవాడ. ✆ 93986 19360, 62818 64337

■ Wanted Vice Principal, Asst Counsellor, Marketing Team Leaders, Class Incharges, Female Hostel Wardens. Salary : Rs. 10,000/- to 16,000/- Job Location: Vijayawada. Contact: 8978180842 / 8978180832

■ ప్రముఖ సంస్థ నందు మీ ఇంటి దగ్గర ఉండి పార్ట్/ఫుల్ టైమ్‌గా వర్క్ చేస్తూ 10,000– 15,000 వరకు సంపాదించే అవకాశం. ఫ్రీ బుక్‌లెట్ కొరకు. 9059509586

■ ప్రముఖ ఇంటర్నెట్ సంస్థ విజయవాడ, నెల్లూరు, గుంటూరు నందు ఫీల్డ్ వర్క్ చేయుటకు వర్కర్స్ కావలెను. చదువు అవసరం లేదు. జీ: 10,000 - 15,000/-. ✆ 63009 50372, 91154 56456

■ వంటమనిషి కావలెను. చిత్తూరు జిల్లాలో ఇంటి వద్ద పనిచేయుటకు వంట మనిషి (F) వెంటనే కావలెను. మంచి జీతం, వసతి ఇవ్వబడును. Whatsapp : 93903 49769

■ R.K. ఇంజనీరింగ్ కాలేజ్, కేతనకొండ, విజయవాడలో కాలేజ్ క్యాంటీన్ నందు పనిచేయుటకు హెల్పర్స్, టిఫిన్ మాస్టర్స్ మరియు బాయ్స్ & గర్ల్స్ హాస్టల్ నందు పనిచేయుటకు వార్డెన్లు, బాత్‌రూములు క్లీనింగ్ చేయుటకు స్కావెంజర్స్ కావలెను. అనుభవమును బట్టి మంచిజీతం ఇవ్వబడును. సంప్ర: 97014 73399

■ Walk in Interview Medical Representative H.Q: Tirupathi, Kadapa, Vijayawada, Kurnool Qly: Any Graduation or D.Phrmacy Ph: 8919730457

■ నర్సింగ్ కాలేజీకి విద్యార్థులను JOIN చేసే P.RO లు ఎగ్జిక్యూటివ్స్, కన్సల్టెన్సీలు మంచి కమీషన్ హైదరాబాద్. ఫోన్: 9063788939, 9573632659.

■ గుడ్‌న్యూస్ 10th Pass & above వారికి నర్సింగ్ 9 నెలల, O.T. టెక్నీషియన్ 6 నెలలు Govt. సర్టిఫికెట్ కోర్సులు హైదరాబాద్. సంప్ర: 9063788939, 9573632659.

■ VIP's ఇంట్లో పేషెంట్‌ని చూసుకోవడానికి స్త్రీ/పురుషులు అర్జెంటుగా కావలెను. ఆయా, వార్డ్ బాయ్స్, నర్సులు, వంటవారు, Rmp Dr, Q: 5th-డిగ్రీ, 10-30వేలు జీతం, భో+రూ ఫ్రీ, Hyd. Ph: 7995374999

■ హైదరాబాద్‌లో 5 స్టార్ హోటల్స్‌లో పని చేయుటకు క్యాటరింగ్ బాయ్స్/ గర్ల్స్, హెల్పర్స్, సెక్యూరిటీ గార్డ్స్, సూ॥వైజర్స్ కావలెను. జీతం: 21,000/- to 31,000/- రూం + భో ఫ్రీ. ఫోన్: 9505799387 / 8897672587.



గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని విశ్వసించే ముందు, వాటిని క్షుణ్ణంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరుతున్నాం. ప్రకటనదారులు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గుర్తించగలరు.

సాక్షి దినపత్రికలో ప్రకటనలకై మీ ప్రాంతంలోని మా ప్రతినిధులను సంప్రదించండి

విజయవాడ,1 టౌన్, భవానీపురం - 9010210386	ఉయ్యూరు - 9010577706	మైలవరం - 9951020399
2 టౌన్, గాంధీనగర్ - 9010201611	చల్లపల్లి - 9912220545	నందిగామ - 9010223734
మొగల్రాజపురం, బందరు రోడ్డు - 9010131135	గుడివాడ - 9951602865	జగ్గయ్యపేట - 9912220547
	పెడన - 9912220543	మచిలీపట్నం - 9912220543
పటమట, బెంజిసర్కిల్ - 9505507329	నూజివీడు - 9912220544	కైకలూరు - 9951602985
పెనమలూరు - 9912220539	గన్నవరం - 9010210382	తిరువూరు - 9951020399

పద్మ ఆర్కేడ్ బిల్డింగ్, రుక్మిణి రైస్‌మిల్ రోడ్, మలబార్‌గోల్డ్ ఎదురు రోడ్, లబ్బీపేట, విజయవాడ.

క్లుప్తంగా

విలేజ్ హెల్త్ క్లినిక్స్ పరిశీలన



లబ్బీపేట(విజయవాడతూర్పు): సామాన్య ప్రజలకు వైద్య సేవలు అందుబాటులోకి తేవాలనే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన వైఎస్సార్ విలేజ్ క్లినిక్స్‌లో సేవలు సమర్ధవంతంగా అందించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ మాచర్ల సుహాసిని అన్నారు. ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ అమల్లో భాగంగా విజయవాడరూరల్ పరిధిలోని గొల్లపూడి, తదితర ప్రాంతాల్లోని విలేజ్ హెల్త్ క్లినిక్స్‌ని శనివారం ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ అందిస్తున్న సేవలపై ఆరా తీశారు. రికార్డుల నిర్వాహణ, మందులు అందుబాటు, ల్యాబొరేటరీ పరీక్షలు వంటి అంశాలపై సమీక్షించారు. ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ సేవలు అందించాలని సూచించారు. ఎవరైనా అనారోగ్యంతో వస్తే వారికి సత్వర సేవలు అందించడంతో పాటు, అవసరమైతే నిపుణులైన వైద్యుల సలహాలు తీసుకోవాలని సూచించారు. డీపీఓ మహేష్, హెల్త్ క్లినిక్ సిబ్బంది పాల్గొన్నారు.

నేడు యూనియన్ బ్యాంక్ ఆఫీసర్స్ సమావేశం

భవానీపురం(విజయవాడ పశ్చిమ): ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల యూనియన్ బ్యాంక్ ఆఫీసర్స్ కాంగ్రెస్ 12వ ద్వైవార్షిక సమావేశం ఆదివారం నిర్వహించనున్నట్లు ఆఫీసర్స్ కాంగ్రెస్ చైర్మన్ ఎంఎమ్ భాస్కరరావు ఒక ప్రకటనలో తెలిపారు. విజయవాడ ఏలూరు రోడ్‌లోని హోటల్ రాజ్‌టవర్స్‌లో నిర్వహించే సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరుకానున్న మాజీ ఎంపీ, ఐఎన్‌టీయూసీ అధ్యక్షుడు డాక్టర్ జి. సంజీవరెడ్డి ప్రారంభించనున్నారని పేర్కొన్నారు. ఎమ్మెల్యే మల్లాది విష్ణువర్ధన్, రిటైర్డ్ జీఎమ్ ఎం.వెంకటేష్, బ్యాంక్ సెంట్రల్ ఆఫీస్ (ముంబై) జనరల్ మేనేజర్ డాక్టర్ కెఎల్ రాజు, ఆర్ఎబీడీ జీఎమ్ బి.శ్రీనివాసరావు (హైదరాబాద్), విజయవాడ, హైదరాబాద్, విశాఖ, కోల్‌కతా ఫైనాన్స్ జనరల్ మేనేజర్లు నవనీత్ కుమార్, సురేష్ చంద్ర, కెఎస్‌డీ శివ వరప్రసాద్, జీకె సుధాకర్‌రావు ఇతర అధికారులు పాల్గొంటారన్నారు.

వైభవంగా అమ్మవార్ల ఊరేగింపు



కృష్ణలంక(విజయవాడ తూర్పు): దసరా ఉత్సవాల్లో భాగంగా కృష్ణలంక, హరినాథపురంలోని పాతగుడ్డల బజార్‌లో ఉన్న కనకదుర్గ, నాగమానసాదేవి పీఠం 6వ ప్రభ మహోత్సవం నాగసాయిబాబా మందిర అధ్యక్షుడు సుధాస్వామి ఆధ్వర్యంలో శనివారం వైభవంగా నిర్వహించారు. 20, 21, 22 డివిజన్ల కార్పొరేటర్లు అడపా శేషు, పుప్పాల కుమారి, తాటిపర్తి కొండారెడ్డి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఘనాచార్యుల డప్పు వాయిద్యాల నడుమ అమ్మవారి అలంకరణ చేసిన ట్రాన్స్‌జెండర్ చేసిన నృత్యం అందరినీ అలరించింది. అనంతరం శ్రీరాజ్ ఫ్రెండ్స్ సర్కిల్ సభ్యులు అమ్మవారి విగ్రహం, కలశాన్ని ఊరేగించారు. సాయంత్రం బేతాళ నృత్యం, కోయ డాన్సు, ఫకీరుల డప్పు వాయిద్యాల నడుమ కనకదుర్గ, నాగమానసాదేవి అమ్మవార్ల ప్రభల ఊరేగింపు అంగరంగ వైభవంగా కృష్ణలంక పురవీధుల్లో కొనసాగింది. అమ్మవార్ల ఊరేగింపులో కార్పొరేటర్లు అడపా శేషు, కుమారి, కొండారెడ్డి, నాగసాయిబాబా మందిర అధ్యక్షుడు సుధాస్వామి పాల్గొన్నారు.

యువకుడిపై హత్యాయత్నం



తిరువూరు: స్థానిక దారా టౌన్‌షిప్‌లో శనివారం రాత్రి ఒక యువకుడిపై హత్యాయత్నం జరిగింది. మచిలీపట్నం మండలం పోలాటి దిబ్బకు చెందిన మోకా నాగరాజు అనే యువకుడు తిరువూరులో పెయింటింగ్ పని నిమిత్తం వచ్చాడు. అతనిపై గుర్తు తెలియని వ్యక్తి కత్తితో దాడిచేశాడు. మెడపై కత్తితో తీవ్రంగా గాయపరచి పరారయ్యాడు. నాగరాజుకు, హత్యాయత్నం చేసిన వ్యక్తికి ఒక మహిళతో వివాహేతర సంబంధం నేపథ్యంలో వివాదం నెలకొన్నట్లు పోలీసులు చెబుతున్నారు. నిందితుడి కోసం గాలిస్తున్నామని, నాగరాజు మెడపై గాయం కావడంతో మాట్లాడలేకపోతున్నందున వారి కుటుంబసభ్యుల ఆచూకీ కోసం ప్రయత్నిస్తున్నట్లు ఎస్ఐ దుర్గాప్రసాద్ తెలిపారు.

చిన్న పరిశ్రమల స్థాపనకు ప్రభుత్వ ప్రోత్సాహం

పెనమలూరు: చిన్నపరిశ్రమల స్థాపనకు ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తుందని జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ డి.వెంకట్రావు అన్నారు. కానూరులో అంబేడ్కర్‌నగర్‌లో శుక్రవారం జీవన్‌సేవాసమితి, మలుపు సంస్థల సహకారంతో అవగాహన సదస్సు నిర్వహించారు. చేతివృత్తి దారులు, యువత చిన్న పరిశ్రమలు నెలకొల్పేందుకు ప్రభుత్వం తమ వంతు ప్రోత్సాహం ఇస్తుందన్నారు. జగనన్న బడుగు వికాసంతో లబ్ధిదారులకు మేలు జరుగుతుందన్నారు. ప్రభుత్వ పరంగా అందే సబ్సిడీలను ఉపయోగించుకోవాలన్నారు.

ఆటవిడుపు.. ఆనందం..

ఆధునిక హంగులతో ఇటీవల ప్రారంభమైన రాజీవ్‌గాంధీ పార్కు సందర్శకులతో కిటకిటలాడుతోంది. ప్రధానంగా దసరా సెలవులు కావడంతో చిన్నారులకు ఆటవిడుపుగా ఈ పార్కు ఉపయోగపడుతుంది. పాఠశాలలకు సెలవు వస్తే చాలు తల్లిదండ్రులు తమ పిల్లలను పార్కుకు తీసుకొస్తున్నారు. పెద్దలు సైతం సేదతీరేందుకు పార్కులో నడుపాయాలు కల్పించారు. పచ్చని చెట్లు, మొక్కలు సందర్శకులను ఆకట్టుకుంటున్నాయి. ఆట వస్తువులతో చిన్నారులు సందడి చేస్తున్నారు. ట్రైన్‌లో తిరుగుతూ ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

– సాక్షి ఫొటోగ్రాఫర్, విజయవాడ









కళాకారులు సాంస్కృతిక వారధులు

విజయవాడ కల్చరల్: కళాకారులు సాంస్కృతిక వారధులని వారిలోని ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాలని శాతవాహనా కళాశాల కరస్పాండెంట్ నిడుమోలు రమా సత్యనారాయణ తెలిపారు. మహానటి సావిత్రి సాహిత్య- సాంస్కృతిక కళాపీఠం- సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గాంధీనగర్ కొత్తా పూర్ణానందం కళావేదికమీద శనివారం సినీ సంగీత విభావరి, సీనియర్ గాయని సాయి ప్రజ్ఞకు మధురగాన సంగీత సామ్రాజ్ఞి బిరుదు కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న రమా సత్యనారాయణ మాట్లాడుతూ కళాపీఠం ద్వారా ప్రతిభ కలిగిన కళాకారులను గుర్తించి ప్రోత్సహిస్తున్న నిర్వాహకుల కృషిని అభినందించారు. సంక్షేమ సంఘం వ్యవస్థాపకురాలు పరచూరి విజయలక్ష్మి మాట్లాడుతూ సినీనటి సావిత్రి ఆశయాల కోసం కృషి చేస్తున్నట్లు తెలిపారు. కళాకారుల కోసం ప్రతి నెలా సంక్షేమ కార్యక్రమాలు



ప్రజ్ఞను మధురగాన సంగీత సామ్రాజ్ఞి బిరుదుతో సత్కరిస్తున్న విజయలక్ష్మి, రమా సత్యనారాయణ

నిర్వహిస్తునట్లు చెప్పారు. బ్రాహ్మణ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొప్పరపు బలరామకృష్ణమూర్తి, వివిధ సంస్థల ప్రతినిధులు ఉమాబలరాం, ప్రభల శ్రీనివాస్, సినీ నటుడు కొప్పుల ఆనంద్, బాలాజీకుమార్, వడ్డాది కామేశ్వరి, చంద్రశేఖర్ పాల్గొన్నారు. గాయని ప్రజ్ఞకు మధురగాన సంగీత సామ్రాజ్ఞి బిరుదుతో సత్కరించారు.

స్టెల్లాలో ముగిసిన శిక్షణ

పటమట(విజయవాడ తూర్పు): అలీప్ - స్టెల్లా కళాశాల ఎంటర్‌ప్రెన్యూర్స్ డెవలప్‌మెంట్ సెల్ ఆధ్వర్యంలో కళాశాలలో నిర్వహిస్తున్న మహిళలకు ఆదాయార్జన కార్యక్రమం శనివారంతో ముగిసింది. ఈ సందర్భంగా మహిళలకు ఉపాధి కల్పించే దిశగా వాల్ హ్యాంగింగ్స్, వివిధ రకాల డెకరేటివ్ ఆర్టికల్స్, ఫ్లవర్ వాజెస్, పిల్లో కవర్లు, పూల దండలు తదితర ఆర్టికల్స్ తయారీలో శిక్షణ ఇచ్చామని కార్యక్రమ కో-ఆర్డినేటర్ డాక్టర్ ఇందిరా అన్నారు. అలీప్ ప్రతినిధి శోభారాణి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుంటున్నప్పటికీ ఆర్థిక రంగంలో వెనకబడి ఉన్నారని తెలిపారు. స్వీయ సంపాదనపై ప్రతి మహిళ ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. కల్పన ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్ సంస్థ ప్రతినిధి కల్పన మాట్లాడుతూ మహిళలు స్వీయ శక్తిపై ఆర్థికంగా నిలబడేం



మహిళలు ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్

దుకు తాము శిక్షణ అందిస్తున్నామన్నారు. అనంతరం శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికెట్లను అందించారు. కళాశాల ఎంటర్‌ప్రెన్యూర్ సెల్ కో-ఆర్డినేటర్ డాక్టర్ జోస్ఫిన్ సంధ్యారాణి, తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుదాం

వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్ఎస్ విఠల్‌రావు

లబ్బీపేట(విజయవాడతూర్పు): ప్రభుత్వ సిద్ధార్థ వైద్య కళాశాల ప్రాంగణాన్ని పరిశుభ్రంగా, ఆహ్లాదకరంగా ఉంచుదామని ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్ఎస్ విఠల్‌రావు అన్నారు. ప్రతి శనివారం కళాశాలలో నిర్వహిస్తున్న జగనన్న స్వచ్ఛ సంకల్పం (క్లాప్) కార్యక్రమంలో భాగంగా కళాశాల ప్రాంగణంలోని పిచ్చి మొక్కలను తొలగించి శుభ్రం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ విఠల్‌రావు మాట్లాడుతూ కళాశాల భవనాలతో పాటు, ప్రాంగణాన్ని సైతం ఆహ్లాదకరంగా ఉంచుదామన్నారు. అందులో భాగంగా పిచ్చి మొక్కలను తొలగించి, గ్రీనరీని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. వైద్య కళాశాల ఉద్యోగులు అందరూ భాగ



జగనన్న స్వచ్ఛ సంకల్పం కార్యక్రమంలో పాల్గొన్న ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్ఎస్ విఠల్‌రావు

స్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రతి శనివారం జగనన్న స్వచ్ఛ సంకల్పం నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. వైద్య కళాశాల ప్రాంగణాన్ని సుందరంగా రూపుదిద్దేందుకు అందరం కలిసి కృషి చేద్దామన్నారు.

సూపరింటెండెంట్‌లకు గెజిటెడ్ హోదా కల్పించాలని వినతి



ఏపీ మున్సిపల్ కార్పొరేషన్స్ మినిస్ట్రియల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశం

పటమట(విజయవాడ తూర్పు): నగర పాలక సంస్థల్లో విధులు నిర్వహిస్తున్న సూపరింటెండెంట్‌లకు గెజిటెడ్ హోదా, గ్రేడ్-2 మున్సిపల్ కమిషనర్లుగా పదోన్నతులు కల్పించాలని ప్రభుత్వానికి విన్నవించారు. విజయవాడ నగరంలోని కందుకూరి కళ్యాణ మండపంలో ఏపీ మున్సిపల్ కార్పొరేషన్స్ మినిస్ట్రీయల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యోగుల సంఘ అధ్యక్షుడు పోలేశ్వరరావు ముఖ్యఅతిథిగా హాజరై మినిస్ట్రీయల్ ఉద్యోగుల సమస్యలపై చర్చించారు. కార్పొరేషన్ సిబ్బందికి ప్రత్యేకంగా సర్వీస్ రూల్స్ రూపొందించాలని కోరారు. అసోసియేషన్ జనరల్ సెక్రటరీ బి.శ్రీనివాసరావు, సెక్రటరీ జి.అజయ్‌కుమార్, ట్రెజరర్ రాజ్యలక్ష్మి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నేటి నుంచి తపాలా వారోత్సవాలు

వన్‌టౌన్ (విజయవాడ పశ్చిమ): ఈ నెల తొమ్మిదో తేదీ నుంచి తపాలా వారోత్సవాలను నిర్వహించనున్నట్లు తపాలా శాఖ విజయవాడ డివిజన్ పోస్టల్ సీనియర్ సూపరింటెండెంట్ మల్లాది హరిప్రసాద్ శర్మ తెలిపారు. అక్టోబర్ తొమ్మిదిన వరల్డ్ పోస్టల్ డే, 10న విట్టియసస్వశక్తిరన్ దివాస్, 11న ఫిలాటేలీ డే, 12న మెయిల్ పార్శిల్ డే, 13న అంత్యోదయ దివాస్ పాటించాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు. అలాగే తపాలాశాఖలో చిన్న మొత్తాల పొదుపు ఖాతాలు, పది సంవత్సరాల లోపు బాలికలకు సుకన్య సమృద్ధి ఖాతాలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు పోస్టల్ జీవిత బీమా తదితర కార్యక్రమాలను గురించి ప్రజలకు తెలియచేస్తామని పేర్కొన్నారు. 11న ఫిలాటేలీ డేని పురస్కరించుకొని జాతీయ ప్రతిజ్ఞ రచయిత పైడిమర్రి వెంకటసుబ్బారావుపై ప్రత్యేక కవరును విడుదల చేస్తామన్నారు.

జాతీయ మహాసభలకు తరలిరండి

భవానీపురం(విజయవాడ పశ్చిమ): నగరంలో ఈ నెల 14వ తేదీ నుంచి 18 వరకు జరుగనున్న సీపీఐ జాతీయ మహాసభలకు కార్మికులు తరలి రావాలని ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎస్.వెంకటసుబ్బయ్య పిలుపునిచ్చారు. విజయవాడ రూరల్ మండలం గొల్లపూడి డిపోలో శనివారం బ్రెవరీస్ హమాలీ కార్మికులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశ లౌకిక వ్యవస్థను, రాజ్యాంగాన్ని కాపాడేందుకు కమ్యూనిస్టులు నిరంతరం ఉద్యమిస్తున్నారని తెలిపారు. దేశంలో పారిశ్రామిక అభివృద్ధి, మెరుగైన వ్యవసాయం, విద్య–ఉద్యోగ–ఉపాధి అవకాశాలను అందరికీ అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ముఖ్యంగా కార్మిక చట్టాల



జాతీయ మహాసభల కరపత్రాన్ని విడుదల చేసిన వెంకటసుబ్బయ్య

అమలుకు ఎన్నో పోరాటాలు చేసిన సీపీఐ జాతీయ మహాసభలకు కార్మిక లోకం యావత్తు కదలి రావాలని కోరారు.కార్యక్రమంలో మేస్త్రి సురేంద్ర, స్టీఫెన్, రవి, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

యువతి అదృశ్యంపై కేసు నమోదు

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): హాస్టల్‌కు వెళ్తున్నానని చెప్పి ఇంటి నుంచి వెళ్లిన యువతి అదృశ్యమైన ఘటనపై భవానీపురం పోలీసు స్టేషన్‌లో కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు... హైదరాబాద్ సనత్‌నగర్‌కు చెందిన యువతి నగరంలోని హాస్టల్‌లో ఉంటూ మేరీ స్టెల్లా కళాశాలలో డిగ్రీ రెండో సంవత్సరం చదువుతోంది. దసరా సెలవులకు హెచ్‌బీ కాలనీలో నివాసం ఉంటున్న బాబాయ్ ఇంటికి వచ్చింది. సెలవుల అనంతరం 7వతేదీ ఉదయం హాస్టల్‌కు వెళ్తున్నానని బాబాయ్‌తో చెప్పి ఇంటి నుంచి వెళ్లింది. 12 గంటల సమయంలో తండ్రి ఫోన్ చేయగా యువతి ఫోన్ స్విఛాఫ్ వచ్చింది. హాస్టల్‌కు ఫోన్ చేసి ఆరాతీయగా అక్కడకు రాలేదని సమాధానం చెప్పారు. హైదరాబాద్ నుంచి విజయవాడ వచ్చిన యువతి తండ్రి నగరంలోని పలుచోట్ల వెతికినా ఆమె ఆచూకీ లభించలేదు. దీంతో తన కూతురు కనిపించడం లేదంటూ భవానీపురం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. తన కుమార్తె నిరంజన్ అనే యువకుడితో వెళ్లిపోయి ఉంటుందని ఫిర్యాదులో పేర్కొన్నారు. యువతి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

17 నుంచి టైలరింగ్‌లో శిక్షణ తరగతులు

కృష్ణలంక(విజయవాడ తూర్పు): గవర్నర్‌పేటలోని ఎం.బి.విజ్ఞాన కేంద్రంలో ఈ నెల 17వ తేదీ నుంచి టైలరింగ్‌లో కొత్త బ్యాచ్‌కు శిక్షణ తరగతులు ప్రారంభిస్తున్నామని ఎం.బి.విజ్ఞాన కేంద్రం కార్యక్రమాల కమిటీ కన్వీనర్ యు.వి.రామరాజు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రోటరీ క్లబ్ ఆఫ్ విజయవాడ మిడ్‌టౌన్, ఎం.బి.విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో ప్రారంభమవుతున్న టైలరింగ్ శిక్షణ తరగతులు మూడు నెలల పాటు ప్రతి రోజు ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు జరుగుతాయని చెప్పారు. మహిళల సాధికారత, స్వయం సమృద్ధి సాధనకు అనేక రూపాల్లో శిక్షణలు నిర్వహిస్తున్నామన్నారు. ఇప్పటికే ఎంబ్రాయిడరీ, టైలరింగ్, బ్యూటీషియన్, శానిటైజర్, సోప్ ఆయిల్, జెల్లీ, జామ్, జ్యూస్‌ల తయారీలో శిక్షణ ఇచ్చామని పేర్కొన్నారు. టైలరింగ్ నేర్చుకోవాలనుకునే వారు ఈ నెల 15వ తేదీ లోగా ఎం.బి.విజ్ఞాన కేంద్రంలోని కార్యాలయంలో గానీ, 0866 2578044, 73821 93413 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

విశాలాంధ్రరోడ్డులో అన్నదానం

లబ్బీపేట(విజయవాడతూర్పు): దసరా ఉత్సవాలలో భాగంగా విశాలాంధ్ర రోడ్డులో శనివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సెప్టెంబరు 26 నుంచి ఈ నెల 5 వరకూ ప్రతిరోజూ ఒక అలంకారంతో దసరా శరన్నవరాత్రులను వైభవంగా నిర్వహించారు. ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో వెయ్యి మందికి అన్నదానం చేసినట్లు తెలిపారు.



దావు బుచ్చయ్యకాలనీ రోడ్డులోని ఖాళీ స్థలంలో ఏపుగా పెరిగిన పిచ్చి మొక్కలు



ఇళ్ల మధ్య నిలిచిన మురుగునీరు

ఖాళీ స్థలాలతో కలవరం

ఖాళీ స్థలాలతో ప్రజలు కలవరపడుతున్నారు. ముమ్మరంగా కురుస్తున్న వర్షాల వల్ల ఖాళీ స్థలాల్లో నీరు నిల్వ ఉండి పారిశుధ్య సమస్య తలెత్తుతోంది. సమీప నివాసాల్లో ఉండే జనం అల్లాడిపోతున్నారు. దోమలు, ఇతర క్రిమికీటకాలతో ఇళ్లలో ఉండలేకపోతున్నామని ఆవేదన చెందుతున్నారు. పాములు సైతం సంచరిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మధురానగర్, దేవీనగర్, గద్దే వెంకట్రామయ్యనగర్, దావు బుచ్చయ్యకాలనీ, వినాయకనగర్ తదితర ప్రాంతాల్లో సమస్య తీవ్రంగా ఉంది. అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

– మధురానగర్ (విజయవాడ సెంట్రల్)

నేడు వీఎంసీలో వాల్మీకి జయంతి

పటమట(విజయవాడ తూర్పు): నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం మహర్షి వాల్మీకి జయంతి నిర్వహిస్తున్నామని మేయర్ రాయన భాగ్యలక్ష్మి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పశ్చిమ ఎమ్మెల్యే వెల్లంపల్లి శ్రీనివాసరావు, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు, వైఎస్సార్ సీపీ తూర్పు నియోజకవర్గ ఇన్‌చార్జి దేవినేని అవినాష్, కార్పొరేటర్లు పాల్గొంటారన్నారు.

గుండెపోటుతో ఆడిటర్ నాగబాబు మృతి

శంకర కంటి ఆసుపత్రికి నేత్రదానం



సీఏ కె నాగబాబు

కృష్ణలంక(విజయవాడ తూర్పు): ప్రముఖ చార్టర్డ్ అకౌంటెంట్, సురేష్ అండ్ బాబు చార్టర్డ్ అకౌంటెంట్స్ సంస్థ సీనియర్ భాగస్వామి కలగర నాగబాబు (67) శుక్రవారం రాత్రి గుండెపోటులో మృతి చెందారు. నాగబాబు గత 30 ఏళ్లుగా ప్రముఖ ఆడిటర్‌గా నగరవాసులకు సుపరిచితులు. కుటుంబసభ్యులు కోరికపై నాగబాబు మరణాంతరం ఆయన నేత్రాలను గుంటూరు సమీపంలోని శంకర కంటి ఆసుపత్రికి దానం చేశారు. నగరంలోని వివిధ రంగాలకు చెందిన రాజకీయ, వ్యాపార ప్రముఖులు నాగబాబు భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఆయనకు భార్య, ముగ్గురు కుమార్తెలున్నారు. అమెరికాలో నివాసం ఉంటున్న రెండో కుమార్తె వచ్చిన తర్వాత ఆదివారం ఉదయం 9.30 గంటలకు విజయవాడ ఐటీఐ బస్టాండ్ సమీపంలోని ఎస్‌బీఐ బ్యాంక్ కాలనీ, వెల్లంకి రామ్మోహనరావు వీధిలోని స్వగృహం నుంచి అంతిమ యాత్ర బయలుదేరుతుందని కుటుంబసభ్యులు తెలిపారు.

సీఏ నాగబాబు మరణం బాధాకరం...

లబ్బీపేట(విజయవాడతూర్పు): నగరానికి చెందిన ప్రముఖ ఆడిటర్ కలగర నాగబాబు మరణం బాధాకరమని వైఎస్సార్ సీపీ తూర్పు నియోజకవర్గ ఇన్‌చార్జి దేవినేని అవినాష ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన మరణ వార్త తనని కలిచివేసిందని పేర్కొన్నారు. నాగబాబు పవిత్ర ఆత్మ కు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నానని చెప్పారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

నీతిమంతులు నిత్యము జ్ఞాపకములో నుందురు - కీర్తనలు 112:6
ప్రథమ వర్ధంతి



మంచితనం, మానవత్వం అణువణువునా మూర్తీభవించిన మంచి మనిషి, మా కుటుంబ అభివృద్ధికి అహర్నిశలు కృషిచేసి, మాకు ఉన్నత స్థితిని కల్పించిన మీరు మమ్ములను విడచి సంవత్సరము అయినను మీ జ్ఞాపకాలు మా నుండి విడిపోవు...
Rtd. HM గుణదల పవర్ హౌస్
జననం 10-08-1946 మరణం: 09-10-2021
కుటుంబ సభ్యులు

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
విజయవాడ ఈస్ట్ :
99122 20539, 90101 31135
Office mail : sakshiads@gmail.com

ఇంటింటా సంక్షేమ కాంతులు


విశాఖ జిల్లా సంగివలసలో సంక్షేమ పథకాల కరపత్రం అందిస్తున్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు


అనంతపురం జిల్లా పంపనూరులో సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందజేస్తున్న ఎమ్మెల్యే తోపుదుర్తి, జెడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మ

సాక్షి, నెట్‌వర్క్: గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా ఉత్సాహంగా సాగుతోంది. గ్రామాల్లో పర్యటిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులకు ప్రతి ఇంటివద్దా ప్రజలు ఆనందంతో స్వాగతం పలుకుతున్నారు. ప్రజా సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తున్న వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వ పాలనలో ఇంటింటా సంతోషం వెల్లివిరుస్తోందని చెబుతున్నారు. అన్ని జిల్లాల్లోనూ శనివారం వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, అధికారులు ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. తమ దృష్టికి వచ్చిన సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించారు. మేనిఫెస్టోలో పేర్కొన్న అన్ని హామీలను తప్పకుండా నెరవేరుస్తున్నామని ప్రజాప్రతినిధులు ప్రజలకు వివరించారు.


పల్నాడు జిల్లా వెల్లటూరులో వృద్ధురాలికి సంక్షేమ పథకాల కరపత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే బ్రహ్మనాయుడు


పశ్చిమగోదావరి జిల్లా కంచుస్తంభంపాలెంలో సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ శ్రీనివాస్

• తెలంగాణ

70 ఏళ్లు దేశానికి మేలు చేశాం

ఏఐసీసీ అధ్యక్ష అభ్యర్థి మల్లికార్జున ఖర్గే

సాక్షి, హైదరాబాద్: కాంగ్రెస్ పార్టీ ఈ దేశానికి చేసిన మేలు ప్రతిచోటా కనిపిస్తుందని ఏఐసీసీ అధ్యక్ష అభ్యర్థి మల్లికార్జున ఖర్గే చెప్పారు. గత 70 ఏళ్లలో కాంగ్రెస్ పార్టీ ఏం చేసిందని అడుగుతున్నారని.. ఉపాధి హామీ, నిర్బంధ విద్య వంటి అద్భుత పథకాలను తీసుకొచ్చింది కాంగ్రెస్సేనన్నారు. ఏఐసీసీ అధ్యక్ష ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం ముంబై నుంచి ప్రత్యేక విమానంలో హైదరాబాద్ గాంధీ భవన్‌కు వచ్చి టీపీసీసీ ప్రతినిధులతో భేటీ అయ్యారు.

భారీగా బంగారం పట్టివేత

శంషాబాద్: ఐదుగురు ప్రయాణికుల నుంచి అధికారులు శనివారం 4.3 కేజీల బంగారం స్వాధీనం చేసుకున్నారు. దుబాయ్ నుంచి వచ్చిన మహిళ తన తలకు ఉన్న హేర్ బ్యాండ్‌లో 234 గ్రా.బంగారాన్ని తెచ్చింది. కువైట్ నుంచి వచ్చిన ఇద్దరు ప్రయాణికుల లగేజీలో 855 గ్రా. తీసుకొచ్చారు. దుబాయ్ నుంచి వచ్చిన మరో ముగ్గురు మహిళా ప్రయాణికుల లోదుస్తుల నుంచి 3283 గ్రా. బంగారం పేస్టును బయటికి తీశారు.

అప్పుల కుప్పగా మార్చారు..

కేసీఆర్‌పై కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ ధ్వజం

సాక్షి, న్యూఢిల్లీ: గత ఎనిమిదేళ్లలో మిగులు బడ్జెట్ ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని సీఎం కేసీఆర్ అప్పుల కుప్పగా మార్చారని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ మండిపడ్డారు. జీఎస్‌డీపీలో 25 శాతం, ప్రస్తుతం రాష్ట్రానికి రూ.3 లక్షల కోట్లకు పైగా అప్పులున్నాయని చెప్పారు. నీళ్లు, నిధులు, నియామకాల కోసమే తెలంగాణ అన్న కేసీఆర్ తెలంగాణ ప్రజలను అన్ని విధాలుగా మోసం చేశారని ధ్వజమెత్తారు. నిర్మలా సీతారామన్ శనివారం ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సమితి పేరును భారత రాష్ట్ర సమితిగా మార్చడం వల్ల ఎవరికీ ఏ ప్రయోజనం ఉండదని కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ కేసీఆర్‌పై ధ్వజమెత్తారు.

టీడీపీ నేతలు మృగాళ్లలా ప్రవర్తిస్తున్నారు..


సంధ్యారాణి తల్లిదండ్రులను పరామర్శిస్తున్న మంత్రి ఉషశ్రీ చరణ్, ఎమ్మెల్యే సిద్దారెడ్డి


గుంటూరులో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థినులు



కొవ్వొత్తుల ర్యాలీలో అనకాపల్లి ఎంపీ భీశెట్టి వెంకటసత్యవతి తదితరులు

- చంద్రబాబుకు మహిళల ఉసురు తప్పక తగులుతుంది
- రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమశాఖ మంత్రి ఉషశ్రీ చరణ్
- ఆత్మహత్య చేసుకున్న ఇంటర్ విద్యార్థిని సంధ్యారాణి తల్లిదండ్రులకు పరామర్శ

తనకల్లు/తుమ్మపాల (అనకాపల్లి)/పట్నంబజారు(గుంటూరు ఈస్ట్): టీడీపీ నాయకులు మృగాళ్లలా ప్రవర్తిస్తున్నారని రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషశ్రీ చరణ్ ధ్వజమెత్తారు. శ్రీసత్యసాయి జిల్లా తనకల్లు మండలం ఎర్రబల్లిలో టీడీపీ నేత రాళ్లపల్లి ఇంతియాజ్ వేధింపులతో ఆత్మహత్య చేసుకున్న సంధ్యారాణి తల్లిదండ్రులు శ్రీనివాసులు, రాధమ్మను శనివారం కదిరి ఎమ్మెల్యే డాక్టర్ సిద్దారెడ్డితో కలిసి మంత్రి పరామర్శించారు. ధైర్యంగా ఉండాలని, అండగా ఉంటామంటూ మంత్రి భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇంతియాజ్‌ను రిమాండ్‌కు పంపకూడదని టీడీపీ నాయకులు చేసిన హైడ్రామా చూస్తుంటే.. చంద్రబాబుకు, ఆయన పార్టీ నాయకులకు మహిళలపై ఏపాటి గౌరవం ఉందో ఇట్టే అర్థమవుతోందన్నారు. సంధ్యారాణి మృతికి చంద్రబాబు పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని, ఆయనకు మహిళల ఉసురు తగులుతుందన్నారు. కదిరి నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ కందికుంట వెంకట ప్రసాద్ అండదండలతో ఆ పార్టీ నాయకులు సైకోల్లా ప్రవరిస్తున్నారని ఎమ్మెల్యే డాక్టర్ సిద్దారెడ్డి మండిపడ్డారు.

మహిళలపై టీడీపీ నేతల దాష్టీకాలకు నిరసనగా గుంటూరు, అనకాపల్లిలో ర్యాలీలు

మహిళలపై టీడీపీ నేతల దాష్టీకాలను అరికట్టాలని కోరుతూ వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో గుంటూరు, అనకాపల్లిలో మహిళలు ర్యాలీలు నిర్వహించారు. చంద్రబాబు, లోకేశ్‌ల అండతోనే టీడీపీ నేతలు బరితెగించి మహిళలపై లైంగిక దాడులకు పాల్పడుతున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అనకాపల్లిలో నిర్వహించిన ర్యాలీలో ఎంపీ డాక్టర్ భీశెట్టి వెంకటసత్యవతి, జిల్లా పరిషత్ స్త్రీ శిశుసంక్షేమశాఖ స్టాండింగ్ కమిటీ చైర్‌పర్సన్ ఈర్లె అనురాధ, రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు గెడ్డం ఉమ, జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ భీశెట్టి సత్యవతి పాల్గొన్నారు.

తెలుగు దుశ్శాసనుల పార్టీ.. టీడీపీ

మంత్రి ఆర్కే రోజా ధ్వజం



సాక్షి, అమరావతి: తెలుగు దుశ్శాసనుల పార్టీగా టీడీపీ మారిందని పర్యాటక శాఖ మంత్రి రోజా మండిపడ్డారు. ఐటీడీపీ.. ఇడియట్స్ టీడీపీగా మారిందన్నారు. రాష్ట్రంలో టీడీపీ నేతలే అత్యాచారాలు, అరాచకాలకు పాల్పడుతున్నారని నిప్పులు చెరిగారు. మహిళలపై టీడీపీ నేతల అరాచకాలపై చంద్రబాబు, లోకేష్ నోరు ఎందుకు మెదపరని నిలదీశారు. శనివారం మంత్రి రోజా 'సాక్షి'తో మాట్లాడారు. శ్రీ సత్యసాయి జిల్లాలో టీడీపీ నేత వేధింపుల వల్ల ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య చేసుకుందన్నారు. ప్రతిదానికి ట్వీట్లు చేసే లోకేష్ ఇప్పుడెందుకు ట్వీట్ చేయలేదని ప్రశ్నించారు. మహిళలంతా టీడీపీ నేతలను రాష్ట్రం నుంచి తరిమికొట్టాలన్నారు. టీడీపీ నేతలు ఆడపిల్లల జీవితాలతో చెలగాటమాడుతూ ఉంటే ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని లోకేశ్‌ను నిలదీశారు. చంద్రబాబు ప్రెస్‌మీట్ పెట్టి హడావుడి ఎందుకు చేయలేదని ప్రశ్నించారు.

కీచకుల్లా టీడీపీ నేతలు

ఆర్యవైశ్య సంక్షేమాభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ కుప్పం ప్రసాద్ ధ్వజం



సాక్షి, అమరావతి: టీడీపీ నేతలు కీచకుల్లా వ్యవహరిస్తూ మహిళల ప్రాణాలు తీస్తున్నారని రాష్ట్ర ఆర్యవైశ్య సంక్షేమాభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ కుప్పం ప్రసాద్ మండిపడ్డారు. గుంటూరు జిల్లా తాడేపల్లిలో శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఇంత జరుగుతున్నా చంద్రబాబు, లోకేశ్ స్పందించకుండా ఎక్కడ దాక్కున్నారని నిలదీశారు.

శ్రీశైలం, సాగర్‌కు కొనసాగుతున్న వరద

- శ్రీశైలంలో రెండు గేట్ల ఎత్తివేత
- నాగార్జునసాగర్ నుంచి 16 క్రస్ట్‌గేట్ల ద్వారా కృష్ణమ్మ పరవళ్లు


నాగార్జున సాగర్ నుంచి విడుదలవుతున్న నీరు

విజయపురిసౌత్/శ్రీశైలం ప్రాజెక్ట్: శ్రీశైలం, నాగార్జున సాగర్ జలాశయాలకు శనివారం సాయంత్రం వరకు వరద ప్రవాహం కొనసాగుతోంది. శ్రీశైలం జలాశయానికి 1,55,666 క్యూసెక్కులు వరదనీరు వచ్చి చేరుతోంది. జలాశయం నీటిమట్టం గరిష్టస్థాయికి చేరుకుంది. దీంతో శనివారం మధ్యాహ్నం వరకు ఐదు రేడియల్ క్రస్ట్‌గేట్లను తెరచి నీటిని విడుదల చేశారు. సాయంత్రానికి వరద తగ్గుతుండడంతో మూడు గేట్లను మూసివేసి రెండు క్రస్ట్‌గేట్ల ద్వారా 55,692 క్యూసెక్కులను నాగార్జున సాగర్‌కు వదులుతున్నారు. శుక్రవారం నుంచి శనివారం వరకు శ్రీశైలం కుడిగట్టు కేంద్రంలో 14.887 మిలియన్ యూనిట్లు, ఎడమగట్టు కేంద్రంలో 16.405 మిలియన్ యూనిట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేశారు. విద్యుత్ ఉత్పాదన అనంతరం 65,434 క్యూసెక్కుల నీటిని నాగార్జున సాగర్‌కు వదిలారు. అదే సమయంలో స్థానికంగా ఉన్న ఉప నదులతో కలిపి సాగర్ జలాశయానికి 1,81,284 క్యూసెక్కుల వరదనీరు వచ్చి చేరుతోంది. అంతే నీటిని 16 రేడియల్ క్రస్ట్‌గేట్లు ఐదు అడుగుల మేర ఎత్తి దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం శ్రీశైలం జలాశయంలో 212.9198 టీఎంసీల నీరు నిల్వ ఉంది. డ్యామ్ నీటిమట్టం 884.50 అడుగులకు చేరుకుంది. సాగర్ జలాశయం నీటిమట్టం 590.80 అడుగులకు చేరుకుంది. ఇది 311.4474 టీఎంసీలకు సమానం. సాగర్‌కు అదనంగా వచ్చే నీటిని వచ్చినట్లే దిగువకు విడుదల చేస్తున్నారు.

వీడని వర్షాలు

సాక్షి, అమరావతి/సాక్షి, విశాఖపట్నం/ఒంగోలు/శ్రీకాకుళం పాతబస్టాండ్/విజయనగరం: రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు కురుస్తూనే ఉన్నాయి. శనివారం పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిశాయి. విశాఖ, ప్రకాశం, బాపట్ల, కాకినాడ, పల్నాడు తదితర జిల్లాల్లో విస్తృతంగా వర్షాలు పడ్డాయి. విశాఖ నగరం, దాని పరిసర ప్రాంతాల్లో ఏకధాటిగా భారీ వర్షం కురిసింది. ప్రకాశం జిల్లా మార్కాపురం మండలం తిప్పాయిపాలెంలో 7.5 సెం.మీ.ల వర్షం కురిసింది. విశాఖ సీతమ్మధార ప్రాంతంలోని ఎంవీపీ సర్కిల్‌లో 7, ఉషోదయ సర్కిల్, ప్రకాశం జిల్లా పామూరు మండలం బొట్లగూడూరులో 6.3, విశాఖ రూరల్‌లోని రెవెన్యూ పార్కు వద్ద 6.2, బాపట్ల జిల్లా యద్దనపూడిలో 5.8, పల్నాడు జిల్లా చాగల్లులో 5.5 వర్షపాతం నమోదైంది.

మరో మూడ్రోజులు వర్షాలు

ఇక ఉపరితల ఆవర్తనం శనివారం నాటికి మరింతగా విస్తరించడంతో వచ్చే మూడ్రోజులూ రాష్ట్రవ్యాప్తంగా ఇలాగే వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖాధికారులు తెలిపారు. ఇది సముద్రమట్టానికి 1.5 నుంచి 5.8 కి.మీల ఎత్తులో ఆవరించి ఉంది. దీని ఫలితంగా రానున్న మూడ్రోజులు కోస్తాంధ్ర, రాయలసీమల్లో అనేకచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురవనున్నాయి. అక్కడక్కడ భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ విభాగం (ఐఎండీ) శనివారం రాత్రి నివేదికలో వెల్లడించింది. అదే సమయంలో కొన్ని ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో పాటు పిడుగులు కూడా పడే ప్రమాదం ఉందని హెచ్చరించింది. మరోవైపు.. రెండ్రోజులుగా ప్రకాశం జిల్లాలో కురిసిన వర్షాలకు వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. కనిగిరి నియోజకవర్గం హనుమంతునిపాడు మండలంలో శనివారం కుండపోత వర్షం పడింది. పీర్ల వాగు, ముప్పళ్లపాడు వద్ద దోలేరు, దాసళ్లపల్లి వద్ద కొండవాగు, పాలేరు వాగు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. గుండ్లకమ్మలో ఓ వ్యక్తి నీటి ఉధృతికి గల్లంతయ్యాడు.

జవహర్ నవోదయలో 'తొమ్మిది' ప్రవేశాలకు నోటిఫికేషన్

పామర్రు: జవహర్ నవోదయ విద్యాలయాల్లో తొమ్మిదో తరగతిలో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసినట్టు పామర్రు ఎంఈవో పి.విజయలక్ష్మి శనివారం తెలిపారు. ఆమె మాట్లాడుతూ జవహర్ నవోదయ విద్యాలయ సెలెక్షన్ టెస్ట్ ద్వారా అడ్మిషన్లు ఇస్తారన్నారు. విద్యార్థులు సొంతజిల్లాకు చెందిన జవహర్ నవోదయ విద్యాలయం లోనే చేరాల్సి ఉంటుందని అన్నారు. భోజన, వసతి సౌకర్యాలతో పాటు బోధన ఉచితం అయినప్పటికీ విద్యాలయ వికాస నిధి నిమిత్తం నెలకు రూ.600 చెల్లించాల్సి ఉంటుందని అన్నారు. బాలికలు, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు, పేదింటి పిల్లలకు దీని నుంచి మినహాయింపు వర్తిస్తుందన్నారు. యూనిఫాం, పాఠ్య పుస్తకాలు ఉచితంగా అందిస్తారన్నారు. ప్రభుత్వ/ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల్లో ప్రస్తుతం ఎనిమిదో తరగతి చదువుతున్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. విద్యార్థులు 2008 మే 1 నుంచి 2010 ఏప్రిల్ 30 మధ్య జన్మించి ఉండాలని అన్నారు. ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకునేందుకు చివరి తేదీ ఈనెల 15వ తేదీ, జేఎన్‌వీ సెలెక్షన్ పరీక్ష తేదీ ఫిబ్రవరి 11, 2023 అన్నారు. వెబ్ సైట్ డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.ఎన్‌వీవోదిఏవైపి.జీవోవీ.ఐఎన్‌లో దరఖాస్తు చేసుకోవాలని అన్నారు.

శాస్త్ర, సాంకేతిక రంగాల అవగాహనకు జేవీవీ కృషి

జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షుడు రాహుల్



జనవిజ్ఞాన వేదిక కార్యక్రమ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న రాహుల్, బుజ్జిబాబు, వెంకటేశ్వరరెడ్డి

విజయవాడ కల్చరల్: శాస్త్ర, సాంకేతిక రంగాలలో ప్రజలకు అవగాహన కలిగించడానికి జనవిజ్ఞాన వేదిక కృషి చేస్తోందని జేవీవీ రాష్ట్ర అధ్యక్షుడు బి.రాజశేఖర రాహుల్ అన్నారు. జనవిజ్ఞాన వేదిక, పద్మశ్రీ, ఘంటసాల చైతన్యవేదిక, కేవీఆర్ స్కూల్ ఆధ్వర్యంలో విజయవాడ గాంధీనగర్‌లోని హనుమంతరాయ గ్రంథాలయంలో శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. రాహుల్ మాట్లాడుతూ మూఢవిశ్వాసాలు దేశ ప్రగతికి అడ్డంకిగా మారాయని, వాటిని తొలగించి దేశాన్ని ప్రగతి పథం వైపునకు నడిపించడానికి 10 అంశాలతో కూడిన కార్యాచరణను అక్టోబరు 2వ తేదీన ప్రారంభించామన్నారు. జేవీవీ బాపట్ల జిల్లా గౌరవ అధ్యక్షుడు కోట వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ ఉభయ తెలుగు రాష్ట్రాలలోని 100 ప్రాంతాల్లో సామాజిక మాధ్యమాలు, కళాప్రదర్శనలు, సదస్సుల ద్వారా ప్రచారం చేస్తామని తెలిపారు. సమావేశంలో పల్నాడు జిల్లా అధ్యక్షుడు దార్ల బుజ్జిబాబు జనవిజ్ఞాన వేదిక లక్ష్యాలను వివరించారు. స్థానిక ప్రతినిధి చింతకాయల చిట్టిబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జనవిజ్ఞాన వేదిక కార్యక్రమ పోస్టర్‌ను అతిథులు ఆవిష్కరించారు.

ఖరీఫ్‌లో వరికి తెగుళ్ల బెడద

- సుడిదోమ, బ్యాక్టీరియా ఎండాకు తెగుళ్ల ఉద్ధృతితో రైతుల్లో ఆందోళన
- కృష్ణాజిల్లాలోని చాలా మండలాల్లో ఇదే పరిస్థితి
- శాస్త్రవేత్తల బృందం పర్యటనలో గుర్తింపు
- యాజమాన్య చర్యలు చేపట్టాలని సూచన


సుడిదోమ తెగులు ఆశించిన వరి దుబ్బు


బ్యాక్టీరియా ఎండాకు తెగులు ఆశించిన వరి చేను


పెనమలూరులోని వ్యవసాయక్షేత్రాన్ని సందర్శించిన శాస్త్రవేత్తలు, రైతులు

వరిపంటపై తెగుళ్లు దాడి చేస్తున్నాయి. పంట దుబ్బు దశ నుంచి చిరు పొట్ట దశకు చేరుకునే క్రమంలో తెగుళ్ల దాడి రైతులను కలవరపెడుతోంది. సుడిదోమ, బ్యాక్టీరియా ఎండాకు తెగులు ఉధృతి ఎక్కువగా ఉంది. ఉయ్యూరు పరిశోధనాస్థానం సస్యరక్షణ విభాగం శాస్త్రవేత్తల బృందం ఇటీవల జిల్లాలోని పలు చోట్ల పర్యటించింది. క్షేత్రస్థాయి పరిశీలనలో తెగుళ్ల ఉధృతిని గుర్తించింది. సకాలంలో యాజమాన్య చర్యలు చేపట్టకపోతే దిగుబడులు గణనీయంగా తగ్గే ప్రమాదం ఉందని హెచ్చరించింది. వివరాల్లోకి వెళితే...

కంకిపాడు(పెనమలూరు): కృష్ణాజిల్లా వ్యాప్తంగా 1,71,076 హెక్టార్లలో సాధారణ వరి సాగు విస్తీర్ణం ఉండగా ఖరీఫ్ సీజన్‌లో 1,61,993 హెక్టార్లలో ఇప్పటివరకూ వరి సాగు పూర్తయింది. ఆయా ప్రాంతాలకు అనువైన వరి వంగడాలు, వ్యవసాయశాఖ సూచనలకు అనుగుణంగా రైతులు మేలైన వంగడాలను ఎంచుకుని సాగు చేశారు. ప్రస్తుతం వరి పంట దుబ్బు దశ నుంచి చిరు పొట్ట దశకు చేరుతుంది. దివిసీమ ప్రాంతంలో ఇప్పుడిప్పుడే దుబ్బులు కడుతున్నాయి. ప్రస్తుతం వరిలో సుడిదోమ, బ్యాక్టీరియా ఎండాకు తెగుళ్ల ఉధృతి అధికంగా కనిపిస్తోంది. దోమపోటు వల్ల సుడులు సుడులుగా ఎండిపోయి పైరు కాలినట్లుగా కనిపిస్తుంది. దీన్ని సుడిదోమ తెగులుగానూ, మొక్క చిగుళ్లు ఎండిపోయి కాలినట్లుగా కనిపించటాన్ని బ్యాక్టీరియా ఎండాకు తెగులు గానూ శాస్త్రవేత్తల బృందం నిర్ధారించింది. వరి చేలు దుబ్బు దశ నుంచి చిరు పొట్ట దశకు చేరుకుంటున్న తరుణంలో సుడిదోమ, బ్యాక్టీరియా ఎండాకు తెగులు వ్యాప్తి చెందటం రైతులను ఆందోళనపరుస్తోంది.


క్షేత్రస్థాయిలో శాస్త్రవేత్తల బృందం పరిశీలన

ఉయ్యూరు పరిశోధనాస్థానం సస్యరక్షణ విభాగం శాస్త్రవేత్తల బృంద సభ్యులు ఇటీవల రైతు ప్రతినిధులు, వ్యవసాయశాఖ అధికారులతో కలిసి క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. ఈ పర్యటనలో కంకిపాడు, పామర్రు, ఇతర మండలాల్లో చాలా చోట్ల ఈ తెగుళ్ల బెడద ఉన్నట్లు గుర్తించారు. పురుగు ఉధృతి ఎక్కువగా ఉన్నట్లు నిర్ధారించారు. యూరియా అధిక వినియోగం పురుగు ఉధృతి, తెగుళ్ల వ్యాప్తికి కారణంగా ఉన్నట్లు తేల్చారు. పంట పొలానికి యూరియా అందించే విషయంలో సమతుల్యత పాటించాలని సూచించారు.

దిగుబడులపై తీవ్ర ప్రభావం

ప్రస్తుత తరుణంలో ఉధృతి అధికంగా ఉన్న సుడిదోమ, బ్యాక్టీరియా తెగుళ్ల వల్ల దిగుబడులు గణనీయంగా పడిపోయే ప్రమాదం ఉందని రైతులు వాపోతున్నారు. ఇప్పటికే రైతులు ఎకరాకు రూ.15 వేల వరకూ పెట్టుబడులు పెట్టారు. పంట చేతికి వచ్చే నాటికి రూ.25 వేలు అవుతాయి. చిరు పొట్ట, దుబ్బు దశలో సుడిదోమ, బ్యాక్టీరియా ఎండాకు తెగులు వల్ల 25 నుంచి 40 శాతం వరకూ దిగుబడులు తగ్గే ప్రమాదం ఉందని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. దీంతో సస్యరక్షణ చర్యల వైపు రైతులు దృష్టి సారిస్తున్నారు.

సస్యరక్షణ చర్యలతో నష్టాన్ని అధిగమించాలి



క్షేత్రస్థాయి పర్యటనలో తెగుళ్ల ఉధృతిని గుర్తించాం. చాలా మండలాల్లో తెగుళ్ల బెడద ఉంది. రైతులు వరి నేరుగా విత్తిన పొలాల్లో పాయలు తీసుకుని, గాలి, వెలుతురు తగిలేలా చూడాలి. పొలాన్ని తరచూ ఎండగట్టాలి. సుడిదోమ ఉధృతి తక్కువగా ఉంటే ఎసిఫేట్ 1.5 గ్రాములు, అప్లాడ్ 1.6 గ్రాములు, న్యాకిల్ 2 మిల్లీలీటర్లు వీటిలో ఏదో ఒకటి లీటరు నీటిలో కలిపి మొదళ్లు తడిచేలా పిచికారీ చేసుకోవాలి. ఉధృతి ఎక్కువగా ఉంటే టోకెన్, లేదా ఆషన్ 0.4 గ్రాములు లీటరు నీటికి, పైమెట్రోజిన్ 0.6 గ్రాములు, లేదా పెగ్జిలోన్ 90 మిల్లీలీటర్లు ఎకరాకు పైరుపై 10–15 రోజుల వ్యవధిలో పిచికారీ చేస్తే ఉపయోగం ఉంటుంది. బ్యాక్టీరియా ఎండాకు తెగులు నివారణకు కొసైడ్ 2.5 గ్రాములు లీటరు నీటికి పిచికారీ చేయాలి. మురుగునీరు లేకుండా, స్వచ్ఛమైన నీరు ఉండేలా చూసుకుంటే తెగులును అరికట్టవచ్చు. పొటాష్ నేరుగా ఎకరాకు 15–20 కిలోలు చల్లుకోవటం ఉత్తమం.

–డాక్టర్ సుధారాణి, సీనియర్ శాస్త్రవేత్త, సస్యరక్షణ విభాగం

బీసీసీఐ ఎలైట్–ఈ గ్రూప్ క్రికెట్ మ్యాచ్ విజేత పంజాబ్

రన్నరప్‌గా గుజరాత్


విజేత పంజాబ్ జట్టు


రన్నరప్ గుజరాత్ జట్టు

విజయవాడ స్పోర్ట్స్: బీసీసీఐ అండర్–19 టీ–20 ఎలైట్–ఈ గ్రూప్ మహిళల క్రికెట్ మ్యాచ్ ట్రోఫీని పంజాబ్ జట్టు కైవసం చేసుకుంది. ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ మ్యాచ్‌లు ఈ నెల ఒకటో తేదీన ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం మండలం మూలపాడు క్రికెట్ మైదానంలో ప్రారంభమయ్యాయి. తమిళనాడు, ఒడిశా, పాండిచ్చేరి, జమ్మూకశ్మీర్, పంజాబ్, గుజరాత్ జట్లు ఈ టోర్నీలో తలపడ్డాయి. ఎనిమిది రోజుల పాటు జరిగిన లీగ్ మ్యాచ్‌లలో పంజాబ్ జట్టు వరుసగా మూడు మ్యాచ్‌లలో గెలుపొంది 12 పాయింట్లతో ప్రథమ స్థానంలో నిలవగా గుజరాత్ జట్టు 10 పాయింట్ల(రెండు మ్యాచ్‌లలో విజయం, ఒక మ్యాచ్ డ్రా)తో రన్నరప్‌గా నిలిచి జాతీయ స్థాయిలో జరిగే పోటీలకు అర్హత సాధించాయి.

విజయవాడ రైల్వేస్టేషన్‌లో తనిఖీలు


విజయవాడ రైల్వేస్టేషన్‌లో తనిఖీలు చేపట్టిన పీసీసీఎం జాన్ ప్రసాద్, పక్కన సీనియర్ డీసీఎం రాంబాబు

రైల్వేస్టేషన్ (విజయవాడ పశ్చిమ): టికెట్ వినియోగంలో యూటీఎస్ వాటాను పెంచేందుకు కృషిచేయాలని దక్షిణ మధ్య రైల్వే ప్రిన్సిపల్ చీఫ్ కమర్షియల్ మేనేజర్ (పీసీసీఎం) జి.జాన్‌ప్రసాద్ అధికారులకు సూచించారు. విజయవాడ రైల్వే స్టేషన్‌లో శనివారం ఆయన తనిఖీలు చేపట్టారు. ముందుగా సీనియర్ డీసీఎం వావిలపల్లి రాంబాబు, ఇతర అధికారులతో కలసి ఆయన 4, 5 ప్లాట్‌ఫాంలను తనిఖీలు చేసి ప్రయాణికులకు అందుతున్న సౌకర్యాలపై అధికారులతో సమీక్షించారు. స్థానిక ఉత్పత్తులు, చేనేత, హస్త కళాకారులు తయారు చేసే ఉత్పత్తులను ప్రోత్సహించేందుకు స్టేషన్‌లో ఏర్పాటు చేసిన ఒన్ స్టేషన్.. వన్ ప్రొడక్ట్ (ఓఎస్ఓపీ) స్టాల్స్‌ను తనిఖీ చేశారు. ప్రయాణికులతో నిత్యం రద్దీగా ఉండే విజయవాడ స్టేషన్‌లో స్థానిక ఉత్పత్తులను మార్కెట్ చేయడానికి రైల్వే ఏర్పాటు చేసిన ఓఎస్ఓపీ స్టాల్స్‌ను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా సూచించారు. అనంతరం ఏటీవీఎం యంత్రాల పనితీరును పరిశీలించి ప్రతిరోజు ఎంత మంది ప్రయాణికులు వాటిని ఉపయోగిస్తున్నారో అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా యూటీఎస్ (అన్‌రిజర్వ్‌డ్ టికెటింగ్ సిస్టం) యాప్ ద్వారా సులువైన పద్ధతులు, దూర సడలింపులు వంటి తాజా అప్‌డేట్‌లపై ప్రయాణికులకు అవగాహన కలిగేలా ప్రచారం చేయాలని సూచించారు. అక్కడ విధులు నిర్వర్తిస్తున్న ఉద్యోగులతో మాట్లాడి వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అధికారులు, టికెట్ చెకింగ్ సిబ్బందితో కలసి విజయవాడ–ఒంగోలు మధ్య తనిఖీలు నిర్వహించి టికెట్ చెకింగ్ డ్రైవ్‌లో పాల్గొన్నారు. ఈ తనిఖీలలో డీసీఎం కిరణ్‌కుమార్, ఏసీఎం వి.రవివర్మ, స్టేషన్ డైరెక్టర్ పీబీఎస్ ప్రసాద్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

మీడియా ఎల్లప్పుడూ ప్రజాపక్షమే వహించాలి



మాట్లాడుతున్న ఏఎన్‌యూ డిపార్ట్‌మెంట్ హెడ్, జర్నలిజం అండ్ మాస్ కమ్యూనికేషన్ డాక్టర్ జి.అనిత

హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ ఎం.సత్యనారాయణ

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): మీడియా ఎల్లప్పుడూ ప్రజల పక్షమే ఉండాలని అదే అత్యంత ప్రాధాన్యం అని ఏపీ హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ ఎం.సత్యనారాయణ అన్నారు. ఈనెల 30,31వ తేదీలలో చెన్నైలో జరిగే ఇండియన్ జర్నలిస్టు యూనియన్ 10వ ప్లీనరీకి సన్నాహంగా ఎన్టీఆర్ జిల్లా విజయవాడలోని ఆలపాటి రామారావు ఫంక్షన్ హాలులో ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. 'ప్రజలు, ప్రభుత్వం–మీడియా బాధ్యత' అనే అంశంపై శనివారం ఈ సదస్సు జరిగింది. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ జర్నలిస్టులు ప్రజలు, సమాజం పట్ల బాధ్యతతో వ్యవహరించాలన్నారు. సహేతుకమైన ఆధారాలు లేకుండా వార్తలు రాస్తున్నారని, దీంతో ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభంగా ఉన్న మీడియా ప్రజల్లో నమ్మకం కోల్పోతోందన్నారు. పరిశోధనాత్మక జర్నలిజం కూడా పూర్తి పారదర్శకంగా ఉండటం లేదన్నారు. సమాజం పట్ల బాధ్యతతో వ్యవహరించే జర్నలిస్టులకు గుర్తింపు ఉంటుందన్నారు. సోషల్ మీడియా కారణంగా జర్నలిస్టుల విలువ మరింత దిగజారిందన్నారు. న్యాయపరమైన చిక్కులతో అనవసరంగా ఇబ్బందులు తెచ్చుకోవద్దని హితవు పలికారు.

ఐజేయూ అధ్యక్షుడు కె.శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ సమాజంలో మీడియా కీలకపాత్ర పోషిస్తున్నా జర్నలిస్టులకు రక్షణ లేకుండా పోయిందన్నారు. వార్తాకథనం పాలకులకు నచ్చకపోతే దేశద్రోహం కేసులు పెడుతున్నారని ఆరోపించారు. జర్నలిజం వృత్తి ప్రమాదకరమైన వృత్తిగా ఐక్యరాజ్యసమితి ఇటీవల ప్రకటించిందని తెలిపారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం జర్నలిజం విభాగాధిపతి జి.అనిత మాట్లాడుతూ నిజమైన జర్నలిస్టులకు కనీస వేతనం అందేలా చూడాల్సిన అవసరం ఉందన్నారు. సోర్స్, క్రెడిబిలిటీ అనేది జర్నలిజంలో చాలా కీలకం అన్నారు. ఐజేయు ఉపాధ్యక్షుడు అంబటి ఆంజనేయులు మాట్లాడుతూ వ్యాపారులు మీడియాలోకి వచ్చిన తరువాత విలువలు దిగజారిపోయాయని చెప్పారు. నిజమైన జర్నలిస్టులు ఉన్నా మేనేజ్‌మెంట్ పాలసీ ప్రకారమే వార్తలు రాయాల్సి ఉంటోందన్నారు. సమావేశంలో ఐజేయూ కార్యవర్గ సభ్యుడు సోమసుందర్ ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు ఐవీ సుబ్బారావు , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చందు జనార్దన్, కార్యవర్గ సభ్యుడు ఆలపాటి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

గవర్నర్ 'ఈద్‌మిలాద్‌-ఉన్‌-నబీ' శుభాకాంక్షలు



సాక్షి, అమరావతి: మహమ్మద్ ప్రవక్త జన్మదినమైన ఈద్ మిలాద్‌-ఉన్‌-నబీ సందర్భంగా ముస్లిం సోదరులకు ఆంధ్రప్రదేశ్ గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు రాజ్‌భవన్ శనివారం ఓ ప్రకటన విడుదల చేసింది. ప్రవక్త జీవితం మానవాళికి ప్రేమ, సౌభ్రాతృత్వం, ధర్మంను పేర్కొన్నారు. మన తోటి ప్రజలకు విశ్వాసం, నమ్మకం, శ్రద్ధ, కరుణతో సేవ చేసినప్పుడు ప్రవక్త లక్ష్యం నెరవేరుతుందని గవర్నర్ తెలిపారు. 'ఈద్ మిలాద్‌-ఉన్‌-నబీ' శుభదినం దయ, కరుణతో పాటు పవిత్ర ప్రవక్త బోధనలను గుర్తు చేస్తుందని, మహమ్మద్ ప్రవక్త జన్మదినం అందరిలో శాంతి, సద్భావనలను కలిగిస్తుందని విశ్వభూషణ్ హరిచందన్ వివరించారు.

నేడు విజయవాడలో 5కే రన్



పోస్టర్ ఆవిష్కరిస్తున్న గౌతమ్ రెడ్డి

సాక్షి, అమరావతి: క్యాన్సర్ వ్యాధిపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు విజయవాడలోని బీఆర్‌టీఎస్ రోడ్లో ఆదివారం 5కె, 2కె రన్ నిర్వహిస్తున్నట్లు ఏపీ ఫైబర్ నెట్ చైర్మన్ గౌతమ్ రెడ్డి శనివారం విలేకరులకు తెలిపారు. గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్ హాజరై ర్యాలీని ప్రారంభిస్తారని చెప్పారు. క్యాన్సర్ గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ఎంత తొందరగా గుర్తిస్తే అంత తొందరగా నియంత్రించవచ్చన్నారు. టెస్ట్‌-ట్రేస్‌-ట్రీట్‌-ట్రాన్స్‌ఫాం (4టీ) విధానంలో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. క్యాన్సర్‌ను గుర్తించడానికి అత్యాధునిక వైద్య పరికరాలతో కూడిన ఏడు బస్సులను సిద్ధం చేశామని, ఆదివారం శ్రీకాకుళంలో ప్రజలకు ఉచితంగా పరీక్షలు నిర్వహించనున్నట్లు వివరించారు.

వైఎస్సార్ పశు బీమా.. రైతులకు ధీమా!

- పెద్ద జీవాలకు రూ.15 వేల నుంచి రూ.30 వేలు..
- సన్న జీవాలకు రూ.6 వేల వరకు పరిహారం.. నిర్దేశిత గడువులోగా నేరుగా చెల్లింపులు
- వైఎస్సార్ పశు బీమా పథకం అమలుకు రంగం సిద్ధం
- ప్రతిపాదనల రూపకల్పనలో పశుసంవర్ధక శాఖ

పశువులు, సన్నజీవాలకు వర్తింపు.. ప్రీమియంలో 80 శాతం ప్రభుత్వం చెల్లింపు



సాక్షి, అమరావతి: విపత్తులు, కరువు కాటకాలు, రోడ్డు, రైలు ప్రమాదాలు, విద్యుద్ఘాతాలతో ఏటా వేలాది మూగ, సన్నజీవాలు మృత్యువాత పడుతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో వీటిని కన్నబిడ్డల్లా సాకే యజమానుల బాధ వర్ణనాతీతం. తమ కుటుంబ పోషణకు వీటిపైనే ఆధారపడి జీవించేవారు ఆ జీవాలు మరణిస్తే తల్లడిల్లిపోతారు. ఈ నేపథ్యంలో వివిధ ఘటనల్లో మూగ జీవాలను కోల్పోతున్నవారిని ఆదుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించింది. వైఎస్సార్ పశు బీమా పథకం ద్వారా వారికి అండగా నిలవనుంది. ఈ మేరకు పశు సంవర్ధక శాఖ ప్రతిపాదనలను రూపొందిస్తోంది. అక్టోబర్ నెలాఖరులో శ్రీకారం చుట్టేందుకు ప్రభుత్వం కార్యాచరణ సిద్ధం చేస్తోంది. పశువులు, మేకలు, గొర్రెలకు బీమాను వర్తింపజేయనుంది.

మరింత మందికి లబ్ధి చేకూర్చే లక్ష్యంతో..

వివిధ ఘటనల్లో తమ పశువులు, సన్నజీవాలను కోల్పోతున్నవారిని ఆదుకోవడానికి ఇప్పటివరకు ప్రభుత్వపరంగా బీమా పథకం అంటూ ఏమీలేదు. గతంలో బీమా పథకాలపై కాస్త అవగాహన ఉన్నవారు, ఆర్థిక స్థోమత కలిగినవారు మాత్రమే సొంతంగా తమ జీవాలకు బీమా చేయించుకునేవారు. అవి చనిపోయిన ఏడాదికో రెండేళ్లకో.. అదీ బీమా కంపెనీల చుట్టూ చెప్పులరిగేలా తిరిగితే కానీ అరకొరగా పరిహారం దక్కేది కాదు. నూటికి 95 శాతం మంది అవగాహన లేక, ఆర్థికభారం కారణంగా బీమాకు దూరంగా ఉండేవారు. ఈ పరిస్థితికి చెక్ పెడుతూ రాష్ట్ర ప్రభుత్వం మూడేళ్లుగా వైఎస్సార్ పశు నష్టపరిహారం కింద 1.12 లక్షల జీవాలకు రూ.58.02 కోట్ల పరిహారం అందించింది. ఇప్పుడు మరింత మందికి లబ్ధి చేకూర్చే లక్ష్యంతో వైఎస్సార్ పశు బీమా పథకాన్ని తీసుకొస్తోంది.

50 జీవాలకు గరిష్టంగా రూ.3 లక్షల వరకు..

వైఎస్సార్ పశు బీమా పథకం కింద నాటు ఆవులు, గేదెలకు రూ.15 వేలు, మేలు జాతి గేదెలు, ఆవులకు రూ.30 వేల చొప్పున, సన్న జీవాలకు ఒక్కో దానికి రూ.6 వేలు చొప్పున పరిహారం ఇస్తారు. ఏడాదిలో ఒక రైతుకు గరిష్టంగా ఐదు పశువులకు మాత్రమే బీమా వర్తిస్తుంది. గతంలో ఏదైనా విపత్తు బారినపడి చనిపోతే ఒక్కో కుటుంబం పరిధిలో 20 సన్నజీవాలకు రూ.1.20 లక్షలకు మించకుండా పరిహారం చెల్లించేవారు. ఇప్పుడు దాన్ని 50 జీవాలకు గరిష్టంగా రూ.3 లక్షల వరకు పరిహారం పొందేలా విస్తరిస్తున్నారు. గతంలో మూడు అంతకంటే ఎక్కువ సంఖ్యలో మరణిస్తేనే సన్నజీవాలకు పరిహారం ఇచ్చేవారు. ఇక నుంచి ఒక్క జీవి మరణించినా పరిహారం అందిస్తారు. అంతేకాదు తొలిసారి ఎద్దులు, దున్నపోతులతో పాటు కరువు బారిన పడిన పశువులకు కూడా బీమా వర్తింప చేయనున్నారు. అలాగే క్లైమ్ సెటిల్‌మెంట్‌లో జాప్యం లేకుండా నిర్దేశిత గడువులోగా పరిహారం చెల్లించేలా మార్గదర్శకాలు రూపొందిస్తున్నారు.

ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నాం..

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు మూగ, సన్నజీవాలకు పూర్తి స్థాయిలో బీమా కల్పించే లక్ష్యంతో వైఎస్సార్ పశు బీమా పథకాన్ని తెస్తున్నాం. రాష్ట్రంలోని ప్రతి పాడి పశువుతో పాటు మూగ జీవాలు, మేకలు, గొర్రెలు, పొట్టేళ్లకు కూడా బీమా కల్పించాలని సంకల్పించాం. ఇందుకోసం ప్రభుత్వం 80 శాతం ప్రీమియం భరిస్తోంది. ఈ పథకం కోసం మార్గదర్శకాలు రూపొందిస్తున్నాం. అక్టోబర్ నెలాఖరులో ఈ పథకానికి శ్రీకారం చుట్టేందుకు కార్యాచరణ సిద్ధం చేశాం.

–డాక్టర్ ఆర్.అమరేంద్రకుమార్, డైరెక్టర్, పశుసంవర్ధక శాఖ

మొత్తం ప్రీమియంలో 80 శాతం ప్రభుత్వానిదే..

వైఎస్సార్ పశు బీమా పథకం కింద చెల్లించే మొత్తం ప్రీమియంలో 80 శాతాన్ని ప్రభుత్వమే భరిస్తుంది. 20 శాతం మాత్రమే సన్న, చిన్నకారు రైతులు భరించాల్సి ఉంటుంది. దేశీయ ఆవులు, గేదెలకు ఒక్కోదానికి ప్రభుత్వం రూ.924 ప్రీమియం భరిస్తుండగా, లబ్ధిదారులు రూ.231, ఎద్దులు, దున్నపోతులకు ప్రభుత్వం ఒక్కోదానికి రూ.578 భరిస్తుండగా, లబ్ధిదారులు రూ.116, మేకలు, గొర్రెలకు ప్రభుత్వం ఒక్కోదానికి రూ.185 భరిస్తుండగా, లబ్ధిదారులు రూ.46 చెల్లించాల్సి ఉంటుంది. ఈ పథకం కింద రైతుల తరఫున 80 శాతం ప్రీమియం రూపంలో ఏటా సుమారు రూ.110 కోట్లు వరకు భరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైంది. ఈ పథకం ద్వారా రైతులకు బాసటగా నిలిచే సిబ్బందికి ప్రోత్సాహకాలు కూడా ఇవ్వాలని సంకల్పించింది. బీమా చేయించినందుకు రూ.50, పోస్టుమార్టంకు రూ.125 చొప్పున ఇవ్వనుంది.

వైఎస్సార్‌సీపీ నేత దారుణ హత్య

శ్రీ సత్యసాయి జిల్లా చౌళూరులో ఇంటి వద్దే కాపు కాచి దాడి

- వేట కొడవళ్లతో నరికిన దుండగులు
- హుటాహుటిన ఆస్పత్రికి తరలించిన స్థానికులు
- అప్పటికే మృతి చెందినట్లు వైద్యుల నిర్ధారణ
- నిందితులను కఠినంగా శిక్షించాలని డీజీపీ, ఎస్పీకి ఎమ్మెల్సీ ఇక్బాల్ వినతి



దారుణ హత్యకు గురైన చౌళూరు రామకృష్ణారెడ్డి



రామకృష్ణారెడ్డి (ఫైల్)

హిందూపురం: శ్రీ సత్యసాయి జిల్లా హిందూపురం నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ మాజీ సమన్వయకర్త చౌళూరు రామకృష్ణారెడ్డి దారుణ హత్యకు గురయ్యారు. గుర్తు తెలియని దుండగులు శనివారం రాత్రి చౌళూరు గ్రామంలోని ఆయన ఇంటి వద్ద వేట కొడవళ్లతో నరికి చంపారు. పోలీసులు, గ్రామస్తుల కథనం ప్రకారం.. రామకృష్ణారెడ్డి ఏపీ సరిహద్దుల్లో కర్ణాటకలోని తన దాబా వద్ద శనివారం రాత్రి పని ముగించుకుని రాత్రి 9 గంటల సమయంలో కారులో ఇంటికి వచ్చారు. ఇంటి వద్ద కారు దిగుతున్న సమయంలో అప్పటికే మొఖానికి మాస్కులు ధరించి కాపు కాచి ఉన్న ముగ్గురు నలుగురు ఒక్కసారిగా వేట కొడవళ్లతో దాడి చేశారు. తల, గొంతు, చేతులు, కాళ్లపై దారుణంగా నరికి పారిపోయారు. రామకృష్ణారెడ్డి అరుపులు విన్న స్థానికులు పరుగు పరుగున అక్కడికి వచ్చారు. ఇంటి ముందు పడి ఉన్న రామకృష్ణారెడ్డిని ఆయన కారులోనే హిందూపురం జిల్లా ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. విషయం తెలుసుకున్న వన్‌టౌన్ సీఐ ఇస్మాయిల్, రూరల్ సీఐ జీటీ నాయుడు ఆస్పత్రికి చేరుకుని వివరాలు సేకరిస్తున్నారు. రామకృష్ణారెడ్డి హత్య వార్త తెలుసుకున్న వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, చౌళూరు గ్రామస్తులు పెద్ద ఎత్తున ఆస్పత్రి వద్దకు చేరుకున్నారు. చౌళూరు రామకృష్ణారెడ్డి వైఎస్సార్‌సీపీ పార్టీ ఆవిర్భావం నుంచి నియోజకవర్గంలో పార్టీ కోసం కృషి చేశారు. హిందూపురం మండలంలో మంచి పట్టు ఉన్న నాయకుడు. ఆయన భార్య, కుమారుడు ప్రస్తుతం బెంగళూరులో ఉన్నట్లు బంధువులు తెలిపారు. ఆయన మృతి సమాచారాన్ని వారికి అందించారు. ఆయన తల్లి, బంధువులు, గ్రామస్తుల నుంచి పోలీసులు వివరాలు సేకరిస్తున్నారు. రామకృష్ణారెడ్డి హత్యను వైఎస్సార్‌సీపీ నేతలు, శ్రేణులు తీవ్రంగా ఖండించాయి. హత్య విషయం తెలిసిన వెంటనే పార్టీ నేతలు, కార్యకర్తలు ఆస్పత్రికి చేరుకొన్నారు.

దుండగులను వెంటనే పట్టుకోవాలి: ఎమ్మెల్సీ మహమ్మద్ ఇక్బాల్

చౌళూరు రామకృష్ణారెడ్డి దారుణ హత్యను తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఎమ్మెల్సీ మహమ్మద్ ఇక్బాల్ చెప్పారు. వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు దారుణ హత్యకు గురికావడం తీవ్ర దిగ్భ్రాంతి కలిగించిందన్నారు. ఆయన పార్టీ కోసం చేసిన సేవలు మరవలేనివని, ఆయన లేని లోటు పూడ్చలేనిదని అన్నారు. హత్య విషయం తెలిసిన వెంటనే ఎమ్మెల్సీ రాష్ట్ర డీజీపీ రాజేంద్రనాథ్ రెడ్డి, జిల్లా ఎస్పీ రాహుల్‌దేవ్ సింగ్‌తో ఫోన్‌లో మాట్లాడి ఈ హత్యకు పాల్పడిన దుండగులను వెంటనే పట్టుకోవాలని కోరారు. హత్యకు కారణాలపై సమగ్ర దర్యాప్తు జరిపి, దుండగులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. హిందూపురం నియోజకవర్గంలో కక్ష సాధింపు హత్యల సంస్కృతి లేదని, ఈ ఘటనకు కారణమైన వారిని ఎంతటి వారైనా చర్యలు తీసుకోవాలని కోరినట్లు చెప్పారు.

పోలవరం బ్యాక్‌వాటర్‌తో ఇబ్బందేంలేదు

తేల్చిచెప్పిన ఐఐటీ-రూర్కీ

- గోదావరికి గరిష్టంగా వచ్చే వరద, పోలవరం బ్యాక్‌వాటర్ ప్రభావంపై రూర్కీ-ఐఐటీతో ఒడిశా అధ్యయనం
- రెండేళ్లు అధ్యయనంచేసి 2019లో నివేదికలిచ్చిన రూర్కీ-ఐఐటీ
- 1986 ఆగస్టులో అల్పపీడన ప్రభావంతో మిడిల్, లోయర్ గోదావరి సబ్ బేసిన్లలో విస్తారంగా వర్షాలు
- దానివల్లే ధవళేశ్వరం బ్యారేజ్‌లోకి అప్పట్లో 35,06,338 క్యూసెక్కుల వరద
- ఆ సబ్ బేసిన్‌ల విస్తీర్ణం గోదావరి బేసిన్‌లో 70 శాతమే
- అలాంటి వర్షం బేసిన్ మొత్తం అంటే ఆరు రాష్ట్రాల్లో ఒకేరోజు కురిస్తే గోదావరికి 58 లక్షల క్యూసెక్కుల వరద వస్తుందని లెక్కకట్టిన రూర్కీ-ఐఐటీ
- ఇది అసాధ్యమంటున్న నిపుణులు..కానీ, వాతావరణ మార్పులవల్ల ఏకరీతి వర్షం లేదంటోన్న శాస్త్రవేత్తలు
- కాబట్టి పోలవరం బ్యాక్‌వాటర్ ప్రభావం ఏమాత్రం ఉండదని ఐఐటీ-రూర్కీ వెల్లడి
- ఈ నివేదికను చూపుతూ బ్యాక్‌వాటర్‌తో ముప్పు అంటూ ఒడిశా వాదనల్లో నిజం లేదంటున్న నిపుణులు

రామగోపాలరెడ్డి ఆలమూరు సాక్షి, అమరావతి

పోలవరం ప్రాజెక్టు బ్యాక్‌వాటర్ ప్రభావంవల్ల ముంపు సమస్యే ఉత్పన్నం కాదని ఐఐటీ-రూర్కీ కూడా తెగేసిచెప్పింది. పోలవరం ప్రాజెక్టు కట్టక ముందు గోదావరికి గరిష్టంగా వరద వచ్చిన సమయంలో సీలేరు, శబరి నదుల్లో ఏ స్థాయిలో వరద మట్టం ఉంటుందో.. ప్రాజెక్టు పూర్తయ్యాక కూడా అంతేస్థాయిలో ఉంటుందని తేల్చింది. రూర్కీ-ఐఐటీ అధ్యయన నివేదికను పరిశీలిస్తే.. పోలవరం బ్యాక్‌వాటర్ ప్రభావంవల్ల తమ భూభాగం ముంపునకు గురవుతుందని ఆ నివేదికను చూపుతూ ఒడిశా సర్కార్ చేస్తున్న వాదనలో వీసమెత్తు నిజం కూడా లేదన్నది స్పష్టమవుతోంది. గోదావరిలో గరిష్ట వరద ప్రవాహం (పీఎంఎఫ్‌-ప్రాబబుల్ మాగ్జిమమ్ ఫ్లడ్), పోలవరం ప్రాజెక్టు బ్యాక్‌వాటర్ ప్రభావంపై రూర్కీ-ఐఐటీలోని హైడ్రాలజీ విభాగంతో ఒడిశా జలవనరుల శాఖ అధ్యయనం చేయించింది. ఆ రెండు అంశాలపై రెండేళ్లపాటు అధ్యయనం చేసిన రూర్కీ-ఐఐటీ 2019, ఫిబ్రవరిలో ఒడిశా సర్కార్‌కు వేర్వేరుగా నివేదికలిచ్చింది. అందులోని ప్రధానాంశాలివీ..

ఏకరీతిలో వర్షం కురిస్తే..

- గోదావరి పరీవాహక ప్రాంతం (బేసిన్) మహారాష్ట్ర, కర్ణాటక, ఛత్తీస్‌గఢ్, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఒడిశాలలో 3,12,812 చదరపు కిలోమీటర్ల పరిధిలో విస్తరించింది. బంగాళాఖాతంలో 1986, ఆగస్టు 12–14 మధ్య ఏర్పడిన అల్పపీడన ప్రభావంవల్ల ఆగస్టు 15, 16న మిడిల్ గోదావరి, లోయర్ గోదావరి సబ్ బేసిన్ (ఛత్తీస్‌గఢ్, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఒడిశా)లలో వర్షం కురిసిందని రూర్కీ-ఐఐటీ పేర్కొంది. దీనివల్ల గోదావరి ద్వారా ధవళేశ్వరం బ్యారేజ్‌కు గరిష్టంగా 94,900 క్యూసెక్కులు (35,06,338 క్యూసెక్కులు) వరద వచ్చిందని వెల్లడించింది. గోదావరి చరిత్రలో ఇదే గరిష్ట వరద ప్రవాహం.
- మొత్తం గోదావరి బేసిన్‌లో మిడిల్ గోదావరి, లోయర్ గోదావరి సబ్ బేసిన్‌లు 70 శాతంలో విస్తరించి ఉన్నాయని.. 1986, ఆగస్టు 15, 16న కురిసిన వర్షపాతం మొత్తం గోదావరి బేసిన్‌లో ఒకేరోజు.. ఒకే సమయంలో కురిస్తే.. ధవళేశ్వరం బ్యారేజ్‌లోకి 1,64,872 క్యూమెక్కులు (58,05,143 క్యూసెక్కులు) వరద వచ్చే అవకాశముందని వివరించింది.

గోదావరికి 58 లక్షల క్యూసెక్కుల వరదవస్తే శబరి నదిపై పోలవరం బ్యాక్‌వాటర్ ప్రభావం ఇదీ..

నది (కి.మీ.వద్ద)	నీటి మట్టం (మీటర్లు) పోలవరం కట్టక ముందు	పోలవరం పూర్తయ్యాక
40	105.04	105.04
39	102.44	102.44
38	99.27	99.27
37	97.03	97.03
36	91.83	91.83
35	86.97	86.97
34	85.51	85.51
33	84.43	84.43
32	83.34	83.34
31	82.84	82.84
30	80.82	80.82

గోదావరికి 58 లక్షల క్యూసెక్కుల వరద వస్తే సీలేరుపై పోలవరం బ్యాక్‌వాటర్ ప్రభావం ఇదీ..

నది (కి.మీ.వద్ద)	నీటి మట్టం (మీటర్లు) పోలవరం కట్టక ముందు	పోలవరం పూర్తయ్యాక
25	70.80	70.81
24	69.52	69.54
23	68.46	68.49
22	67.56	67.6
21	65.92	66.1
20	64.43	65.04
19	63.83	64.64
18	63.54	64.43
17	63.29	64.25
16	63.12	64.12

ఒకే సమయంలో ఒకే రీతిలో వర్షం సాధ్యమా?

- వాతావరణ మార్పుల ప్రభావంవల్ల ప్రస్తుతం ఒక చదరపు కిలోమీటర్ పరిధిలోనే ఏకరీతిలో వర్షం కురవడంలేదు. అలాంటిది ఆరు రాష్ట్రాల్లోని గోదావరి బేసిన్‌లో ఒకే రోజు ఒకే సమయంలో ఒకే రీతిలో వర్షం కురవడం అసాధ్యమని వాతావరణ శాస్త్రవేత్తలు తేల్చిచెబుతున్నారు. ఈ నేపథ్యంలో.. గోదావరికి గరిష్టంగా 58 లక్షల క్యూసెక్కుల వరద వచ్చే అవకాశముంటుందని తేల్చిన ఐఐటీ-రూర్కీ అధ్యయనం శాస్త్రీయం కాదని స్పష్టంచేస్తున్నారు.
- మరోవైపు.. ధవళేశ్వరం బ్యారేజ్‌కు 1986, ఆగస్టు 16న వచ్చిన గరిష్ట వరద ప్రవాహం 35,06,338 క్యూసెక్కులను పరిగణలోకి తీసుకుంటే.. వెయ్యేళ్లకు ఓసారి గరిష్టంగా 39.72 లక్షల క్యూసెక్కులు, పదివేల ఏళ్లకు ఓసారి గరిష్టంగా 44.61 లక్షల క్యూసెక్కుల వరదవచ్చే అవకాశముందని ఐఐటీ-హైదరాబాద్ అధ్యయనంలో తేల్చడం గమనార్హం.
- ఇక గోదావరికి గరిష్టంగా 36 లక్షల క్యూసెక్కులకు మించి వరదవచ్చే అవకాశమేలేదని సీడబ్ల్యూసీ (కేంద్ర జలసంఘం) తేల్చింది. పోలవరం ప్రాజెక్టులోకి 50 లక్షల క్యూసెక్కుల వరద వచ్చినా సులభంగా దిగువకు విడుదల చేసేలా స్పిల్ వేను నిర్మించేలా డిజైన్‌ను ఆమోదించింది. ఆ మేరకే ప్రపంచంలో అతిపెద్ద స్పిల్ వేను ఏపీ ప్రభుత్వం నిర్మిస్తోంది.

58 లక్షల క్యూసెక్కుల వరద వచ్చినా ముప్పులేదు

- పోలవరం బ్యాక్‌వాటర్ ప్రభావంపై రూర్కీ-ఐఐటీ వెల్లడించిన అంశాలేమిటంటే..
- పోలవరం ప్రాజెక్టు గరిష్ట నీటి మట్టం 45.72 మీటర్లు కాగా.. కనిష్ట నీటిమట్టం 41.15 అడుగులు. గరిష్టస్థాయిలో నీటిని నిల్వచేస్తే.. 637 చదరపు కిలోమీటర్లు భూమి ముంపునకు గురవుతుంది. ఇందులో ఏపీలో 601, ఒడిశాలో 12, ఛత్తీస్‌గఢ్‌లో 24 చ.కి.మీ. ఉంటుంది.
- పోలవరం ప్రాజెక్టు నిర్మాణ ప్రాంతానికి ఎగువ భాగంలో 145 కి.మీల దూరంలో దుమ్ముగూడెం ఉంటుంది. కూనవరం వద్ద శబరి నది గోదావరిలో కలుస్తుంది. అక్కడి నుంచి ఎగువన 72 కి.మీల పొడవున శబరి ప్రవహిస్తుంది. కొంటాకు 25 కిమీల ఎగువన శబరిలో సీలేరు నది కలుస్తుంది.
- గోదావరికి గరిష్టంగా 58 లక్షల క్యూసెక్కుల వరద వచ్చినప్పుడు.. పోలవరం ప్రాజెక్టు కట్టకముందు సీలేరు నది 25 కిమీల వద్ద నీటిమట్టం 70.80 మీటర్లు ఉంటే.. పోలవరం ప్రాజెక్టు పూర్తయ్యాక నీటిమట్టం 70.81 మీటర్లు ఉంటుంది. అంటే.. పోలవరం ప్రాజెక్టు బ్యాక్‌వాటర్ ప్రభావంవల్ల పెరిగే నీటి మట్టం ఒక సెంటీమీటరే.
- అలాగే, ఇదే స్థాయిలో వరద వచ్చినప్పుడు.. పోలవరం కట్టకముందు శబరి నదిలో 40 కిమీల వద్ద నీటిమట్టం 105.4 మీటర్లు ఉంటే.. ప్రాజెక్టు పూర్తయ్యాక కూడా అది 105.4 మీటర్లే ఉంటుంది. అంటే.. శబరిపైనా పోలవరం బ్యాక్‌వాటర్ ప్రభావం ఉండదన్న మాట.
- ఇక రూర్కీ-ఐఐటీ అధ్యయనాన్ని పరిగణనలోకి తీసుకుంటే.. ఆ సంస్థ అంచనా వేసిన మేరకు గోదావరికి గరిష్టంగా 58 లక్షల క్యూసెక్కుల వరద వచ్చినా పోలవరం బ్యాక్‌వాటర్ ప్రభావం ఉండదని స్పష్టమవుతోంది.



‘పీఎం గతిశక్తి’తో పరిశ్రమలకు వసతులు

- రూ.781.88 కోట్లతో 9 ప్రాజెక్టులకు కేంద్రానికి ప్రతిపాదనలు
- రూ. 459 కోట్లతో కొప్పర్తి, ఓర్వకల్లు పారిశ్రామిక పార్కులకు నీటి వసతి
- రూ. 323 కోట్లతో 7 పారిశ్రామిక పార్కుల అనుసంధానం

సాక్షి, అమరావతి: రాష్ట్రంలో అభివృద్ధి చేస్తున్న పారిశ్రామిక పార్కుల్లో మౌలిక వసతుల కల్పనకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీఎం గతి శక్తి పథకాన్ని గరిష్ట స్థాయిలో వినియోగించుకోవడంపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించింది. కేంద్రం పీఎం గతిశక్తి కింద దేశవ్యాప్తంగా పలు పారిశ్రామిక పార్కులు, ప్రత్యేక ఆర్థిక మండళ్లను జాతీయ రహదారులు, పోర్టులతో అనుసంధానం, మౌలిక వసతుల కల్పన చేపట్టింది. ఇందుకోసం ఈ ఆర్థిక సంవత్సరం(2022–23) రూ.5 వేల కోట్లు కేటాయించింది. ఈ పథకం కింద మన రాష్ట్రంలో పరిశ్రమలకు మౌలిక వసతుల కోసం రూ.781.88 కోట్లతో ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక మౌలిక వసతుల సంస్థ (ఏపీఐఐసీ) ప్రతిపాదనలను కేంద్రానికి పంపింది. ఓర్వకల్లు, కొప్పర్తి మెగా ఇండస్ట్రియల్ హబ్‌లకు నీటి సరఫరాకు రూ. 459 కోట్లతో ప్రతిపాదనలు పంపింది. ఓర్వకల్లు ఇండస్ట్రియల్ హబ్‌కు 74 ఎంఎల్‌డీ నీటిని తరలించే రూ.288 కోట్ల ప్రాజెక్టు, కొప్పర్తి జగనన్న మెగా ఇండస్ట్రియల్ హబ్‌కు 46 ఎంఎల్‌డీ నీటిని రూ.171 కోట్ల వ్యయంతో తరలించే ప్రాజెక్టు ఇందులో ఉన్నాయి. అదే విధంగా రూ.322.88 కోట్లతో ఏడు ప్రాజెక్టుల భూసేకరణ ప్రతిపాదనలను పంపింది. ఈ ఏడు ప్రాజెక్టుల్లో రూ. 34.05 కోట్లతో నాయుడుపేట క్లస్టర్‌ను అనుసంధానించే రహదారి, రూ.16.74 కోట్లతో రౌతుసురమాల పారిశ్రామిక క్లస్టర్ అనుసంధానం, రూ.6.93 కోట్లతో ఎన్‌హెచ్ 16 నుంచి నక్కపల్లి క్లస్టర్‌ను అనుసంధానించే ప్రాజెక్టు, రూ.106.98 కోట్లతో అచ్యుతాపురం -అనకాపల్లి నాలుగులైన్ల రహదారి, రూ.15 కోట్లతో కియా మోటార్స్ వద్ద ఆర్‌వోబీ నిర్మాణం, రూ.50 కోట్లతో కొప్పర్తికి రైల్వే లైన్ అనుసంధానం, రూ.93.18 కోట్లతో భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు ప్రాజెక్టు ఉన్నాయి. రాష్ట్రంలో పరిశ్రమలకు అన్ని సదుపాయాలు కల్పించడానికి ప్రాధాన్యతమిస్తున్నామని, ఇందులో భాగంగానే పీఎం గతిశక్తి పథకానికి ప్రతిపాదనలు కేంద్రానికి పంపినట్లు ఏపీఐఐసీ చైర్మన్ మెట్టు గోవింద రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో లాజిస్టిక్ వ్యయం తగ్గించడానికి విశాఖ, అనంతపురంలలో రెండు మల్టీ మోడల్ లాజిస్టిక్ పార్కులను అభివృద్ధి చేస్తున్నామన్నారు. కొప్పర్తి, ఓర్వకల్లు వద్ద మరో రెండు ఏర్పాటు చేయడానికి ప్రతిపాదనలను పంపినట్లు తెలిపారు.

సైబర్ అనలిటికల్ సెంటర్!

- రాష్ట్ర స్థాయిలో ఏర్పాటుకు పోలీస్‌శాఖ కసరత్తు
- సమగ్రమైన బ్లూప్రింట్‌తో ప్రభుత్వానికి నివేదిక
- సైబర్ నేరాలకు ఇక చెక్



సాక్షి, అమరావతి: సైబర్ నేరాల కట్టడి దిశగా రాష్ట్ర పోలీస్ శాఖ వ్యవస్థాగతంగా బలోపేతమవుతోంది. సాంకేతికంగా పటిష్టమైన వ్యవస్థను నెలకొల్పాలని నిర్ణయించింది. ఇప్పటికే జిల్లాస్థాయిలో సైబర్ సెల్స్‌ను ఏర్పాటు చేసింది. రాష్ట్రస్థాయిలో ఓ కేంద్రీకృత వ్యవస్థగా సైబర్ నేరాల అనలిటికల్ సెంటర్‌కు ప్రణాళిక రూపొందించింది. ఇప్పటికే కేంద్ర హోంశాఖస్థాయిలో సైబర్ నేరాల అనలిటికల్ సెంటర్ ఉంది. రాష్ట్రస్థాయిలో కూడా సెంటర్ నెలకొల్పేందుకు సమగ్రమైన బ్లూప్రింట్‌తో ప్రభుత్వానికి నివేదిక ఇచ్చింది.

ఆరు విభాగాలతో కేంద్రీకృత వ్యవస్థ

సైబర్ కేసుల దర్యాప్తు సాధారణ కేసుల దర్యాప్తునకు భిన్నంగా ఉంటుంది. నేరాన్ని నిరూపించడం, న్యాయస్థానాల ద్వారా శిక్షలు విధించడం సవాల్‌తో కూడుకున్నది. అందుకే కేంద్రీకృత వ్యవస్థగా సైబర్ అనలిటికల్ సెంటర్ అవసరం. ఈ సెంటర్ ఆధ్వర్యంలో ఆరు విభాగాలు ఉంటాయి. నేరాల తీరును పరిశీలించేందుకు 'సైబర్ క్రైమ్ థ్రెట్ అనలిటిక్స్ యూనిట్', ప్రజలకు అవగాహన కల్పించి సరైన ముందస్తు రక్షణ వ్యవస్థకు 'సైబర్ ఎకో సిస్టమ్ మేనేజ్మెంట్ యూనిట్', ఫిర్యాదులు చేసేందుకు 'రిపోర్టింగ్ పోర్టల్ యూనిట్', దీని పరిధిలో టోల్‌ఫ్రీ నంబర్, వాట్సాప్ గ్రూప్, వెబ్ పోర్టల్ ఉంటాయి. నేరాల దర్యాప్తునకు 'ఇన్‌వెస్టిగేషన్ యూనిట్', ఇందులో ఎనిమిది వరకు ఉండే విచారణ బృందాలు కేసుల దర్యాప్తు, ఇతర ప్రాంతాల్లో ఉన్న నేరస్తులను రప్పించడం, నేరాన్ని నిరూపించడం, న్యాయస్థానాల ద్వారా శిక్షలు విధించడం చూస్తాయి. కేంద్రహోంశాఖ, ఇతర రాష్ట్రాల పోలీస్ విభాగాలు, విదేశాల్లోని దర్యాప్తు విభాగాలతో సమన్వయం కోసం 'కో ఆర్డినేషన్ యూనిట్', ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, సైబర్‌నేరాల పరిశోధనలో ఆధునిక విధానాలపై ఎప్పటికప్పుడు పరిశోధన, శిక్షణకు 'రిసెర్చ్‌-ట్రైనింగ్ యూనిట్' ఉంటాయి. సైబర్ అనలిటికల్ సెంటర్‌లోని వివిధ యూనిట్లలో సైబర్ నిపుణులను పోలీస్ శాఖ నియమించనుంది. రాష్ట్రంలోని 950 పోలీస్ స్టేషన్లు, జిల్లా పోలీస్ కార్యాలయాలను ఈ సెంటర్‌తో అనుసంధానిస్తారు. పోలీస్ శాఖ సమర్పించిన బ్లూప్రింట్‌కు ప్రభుత్వం సూత్రప్రాయంగా ఆమోదించింది.

సాధికారత

ఉద్యోగం చేసి చూడు

**'ఇల్లు కట్టి చూడు' అన్నారుగానీ 'ఉద్యోగం చేసి చూడు' అనలేదు. అనకపోతేనేం...
ఉద్యోగం చేయడం ఆషామాషీ విషయం కాదు.
ఉద్యోగం అనేది కేవలం ఉపాధి మాత్రమే కాదు.
మనలోని శక్తులను సంపూర్ణంగా ఆవిష్కరించుకోవడం. ఈ ఎరుకతోనే 'ఎస్పైర్ ఫర్ హర్' స్టార్టప్‌కు శ్రీకారం చుట్టింది మధురదాస్ గుప్త. తాజాగా... టెక్ దిగ్గజం గూగుల్ వారి 'గూగుల్ ఫర్ స్టార్టప్' కార్యక్రమానికి ఎంపికైన స్టార్టప్ ఫౌండర్‌లలో దాస్ ఒకరు...**

రకరకాల కారణాల వల్ల మహిళలు ఉద్యోగాలకు దూరం అవుతున్నారు. కొందరు 'ఉద్యోగం మా పని కాదు' అనుకుంటున్నారు. కొందరికి ఉద్యోగం చేయాలని ఉంటుంది. కాని దారి ఏమిటో తెలియదు. ఈ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని 'మహిళల ఆర్థిక స్వాతంత్ర్యం' లక్ష్యంగా 'ఎస్పైర్ ఫర్ హర్' (ఎఎఫ్‌హెచ్) స్టార్టప్‌కు శ్రీకారం చుట్టింది ముంబైకి చెందిన మధురదాస్ గుప్త. ఇరవై అయిదు సంవత్సరాల పాటు బ్యాంకింగ్ రంగంలో పని చేసిన దాస్, అద్భుతమైన ప్రతిభ ఉండి కూడా ఇంటిపట్టునే ఉంటున్న ఎంతోమంది మహిళలను చూసింది. 'మీరు ఎందుకు ఉద్యోగం చేయకూడదు?' అని అడిగితే 'పిల్లల్ని ఎవరు చూసుకుంటారు?' 'ఇంటిపనులు ఎవరు చేస్తారు?' 'మా ఆయన ఉద్యోగం చేస్తున్నాడు కదా. మళ్లీ నేను ఎందుకు?'... ఇలా రకరకాల మాటలు వినిపించేవి.

మరోవైపు ఉద్యోగాలలో స్త్రీ పురుషులకు మధ్య ఉన్న భారీ అంతరం బాధ పెట్టేది.

'భద్రమైన ఉద్యోగాన్ని వదిలి రిస్క్ చేస్తున్నావు... అని హెచ్చరించారు చాలామంది. ''అయితే నేను డబ్బుల కోసం కాదు ఒక మంచిపని కోసం ఈ స్టార్టప్ మొదలుపెట్టాను. మంచిపని చేస్తున్నాననే భావన నాకు ధైర్యాన్ని, బలాన్ని ఇచ్చి ముందుకు నడిపించింది'' అంటుంది మధుర.

'ఏఎఫ్‌హెచ్'లో లక్షా యాభైవేలమంది సభ్యులు ఉన్నారు. దేశ విదేశాల నుంచి ఎంతో మంది నిపుణులు, సంస్థల మద్దతు ఉంది. ఆయా రంగాల నిపుణుల ద్వారా సభ్యులకు ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ శిక్షణ ఇప్పిస్తోంది ఎఎఫ్‌హెచ్.

'ఏఎఫ్‌హెచ్' సాధించిన విజయాల గురించి చెప్పుకోవాలంటే కోల్‌కతాకు చెందిన ఆద్రిజ నుంచి మొదలు బిజోయెత మైత్ర వరకు ఎంతమంది గురించి అయినా చెప్పుకోవచ్చు. తల్లిదండ్రులు చనిపోవడంతో కుంగుబాటు బారిన పడింది ఆద్రిజ. ఒకరోజు టీచర్ దగ్గరకు వెళ్లి 'నేను బోర్డ్ ఎగ్జామ్స్ కూడా పాస్ కాలేను' అన్నది. చదువులో చురుగ్గా ఉండే అమ్మాయి, భవిష్యత్ గురించి ఎన్నో కలలు కన్న అమ్మాయి 'ఇక నేను ఏమీ చేయలేను' అంటూ దీనంగా నిల్చోవడం వారిని ఆశ్చర్యానికి గురి చేసింది. వెంటనే 'ఎఎఫ్‌హెచ్' బాధ్యులకు పరిచయం చేశారు. 'ఏఎఫ్‌హెచ్'లోకి అడుగుపెట్టడంతో ఆమెలో పూర్తిగా మార్పు వచ్చింది.

'కష్టకాలంలో నాకు వెన్నుదన్నుగా ఉన్నారు. నేను ఏదైనా సాధించగలను అనే నమ్మకాన్ని నింపారు' అని ఉత్సాహంగా చెబుతుంది ఆద్రిజ.

కోవిడ్ కాలంలో బిజోయెత మైత్ర తన భర్తను కోల్పోయింది. ఇల్లు గడవడానికి ఆయన సంపాదనే ఆధారం. తానేమో ఎప్పుడూ ఉద్యోగం చేసింది లేదు. కూతురి గురించి ఆలోచిస్తూ మరింత బాధకు గురయ్యేది.


తన బృందంతో మధురదాస్ గుప్త

'అదేపనిగా దిగులు పడడం తప్ప ఏం చేయాలో తెలియని రోజుల్లో, ఒకరి సలహా మేరకు ఏఎఫ్‌హెచ్ బాధ్యులను కలిశాను. వారు నాలో ఎంతో ధైర్యం నింపారు. నేను ఒంటరిని అనే బాధ దూరమై, నా వెనక పెద్ద కుటుంబం ఉందనే మానసిక బలం వచ్చింది' అంటున్న మైత్ర ప్రస్తుతం ఎంటర్‌ప్రెన్యూర్, వెల్‌నెస్ అడ్వైజర్‌గా రాణిస్తోంది.

'ఉద్యోగం చేయాలనే కోరిక బలంగా ఉన్నా, నేను చదివిన చదువుకు ఏ ఉద్యోగం వస్తుంది అనే అపనమ్మకం ఉండేది. అయితే ఏఎఫ్‌హెచ్ నాలో కొత్త ఉత్సాహాన్ని నింపింది. నన్ను బాగా అర్థం చేసుకున్న తరువాత, 'నీలో ఈ ప్రతిభ ఉంది, ఈ రంగంలో నీకు తప్పకుండా ఉద్యోగం దొరుకుతుంది' అని నాలో ఆత్మవిశ్వాసాన్ని నింపింది. ఇప్పుడు నేను మంచి ఉద్యోగంలో ఉండడానికి ఏఎఫ్‌హెచ్ కారణం' అంటుంది ముంబైకి చెందిన 29 సంవత్సరాల వినీత.

'ఎస్పైర్ ఫర్ హర్' అద్భుత విజయం సాధించింది అని వీరి మాటలు చెప్పకనే చెబుతున్నాయి.

**'నన్ను దేవతను చేసి మనిషిగా ఉండే హక్కును లాక్కున్నారు' అంటుంది 'మజా మా' సినిమాలో మాధురి దీక్షిత్.
భారతీయ స్త్రీకి తన కుటుంబమే సర్వస్వం.
ఆమెను దేవతలా చూసుకోవడం కుటుంబ సంప్రదాయం.
కాని ఈ సినిమాలో కొడుకు తల్లితో అన్నట్టు- 'పిల్లలు పుట్టడానికి ముందు తల్లిదండ్రులకు ఒక జీవితం ఉందన్న సంగతే పిల్లలు గుర్తించరు'.
పెళ్లికి ముందు తల్లికి ఉండే ఆకర్షణలు, ఆసక్తులు పెళ్లి తర్వాత పిల్లలు పుట్టాక పిల్లలు అభ్యంతరకరంగా భావిస్తే?
తల్లికి మద్దతుగా నిలవాల్సిన కుటుంబమే ఆమెతో విరోధులుగా తలపడితే?
బాలీవుడ్‌లో ఇటీవల సినిమాగా తీయడానికి జంకే కథాంశాలను తీసుకుంటున్నారు.
ప్రేక్షకులను చైతన్యవంతం చేసేందుకు ప్రయత్నిస్తున్న సినిమాల వరుసలోదే 'మజా మా'.**

సండే సినిమా


'మజా మా' చిత్రం పోస్టర్

దేవతను కాను మనిషిని

పిల్లలు ఎదిగొచ్చాక స్త్రీకి తానొక స్త్రీ అనే అస్తిత్వం మన సమాజంలో మిగులుతున్నదా? ఆమె తల్లిగా, అత్తగారిగా, అమ్మమ్మగా, నానమ్మగా, ఇరుగు పొరుగులు గౌరవంగా పలకరించాల్సిన 'పల్లవి గారు'గా ఉండాలి తప్ప ఆమె తానొక స్త్రీగా కూడా ఉండవచ్చని సమాజం పెద్దగా అనుకోదు. నిజానికి ఒక వయసు వచ్చాక భర్త ఆమెను తనకు మందులందించే మనిషిగా భావిస్తాడే తప్ప, 'నీకేం ఇష్టం... నీకు సంతోషం కలిగించే పనులేమిటి'... అని మర్యాదకు కూడా అడిగే పని చేయడు.

ఇలాంటి భావధార మొత్తం సినిమాలో ఉన్న పాత్రధారులను, సినిమా చూస్తున్న ప్రేక్షకులను చుట్టుముడుతుంది. ఆ భావన ప్రేక్షకులను కుదిపేస్తుంది. 'మజా మా' సినిమా ఇతివృత్తం. ఇది ఒక గుజరాతీ కుటుంబం కథ. గుజరాతీలో 'మజా' అంటే 'సరదా'. 'మా' అంటే తల్లి అని మనకు తెలుసు. గుజరాత్‌లోని ఒక మామూలు పట్టణంలో మధ్యతరగతి వాడలో అందరికీ సరదా అమ్మగా కనిపించే ప్రమిలా అనే మాధురి దీక్షిత్ తన గతం చెప్పినప్పుడు పెద్ద భూకంపమే వస్తుంది.

■ కథ ఏమిటి?

అమెరికాలో ఉండే కొడుకు అక్కడే స్థిరపడ్డ శ్రీమంతుల గుజరాతీ కుటుంబపు అమ్మాయిని ప్రేమిస్తాడు. ఆ శ్రీమంతులు అమెరికాలో ఉన్నా... సంప్రదాయవాదులు. భారతీయ విలువలు ఉన్న కుటుంబం నుంచే అబ్బాయిని చేసుకోవాలనుకుంటారు. ఆ శ్రీమంతుడికి ఎంత జాడ్యం అంటే తన కాబోయే అల్లుడు ఏవైనా వ్యసనాల బారిన పడి ఉన్నాడా అనేది తెలుసుకోవడానికి 'లై డిటెక్టర్' టెస్ట్ కూడా చేస్తాడు. అలాంటి వాళ్ల కుర్రాడు నచ్చాక తల్లిదండ్రులను కలవడానికి భారత్‌కు వస్తారు. కుర్రాడి తల్లిదండ్రులు మాధురి దీక్షిత్, గజ్‌రాజ్ రావును ముందు నుంచి కూడా వాళ్లు కించపరిచే ధోరణిలోనే చూస్తారు. మాధురి దీక్షిత్ పెద్ద కూతురు 'ఎల్‌జిబిటి' లైంగిక పార్శ్వాలపై పిహెచ్‌డి చేస్తూ వారి హక్కుల కోసం పోరాడుతుంటుంది. ఆ అమ్మాయి ఏదో సందర్భంలో తల్లితో వాదిస్తూ ఉంటే 'నేను కూడా ఒక నాడు ఒక అమ్మాయిని ఇష్టపడ్డాను' అని మాధురి దీక్షిత్ చెబుతుంది. అనుకోకుండా బయటకు వచ్చిన ఆ మాట పొరుగింటి చిన్నారి ఫోన్‌లో రికార్డు చేయడంతో అది కాస్త బయటపడి అమెరికా నుంచి వచ్చిన ఈ శ్రీమంతులకు చేరుతుంది. దాంతో పెద్ద గొడవ మొదలవుతుంది. భారతీయ స్త్రీ ఇలా ఎలా మాట్లాడుతుంది... ఇలా ఎలా ఉంటుంది... అని. 'ఇదంతా ఒక మిస్ అండర్‌స్టాండింగ్' అని కొడుకు తన కాబోయే అత్తమామలతో అంటాడు. 'అయితే లై డిటెక్ట్ చేద్దాం' అని శ్రీమంతుడు అంటాడు. విషాదం ఏమంటే కుటుంబం మొత్తం ఆమెను ఆ లై డిటెక్ట్‌కు వెళ్లమని కోరడం. ఆమెకు ఎటువంటి సపోర్ట్ ఇవ్వకపోవడం. ఆ లై డిటెక్ట్ టెస్ట్‌లో మాధురి దీక్షిత్ పాస్ అయ్యిందా? ఆమె తన కుటుంబాన్ని నిలబెట్టుకుందా అనేది క్లయిమాక్స్.

> మన ఇంటి అవతల ఎవరో 'ఏదో' గా ఉన్నారని అంటే 'సరే... ఓకే' అనుకోవచ్చు. కాని మన ఇంట్లోనే 'నా లైంగిక ఆసక్తి ఫలానా విధంగా ఉండేది. కాని సంఘం కోసం పెళ్లి చేసుకుని 'నార్మల్' లైఫ్ గడుపుతున్నాను' అని మాటవరసకు చెప్పినా భూకంపం వచ్చే పరిస్థితి ఉంది.

■ ఆలోచనలు రేకెత్తే కథనం

మూస సినిమాలు చూసే ప్రేక్షకులు ఈ కథతో మొదట ఇబ్బంది పడతారు. కాని కథ గడిచే కొద్దీ మనతో పాటు ఉంటూ మన కంటే 'భిన్నంగా' ఉండే మనుషుల 'లైంగిక సాక్షాత్కారాలను' ఎందుకు అంగీకరించము అనే ప్రశ్న వస్తుంది. అందరిలోనూ ఉండే లైంగిక ప్రవర్తనలు చాలా మటుకు అంగీకారం కావు సమాజానికి. ముఖ్యంగా భారతీయ సమాజంలో స్త్రీ-పురుష సంబంధానికి మాత్రమే ఉండే విలువ ఇతర సంబంధాలకు ఇంకా ఏర్పడలేదు. మన ఇంటి అవతల ఎవరో 'ఏదో'గా ఉన్నారని అంటే 'సరే... ఓకే' అనుకోవచ్చు. కాని మన ఇంట్లోనే 'నా లైంగిక ఆసక్తి ఫలానా విధంగా ఉండేది. కాని సంఘం కోసం పెళ్లి చేసుకుని 'నార్మల్' లైఫ్ గడుపుతున్నాను' అని మాటవరసకు చెప్పినా భూకంపం వచ్చే పరిస్థితి ఉంది. వ్యక్తులను ముందు వ్యక్తులుగా చూద్దాం. మనుషులుగా వారికి వారేమిటో తెలుసుకోనిద్దాం. ఆ తర్వాత వారెప్పుడైనా తమ బాధను చెప్పుకోనిస్తే చెప్పుకోనిద్దాం అని చెబుతుంది ఈ సినిమా. కాని రచయిత సుమిత్ భతిజా, దర్శకుడు ఆనంద్ తివారి ఎంత సున్నితంగా ఈ కథాంశం చెప్పాలనుకున్నా మధ్య మధ్య 'వాచ్యం'గా 'వాదన'గా బట్టబయలు చర్చలుగా కొన్ని సన్నివేశాలు తీయడం వల్ల ఇంకాస్త ఆలోచించి స్క్రిప్ట్ రాసుకుని ఉంటే బాగుండు అనిపిస్తుంది. ఈ కథాంశంలోని వస్తువు 'ప్రత్యేకమైనదే' అయినా మామూలుగా తల్లులను కుటుంబం తమ స్వార్థానికి ఎలా వాడుకుంటుందో ఈ సినిమా అర్థం చేయిస్తుంది.

■ శభాష్ మాధురి

మాధురి దీక్షిత్ చాలా రోజుల తర్వాత ఒక మంచి పాత్ర చేసింది. ఒకప్పటి గ్లామర్ హీరోయిన్ ఒక క్యారెక్టర్‌గా ఈ తల్లి పాత్రను ఎంతో హుందాగా నిర్వర్తించింది. భర్త గజ్‌రాజ్ హాస్య సన్నివేశాలు పండిస్తాడు. కాని గుజరాతీ నేపథ్యం వల్ల గుజరాతీ యాక్సెంట్, అలాగే అమెరికా శ్రీమంతుల అమెరికా యాక్సెంట్ కొన్ని డైలాగులు అర్థం చేయించనీయవు. మొత్తం మీద భారతీయ సినిమా కథాంశాలు 'వినూత్నంగా' వచ్చే రోజులు వచ్చాయి అనే విషయాన్ని ఈ సినిమా ఖరారు చేస్తోంది.

12న ఆర్థ్రరైటిస్ డే

హెల్త్

ఆర్థ్రరైటిస్‌పై అవగాహన అవసరం!



ఆర్థ్రరైటిస్ అంటే కీళ్ల సమస్య (జాయింట్స్ ప్రాబ్లమ్) అని అర్థం. ప్రపంచ వ్యాప్తంగా డయాబెటిస్, హైబీపీ, క్యాన్సర్‌లాంటి జబ్బుల కంటే ఆర్థ్రరైటిస్ సమస్య తీవ్రతే చాలామందిలో ఉంటుంది. కానీ దీనిపై అవగాహన మాత్రం అంతంత మాత్రమే. దీన్ని నిర్లక్ష్యం చేస్తే ఒక దశలో శరీర వైకల్యాలు రావచ్చు. పైగా ఎంత త్వరగా గుర్తిస్తే అంత తేలిగ్గా చికిత్స చేసి అదుపులో ఉంచగలగడం సాధ్యం. ఈ నెల 12న ఆర్థ్రరైటిస్ డే. ఈ సందర్భంగా ఆర్థ్రరైటిస్‌పై అవగాహన కోసం ఈ కథనం.

ఆర్థ్రరైటిస్ అంటే ఎముకలు, వాటి కణజాలాలకు సంబంధించిన సమస్య. ఇందులోనూ దాదాపు 200 రకాల కంటే ఎక్కువ వ్యాధులే ఉంటాయి. మామూలు ప్రజల అవగాహన కోసం వాటన్నింటినీ కలిపి 'ఆర్థ్రరైటిస్'గా పేర్కొంటారు. సాధారణంగా ఒకటి లేదా అంతకంటే ఎక్కువ కీళ్ల దగ్గర నొప్పి, వాపు, అవి గట్టిగా (స్టిఫ్‌గా) మారడాన్ని, ఆయా కీళ్లలో కదలికలు తగ్గడాన్ని 'ఆర్థ్రరైటిస్'గా చెప్పవచ్చు. ఈ సమస్యల తీవ్రత సాధారణంగా ఉదయం పూట ఎక్కువగా ఉంటుంది.

■ ఆర్థ్రరైటిస్‌లో రకాలు

ఆర్థ్రరైటిస్‌లో చాలా రకాలు ఉంటాయి. అయితే ఇందులో ఆస్టియోఆర్థ్రరైటిస్, రుమటాయిడ్ ఆర్థ్రరైటిస్, యాంకైలోజింగ్ స్పాండైల్ ఆర్థ్రరైటిస్, గౌట్, జువెనైల్ ఇడియోపథిక్ ఆర్థ్రరైటిస్ (పిల్లల్లో వచ్చే ఆర్థ్రరైటిస్), లూపస్, సోరియాటిక్ ఆర్థ్రరైటిస్ వంటివి కొన్ని. కొన్ని రకాల ఇన్ఫెక్షన్ల తర్వాతి పరిణామంగా ఆర్థ్రరైటిస్ కనిపిస్తుంది. పిల్లల్లో పుట్టుకతో వచ్చే ఆరోగ్య సమస్యల కారణంగా కొందరిలో దేహంలోని ఇతర వ్యవస్థలపై కూడా దుష్ప్రభావం పడవచ్చు. అలాగే మరి కొందరిలో ఒకేసారి ఒకటి కంటే ఎక్కువ సమస్యలూ కనిపించవచ్చు.

■ నివారణ/తీవ్రత తగ్గించడానికి సూచనలు

అసలు జబ్బే లేనప్పుడు లేదా సమస్య తొలిదశలో ఉన్నప్పుడు ఆరోగ్యకరమైన జీవన శైలి (లైఫ్‌స్టైల్)తో దీన్ని నివారించడం అవసరం.

లక్షణాలు

ఆర్థ్రరైటిస్ లక్షణాలు అందరిలోనూ ఒకేలా ఉండవు. ఇవి కొద్దిపాటి తీవ్రత (మైల్డ్) నుంచి తీవ్రమైన (సివియర్) లక్షణాల వరకు ఉండవచ్చు. ఒకే వ్యక్తిలో సైతం కాలానుగుణంగా మారుతుండవచ్చు. ఏళ్ల తరబడి కనిపించడంతో పాటు కాలం గడిచేకొద్దీ తీవ్రత పెరగవచ్చు. తొలిదశలో ఆకలి తగ్గడం, జ్వరం, బాగా నీరసించిపోవడం, బరువు తగ్గడం వంటివి కనిపిస్తాయి. ఇవన్నీ ప్రతి ఒక్కరిలో ఏదో ఒక దశలో సాధారణంగానే కనిపించే సమస్యలు కావడం వల్ల వీటిని తొలిదశలో కనుగొనడం కాస్త కష్టమే. ఈ సమస్య కారణంగా ఏ అవయవం ప్రభావితమైతే... ఆ అవయవానికి సంబంధించిన లక్షణాలు వ్యక్తమవుతూ ఉంటాయి. అయితే ఆర్థ్రరైటిస్‌లో ప్రధానంగా కీళ్లు దెబ్బతినడం జరుగుతుంది. దాని తాలూకు లక్షణాలే బయటకు ప్రస్ఫుటంగా కనిపిస్తాయి. కీళ్లు ఎర్రగా కమిలినట్లుగా ఉండి, విపరీతమైన నొప్పి రావచ్చు.


డాక్టర్ విజయ ప్రసన్న పరిమి
సీనియర్ రుమటాలజిస్ట్

ఇందుకోసం క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం, తగినంత విశ్రాంతి, కంటినిండా నిద్ర, అన్ని రకాల పోషకాలతో కూడిన సమతులాహారం, ఒత్తిడి లేకుండా ఉండటం వంటి జాగ్రత్తలు అవసరం. పొగతాగడం, మద్యం వంటి అలవాట్లకు దూరంగా ఉండాలి.

ఆర్థ్రరైటిస్ గురించి ఎందుకు అప్రమత్తత అవసరమంటే...

ఇది కేవలం దేహంలోని ఒక వ్యవస్థకే పరిమితం కాకుండా చాలా వ్యవస్థలను దెబ్బతీస్తుంది. చికిత్స అందించకపోతే చాలా రకాల దుష్ప్రభావాలు కనిపించే అవకాశముంది. మంచి చికిత్స అందిస్తే చాలావరకు అదుపు లో ఉంటుంది. ఒకవేళ సరైన చికిత్స అందించకపోతే శరీరంలోని ముఖ్యమైన అవయవాల మీద వీటి ప్రభావం పడి, వాటి పనితీరులలో తీవ్రమైన మార్పు రావచ్చు. ఒక్కోసారి ఈ సమస్య కారణంగా కొందరి లో చూపుపోవడం, గుండెపోటు, పక్షవాతం, మూత్రపిండాలు దెబ్బతిని డయాలసిస్‌పై ఆధారపడాల్సిన అవసరం రావడం జరగవచ్చు. ఫలితంగా జీవననాణ్యత (క్వాలిటీ ఆఫ్ లైఫ్) తగ్గిపోతుంది.

వ్యాధి నిర్ధారణ

ఎక్స్-రే, సీటీ స్కాన్, ఎమ్మారై పరీక్షలతో పాటు కొన్ని రకాల అడ్వాన్స్‌డ్ రక్తపరీక్షల సహాయంతో వ్యాధినిర్ధారణ జరుగుతుంది.

ఆర్థ్రరైటిస్‌కు చికిత్స ఉందా?

తొలిదశలోనే ఈ సమస్యను త్వరగా గుర్తిస్తే సమర్థమైన చికిత్స అందించవచ్చు. ఫలితంగా జీవననాణ్యతతో పాటు బాధితుల జీవితకాలాన్ని పెంచవచ్చు.

వ్యాయామం చాలా కీలకం కాబట్టి కొన్ని విషయాలు గుర్తుపెట్టుకోవాలి. అవేమిటంటే... అసలే కీళ్లనొప్పులు, కీళ్ల దగ్గర కదలికలు చాలా పరిమితంగా ఉండే అవకాశం ఉంది కాబట్టి వ్యాయామం చేయడం కష్టం కావచ్చు. అయితే అస్సలు వ్యాయామం చేయకుండా ఉంటే కీలు మరింతగా కదలికలు కోల్పోయే అవకాశం ఉంది. అందుకే నొప్పి కలగనంత మేరకు, అలసట కలగనంతవరకు కీళ్లు కదిలిస్తూ క్రమంగా వ్యాయామాన్ని పెంచుకుంటూ పోవడం మేలు. నడక, ఈత, సైక్లింగ్ వంటి వ్యాయామాలు మేలు చేస్తాయి.

■ చికిత్స

సాధారణంగా లక్షణాల తీవ్రత తగ్గించేలా, కీలు మరింతగా దెబ్బతినకుండా ఉండేలా, వ్యాధికి ప్రభావితమైన అవయవం దాని పనితీరును కోల్పోకుండా చూసేలా చికిత్స ఉంటుంది. అలాగే మందులు ఇచ్చేప్పుడు డాక్టర్లు అవాంఛనీయమైన నష్టాలు, దుష్ప్రభావాలు లేకుండా ఉండటంతో పాటు సైడ్ఎఫెక్ట్స్ వీలైనంతగా తక్కువగా ఉండేలా చూస్తారు. ఆ మేరకు డాక్టర్లు మందుల మోతాదులను నిర్ణయిస్తారు. ఇందులో భాగంగా డాక్టర్లు నొప్పి నివారణ మందులైన నాన్ స్టెరాయిడ్ యాంటీ ఇన్‌ఫ్లమేషన్ డ్రగ్స్ (ఎన్ఎస్ఏఐడీ), డిసీజ్ మాడిఫైయింగ్ యాంటీ రుమాటిక్ డ్రగ్స్ (డీఎమ్ఏఆర్‌డీ), బయాలజిక్స్ వంటి మందులను వాడుతుంటారు.

■ శస్త్రచికిత్స

ఆర్థ్రరైటిస్ సమస్యకు తగిన సమయంలో (సాధారణంగా తొలిదశల్లో) చికిత్స తీసుకోని వారిలో కీళ్లు, ఎముకలు దెబ్బతినడం, ఇతరత్రా మరికొన్ని దుష్ప్రభావాలు కనిపించవచ్చు. అలాంటివారిలో కొన్ని సందర్భాల్లో శస్త్రచికిత్స చేయాల్సిన అవసరం కూడా రావచ్చు. వీలైనంత త్వరగా డాక్టర్‌ను సంప్రదించడం వల్ల వ్యాధి ముదరకుండా చూసుకోవడంతో పాటు శస్త్రచికిత్స వంటి ఆర్థిక, సామాజిక, కుటుంబ భారాలను కూడా నివారించే అవకాశాలుంటాయి.

పైల్స్‌కు, క్యాన్సర్‌కు ఒకేలాంటి లక్షణాలు!

మన జీర్ణ వ్యవస్థలో చివరన ఉండే భాగాన్ని కోలన్ అని, ఈ భాగానికి వచ్చే క్యాన్సర్ ను కోలన్ క్యాన్సర్ అని అంటారు. పెద్దపేగు చివరి భాగంలో పాలిప్స్ (కణుతులు) ఏర్పడి వాటిలో కణాలు అపరిమితంగా పెరగడమే ఈ క్యాన్సర్‌కు కారణం. తొలుత ఈ కణుతులు హాని ఏమీ చేయకపోయినా... కొంతకాలం తర్వాత క్యాన్సర్‌గా మారే ప్రమాదం ఉంది.

మిగతా క్యాన్సర్‌లలాగే ఈ క్యాన్సర్‌కు కూడా ఇదమిత్థమైన కారణాలు తెలియకపోయినా జీన్ మ్యూటేషన్స్, లావుగా ఉన్నవారిలో, ఫైబర్ చాలా తక్కువగా తీసుకునేవారిలో, ఆల్కహాల్, స్మోకింగ్ అలవాట్లు, ఇతర క్యాన్సర్‌కు తీసుకునే రేడియేషన్ వంటివి కొంతవరకు ఈ క్యాన్సర్ రావడానికి కారణాలు కావచ్చు.

కోలన్ చివరి భాగం, మలద్వారం కొంచెం పైన ఉండే రెక్టమ్‌కు సంబంధించిన కోలోరెక్టల్ క్యాన్సర్ మన దేశంలోని గ్రామీణ ప్రాంతాలలో ఎక్కువగా కనిపిస్తూ ఉంది. ఈ క్యాన్సర్ 60 ఏళ్లు, ఆ పైబడిన వారిలో మరీ ఎక్కువగా కనిపిస్తోంది.

కోలన్, కోలోరెక్టల్ క్యాన్సర్ లక్షణాలు

ఈ లక్షణాలు... కణితి ఎక్కడ వచ్చింది, పరిమాణం ఎంత, ఏయే భాగాలకు వ్యాపించింది అన్న అంశంపై ఆధారపడి ఉంటాయి. ఎక్కువగా కనిపించే లక్షణాలు...

1. అజీర్తి లేక విరేచనాలు అవ్వడం
2. మలం, మలవిసర్జనలో మార్పులు
3. మలంలో రక్తం, రక్తపు చారికలు
4. పొట్ట కిందభాగంలో నొప్పి, పట్టేసినట్లు ఉండటం, గ్యాస్ పోతుండటం
5. మలవిసర్జనకు వెళ్లినప్పుడు నొప్పి
6. అకారణంగా నీరసం, బరువు తగ్గడం
7. ఇరిటబుల్ బవెల్ సిండ్రోమ్ (ఐబీఎస్)


ఈ క్యాన్సర్ లక్షణాలను అశ్రద్ధ చేస్తే లివర్‌కు పాకే (మెటాస్టాసిస్) ప్రమాదం ఎక్కువ.

మనం తీసుకునే ఆహారాన్ని బట్టి అజీర్తి, విరేచనాలు అవుతుండటం అప్పుడప్పుడూ జరిగేదే. కానీ, అకస్మాత్తుగా జీర్ణవ్యవస్థలో మార్పులు కనిపించి, ఏమి చేసినా తగ్గకపోగా, ఇంకా ఎక్కువవుతున్నట్లు గమనిస్తే తప్పకుండా పరీక్షలు చేయించుకోవాలి.

ఈ క్యాన్సర్‌ను నిర్ధారణ చేయడానికి ముందుగా డాక్టర్లు... ఫ్యామిలీ హిస్టరీ, ఫిజికల్ ఎగ్జామినేషన్ వంటివి చేశాక కొలనోస్కోపీ, బేరియమ్ ఎనీమా ఎక్స్-రే చేస్తారు. కొలనోస్కోపీ అంటే ఒక సన్నటి గొట్టాన్ని మలద్వారంలో పెట్టి కెమెరా సహాయంతో పాలిప్స్ ఉన్నాయా అని చూస్తారు. కణుతులు ఏమైనా కనబడితే తొలగించి బయాప్సీకి పంపుతారు. మైక్రోస్కోపు సహాయంతో ఆ కణాలు క్యాన్సర్ కణాలా అని తేల్చుకుంటారు. బేరియమ్ ఎనీమా పరీక్షలో బాధితుల చేత బేరియమ్ తాగించి, పెద్దపేగుకు చేరుకున్నాక ఎక్స్‌రే తీసి చూస్తారు. కణుతులు ఉంటే ఈ ఎక్స్‌రేలో ఆ ప్రదేశం నల్లగా కనిపిస్తుంది. బయాప్సీలో క్యాన్సర్ కణాలు అని తేలితే, క్యాన్సర్ దశ తెలుసుకోడానికి మిగతా పరీక్షలు చేస్తారు. చెస్ట్ ఎక్స్‌రే, అల్ట్రాసౌండ్, సీటీ స్కాన్, సీరమ్ సీఈఏ పరీక్షలతో అవసరమైతే పెట్ సీటీ స్కాన్ పరీక్షలు చేయడం ద్వారా క్యాన్సర్ ఏ స్టేజ్‌లో ఉన్నదనే అంశాన్ని నిర్ధారణ చేస్తారు.

నివారణ : యాభై ఏళ్లు పైబడినవారు ఒకసారి మల పరీక్ష, డాక్టర్ సలహా మేరకు సిగ్మాయిడోస్కోపీ, కొలనోస్కోపీ వంటి పరీక్షలు చేయించుకోవడం, మంచి ఆహారపు అలవాట్లు, జీవనశైలి అలవరచుకుంటే కొంతవరకు ఈ క్యాన్సర్‌ను దూరంగా ఉంచవచ్చు.

మలంలో రక్తం పడటం పైల్స్ వంటి సమస్యల్లోనూ సాధారణంగా జరిగేదే. ఇలా జరిగినప్పుడు అది కేవలం పైల్స్ సమస్య అనే భావించకుండా... మలద్వారం, రెక్టమ్‌ను పరీక్ష చేసే సిగ్మాయిడోస్కోపీ లేదా వీటితో పాటు పెద్దపేగును మొత్తంగా చూసే కొలనోస్కోపీ, ఇంకా డాక్టర్ సలహా మేరకు ఇతర పరీక్షలు చేయించుకుంటే మంచిది. అంతేగానీ వేడి చేసిందనీ లేదా పైల్స్ సమస్య కావొచ్చేమోలే అని సొంతవైద్యం చేసుకుంటూ ఉంటే సమస్య మరింత తీవ్రమయ్యే అవకాశం ఉంది.



పైల్స్ సమస్యలలో లేదా అజీర్తి, బ్యాక్టీరియా, వైరస్‌లతో వచ్చే పొట్ట ఇన్ఫెక్షన్‌లో కనిపించే లక్షణాలూ... కోలన్ క్యాన్సర్, కోలోరెక్టల్ క్యాన్సర్ తొలిదశలో కనిపించే లక్షణాలు దాదాపుగా ఒకేలా ఉండవచ్చు. అందువల్ల పై లక్షణాలను అశ్రద్ధ చేయకుండా డాక్టర్ సలహా తీసుకోవడం చాలా ముఖ్యం.

కోలన్ క్యాన్సర్‌కు చికిత్స అన్నది వ్యాధి దశను బట్టి ఉంటుంది. ప్రారంభదశలోనే గుర్తిస్తే రాడికల్ సర్జరీ ఉత్తమమైనది. ఈ రోజుల్లో ఈ సర్జరీలను లాపరోస్కోపిక్ (కీహోల్) పద్ధతుల్లో నిర్వహిస్తున్నారు. ఈ పద్ధతిలో... వ్యాధి సోకిన భాగాన్ని హై-డెఫినిషన్ కెమెరాలు పెద్దదిగా, స్పష్టంగా కనిపించేట్లు చేస్తాయి. ఫలితంగా సర్జరీని మరింత ఖచ్చితత్వంతో నిర్వహించవచ్చు. ఓపెన్ సర్జరీతో పోలిస్తే, లాపరోస్కోపిక్ సర్జరీలో రోగి త్వరగా కోలుకుంటాడు. రోగి ఆరోగ్యం, క్యాన్సర్ దశ, క్యాన్సర్ రకాన్ని బట్టి కీమోథెరపీ, రేడియోథెరపీ లేదా రెండింటినీ ఇవ్వాల్సి ఉంటుంది.

క్యాన్సర్‌ను ఆలస్యంగా గుర్తించినట్లయితే, ముఖ్యంగా కోలన్ క్యాన్సర్‌లో కీమోథెరపీ, రేడియేషన్ ముందుగా ఇచ్చి, తర్వాత సర్జరీ చేస్తారు. ఒకవేళ చివరిదశలో గుర్తించినా, మోనోక్లోనల్ యాంటీబాడీస్ వంటి మందుల సహాయంతో రోగి జీవితకాలాన్ని పెంచవచ్చు.


డా. సీహెచ్. మోహన వంశీ
చీఫ్ సర్జికల్ ఆంకాలజిస్ట్,
ఒమెగా హాస్పిటల్స్, హైదరాబాద్
ఫోన్ నంబరు 9849022121

సాక్షి 13
పెళ్ళిచూపులు
ఆదివారం 9-10-2022

గమనిక

సాక్షి పెళ్ళిచూపులు ఒక వివాహ వేదిక మాత్రమే. ప్రకటనదారులకు సంబంధించి ఎట్టి హామీలకు పత్రిక సాక్ష్యం కాదు. ఈ వేదికలో వచ్చే ప్రకటనల సాధ్యాసాధ్యాలు, వధూవరుల వివరాలను పెండ్లి పెద్దలు స్వయముగా వెళ్ళి పరిశీలించిన తరువాత నిర్ణయాలు తీసుకోవాలి. **బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు.** కావున పాఠకులు ఈ విషయాన్ని గమనించి మీకు తగిన సంబంధాన్ని నిర్ణయించుకోండి.

వధువు కావలెను



కుల పట్టింపులేదు: 52yrs/5'4"/సొంత బిజినెస్ 60K(PM) వెల్ సెటిల్డ్ 2nd మ్యారేజ్ అందమైన వరునికి లేట్ మ్యారేజ్, డైవర్సీ & 2nd విడో పిల్లలు లేని వధువు కావలెను. (ఇంట్లో నో బ్రోకర్స్ డైరెక్ట్) సంప్ర: 8096462463 [H-778859]

కాపు/M.Tech/ C.Govt. ఇండియన్ ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫీసర్/ 90,000/-pm/ 5'10" ఎత్తు/ 28 సం॥ల వరుడికి వధువు కావలెను. Ph: 8886512010 [HA-14533]

వాల్మీకి బోయ/B.Tech/ SWE/ 70,000/-pm/ 5'8" ఎత్తు/ 29 సం॥ల అందమైన వరుడికి తగిన వధువు కావలెను. Ph: 8374801504 [HA-14533]

యాదవ/కట్న ప్రసక్తిలేదు/M.Tech/ C.Govt. Sr. ఇంజినీర్/టెలికామ్ Dept./ 70,000/-pm/ 5'8" ఎత్తు/ 29 సం॥ల అందమైన వరుడికి వధువు కావలెను. Ph: 8897389698 [HA-14533]

SC మాదిగ/ఏకైక కుమారుడు/B.Tech/ C.Govt. Asst. మేనేజర్/75,000/-pm/ 5'10" ఎత్తు/ 30 సం॥ల వరుడికి అందమైన వధువు కావలెను. Ph: 7032058965 [HA-14533]

రజక/M.Tech/ Govt. Asst. ఇంజినీర్/ ఎలక్ట్రికల్ Dept./70,000/-pm/ 5'7" ఎత్తు/ 30 సం॥ల వరుడికి అందమైన వధువు కావలెను. Ph: 8790689274 [HA-14533]

SC మాదిగ/B.Tech, (సివిల్)/Govt. A.E.E. / R&B Dept./ 85,000/-pm/ 5'8" ఎత్తు/ 28 సం॥ల అందమైన వరుడికి వధువు కావలెను. కట్న ప్రసక్తిలేదు. Ph: 9515755529 [HA-14533]

క్రిస్టియన్ మాల/B.Tech/ Govt. మేనేజర్/SBI/ 70,000/-pm/ 5'8" ఎత్తు/ 30 సం॥ల వెల్‌సెటిల్డ్ వరుడికి వధువు కావలెను. Ph: 8790016395 [HA-14533]

గౌడ/కట్న ప్రసక్తి లేదు/B.Tech/ C.Govt. PO/ ఇండియన్ బ్యాంక్/60,000/-PM/ 5'11"ఎత్తు/28 సం॥ల అందమైన వరునికి వధువు కావలెను. Ph: 9908222406 [HA-9146]

కుమ్మరి/కట్న ప్రసక్తి లేదు/B.Tech/ Govt. ట్యాక్స్ Asst/ఇన్‌కమ్‌ట్యాక్స్ Dept/ 65,000/-PM/ 5'10"ఎత్తు/27 సం॥ల అందమైన వరునికి వధువు కావలెను. Ph: 9908222406 [HA-9146]

క్రిస్టియన్ మాల/కట్న ప్రసక్తి లేదు/ B.Tech/ C.Govt.ఇన్స్పెక్టర్/కస్టమ్స్ Dept/75,000/-PM/"6"ఎత్తు/28 సం॥ల అందమైన వరునికి వధువు కావలెను. Ph: 9618007652 [HA-9146]

యాదవ/కట్న ప్రసక్తి లేదు/MBA/C.Govt. డిప్యూటీ మేనేజర్/SBI బ్యాంక్/1 Lakh PM/5'10" ఎత్తు/29 సం॥ల అందమైన వరునికి వధువు కావలెను. Ph: 9618008271 [HA-9146]

SC హిందు మాదిగ/కట్న ప్రసక్తి లేదు/ B.Tech/Govt.Asst మేనేజర్/జన్‌కో/56,000/-PM/5'10"ఎత్తు/28సం॥ల అందమైన వరునికి వధువు కావలెను. Ph: 9966760501 [HA-9146]

వడ్డెర/B.Tech/C.Govt.మెకానికల్ ఇంజినీర్/రైల్వే/80,000/-PM/5'10" ఎత్తు/29 సం॥ల అందమైన వరునికి వధువు కావలెను. Ph: 8341650195 [HA-14532]

రజక/కట్న ప్రసక్తి లేదు/B.Tech/ Govt. కస్టమ్స్ ఆఫీసర్/80,000/-PM/5'11"ఎత్తు/29 సం॥ల అందమైన వరునికి వధువు కావలెను. Ph: 7075953400, 7842467951 [HA-14532]

క్రిస్టియన్ మాల/కట్న ప్రసక్తి లేదు/ B.Tech/ Govt.A.E.E/ ట్రాన్స్‌కో/90,000/-PM/ 5'9"ఎత్తు/28 సం॥ల వరునికి తగిన వధువు కావలెను. Ph: 6309258463 [HA-14532]

కుల పట్టింపు లేదు/వధువు కావలెను. మా అబ్బాయి Q: B.Tech, MBA మంచి Job, 15Cr ఆస్తి గల వరునికి Rich High Network Profile వున్న అమ్మాయి కావలెను. Hyd. Ph: 9032006001 [HA-1047]

కాపు/26 సం॥లు/5'5"ఎత్తు/ B.Com / బిజినెస్/Well Settled వరునికి తగిన 25 సం.ల అందమైన వధువు కావలెను. కట్న ప్రసక్తి లేదు. Ph: 9441443674 [H-14504]

రాజులు, కులప్రసక్తి లేదు, గవర్నమెంట్ ఉద్యోగం, సొంత ఇల్లు, 46 సం॥, వెల్ సెటిల్డ్ వరునకు ఏ బాదర బందీ లేని వధువు కావలెను. డైరెక్ట్ 9573428169. [B-758665]

K.C. రెడ్డి మ్యారేజ్ బ్యూరో ప్రై॥ లి॥

రెడ్డి మ్యారేజ్ బ్యూరో India, Abroad Matches Fast Settlement: Deals with all regions in A.P. & Telangana (For Reddy's only) Cont: K.C. Reddy, Address: 106, A K Enclave, Phase II, 8-2-350, Road No. 3, Banjara Hills (Near Furniture Mall), Hyderabad. Ph: 9849321309 / 9347807015. PLEASE CHECK MY WHATSAPP STATUS. Email: kcreddy43@gmail.com, Facebook.com/kcreddymarriagebureau

వధువు కావలెను

Reddy/B.Tech/MS/Australia/ PR/1996/6'/Very Handsome Boy/ 25Cr/3L/M Rents/95K/2L/M (Father). * Cont: K.C. Reddy- Hyd. Ph: 9347807015

Reddy/ Business/ B.Tech/ MBA/ Very Handsome Boy/ 1995/ 6'/ Jubli Hills - Hyd/ 100Cr. * Cont : K.C. Reddy, Hyd. Ph:9849321309

Reddy/ B.Tech/ Business/ 1992/ 5'10"/ 300Cr * Cont: K.C. Reddy, Mar-Bureau- Road No. 3, B.Hills- Hyd. Ph:9849321309/ 9347807015

Reddy/B.Tech/Business/1990/6'/1000 Cr. *1989/5'11"/500Cr. *1992/6'/ 100Cr. *1994/5'9"/250Cr. * Cont: K.C. Reddy- Hyd. Ph: 9849321309/9347807015

Reddy/B.Tech/Business/Royal Family/1994/5'11"/250Cr. *1988/5'11" / 100Cr. *1997/6'/300Cr. * Cont: K.C. Reddy- Hyd-Ph: 9347807015

Reddy/B.Tech/MS/Job/Hyd/1994/ 5'8"/Father Bureaucrat/ 200Cr. * Cont: K.C. Reddy, Road No.3, B.Hills- Hyd. Ph:9849321309/ 9347807015

Reddy/Very Handsome Boy/B.Tech (VIT) MBA(IIM)/ 1993/6'/50Cr/ Business/ (No Dowry) Cont: K.C. Reddy- Hyd. Ph: 9347807015/ 9849321309

Reddy/B.Tech/NIT/1992/5'11"/18L/yr/50Cr. * Cont: K.C. Reddy- Mar-Bureau/Road No.3, B.Hills/ Hyd. Ph: 9849321309/9347807015

Reddy/MBBS/PG/DM/MCH/1993/5'10"/ 50Cr. *1994/5'10"/25Cr. *1995/5'10"/ 300 Cr. * 1994/5'9"/50Cr. * Cont: K.C. Reddy-Hyd. Ph:9849321309/ 9347807015

Reddy/B.Tech/MS/USA/Very Handsome Boy/1997/6'/300Cr/25 Lakhs/ M/ Rental income. * Cont : K.C. Reddy - Hyd. Ph: 9849321309/9347807015

వరుడు కావలెను

Reddy/BBA/MBA/Most Beautiful/1995/5'5"/70Cr. * Cont: K.C. Reddy Mar-Bureau-Road No.2 B. Hills, Hyd. Ph: 9849321309

Reddy/ B.Tech/ 1994/ 5'6"/ 100Cr * 1995/ 5'8"/ 100Cr. * Cont: K.C. Reddy- Mar-Bureau-Road No.3, B.Hills- Hyd. Ph: 9849321309/ 9347807015

Reddy/ MS/ INDIA/ 1995/ 5'7"/ 150Cr. * 1996/ 5'5"/ 120Cr * Cont: K.C. Reddy-Mar-Bureau-B.Hills- Hyd. Ph: 9849321309/9347807015

Reddy/ MBA/ 1998/ 5'5"/ 100Cr. * 2000/ 5'5"/ 100Cr. * Cont: K.C. Reddy-Mar-Bureau-B.Hills- Hyd. Ph: 9849321309/9347807015

Reddy/ B.Tech/ MS/ USA/ 1996/ 5'7"/ 50Cr. * 1993/ 5'4"/ 50Cr. * Cont: K.C. Reddy-Mar-Bureau- B.Hills- Hyd. Ph: 9347807015

Reddy/ MS/ INDIA/ 1994/ 5'3"/ 200Cr/ * MBA/ 1988/ 5'3"/ 200Cr * Cont: K.C. Reddy-Mar-Bureau- Hyd. Ph: 9849321309/9347807015

Reddy/B.Tech/MS/H1/USA/Most Beautiful/1988/5'4"/150K/15Cr/Un Married/Needs, even divorcee also. * Cont: K.C. Reddy. Ph: 9849321309

Reddy/MBBS/1998/5'7"/50Cr. *1996/5'8"/40 Cr. *1999/5'4"/200Cr. *1995/5'2"/50Cr. * PG/1995/ 5'7"/20Cr. *1995/5'5"/50Cr. *1997/ 5'3"/25Cr. * Cont: Ph: 9849321309

Reddy/MBBS/PG. *1994/5'3"/75Cr. *1993/ 5'3"/50Cr. *1990/100Cr. *1993/5'7"/100Cr. *1994/5'4"/50Cr. *1994/5'10"/50Cr. *1996/ 5'4"/50Cr. Cont: K.C. Reddy. Ph: 9849321309

Reddy/B.Tech/MS/USA/1997/5'5"/10Cr. *1996/5'8"/15Cr. 1996/5'7"/50Cr. 1990/ 5'8"/100Cr. 1996/5'5"/15Cr. * Cont: K.C. Reddy-Hyd. Ph: 9849321309/9347807015 [P-415]

మాదిగ BC-C/27 Year/5.8/6 B.Tech, EEE / Ware Software ఇంజనీర్ MNC / 13LPA జీతం గల వరునికి క్రైస్తవ సంప్రదాయ వధువు కావలెను. సంప్ర: 8179472119, 7382908400 [P-749585]

54 / 5'10" Fair ఎడ్యుకేటెడ్ బిజినెస్‌లో స్థిరపడిన అతనికి ఏ బాదరబందీ లేని అందమైన చదువుకున్న 45 సం॥ లోపు ఇంట్లో ఉండి పోయే యువతి కావలెను. CNB. ఫోన్ : 80746 87749 [V- 1142672]

Reddy Groom: 28/6"/B.Tech-IIT-MS-V.Fair/350K. *27/5'10"/V.Fair/B.Tech-MS-USA/30Crs, Seeks Bride B.Tech/ MS/ India/ USA. Cont: Prabhakar Reddy. 9391198332 [H-776404]

Reddy Groom: 32/MBBS/MD/Radiology. *30y/5'10"/MBBS/MD(Peo). Cont: Prabhakar Reddy. 9391198332 [H-776404]

Reddy Groom-II: 34/5'9"/B.Tech-MS-USA. *42/5'8"/Australia Citizen. Seeks Bride any Degree. Cont: Prabhakar Reddy. 9391198332 [H-776404]

★★

వధువు కావలెను: పెద్దసంపద మరియు వ్యాపారములో భాగస్వామ్యం కలిగి మోచేతి కర్రల సాయముతో నడుస్తూ, మరే యితర లోపము లేని 37 సం॥ ఆర్యవైశ్య అబ్బాయికి వధువు కావలెను. కట్నప్రసక్తి లేదు. పేదవారైననూ, వితంతువులైననూ ఆమోదిస్తాము. పెండ్లి మేమే చేస్తాము. బ్రాహ్మణులకు, ఆర్యవైశ్యులకు ప్రాధాన్యత ఇవ్వబడును. ✆ 94402 66029 [O-771643]

వరుడు కావలెను



No Caste bar, 1,2 వ 1 కోటి నుండి 100కోట్ల ప్రాపర్టీ గల వధువులు కలరు, వారికి తగిన వరులు కావలెను ఇల్లరికం Ok త్వరగా చూసుకునే వారికోసం మాత్రమే Ph: W: 7794960803 [H-778859]

క్రిస్టియన్ మాల/2వ పెళ్లి/ M.Tech/ Govt. ఎంప్లాయి/ 60,000/-pm/ 5'4" ఎత్తు/ 38 సం॥ల పిల్లలులేని వధువుకు వరుడు కావలెను. Ph: 8790016395 [HA-14533]

క్రిస్టియన్ మాదిగ/2వ పెళ్లి/ B.Tech/SWE/ 70,000/-pm/ 5'4" ఎత్తు/ 40 సం॥ల పిల్లలులేని వధువుకు వరుడు కావలెను. Ph: 8790016395 [HA-14533]

క్రిస్టియన్ మాల/B.Tech/ C. Govt. Asst. మేనేజర్/SBI/ 60,000/-pm/ 5'4" ఎత్తు/ 34 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 8790016395 [HA-14533]

యాదవ/B.Tech, (EEE)/ C. Govt. Asst. మేనేజర్/ కెనరా బ్యాంక్/45,000/-pm/ 5'4" ఎత్తు/ 25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9515755529 [HA-14533]

క్రిస్టియన్/2వ పెళ్లి/కుల ప్రసక్తిలేదు/ B.Tech/ Govt. Jr. Asst./ పంచాయతీరాజ్ Dept./ 35,000/-pm/ 5'4" ఎత్తు/ 35 సం॥ల పిల్లలులేని వధువుకు వరుడు కావలెను. Ph: 8374801504 [HA-14533]

వాల్మీకి బోయ/ఏకైక కుమార్తె/ B.Tech/ Govt. Jr Asst/ఎక్సైజ్ Dept/40,000/-PM/ 5'4" ఎత్తు/25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9908222406 [HA-9146]

వడ్డెర/B.Tech/Govt.గ్రూప్-II ఆఫీసర్/ పంచాయతీరాజ్ Dept/45,000/-PM/5'4" ఎత్తు/24 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9966760501 [HA-9146]

క్రిస్టియన్ మాదిగ/50 లక్షల ఆస్తి/B.Tech/ C.Govt.Asst.మేనేజర్/కెనరాబ్యాంక్/65,000/-PM/5'4"ఎత్తు/24 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9966760501 [HA-9146]

SC హిందు మాల/50 లక్షల ఆస్తి/B.Tech/ Govt.ల్యాండ్ సర్వేయర్/రెవెన్యూ Dept/38,000/-PM/5'5"ఎత్తు/25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9618007652 [HA-9146]

అవినాష్ రెడ్డి మ్యారేజెస్ (D.V. కోటి రెడ్డి)

రెడ్డిలకు మాత్రమే. D.V. కోటిరెడ్డి, 690, Road No:-3, Banjara Hills (TV-9, Opp: Colony) (IOC Petrol Bunk Side Road) Hyd. +91 9848011818 / +91 9393311818 (Tuesday Holiday) Timings : 10 am - 6 pm. www.avinashreddy.com, e-mail: avinash11818@gmail.com

వధువు కావలెను

రెడ్డి MBBS, MD, 27, 5' 11", Doctor, 2.3 L P/A, Handsome. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి USA BE, MS, H1, I 140, Software, 130 K, Handsome. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Divorce, BE, MS, USA, Citizen, 200 K, 33, 6'. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MBA, 28, 5' 8",10 L P/A, 75 Crores, Hyderabad. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

వరుడు కావలెను

రెడ్డి BS, USA Citizen, 28, 5' 2", Rich Family, Fair & Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, Genpact, 75,000 P/M, 28, 5' 2", Fair & Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE,MS, 26, 5' 6", 3 Crores, Fair & Slim, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి MBBS, MD, 27, 5' 5", Rich Family, USA, Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.



రెడ్డి (Now-Hyd) 30, 5' 11", 138 K, BE, MS, H1, Handsome, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, 50 Crores, 29, 5' 7", Business, 3 Cr P/A, Handsome Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Doctor, Residency USA, 32, 5' 10", Rich Family. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Divorce, MBA, 42, 5'10", 165 K, 50 Crores.Avinash Reddy Marriages, 690, Road No. 3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి MBBS, MS, 27, 5' 8", Rich Family, Fair & Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Law, 25, 5' 8", Hyd, Fair& Slim, Rich. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి MBBS, 25, 5' 8", Doctor, 10 Crores, USA, Fair. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, 26, 5' 4", 25 Crores, Fair & Slim, Hyd. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818. [LETTER]

రజక/M.Sc/Govt.Jr.Asst/రెవెన్యూ Dept/45,000/-PM/5'5" ఎత్తు/25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9618008271 [HA-9146]

రెడ్డి/కోటి ఆస్తి / B.Tech / SWE/ 40,000/-PM/5'5"ఎత్తు/25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9618007652 [HA-9146]

విశ్వబ్రాహ్మిణ్/ఏకైక కుమార్తె/B.Tech/ Govt.Asst.ఇంజినీర్/ట్రాన్స్‌కో/45,000/-PM/5'5"ఎత్తు/25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9618008271 [HA-9146]

రెడ్డి/Unmarried/25y/5'4"/Own క్లినిక్ /కోట్ల ప్రాపర్టీ గల అందమైన వధువుకు కుల పట్టింపులేని వరుడు కావలెను. Ph: 9948468507 [H-783748]

రెడ్డి/డైవర్సీ/30y/5'5"/మార్కెటింగ్ మేనేజర్/కోట్ల ప్రాపర్టీ గల అందమైన వధువుకి కుల పట్టింపులేని వరుడు కావలెను. Ph : 9849319880 [H-783748]

కమ్మ/Unmarried/29y/5'4"/చేపల చెరువులు , కొబ్బరి తోటలు L&T Job/ కోట్ల ప్రాపర్టీ గల అందమైన వధువుకు కుల పట్టింపు లేని వరుడు కావలెను. Ph: 9515117629 [H-783748]

రెడ్డి/2nd మ్యారేజ్/కుల, ఆస్తి ప్రసక్తి లేదు, A: 30, Q: డిగ్రీ గల అందమైన వధువుకు తగిన వరుడు కావలెను. సంప్ర: Ph: 9100717575 [H-783748]

కాపు/2వ పెళ్లి/43/5'5"/ఇద్దరు పిల్లలు గల అందమైన వధువుకు ఆర్థిక సపోర్ట్ గల వరుడు కావలెను. Ph: 9346522841, 8125180016 [H-783748]

FC/విడో/60y/ఎర్రని ఛాయ/ప్రభుత్వ పెన్షనర్/Own House/3 ఎకరముల భూమి గల వెల్ సెటిల్డ్ వధువుకు కుల ప్రసక్తిలేని వరుడు కావలెను. Ph: 9154778755 [H-784733]

రెడ్డి/విడో/58y/5'4"/Fair/పెన్షనర్/సొంత ఇల్లు /కొంచెం పొలం/ఉన్నత కుటుంబానికి చెందిన వెల్‌సెటిల్డ్ సాంప్రదాయ వధువుకు వరుడు కావలెను. కుల ప్రసక్తి లేదు. Ph: 9133521622 [H-784733]

బ్రాహ్మణ/60y/విడో/5'4"/పెన్షనర్/45,000/-PM/సొంత ఇల్లు/2 ఎకరాల వ్యవసాయ భూమి/ఆదర్శభావాలు కలిగిన వధువుకి FC/BC మధ్యతరగతి వరుడు కావలెను. 9032646934 [H-784733]

తెలగ కాపు/విడో/60y/తెల్లని ఛాయ/తక్కువ చదువు/2 వాటాల ఇల్లు/పంట భూమి గల ఒంటరి వధువుకు కులప్రసక్తి లేని వరుడు కావలెను. PH 9059406974 [H-784733]

ఆర్యవైశ్య/22y/5'4"/28 వేలు/ 30 లక్షలు & 26y/5'3"/32 వేలు/16 లక్షలు/రెండవ పెళ్లి/33y/5'2"/60 వేలు/ 50 లక్షలు & 39y/5'3"/35 వేలు/ 60 లక్షలు/ జి. సుప్రజా గుప్తా 'మాసేవ'. Ph: 9291503949 [HA-14534]

రాజులు/53y/విడో/డిగ్రీ ప్రైవేట్ జాబ్ (టీచర్)/సొంత ఇల్లు/5 ఎకరాల పొలం గల వధువుకి కుల, ఆస్తి ప్రసక్తిలేని వరుడు కావలెను. Ph: 9121433952 [H-784733]

రెడ్డి/విడో/40 సం॥/5'6"/MBA/సొంత బిజినెస్/కోట్ల ఆస్తి గల పిల్లలు లేని అందమైన రెడ్డి ఒంటరి వధువుకి తగిన వరుడు కావలెను. వాట్సాప్ నెం. Ph: 9032744799 [HA-14532]

బ్రాహ్మణ/27/5'4"/ఇంటర్. *31/5'3"/B.Com. *35/5'3"/ఇంటర్. కట్నాలు ఇవ్వుకోలేని వధువులకు వరులు కావలెను. అన్ని శాఖల/ వయసుల వారికి త్వరగా కుదుర్చబడును. వాట్సాప్: 7815999246 [HA-14532]

రెడ్డి/విడో/50y/5'5"/V.Fair/Govt(HM) సొంత ఇల్లు/ఆంధ్రాలో 25 ఎకరాల మాగాణి/2 L/PM Income గల పిల్లలులేని వెల్ సెటిల్డ్ వధువుకు వరుడు కావలెను. ఇల్లరికం OK. కుల, ఆస్తి ప్రసక్తి లేదు. Ph: 7287079096 [H-784733]

రజక/B.Tech/C.Govt.బ్యాంక్ క్లర్క్ & క్యాషియర్/SBI/45000/-PM/5'4"ఎత్తు/25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 8341650195 [HA-14532]

శ్రీ శ్రీరస్తు-శుభమస్తు మ్యారేజ్ బ్యూరో (ప్రభాకర్ రెడ్డి)

శ్రీ శ్రీరస్తు-శుభమస్తు (Only Reddy's) Branches: (Hyderabad, Vijayawada, Vizag రెడ్డిస్ : రిచ్ ఫ్యామిలీస్: డాక్టర్స్/ సాఫ్ట్‌వేర్స్/బిజినెస్/Govt./Civils All ఇండియా USA/UK/కెనడా/ ఆస్ట్రేలియా/సింగపూర్/ సంబంధాలు కలవు. సంప్ర: Mobiles: 9059189869, 9100454789

వధువు కావలెను

రెడ్డి/1992/5'9"/MS(Engg)USA/50Cr Property ప్రాపర్టీ గల వరుడికి India (or) USAలో ఉన్న వధువు కావలెను. సంప్రదించండి : Ph: 9059189869, 9100454789

రెడ్డి/1995/6'2"/MS/Own Business/ 100Cr Property గల వరుడికి డాక్టర్ వధువు కావలెను. సంప్రదించండి : Ph: 9059189869, 9100454789

రెడ్డి/1989/5'10"/Mch Surgical Ancology/ 20Cr Property గల వరుడికి Doctor /Well Settled వధువు కావలెను. సంప్రదించండి : Ph: 9059189869, 9100454789

రెడ్డి/1994/5'8"/Mch Gasstro/30Cr Property గల వరుడికి MBBS/MD/MA/Any. Well Settled వధువు కావలెను. సంప్రదించండి: Ph:9059189869, 9100454789

రెడ్డి/USA/1989/6Feet/MS Engg/H1 B/ 90Cr Property గల వరుడికి ఇండియా (or) USAలో వధువు కావలెను. సంప్రదించండి : Ph: 9059189869, 9100454789

రెడ్డి/1990/5'11"/M.Sc Chemistry/500Cr Property/Own Pharma Company గల వరుడికి తగిన వధువు కావలెను. సంప్రదించండి : Ph: 9059189869, 9100454789

రెడ్డి/1994/5'10"/MBBS/Own Pharma Company/ 200Cr Property గల వరుడికి బిజినెస్ or మంచి ఫ్యామిలీ నుండి వధువు కావలెను. సంప్రదించండి : Ph: 9059189869, 9100454789

రెడ్డి/డైవర్సీ/1986/5'10"/MS Orthopedic/Own Clinic/20Cr/ గల వరుడికి డాక్టర్స్ (or) Graduation (or) Post Graduation వధువు కావలెను. సంప్రదించండి : Ph: 9059189869, 9100454789

రెడ్డి/డైవర్సీ/1988/5'9"/M.Tech/Own Business/200Cr గల వరుడికి 1వ, 2వ వధువు కావలెను. సంప్రదించండి : Ph: 9059189869, 9100454789

రెడ్డి/డైవర్సీ/1991/5'11"/MS Engg/ USA/I-140/40Cr Property/250 USD గల వరుడికి ఇండియా (or) USA 1వ, 2వ వధువు కావలెను. సంప్రదించండి : Ph: 9059189869, 9100454789

వరుడు కావలెను

రెడ్డి/1991/5'2"/MBBS/150Cr గల వధువుకి Super Spaciality Doctors (or) Well Settled, Business వరుడు కావలెను. సంప్రదించండి : Ph: 9059189869, 9100454789

రెడ్డి/1996/5'5"/MD/General Medicine/100Cr గల వధువుకి Super Spaciality చేసిన Doctor వరుడు కావలెను. సంప్రదించండి : Ph: 9059189869, 9100454789

రెడ్డి/1998/5'6"/B.Tech/400 Cr/Own Company గల వధువుకి Own Companies ఉన్న Well Rich వరుడు కావలెను. సంప్రదించండి: Ph: 9059189869, 9100454789

రెడ్డి/1986/5'4"/MD Radialogy/10Cr గల వధువుకి MD/MS (or) Business వరుడు కావలెను. సంప్రదించండి : Ph: 9059189869, 9100454789

రెడ్డి/1994/5'6"/B.tech MBA/200Cr గల వధువుకి Business (or) Job 200Cr above ఉన్న వరుడు కావలెను. సంప్రదించండి : Ph: 9059189869, 9100454789

రెడ్డి/1997/5'4"/BBA/50Cr గల వధువుకి Business (or Software వరుడు కావలెను. సంప్రదించండి : Ph: 9059189869, 9100454789

రెడ్డి/USA/1992/5'5"/MS Engg/ H1B/120K గల వధువుకి Software (or) Business USAలో ఉన్న వరుడు కావలెను. సంప్రదించండి : Ph: 9059189869, 9100454789

రెడ్డి/USA/1996/5'8"/MS Engg/H1B/150Cr గల వధువుకి Good Education గల USA లో ఉన్న వరుడు కావలెను. సంప్రదించండి : Ph: 9059189869, 9100454789

రెడ్డి/Divorce/USA/1993/5'6"/MBA/H1B /150K/USAలో ఉన్న అమ్మాయికి USAలో ఉన్న వరుడు కావలెను. సంప్రదించండి : Ph: 9059189869, 9100454789

రెడ్డి/Divorce/USA/1988/5'7"/MS Engg /H1B/120K గల వధువుకి USA లో ఉన్న 1వ, 2వ వరుడు కావలెను. సంప్రదించండి : Ph: 9059189869, 9100454789 [H-784880]

ముదిరాజ్/B.Tech/Govt.Jr.Asst. ట్రాన్స్‌కో/45000/-PM/5'4" ఎత్తు/24 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9052296834 [HA-14532]

రెండవ పెళ్లి/కుల పట్టింపులేదు/56y/ 5'3"/ Govt. 90 వేలు/ 2 కోట్లు & 47y/5'2"/ Govt. 65 వేలు/ ఒక కోటి & 35y/5'1"/40 వేలు/ 55 లక్షలు/ 'మాసేవ'. Ph: 9291503949 [HA-14534]

SC మాల/B.Tech/Govt.Asst. ఇంజినీర్/ట్రాన్స్‌కో/60,000/-PM/5'4" ఎత్తు /25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 8341650195 [HA-14532]

పద్మశాలి/25y/5'3"/ 30 వేలు/ 26 లక్షలు & 28y/5'4"/45 వేలు/30 లక్షలు/ రెండవ పెళ్లి/ 33y/5'2"/ 36 వేలు/ 23 లక్షలు & 38y/5'2"/ 42 వేలు/ 30 లక్షలు/ 'మాసేవ'. Ph: 9346333580 [HA-14534]

యాదవ/CA/Govt.అకౌంటెంట్/40,000/-PM/5'4"ఎత్తు/25 సం॥ల అందమైన వధువుకి వరుడు కావలెను. Ph: 7842467951, 7075953400 [HA-14532]

క్రిస్టియన్ మాల/B.Tech/C.Govt. బ్యాంక్P.O/SBI/40,000/-PM/5'5" ఎత్తు/ 24 సం॥ల అందమైన వధువుకి వరుడు కావలెను. Ph: 6309258463 [HA-14532]

బ్రాహ్మణ/25/5'3"/ఇంటర్. *29/5'3"/ ఇంటర్. 34/5'4"/B.Sc. *38/5'3"/B.Com అందమైన వధువులకు వరులు కావలెను. బిజినెస్/పురోహితం OK. Ph: 7893005879 [HA-14532]

రెడ్డి 40yr/5'4"/PG/ కులపట్టింపులేదు/పెయిర్, govt జాబ్ 1.2 Lac (PM), వెల్ సెటిల్డ్ ఫ్యామిలీ, & సొంత బిజినెస్ & 4 సొంత ఇల్లులు కలిగిన అందమైన వధువుకి వరుడు కావలెను. (ఇల్లరికం Ok) సంప్ర: 7416260458 [H-778859]

రెడ్డి 30yr/5'5"/ పెయిర్/ కులపట్టింపులేదు/PG govt జాబ్ 70K(PM), వెల్ సెటిల్డ్ ఫ్యామిలీ, 2 సొంత ఇళ్ళు & ల్యాండ్స్ కలిగిన అందమైన వధువుకి వరుడు కావలెను. (ఇల్లరికం Ok) సంప్ర: 8008474869 [H-778859]

రెడ్డి 30yr/5.4h 10 కోట్లు స్థిరాస్తి కలిగి తండ్రి లేని అందమైన ఏకైక వధువుకు 1వ లేదా 2వ వరుడు కావలెను (ఆస్తి కుల పట్టింపు లేదు) send your photos whatsapp: 9441145961 [H-778859]

కాపు, నాయుడు, బలిజ/23y/5'2"/ 30 వేలు/ 25 లక్షలు/28y/ 5'3"/ 39 వేలు/ 33 లక్షలు/రెండవ పెళ్లి/ 31y/5'3"/ 50 వేలు/ 35 లక్షలు & 40/5'1"/42 వేలు/ 65 లక్షలు/ 'మాసేవ'. Ph: 9346333580 [HA-14534]

రెడ్డి/22y/5'5"/ 36 వేలు/ 40 లక్షలు & 27y/5'2"/ 20 వేలు/ 15 లక్షలు/ రెండవ పెళ్లి/29y/5'2"/ 30 వేలు/ 22 లక్షలు & 36y/5'3"/ 50 వేలు/ 38 లక్షలు/ 'మాసేవ'. Ph: 9346333580 [HA-14534]

SC/ఆది ఆంధ్ర / ఇంటర్ /42y/5'3"/లేట్ మ్యారేజ్ వధువుకు Hydలో 50K పైన జీతం జాబ్ ఉన్న అప్పర్ క్లాస్ 1st మ్యారేజ్ వరుడు కావలెను. డైరెక్ట్. Ph: 9502172967 [H-783682]

మాల : MBBA, MD (Gynic)/5'5 / 26y / V.Fair / 10 కోట్ల ఆస్తి/ నెలకు 1 లక్ష జీతంతో జాబ్ చేస్తున్న వధువు కొరకు అర్జంటుగా సంప్ర : ✆ 92484 94810, 81065 01199 [B-513]

గౌడ/26y/5'2"/ 15 వేలు/ 9 లక్షలు & 32y/5'3"/ 25 వేలు/ 15 లక్షలు/ రెండవ పెళ్లి/35y/5'1"/ 18 వేలు/ 10 లక్షలు & 40y/5'2"/ 24 వేలు/ 16 లక్షలు/ 'మాసేవ'. Ph: 9346333580 [HA-14534]

Reddy Br/25/5'5"/MBBS (MD Radiololgy). *28/5'4"/(MD Gynic). Seeks Groom PG Doctor. Cont: Prabhakar Reddy. 9391198332 [H-776404]

Reddy Br/26/5'7"/B.Tech (BITS) /MS/CSA-200Cr. *27/5'4"/ B.Tech/IIT-MS USA. Cont: Prabhakar Reddy. 9391198332 [H-776404]

Reddy Bride-II/25/5'5"/MBA/ V.Fair/15Crs. *28/5'4"/B.Tech/MS USA. Cont: Prabhakar Reddy. 9391198332 [H-776404]

★★

రజక/42/5'7"/B.Sc Comp./10L PA/మంచి స్థిరాస్తి కలిగిన బాగా స్థిరపడిన అందమైన ఏకైక లేట్ మ్యారేజ్ వధువుకు సాంప్రదాయ కుటుంబపు వరుడు కావలెను. 9573943211, 9346929647 [HA-9155]

రజక, 35, 5'2, మీడియమ్, M.Sc., B.Ed. డైవర్సీ, పిల్లలు లేని వధువుకు తగిన వరుడు మొదటి లేక రెండవ, డైరెక్ట్ ✆ 98498 25360, 77026 21654 [B-790402]

కమ్మ / 25/ 5.3/ఇంటర్/ కమ్మ/ 27/ డిగ్రీ కట్నములు ఇవ్వుకోలేని కమ్మ వధువులకు వరులు కావలయును. Cont: 9160501726 [G-782259]

కుల పట్టింపు లేదు /56Y/Widow/ అందమైన Govt. Emp./Own House ఏలాంటి బాదర బందీలేని వధువుకు వరుడు కావలెను. సంప్ర: 8309675570. [T-1665]

వేదికలు



సునీతా మ్యారేజ్ లింక్స్: 1వ, 2వ, లేట్ మ్యారేజిస్, డైవర్సిస్, విడోస్, విడోయర్స్, పెన్షనర్లకు అన్ని కులాలవారికి త్వరగా చూపబడును. (స్త్రీలకు ఫ్రీ). Ph: 9110593035 [H-778859]

Brahmin పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ: Sai Teja, Ph: 7702272594/ Blue Trend Matrimonial (P) Ltd. [H-784003]

AP మరియు తెలంగాణలో ఎక్కడైనా అన్ని కులాల వారి, అన్ని రకముల పెళ్లి సంబంధాలు 15 రోజుల్లో కుదుర్చబడును. శుభం మ్యారేజ్ బ్యూరో. వాట్సాప్ నెం. Ph: 9032744799 [HA-14532]

Madiga - Mala పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Srinivas, Ph: 7032018248/ Blue Trend Matrimonial (P) Ltd. [H-784003]

రజక వివాహ వేదిక (1994)/ డాక్టర్స్/ ఇంజినీర్స్/ Abroad/ USA/ UK/ B.Ed/ Govt Job సంబంధాలకై సంప్రదించండి ఫోన్: 8106303155/ 9391265304. [H-783748]

Kapu పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Rahul, Ph: 8522047149/ Blue Trend Matrimonial (P) Ltd. [H-784003]

శుభమస్తు మ్యారేజ్ బ్యూరో TM/ Est : 1995, గౌడ, ఈడిగ, శెట్టి బలిజ, 1st/2nd/దేశ/విదేశ సంబంధాలకై సం॥ S.రాములు గౌడ్, లింగాల కాంప్లెక్స్, DSNR, Hyd. వ్యవస్థాపకురాలు: స్వర్గీయ S.శారదాగౌడ్, Ph: 8790690909 [H-784732]

Padmashali, Kamma, Velama పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profiles. Sai Teja, Ph: 7702272594/ Blue Trend Matrimonial (P) Ltd. [H-784003]

వడ్డెర వధూవరుల వివాహ సంబంధాలు కుదుర్చబడును. దేశ, విదేశ తక్షణ సంబంధాల కొరకు సంప్రదించండి. Ph: 9381553423 [HA-14517]

VEDIKA365.com నచ్చితేనే ఫీజు ప్రతీ నెల పరిచయ వేదిక ఫ్రీగా బయోడేటా పంపి ప్రొఫైల్స్ చూడండి. వివరాలు గోప్యం వాలంటీర్స్‌కి స్వాగతం. 8985811875 [H-783230]

ధృవ మ్యారేజెస్ / అన్ని కులాల వారికి 1 / 2 / విడో/డైవర్సీ తగిన సంబంధాలు చూడబడును. స్త్రీలకు ప్రత్యేకం. Ph: 9949395407 [H-783398]

Reddy పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ: Rahul, Ph: 8522047149/ Blue Trend Matrimonial (P) Ltd. [H-784003]

SC మాల హిందువులకు మాత్రమే. B.Tech/ M.Tech /IAS / IPS / MBBS / MD /MCA/Abroad & Govt Job Holders సంప్ర: శ్రీలక్ష్మి మ్యారేజ్ బ్యూరో సాయిరాం. Ph: 8008988513, 9000919182 [H-784774]

Registration Free. మీకు తగిన సంబంధాలు ఉంటేనే Subscription తీసుకోండి. 25 సంబంధాలు కేవలం రూ. 500/- మాత్రమే. www.jeelakarrabellam.com, 98497 44707 [G-675]

High Profiles బిజినెస్, డాక్టర్స్, సాఫ్ట్‌వేర్, గ్రూప్-1,విదేశీ, పొలిటికల్ వార్కి ప్రత్యేక శ్రద్ధతో పెళ్లి సంబంధాలు చూడబడును. పూర్ణమాట్రిమోనీ, తిరుపతి, 7093722724. [T-1640]

Christian పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ: Srinivas, Ph: 7032018248/ Blue Trend Matrimonial (P) Ltd. [H-784003]

మాల, మాదిగ : IRS, IPS, IRTS, IES, PG డాక్టర్స్, IIT, IIM, State , Central Govt. వధూవరుల సంబంధాలకై అర్జెంట్‌గా సంప్ర॥ 8106501199. [M-220]

★★

కళ్యాణ కల్పవల్లి: గుంటూరు అన్ని కులముల వారికి దేశ విదేశీ సంబంధాలకై వెంటనే సంప్రదించండి. Y.రాఘవరెడ్డి. సంప్ర: 93941 10276 [G-784385]

మాల కులస్తులకు మాత్రమే ఫారిన్ సంబంధాలు రోజు వారి కూలి, సంప్రదాయ కుటుంబ సంబంధాలు రెడీగా ఉన్నాయి. వధువు వరుడు కావలసిన వారు సంప్రదించండి. 7093368591 [G-782104]

గాంధర్వ మ్యారేజెస్. అన్ని కులముల వారికి వివాహ సంబంధములు చూడబడును. హైదరాబాద్, విజయవాడ, తిరుపతి, కడప. 8985611100. [T-8234]

అన్ని కులముల, మతముల వారికి 1వ, 2వ, పెళ్ళి సంబంధములు రెండు రోజులలో చూడబడును. సంప్ర : 95811 50132, 90301 15013 [V- 9730]

Mala - Madiga Christian/Hindu, IAS, IPS, Doctors (PG), Bank PO's, Railways, Govt. Employees, Software (IITs & NITs) ✆ 99497 20682. [T-1645]

ఈ సెక్షన్‌లో ప్రకటనల కొరకు

సాక్షి పెళ్ళిచూపులు

Combined: 1430/- for 4 Lines 385/- Extra Line | Andhra Pradesh: 990/- for 4 Lines (Incl. Hyd) 275/- Extra Line
Telangana : 880/- for 4 Lines (Incl. Hyd) 240/- Extra Line | * Color 25% Extra
గమనిక : ఇకపై మీరు ఇచ్చే అన్ని ప్రకటనలపై 5% GST అదనం.
3+3 3 ప్రకటనలకు చెల్లించండి 3 ప్రకటనలు ఉచితంగా పొందండి

నిజామాబాద్	:99122 20764	తిరుపతి	:99122 20586	తాడేపల్లి గూడెం	:99122 20558
కరీంనగర్	:9705933396	కడప	:99516 02932	రాజమండ్రి	:99122 20358
వరంగల్	:99516 02872	అనంతపూర్	:99122 20718	విజయవాడ	:9912225442
నల్గొండ	:95055 08382	కర్నూల్	:9010825556	గుంటూరు	:99122 20349
మహబూబ్‌నగర్	:99516 02829	శ్రీకాకుళం	:99122 20343	ఒంగోలు	:99122 25431
ఖమ్మం	:99516 02868	విశాఖపట్నం	:99122 20550	నెల్లూరు	: 99516 02861

మరియు మీ దగ్గరలోని సాక్షి ప్రాంతీయ కార్యాలయములలో సంప్రదించండి.

6-2-249/1, సాక్షి టవర్స్, రోడ్ నెం. 1, బంజారాహిల్స్, Hyd-34 Ph: 040-23256000 Ext: 6230 / 6235 Cell: 9912225453

దేశమంతా ఒకే గ్రిడ్!

- 1.63 లక్షల సీకేఎం ట్రాన్స్‌మిషన్ లైన్ల అనుసంధానం
- 1.12 లక్షల మెగావాట్ల విద్యుత్ సరఫరా సామర్థ్యం
- ప్రపంచంలోనే అతిపెద్ద విద్యుత్ ఇంటిగ్రేటెడ్ గ్రిడ్‌గా గుర్తింపు

సాక్షి, అమరావతి: విద్యుత్ పంపిణీ, సరఫరా వ్యవస్థలో మన దేశం మరో మైలురాయిని చేరుకుంది. 'వన్ నేషన్, వన్ గ్రిడ్, వన్ ప్రైస్' లక్ష్యంలో భాగంగా దేశ వ్యాప్తంగా ఒకే గ్రిడ్‌తో విద్యుత్ సరఫరా చేసే ఘనతను సాధించింది. ఈ మేరకు 1,63,000 సర్క్యూట్ కిలోమీటర్ల(సీకేఎం) ట్రాన్స్‌మిషన్ లైన్లను గ్రిడ్‌కు అనుసంధానించినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ఇవి మొత్తం దేశాన్ని ఒకే గ్రిడ్, ఒకే ఫ్రీక్వెన్సీలోకి కలుపుతున్నాయి. లడఖ్ నుంచి కన్యాకుమారి వరకు, కచ్ నుంచి మయన్మార్ సరిహద్దు వరకు ప్రపంచంలోనే అతి పెద్ద ఇంటిగ్రేటెడ్ గ్రిడ్‌గా ఉద్భవించిందని కేంద్రం వెల్లడించింది. ఈ గ్రిడ్‌ను ఉపయోగించి దేశంలోని ఒక మూల నుంచి మరో మూలకు 1,12,000 మెగావాట్ల విద్యుత్‌ను ప్రసారం చేయవచ్చని తెలిపింది.

సరఫరా చార్జీలు రద్దు

ఒకే గ్రిడ్ సాధనలో భాగంగా రూ.2,01,722కోట్లతో ఐదేళ్లలో పంపిణీ వ్యవస్థను బలోపేతం చేసింది. 2,921 కొత్త సబ్‌స్టేషన్లు, 3,926 సబ్‌స్టేషన్ల సామర్థ్యం పెంపు, ఎల్‌టీ లైన్లు 6,04,465 సర్క్యూట్ కిలో మీటర్లు, 2,68,838 సర్క్యూట్ కిలో మీటర్ల హెచ్‌టీ లైన్లు నిర్మించడంతోపాటు 1,22,123 కిలోమీటర్ల మేర వ్యవసాయ ఫీడర్లను ఇతర ఫీడర్లతో వేరు చేసింది. ఈ చర్యలతో దేశంలో 2014లో 2,48,554 మెగావాట్లుగా ఉన్న విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం ప్రస్తుతం 4 లక్షల మెగావాట్లకు పెరిగింది. ఇది మొత్తం డిమాండ్ కంటే 1,85,000 మెగావాట్లు ఎక్కువ. దీంతో మన దేశం ఇప్పుడు పొరుగు దేశాలకు విద్యుత్‌ను ఎగుమతి చేస్తోంది. 2030 నాటికి ఉత్పాదక సామర్థ్యంలో 40శాతం పునరుత్పాదక ఇంధన వనరుల నుంచే రాబట్టాలని కేంద్ర విద్యుత్ శాఖ లక్ష్యాన్ని నిర్దేశించుకోగా, గతేడాది నవంబరుకే దీనిని చేరుకుంది. ప్రస్తుతం పునరుత్పాదక ఇంధన వనరుల ద్వారా 1,63,000 మెగావాట్ల ఉత్పత్తి జరుగుతోంది. ఈ గ్రిడ్ ద్వారా పునరుత్పాదక విద్యుత్‌ను కొనుగోలు చేసే రాష్ట్రాలకు అంతర్రాష్ట విద్యుత్ సరఫరా చార్జీల నుంచి కేంద్ర ప్రభుత్వం మినహాయింపునిచ్చింది.

శ్రీకాకుళంలో కోస్టల్ ఆక్వాకల్చర్ ఫెసిలిటీ

- మూలపొలం వద్ద 70 ఎకరాల్లో అభివృద్ధి చేస్తున్న ఎన్‌ఎఫ్‌డీబీ
- 30 ఏళ్లకు లీజు విధానంలో చెరువులు
- తొలి దశలో రూ.18 కోట్లతో మౌలిక వసతుల అభివృద్ధి
- ఆసక్తిగల సంస్థల నుంచి ఆసక్తి వ్యక్తీకరణ బిడ్లకు ఆహ్వానం
- బిడ్ల దాఖలుకు చివరి తేదీ అక్టోబర్ 14

సాక్షి, అమరావతి: రాష్ట్రంలో నాణ్యమైన మత్స్య సంపదను ఉత్పత్తి చేయాలనే సంకల్పంతో సుమారు రూ.120 కోట్ల వ్యయంతో నేషనల్ ఫిషరీస్ డెవలప్‌మెంట్ బోర్డు (ఎన్‌ఎఫ్‌డీబీ) కోస్టల్ ఆక్వాకల్చర్ ఫెసిలిటీస్‌ను అభివృద్ధి చేస్తున్నది. శ్రీకాకుళం జిల్లా మూలపొలం వద్ద 70 ఎకరాల్లో ఈ ఫెసిలిటీని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించింది. ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యం (పీపీపీ) విధానంలో అభివృద్ధి చేస్తున్న ఈ కేంద్రంలో భాగస్వామ్యం కావడానికి ఆసక్తి గల సంస్థల నుంచి ఎన్‌ఎఫ్‌డీబీ ఆసక్తి వ్యక్తీకరణ బిడ్లను ఆహ్వానించింది. బిడ్లు దాఖలు చేయడానికి ఆఖరు తేదీ అక్టోబర్ 14గా నిర్ణయించింది. సముద్రపు నీరు, ఉప్పు నీరు, మంచినీటిలో చేపలను పెంచే విధంగా ఇక్కడ సౌకర్యాలను అభివృద్ధి చేస్తారు. రహదారులు, విద్యుత్, నీరు, మురుగునీటి కాల్వలు, సముద్రపు నీరు వచ్చి వెళ్లే విధంగా అన్ని రకాల మౌలిక వసతులను తొలి దశలో రూ.17.80 కోట్లతో అభివృద్ధి చేస్తున్నారు. అభివృద్ధి చేసిన ఈ 70 ఎకరాలను లీజు విధానంలో 30 ఏళ్లకు కేటాయించనున్నారు. 70 ఎకరాల వార్షిక లీజు ధరను రూ.13.48 లక్షలుగా ఎన్‌ఎఫ్‌డీబీ నిర్ణయించింది. మూడేళ్లకు ఒకసారి 10 శాతం చొప్పున లీజు రుసుమును పెంచుతారు. తొలి ఆరు సంవత్సరాలు ఉత్పత్తి అయిన మొత్తం మత్స్యసంపదను ఎన్‌ఎఫ్‌డీబీ కొనుగోలు చేయనుంది. 7వ సంవత్సరం నుంచి బహిరంగ మార్కెట్లో విక్రయించుకోవచ్చు. అయితే ఎన్‌ఎఫ్‌డీబీకి 10 శాతం రాయల్టీగా చెల్లించాల్సి ఉంటుంది. ఈ కోస్టల్ ఆక్వాకల్చర్ ఫెసిలిటీకి అవసరమైన పర్యావరణ, ఇతర అధికార అనుమతులను ఎన్‌ఎఫ్‌డీబీ పొందుతుందని ఆ ప్రకటనలో పేర్కొంది.

ఎన్‌సీఎల్‌టీ ముందే వివాదాన్ని తేల్చుకోండి

తులసీ సీడ్స్‌కు హైకోర్టు సూచన



సాక్షి, అమరావతి: తన ముందు దాఖలయ్యే పిటిషన్ల ఉపసంహరణకు అనుమతినిచ్చేందుకు నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ (ఎన్‌సీఎల్‌టీ)కి ఎలా అయితే స్వతఃసిద్ధ అధికారం ఉందో, ఉపసంహరించిన పిటిషన్లను పునరుద్ధరించే అధికారం కూడా ఉందని హైకోర్టు తీర్పునిచ్చింది. గతంలో ఒక పిటిషన్‌ను ఉపసంహరించుకునేందుకు అనుమతినిచ్చిన ఎన్‌సీఎల్‌టీకి దాన్ని తిరిగి పునరుద్ధరించేందుకు అధికారం లేదన్న తులసీ సీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ వాదనను హైకోర్టు తోసిపుచ్చింది. ఎన్‌సీఎల్‌టీకి ఉన్న స్వతఃసిద్ధ అధికారాలకు విశాల వైఖరితో భాష్యం చెప్పాల్సి ఉంటుందని తెలిపింది. ఓ వ్యక్తికి చెల్లించాల్సిన రుణం విషయంలో ఏర్పడిన వివాదాన్ని ఎన్‌సీఎల్‌టీ ముందే పరిష్కరించుకోవాలని తులసీ సీడ్స్‌కు తేల్చిచెప్పింది. ఈ వివాద పూర్వాపరాల జోలికి తాము వెళ్లబోమని స్పష్టం చేసింది. ఈ మేరకు న్యాయమూర్తి జస్టిస్ రావు రఘునందన్ రావు ఇటీవల తీర్పు వెలువరించారు.

ఇదీ కేసు..

తనకు చెల్లించాల్సిన రూ.8.98 కోట్ల రుణాన్ని చెల్లించడంలో తులసీ సీడ్స్ విఫలమైందని, అందువల్ల ఆ కంపెనీ దివాలా ప్రక్రియను ప్రారంభించాలని కోరుతూ నూజివీడు మండలానికి చెందిన సీడ్ ఆర్గనైజర్ కాపా శ్రీనివాసరావు ఎన్‌సీఎల్‌టీలో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ పెండింగ్‌లో ఉండగానే శ్రీనివాసరావు-తులసీ సీడ్స్ మధ్య అవగాహన కుదిరింది. తులసీ సీడ్స్ చెల్లించాల్సిన రూ.8.98 కోట్లకు గాను రూ.5 కోట్లు చెల్లించేటట్లు, ఈ మొత్తాన్ని రూ.20 లక్షల చొప్పున 25 వాయిదాల్లో 45 రోజుల్లోపు చెల్లించేలా ఒప్పందం జరిగింది. ఈ మేరకు శ్రీనివాసరావు కూడా 2020 జూలైలో ఎన్‌సీఎల్‌టీలో తన పిటిషన్‌ను ఉపసంహరించుకున్నారు. ఒప్పందం విషయాన్ని ఎన్‌సీఎల్‌టీకి తెలియజేశారు. అయితే గతేడాది జనవరిలో శ్రీనివాసరావు ఎన్‌సీఎల్‌టీలో పిటిషన్ దాఖలు చేశారు. గతంలో తాను ఉపసంహరించుకున్న పిటిషన్‌ను పునరుద్ధరించాలని కోరారు. తనకు చెల్లించాల్సిన రూ.5 కోట్లలో తులసీ సీడ్స్ కేవలం రూ.2.65 కోట్లు మాత్రమే చెల్లించిందని తన పిటిషన్‌లో పేర్కొన్నారు. దీంతో ఎన్‌సీఎల్‌టీ శ్రీనివాసరావు పిటిషన్‌ను పునరుద్ధరించింది. దీన్ని సవాల్ చేస్తూ తులసీ సీడ్స్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. అయితే తులసీ సీడ్స్ వాదనను తోసిపుచ్చిన న్యాయస్థానం పైవిధంగా ఆదేశాలు జారీ చేసింది.



గ్యాస్ 'ఇస్త్రీ'.. వెరీ ఈజీ!



బొగ్గు కొరతతో దుస్తులను ఇస్త్రీ చేసే వారు సరికొత్త మార్గాలను అన్వేషిస్తున్నారు. మార్కెట్లో బొగ్గుల ధర అధికంగా ఉండటంతో వీరు గ్యాస్‌తో ఇస్త్రీ చేసే విధానాన్ని ఎంచుకున్నారు. బొగ్గుతో చేసే దాని కంటే ఇది చవక, సులువు అని అంటున్నారు. ఆదాయం కూడా ఎక్కువగా వస్తోందని చెబుతున్నారు. గ్యాస్‌తో ఇస్త్రీ చేయవచ్చన్న విషయాన్ని తెలుసుకుని గ్యాస్‌తో పనిచేసే ఇస్త్రీ బాక్స్‌ను రూ.7,000కు ఒంగోలులో మంగమూరు రోడ్డులో దుస్తులు ఇస్త్రీ చేస్తున్న రజకుడు తెచ్చుకున్నాడు. ఇస్త్రీ బాక్స్‌తో ఇచ్చిన పైపును సిలెండర్‌కు అమర్చి ఇలా ఇస్త్రీ చేస్తున్నాడు.

– ఎం.ప్రసాద్, స్టాఫ్ ఫొటోగ్రాఫర్, ఒంగోలు

బుల్లి పిట్ట.. బుల్‌బుల్ పిట్ట

రాష్ట్రంలో కనిపిస్తున్న పసుపు గొంతు బుల్‌బుల్ పిట్టలు

- శేషాచలం, శ్రీశైలం డ్యామ్, పాపికొండలు ప్రాంతాల్లో ఉన్నట్టు గుర్తింపు
- 5 రకాల బుల్‌బుల్ పిట్టల్లో ఇదే ప్రత్యేకం
- పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలంటున్న పక్షి ప్రేమికులు





సాక్షి, అమరావతి: పరిమాణంలో చిన్నగా.. అందంలో మిన్నగా ఉండే బుల్‌బుల్ పిట్టల గురించి తెలియని వారుండరు. సాహిత్యం నుంచి సినిమాల వరకు ఈ బుల్లి పిట్టల వర్ణన కనిపిస్తూనే ఉంటుంది. శ్రావ్యమైన గొంతు ఉండటం వల్ల ఇవి సాంగ్‌బర్డ్స్‌గా పేరొందాయి. ఎంతో ఆకర్షణీయంగా కనిపించే ఈ బుజ్జి పక్షుల్లో అరుదైన పసుపు గొంతు బుల్‌బుల్ పిట్టలు మన రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో కనిపిస్తున్నట్టు పక్షి ప్రేమికులు గుర్తించారు. వీటిలో 5 రకాలు ఉండగా.. మన రాష్ట్రంలో 4 రకాలు ఎక్కువగా కనిపిస్తాయి. ఇవి రెడ్ వెంటెడ్ బుల్‌బుల్, ఎరుపు జులపాల బుల్‌బుల్, వైట్ బ్రోవెడ్ బుల్‌బుల్, ఎల్లో బ్రోవెడ్ బుల్‌బుల్ రకాలు చాలా ప్రాంతాల్లో కనిపిస్తుండగా.. అంతరిస్తున్న పక్షుల జాబితాలో ఉన్న పసుపు గొంతు బుల్‌బుల్ (ఎల్లో థ్రోటెడ్ బుల్‌బుల్) పక్షులు దక్షిణ భారతదేశంలో కొన్ని ప్రాంతాలకు మాత్రమే పరిమితమయ్యాయి. మన రాష్ట్రంలో అతి తక్కువ ప్రాంతాల్లో మాత్రమే కనిపిస్తున్న వీటి సాంకేతిక నామం పిక్నోనోటస్ ఆంథోలెమస్.

శేషాచలం కొండలు.. శ్రీశైలం.. పాపికొండలకే పరిమితం

ఏపీ, తూర్పు కర్ణాటక, తూర్పు కేరళ, ఉత్తర తమిళనాడులోని కొన్ని ప్రాంతాల్లో మాత్రమే పసుపు గొంతు బుల్‌బుల్ పక్షులు కనపడుతున్నాయి. బండ రాళ్లతో నిండిన కొండలు, రాళ్ల మధ్య దట్టమైన పొదలు, ఆకురాల్చే అడవుల్లో ఇవి గూళ్లు కట్టుకుంటాయి. మన రాష్ట్రంలోని శేషాచలం కొండల్లో ఇవి ఎక్కువగా కనిపిస్తున్నట్టు గుర్తించారు. తిరుపతిలోని కపిల తీర్థానికి ఆనుకుని ఉన్న మాల్వాడి గుండం వద్ద వీటిని పక్షి ప్రేమికులు ఎక్కువగా చూస్తున్నట్టు చెబుతున్నారు. శ్రీశైలం డ్యామ్, అహోబిలం, పాపికొండలు ప్రాంతాల్లోను ఇవి కనిపిస్తున్నట్టు గుర్తించారు.

ఇవి మరీ ప్రత్యేకం

సాధారణంగా బుల్‌బుల్ పక్షుల తలపై పింఛం ఉంటుంది. కానీ.. పసుపు గొంతు, తెలుపు గొంతు బుల్‌బుల్ పక్షుల తలపై మాత్రం పింఛం ఉండదు. శరీరం ఆలివ్ బూడిద రంగులో ఉండి.. గొంతు భాగం మాత్రం పసుపు రంగులో ఉంటుంది. ఈ రెండింటికీ గొంతు వద్ద రంగు మాత్రమే వేరుగా ఉంటుంది. 28నుంచి 30 గ్రాముల బరువు, 185–195 మిల్లీ మీటర్ల పొడవు ఉండే ఈ పక్షులు సాలీళ్లు, కీటకాలు, పొదల్లో ఉండే బెర్రీలు, అరటిపళ్లు, కొబ్బరి గుజ్జులను తింటాయి. చెట్ల నీడలో తలదాచుకుంటూ నేలపైకి అరుదుగా వస్తాయి. బండ్ల రాళ్లపై నిల్వ ఉన్న నీటిని తాగుతాయి. కొండ వాలుల నుంచి దూకే నీటి ధారల వద్ద ఎక్కువగా కనబడతాయి.

జంటగానే దర్శనం

సాధారణంగా పసుపు గొంతు బుల్‌బుల్ పిట్టలు జంటగా మాత్రమే కనబడతాయి. అప్పుడప్పుడు 4–5 పక్షులు గుమిగూడి ఉంటాయి. బర్డ్ లైఫ్ ఇంటర్నేషనల్ సర్వే ప్రకారం.. ప్రపంచ వ్యాప్తంగా ఈ పక్షుల సంఖ్య 10 వేల లోపే ఉంది. గత దశాబ్ద కాలంలో వీటి జనాభా 40 శాతం తగ్గిపోయింది. కలప సేకరణ, పంట పొలాలు, గ్రానైట్ క్వారీలు వీటి మనుగడకు ప్రధాన అవరోధాలుగా గుర్తించారు. పాపికొండలు, నల్లమల, శేషాచలం కొండలలో ఎక్కువగా ఉండే ఈ పసుపు గొంతు బుల్‌బుల్ పిట్టల సంఖ్య మరింత క్షీణించిపోయే ప్రమాదం ఉందని అంచనా వేస్తున్నారు. అరుదైన ఈ జాతి మానవ ప్రమేయంతో జరిగే కార్యకలాపాల వల్ల నశించిపోయే స్థితికి చేరకముందే.. వీటి సంరక్షణకు పూనుకోవాల్సిన అవసరం ఉందని దీనిపై అధ్యయనం చేసిన పక్షి ప్రేమికుడు నీలకంఠయ్య సూచించారు.

9న ఏపీ ఐసెట్ కౌన్సెలింగ్ ప్రారంభం

సాక్షి, అమరావతి: ఏపీ ఐసెట్ 2022 మొదటి దశ అడ్మిషన్ కౌన్సెలింగ్ షెడ్యూల్ ఈ నెల 9వ తేదీ నుంచి ప్రారంభిస్తున్నట్లు కన్వీనర్, ఉన్నత విద్యామండలి వైస్ చైర్మన్ ప్రొఫెసర్ కె.రామమోహనరావు ఓ ప్రకటనలో తెలిపారు. 9 నుంచి 12వ తేదీ వరకు ఎంసీఏ, ఎంబీఏ ప్రవేశాల కోసం రిజిస్ట్రేషన్ ఉంటుందని పేర్కొన్నారు. 14న సర్టిఫికెట్ల వెరిఫికేషన్, 16న వెబ్ ఆప్షన్ల ఎంపిక, 17న వెబ్ ఆప్షన్ల సవరణ, 19న సీట్ల కేటాయింపు, 20 నుంచి 22వ తేదీ వరకు కాలేజీల్లో రిపోర్టింగ్ ప్రక్రియ జరుగుతుందని తెలిపారు. 24 నుంచి తరగతులు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు.

రైల్వేలో కాగిత రహిత తనిఖీలు

- రైల్వేలో మాన్యువల్‌గా రిజర్వేషన్ చార్టుల చెకింగ్‌కు టీటీఈల స్వస్తి
- పైలట్ ప్రాజెక్టుగా విజయవాడ డివిజన్‌లో 'హెచ్‌హెచ్‌టీ' అమలు

రైల్వేస్టేషన్ (విజయవాడ పశ్చిమ): రైల్వేశాఖ హ్యాండ్ హెల్డ్ టెర్మినల్ (హెచ్‌హెచ్‌టీ) విధానం అమలులోకి తెచ్చింది. మాన్యువల్‌గా రిజర్వేషన్ చార్టుల చెకింగ్‌కు స్వస్తి పలికింది. ఇప్పటి వరకు టీటీఈలు మాన్యువల్‌గా రిజర్వేషన్ చార్టులతో రైళ్లలో తనిఖీలు చేసేవారు. హెచ్‌హెచ్‌టీ పరికరాలతో ప్రయాణికుల రిజర్వేషన్, బెర్తుల ఖాళీల సమాచారం సులభంగా గుర్తిస్తున్నారు. ఖాళీగా ఉన్న బెర్తులను ఆర్ఏసీ, వెయిటింగ్ లిస్ట్ ప్రయాణికులకు పారదర్శకంగా కేటాయింపులు చేస్తున్నారు. ఆర్ఏసీలు, వెయిటింగ్ లిస్ట్ ప్రయాణికులు లేకపోతే ఆ బెర్త్‌ల వివరాలను టీటీఈలు నమోదు చేసినట్లయితే ఆ సమాచారం ఆన్‌లైన్ ద్వారా పీఆర్ఎస్‌కు చేరుతుంది. రిమోట్ లొకేషన్‌లో ముందున్న స్టేషన్‌లలో కరెంట్ బుకింగ్ ద్వారా ప్రయాణికులకు బెర్తులను కేటాయిస్తున్నారు. దక్షిణ మధ్య రైల్వే విజయవాడ డివిజన్ కమర్షియల్ విభాగం పైలట్ ప్రాజెక్టుగా ఐదు ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్ రైళ్లలో ఇటీవల ప్రవేశపెట్టింది. మెరుగైన ఫలితాలు రావడంతో డివిజన్ వ్యాప్తంగా 417 హెచ్‌హెచ్‌టీ పరికరాలను తమ సిబ్బందికి కేటాయించింది. డివిజన్‌లో నడుస్తున్న 250 రోజువారి, ఇతర ఎక్స్‌ప్రెస్ రైళ్లకు గాను 248 రైళ్లలో టీటీఈలు హెచ్‌హెచ్‌టీ పరికరాలతో విధులు నిర్వర్తిస్తున్నారు.



విజయవాడ డివిజన్‌లో హెచ్‌హెచ్‌టీ పరికరాలతో విధులు నిర్వర్తిస్తున్న టీటీఈలు

బోర్డింగ్ పాయింట్లలో మాత్రమే ఎక్కాలి



కొత్తగా ప్రవేశపెట్టిన హెచ్‌హెచ్‌టీ పరికరాల వినియోగంతో ప్రయాణికులు బోర్డింగ్ పాయింట్లలో మాత్రమే రైలు ఎక్కాలి. ఎక్కకపోతే టీటీఈలు ఆ ఖాళీ బెర్తులను ఆర్ఏసీ లేదా వెయిటింగ్ లిస్ట్ ప్రయాణికులకు ఇస్తారు. లేదా రిమోట్ లొకేషన్‌లోని ముందున్న స్టేషన్లలో ఇతర ప్రయాణికులకు కేటాయిస్తారు. చార్ట్ తయారీకి ముందుగానే బోర్డింగ్ పాయింట్‌ను మార్చుకోవాల్సి ఉంటుంది.

– వి.రాంబాబు, సీనియర్ డీసీఎం

ఆంధ్రాలో వైద్య సేవలు భేష్

కేంద్ర వైద్య ఆరోగ్యశాఖ అడిషనల్ డైరెక్టర్ జనరల్



వైద్య బృందంతో కేంద్ర అడిషనల్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ అనీల్‌కుమార్ తదితరులు

తాడేపల్లిరూరల్: ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా ఏపీలోని ప్రభుత్వ వైద్యశాలల్లో విశేష సేవలందుతున్నాయని కేంద్ర ప్రభుత్వ వైద్య ఆరోగ్యశాఖ అడిషనల్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ అనీల్‌కుమార్(న్యూఢిల్లీ) ప్రశంసించారు. తాడేపల్లిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం ఆయన పరిశీలించారు. లెప్రసీపై ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందుతున్న వైద్యసేవల గురించి రోగులను అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ లెప్రసీ వచ్చిన వారు త్వరగా వ్యాధిని గుర్తించి వెంటనే చికిత్స చేయించుకుంటే అంగవైకల్యం లేకుండా జీవించవచ్చన్నారు. గ్రామాల్లో పనిచేసే ఏఎన్ఎంలు, ఇతర వైద్య సిబ్బంది లెప్రసీని గుర్తించి వైద్యాధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కొత్తగా ప్రతి 30 వేలమందికి ఓ ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్న ప్రభుత్వానికి ప్రజలు కృతజ్ఞతలు చెప్పుకోవాలని సూచించారు. నేషనల్ లెప్రసీ ఎరిడిక్షన్ ప్రోగ్రామ్ (ఎన్ఎల్ఈపీ) ఆంధ్రప్రదేశ్ ఏడీ డాక్టర్ యాస్మిన్, డీఎల్‌వో లక్ష్మణనాయక్, డాక్టర్ శాస్త్రి, డాక్టర్ దేవసాగర్, డీపీఎంవో రామచంద్రరావు పాల్గొన్నారు.

ఉద్యోగుల మెడికల్ రీయింబర్స్‌మెంట్‌కు సీఎం జగన్ ఆమోదం

- సచివాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు వెంకటరామిరెడ్డి వెల్లడి

సాక్షి, అమరావతి: ప్రభుత్వ ఉద్యోగుల మెడికల్ బిల్లుల రీయింబర్స్‌మెంట్ సదుపాయాన్ని కొనసాగించేందుకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అంగీకరించారని ఆంధ్రప్రదేశ్ సచివాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కాకర్ల వెంకటరామిరెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగుల మెడికల్ బిల్లుల రీయింబర్స్‌మెంట్ పథకం గడువు ఈ ఏడాది జూలై 31వ తేదీతో ముగిసిందని పేర్కొన్నారు. ఈహెచ్ఎస్‌ను పటిష్టంగా అమలు చేయడంతోపాటు ఉద్యోగుల సౌకర్యార్థం మెడికల్ రీయింబర్స్‌మెంట్ సౌకర్యాన్ని కూడా కొనసాగించాలని ఆంధ్రప్రదేశ్ సచివాలయ ఉద్యోగుల సంఘం, ఏపీ గవర్నమెంట్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ తరఫున ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశామని తెలిపారు. తమ విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకున్న ప్రభుత్వం మెడికల్ రీయింబర్స్‌మెంట్ సదుపాయాన్ని 2023, మార్చి 31వ తేదీ వరకు కొనసాగించేందుకు అంగీకరించిందని, ఇందుకు సంబంధించిన ఫైలుపై సీఎం వైఎస్ జగన్ సంతకం చేశారని వివరించారు. దీనిపై ఒకటి, రెండు రోజుల్లో అధికారిక ఉత్తర్వులు వెలువడతాయని తెలిపారు. ఉద్యోగుల మెడికల్ రీయింబర్స్‌మెంట్ సదుపాయాన్ని కొనసాగించేందుకు ఆమోదం తెలిపిన ముఖ్యమంత్రికి ఆంధ్రప్రదేశ్ సచివాలయ ఉద్యోగుల సంఘం, ఏపీ గవర్నమెంట్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు.

మెడికల్ రీయింబర్స్‌మెంట్ పొడిగింపుపై హర్షం

ప్రభుత్వ ఉద్యోగుల మెడికల్ రీయింబర్స్‌మెంట్ పథకం గడువు పొడిగించడం హర్షణీయమని వైఎస్సార్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర నాయకుడు, జాక్టో చైర్మన్ కేశవరపు జాలిరెడ్డి తెలిపారు.

సిడ్నీలో మంత్రులు కాకాణి, అంబటి

తెలుగువారితో ఆత్మీయ భేటీ



మంత్రి కాకాణికి సన్మానం చిత్రంలో ఎమ్మెల్యే సింహాద్రి

సాక్షి,అమరావతి: ఆస్ట్రేలియా పర్యటనలో ఉన్న రాష్ట్ర మంత్రులు కాకాణి గోవర్ధన్‌రెడ్డి, అంబటి రాంబాబు, అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ సిడ్నీ నగరంలో తెలుగు రాష్ట్రాల వారు ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశానికి హాజరయ్యారు. ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల గురించి మాట్లాడుకున్నారు. ఈ సందర్భంగా మంత్రులు అంబటి, కాకాణిని సత్కరించారు.

న్యూ కోచింగ్ కాంప్లెక్స్‌కు ఐఎస్‌వో సర్టిఫికెట్లు

తాటిచెట్లపాలెం (విశాఖ ఉత్తర): వాల్తేర్ రైల్వే డివిజన్ పరిధిలోని న్యూ కోచింగ్ కాంప్లెక్స్‌కు ప్రతిష్టాత్మక మూడు ఐఎస్‌వో సర్టిఫికెట్లు లభించినట్లు సీనియర్ డీసీఎం ఏకే త్రిపాఠి శనివారం తెలిపారు. ఉత్తమ నిర్వహణ, భద్రత, పర్యావరణ పరిరక్షణ కేటగిరీలో వాల్తేర్ డివిజన్ న్యూ కోచింగ్ కాంప్లెక్స్‌కు మూడు ఐఎస్‌వో సర్టిఫికెట్లు లభించాయని చెప్పారు. విశాఖ నుంచి బయలుదేరుతున్న విశాఖపట్నం–లోకమాన్య తిలక్ టెర్మినస్–విశాఖపట్నం(22847/22848), విశాఖపట్నం–డిఘా–విశాఖపట్నం (22874/22873) రైళ్ల(రేక్స్) మెయింటెనెన్స్‌లో క్వాలిటీ మేనేజ్‌మెంట్ వ్యవస్థకు ఐఎస్‌వో 9001: 2015, పర్యావరణ నిర్వహణకు ఐఎస్‌వో 14001:2015, ఆక్యుపేషనల్ హెల్త్ అండ్ సేఫ్టీ మేనేజ్‌మెంట్ సిస్టంకు ఐఎస్‌వో 45001:2018 సర్టిఫికెట్‌లు వచ్చినట్లు వివరించారు. ఈ అరుదైన ఘనత సాధించిన సందర్భంగా న్యూ కోచింగ్ కాంప్లెక్స్ బృందాన్ని వాల్తేర్ డీఆర్ఎం అనూప్‌కుమార్ సత్పతి అభినందించారు.



Published and Printed by V. Murali on behalf of Jagati Publications Limited, Published at Survey no 481 phase-2, Jawahar Auto Nagar, Vijaywada, District Krishna - 520 007 (AP) and Printed at Jagati Publications Limited, Survey no 481 phase-2, Jawahar Auto Nagar, Vijaywada, District Krishna - 520 007 (AP)., Editor: V. Murali, (Responsible for selection of News under the PRB Act) Phone No. 0863-2512581 Fax: No. 0863-2512584. RNI Reg No. APTEL/2008/23794. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.